అనుదినం... జనస్వరం
www.navatelangana.com
నవతెలంగాణ
శనివారం 25-05-2024
సమగ్ర తెలుగు దినపత్రిక
సంపుటి : 10 సంచిక : 145 Published from Hyderabad, Rangareddy, Khammam, Karimnagar 16 పేజీలు వెల : 6.50

రాష్ట్ర ఆవిర్భావ వేడుకలకు
ఈసీ అనుమతి
ఘనంగా నిర్వహిద్దాం : సీఎస్ శాంతి కుమారి



నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రాష్ట్ర ఆవిర్భావ వేడుకలను ఘనంగా నిర్వహించేందుకు అన్ని శాఖలు సమన్వయంతో పని చేయాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి ఆదేశించారు. సంబంధిత ఏర్పాట్లపై శుక్రవారం ఆమె హైదరాబాద్‌లోని సచివాలయంలో ఉన్నతాధికారులతో సమీక్షించారు. ఆవిర్భావ దినోత్సవాన్ని నిర్వహించేందుకు కేంద్ర ఎన్నికల సంఘం రాష్ట్ర ప్రభుత్వానికి అనుమతినిచ్చిందని తెలిపారు. సికింద్రాబాద్‌లోని పరేడ్ గ్రౌండ్స్‌లో ఆ వేడుకలను నిర్వహించనున్నట్టు సీఎస్ తెలిపారు. ఆవిర్భావ దినోత్సవమైన జూన్ 2న సీఎం రేవంత్ రెడ్డి ముందుగా గన్‌పార్క్‌ను సందర్శించి తెలంగాణ అమరవీరుల స్థూపం వద్ద నివాళు లర్పిస్తారని చెప్పారు.

ఈ సందర్భంగా పరేడ్ గ్రౌండ్ వద్ద చేపట్టాల్సిన ఏర్పాట్లపై అధికారులకు సీఎస్ దిశానిర్దేశం చేశారు. ప్రముఖులు ప్రయాణించే మార్గాల్లో అవసరమైన బందోబస్తు ఏర్పాట్లు చేయాలనీ, పార్కింగ్ స్థలాలను కేటాయించేటప్పుడు రూట్ మ్యాప్‌ను సిద్ధం చేసి ట్రాఫిక్‌కు అంతరాయం కలగకుండా జాగ్రత్తలు చేపట్టాలని పోలీసు శాఖను ఆదేశించారు. ప్రజలు ఎండ బారిన పడకుండా బారికేడింగ్‌లను ఏర్పాటు చేసి, షామియానాలతో నీడ కల్పించాలని ఆర్అండ్‌బీ శాఖను ఆదేశించారు. సభ ప్రాంగణం పరిసర ప్రాంతాల్లో పారిశుధ్య పనుల నిర్వహణతోపాటు తాగునీటి సౌకర్యాన్ని ఏర్పాటు చేయాలనీ, రోడ్డుకు ఇరువైపులా రంగురంగుల జెండాలను అలంకరించాలని జీహెచ్ఎంసీ అధికారులకు సూచించారు. పండుగ వాతావరణాన్ని తలపించేలా కళాకారులతో ...15లో

ఈసీని ఆదేశించలేం
సుప్రీంకోర్టు స్పష్టం



నవతెలంగాణ-న్యూఢిల్లీ బ్యూరో

లోక్‌సభ ఎన్నికలు మధ్యలో ఉన్నందున ఓటింగ్‌కు సంబంధించిన తుది సమాచారాన్ని పోలింగ్ కేంద్రాల వారీగా వెబ్‌సైట్‌లో ఉంచేలా ఎన్నికల సంఘాన్ని (ఈసీ) తాము ఆదేశించలేమని సుప్రీంకోర్టు స్పష్టం చేసింది. ఓటింగ్‌కు సంబంధించిన తుది సమాచారాన్ని పోలింగ్ కేంద్రాల వారీగా వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉంచేలా ఎన్నికల సంఘాన్ని ఆదేశించాలని కోరుతూ దాఖలైన పిటిషన్‌ను ప్రస్తుతం పరిగణనలోకి తీసుకునేందుకు సర్వోన్నత న్యాయస్థానం నిరాకరించింది. శుక్రవారం సుప్రీంకోర్టు న్యాయమూర్తులు జస్టిస్ దీపాంకర్ దత్తా, జస్టిస్ సతీశ్ చంద్ర శర్మలతో కూడిన వెకేషన్ బెంచ్ పేర్కొంది. అలా ప్రచురించేందుకు ఈసీ భారీ స్థాయిలో మానవ వనరులను సమకూర్చుకోవాల్సి ఉంటుందని అభిప్రాయపడింది. ఇప్పటికే ఐదు దశల పోలింగ్ ముగిసిన నేపథ్యంలో ప్రస్తుతానికి ఈసీని అలా ఆదేశించలేమని తెలిపింది. అసోసియేషన్ ఫర్ డెమోక్రటిక్ రిఫార్మ్స్ (ఏడీఆర్) దాఖలు చేసిన ఈ అంశంపై ఎన్నికలు పూర్తైన తరువాత ...15లో

సాగుకు సన్నద్ధం

విత్తన ప్రణాళిక సిద్ధం చేసిన వ్యవసాయ శాఖ

- ఈ వానాకాలమూ వరిదే పైచేయి
- తగ్గని సాగు అంచనా
- నెలాఖరుకు కేరళను తాకనున్న రుతు పవనాలు
- జూన్ మొదటి వారంలోనే సమృద్ధిగా వర్షాలంటూ వాతావరణ శాఖ వెల్లడి

మరో పక్షం రోజుల్లో ఖరీఫ్ వ్యవసాయ పనులు ఊపందుకోబోతున్నాయి. గతంకంటే ఈసారి వాతావరణం అనుకూలిస్తుందని, వర్షాలు ముందుగానే పడతాయని వాతావరణ శాఖ రైతులకు తియ్యటి కబురందించింది. అయితే, వరి సాగు విస్తీర్ణం ఏయేటికాయేడు పెరుగుతుందే తప్ప తగ్గడం లేదు.. అన్ని పంటల్లోకెల్లా రారాజుగా వరి సాగుదే పైచేయి అవుతోంది.. ఈ వానాకాలం కూడా వరి సాగు విస్తీర్ణమే సింహభాగం ఉండబోతుంది. నెలాఖరు వరకు నైరుతి రుతుపవనాలు కేరళను తాకనున్నట్టు వాతావరణ శాఖ వెల్లడించిన నేపథ్యంలో ఇప్పటికే కురుస్తున్న వర్షాలతో రైతులు దుక్కులు దున్నుతున్నారు. సాగుకు సన్నద్ధమవుతున్నారు. అందుకనుగుణంగానే వ్యవసాయ శాఖ ముందుస్తుగా కార్యాచరణ ప్రణాళిక రూపొందించి, జిల్లాలకు పంపింది. అవసరమగు విత్తనాలు, ఎరువులను సిద్ధం చేసింది. రైతులకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా చూడాలని జిల్లాల అధికారులను ఆదేశించింది. ఈ నేపథ్యంలో శుక్రవారం రాజేంద్రనగర్ వ్యవసాయ విశ్వవిద్యాలయంలో విత్తనమేళాను రాష్ట్ర ప్రభుత్వం ప్రారంభించింది.





పప్పుదినుసుల సాగు అంతంత మాత్రమే..

కరీంనగర్ జిల్లాలో కందులు గతేడాది 935 ఎకరాల్లో సాగైతే ఈ వానాకాలం 2వేల ఎకరాల్లో సాగవనుందని అంచనా. పల్లి గతేడాది 128 ఎకరాల్లోనే సాగవగా, ఈసారి 200 ఎకరాల్లో పండించే అవకాశం ఉన్నట్టు అంచనా వేశారు. పెసర పంట సాగు గతేడాది 43 ఎకరాల్లో సాగవగా.. ఈసారి 550 ఎకరాల్లో వేస్తారని వ్యవసాయాధికారులు అంచనా వేశారు. ఇతర పంటల్లో అత్యధికంగా కూరగాయలు పండించే అవకాశం ఉంది. అందులోనూ గతేడాది జిల్లాలో 19వేల ఎకరాల్లో సాగవగా.. ఈసారి కేవలం 17వేల ఎకరాల్లోనే సాగయ్యే అవకాశం ఉన్నట్టు తెలుస్తోంది.

నవతెలంగాణ - కరీంనగర్ ప్రాంతీయ ప్రతినిధి

ఈ ఏడాది రాష్ట్ర వ్యాప్తంగా 151.93 లక్షల ఎకరాలు సాగు అంచనాగా రాష్ట్ర వ్యవసాయశాఖ ఖరారు చేసింది. గత వానాకాలంలో 140.74 లక్షల ఎకరాల్లో పంటలు సాగయ్యాయి. గత ఖరీఫ్ కంటే ఈ ఖరీఫ్‌లో అదనంగా 11.19 లక్షల ఎకరాలు సాగు కాబోతున్నట్టు తెలిపింది. 66 లక్షల ఎకరాల్లో వరి, 55 లక్షల ఎకరాల్లో పత్తి వేస్తారని అంచనా వేసింది. గతం కంటే ఈసారి వరి సాగు 5,748 ఎకరాలు పెరగనుంది. కరీంనగర్ జిల్లాలో మొత్తం సాగుకు అనువైన భూమిలో ఈసారి అన్ని రకాల పంటలు కలిపి 3,45,070 ఎకరాల్లో సాగవుతాయని అంచనా వేశారు. అయితే మొత్తం విస్తీర్ణంలో 80శాతం వరి పంటనే సాగవనుంది. ఇక తరువాతి స్థానంలో పత్తి 45 వేల ఎకరాల్లో ఉండగా.. మొక్కజొన్న 4500 ఎకరాల్లో సాగవనున్నట్టు అంచనా వేశారు. ఇప్పటికే సాగుకు అవసరమైన విత్తనాలు, ఎరువుల కోసం వ్యవసాయాధికారులు ప్రభుత్వానికి ప్రతిపాదించారు. వానాకాలం మొదటి వారం నుంచే వర్షాలు సమృద్ధిగా ఉంటాయని వాతావరణ శాఖ ప్రకటించిన నేపథ్యంలో జిల్లా వ్యాప్తంగా రైతులు దుక్కులు దున్నుతున్నారు.

ఈ సారి జూన్ ఆరంభంలోనే రాష్ట్రంలో రుతుపవనాలు ఏర్పడే సూచనలున్నాయని అధికారులు చెబుతున్నారు. వానాకాలం (ఖరీఫ్)లో ఎలాంటి ఎరువుల కొరతలు లేకుండా వ్యవసాయ శాఖ ముందస్తు ప్రణాళికలు రూపొందించింది. జూన్ మొదటి వారం నుంచి విత్తనాలు విత్తడం ఆరంభిస్తారు. ఇప్పటికే ప్రయివేటు ఎరువులు, విత్తనాల దుకాణం యజమానులు వాటిని విక్రయానికి అందుబాటులో ఉంచారు. వారం కిందటే జిల్లాలోని లైసెన్స్ కలిగి ఉన్న ఎరువులు, విత్తనాల దుకాణదారులతో కలెక్టర్ అదనపు కలెక్టర్లు, వ్యవసాయ శాఖాధికారులతో కలిసి సమావేశం ఏర్పాటు చేసి నకిలీ విత్తనాలు విక్రయాలపై ఉపేక్షించేది లేదని హెచ్చరించారు. రైతులకు విత్తనాలు, ...15లో

శ్రీధర్‌రెడ్డి హత్యపై పూర్తి విచారణ జరిపిస్తాం

- ఆ ఘటనతో నాకేం సంబంధం లేదు

వివరాలు తెలియకుండా నాపై నిందలా?:

కేటీఆర్‌పై మంత్రి జూపల్లి ఆగ్రహం

నవతెలంగాణబ్యూరో-హైదరాబాద్

నాగర్ కర్నూల్ జిల్లా లక్ష్మిపల్లి గ్రామానికి చెందిన శ్రీధర్‌రెడ్డి హత్యపై పూర్తి విచారణ జరిపిస్తామని రాష్ట్ర ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు చెప్పారు. ఆయన హత్యతో నాకేలాంటి సంబంధం లేదని స్పష్టం చేశారు. దానికి సంబంధించిన పూర్తి వివరాలను తెలియకుండా మాజీ మంత్రి కేటీఆర్, బీఆర్ఎస్ నేత ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ తనపై నిందలు వేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. శుక్రవారం హైదరాబాద్‌లోని గాంధీభవన్‌లో పార్టీ నేతలు మల్లు రవి, శివసేనారెడ్డి, కేతూరి వెంకటేశ్, సామ రాంమోహన్‌రెడ్డి, డాక్టర్ లింగంయాదవ్‌తో కలిసి జూపల్లి విలేకర్లతో మాట్లాడారు. ఆ హత్య కేసులో తన హస్తం ఉందంటూ కేటీఆర్ ఎలా మాట్లాడుతారని ప్రశ్నించారు. 'శ్రీధర్‌రెడ్డి మాజీ ఎమ్మెల్యేకు చుట్టం. ఆ ప్రాంతంలో ఆయన వల్ల చాలా కుటుంబాలు బాధపడ్డాయి. ఆయన కుటుంబంలో ఆస్తి తగాదాలున్నాయి. మాజీ ఎమ్మెల్యేతో ఆయనకు ఆర్థిక పరమైన సంబంధాలున్నాయి' అని వివరించారు. తాను పార్టీ మారినప్పటికీ నుంచి తనపై బీఆర్ఎస్ నేతలు కక్ష పెంచుకున్నారని చెప్పారు. అందుకే తనపై వాళ్ళ పేపర్లో తప్పుడు వార్తలు రాశారని ఆవేదన వ్యక్తం చేశారు. గతంలో తమ నియోజకవర్గంలో ఒక రాజకీయ హత్య జరిగిందంటూ తనపై ఆరోపించారని తెలిపారు. ఆ హత్యతో నాకేంటి సంబంధమూ లేదన్నారు. పొంగులేటి శ్రీనివాసరెడ్డిని బీఆర్ఎస్ బర్తరఫ్ చేసినందుకు, ఇవాళ బీఆర్ఎస్‌ను ప్రజలు బర్తరఫ్ చేశారని ఎద్దేవా చేశారు. తనను ప్రశ్నించే అర్హత కేటీఆర్‌కు లేదన్నారు. హత్యలో తన పాత్ర లేదంటూ పోలీస్ రిపోర్ట్ ఇచ్చిందని తెలిపారు.అందువల్ల తనకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు.

గోబెల్స్‌ను మించిన కిషన్‌రెడ్డి : జగ్గారెడ్డి ఎద్దేవా

హిట్లర్ మంత్రివర్గంలో గోబెల్స్ ఉన్నట్టే...మోడీ మంత్రివర్గంలో కిషన్‌రెడ్డి ఉన్నారనీ, ఆయన గోబెల్‌ను మించిపోయారని టీపీసీసీ కార్యనిర్వాహక అధ్యక్షులు జగ్గారెడ్డి విమర్శించారు. శుక్రవారం హైదరాబాద్‌లోని గాంధీభవన్‌లో ఆయన విలేకర్లతో మాట్లాడారు. ప్రభుత్వ పాలన బాగుందంటూ కిషన్‌రెడ్డి ఒప్పుకున్నందుకు సంతోషమని ప్రశంసించారు. ఆయనకు వ్యవసాయ శాఖపై ఎలాంటి అవగాహన లేదన్నారు. ధాన్యం మద్దతు ధర కేంద్రం నిర్ణయిస్తుందనే కనీస అవగాహన కూడాఆయనకు లేదని చెప్పారు. 25 మంది బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు కాంగ్రెస్ పార్టీలో చేరతారన్న కిషన్‌రెడ్డి వ్యాఖ్యలను స్వాగతించారు. ఎన్ని కుట్రలు చేసినా కాంగ్రెస్ ప్రభుత్వాన్ని పడగొట్టలేరన్నారు. ఎన్ని ప్రయోగాలు చేసినా బీజేపీకి తెలంగాణలో స్థానం లేదని చెప్పారు. మోడీ ఏ రాష్ట్రానికి వెళ్తే ఆ రాష్ట్రం దుస్తులు ధరిస్తున్నారనీ, టోపీలు పెట్టుకుంటున్నారని ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ పార్టీ హత్యా రాజకీయాలను ప్రోత్సహించబోమని స్పష్టం చేశారు.

బీజేపీకి దేశానికి ఏం చేసిందో చెప్పాలి షబ్బీర్ అలీ

పదేండ్లలో దేశానికి బీజేపీ ఏం చేసిందో చెప్పాలని ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ ప్రశ్నించారు. అభివృద్ధిపై మోడీ ఎందుకు చర్చించటం లేదని నిలదీశారు.

శుక్రవారం హైదరాబాద్‌లోని గాంధీభవన్‌లో ఆయన విలేకర్లతో మాట్లాడారు. మతపరమైన రిజర్వేషన్లను తీసివేస్తామంటూ మోడీ సుప్రీంకోర్టులో పెండింగ్‌లో ఉన్న అంశంపై ఎలా మాట్లాడుతారని నిలదీశారు. ముస్లింల్లో అందరికీ రిజర్వేషన్లు లేవనీ, కేవలం వెనుకబడిన తరగతుల వాళ్లకు మాత్రమే రిజర్వేషన్లు ఉన్నాయని స్పష్టం చేశారు. హిందూ, ముస్లింల మధ్య బీజేపీ నేతలు చిచ్చు పెడుతున్నారని విమర్శించారు. మరోసారి ముస్లిం రిజర్వేషన్లపై మాట్లాడితే పరువునష్టం దావా వేస్తానని హెచ్చరించారు.

లాబీయింగ్‌లో మహేశ్వర్‌రెడ్డి కింగ్ బీజేపీఎల్పీ పదవి అందుకే వచ్చింది చామల కిరణ్‌కుమార్‌రెడ్డి

బీజేపీఎల్పీ నేత ఏలేటి మహేశ్వరరెడ్డి లాబీయింగ్‌లో కింగ్ అనీ, అందుకే ఆయనకు ఆ పదవి వచ్చిందని భువనగిరి కాంగ్రెస్ అభ్యర్థి చామల కిరణ్‌కుమార్‌రెడ్డి విమర్శించారు. ఈమేరకు శనివారం ఆయన ఒక వీడియో విడుదల చేశారు.

ఢిల్లీ బీజేపీ పెద్దలను ప్రసన్నం చేసుకున్న ఆయన ఆ పదవి తెచ్చుకున్నారని ఆరోపించారు. ఆయన కంటే సీనియర్ నేత రాజాసింగ్ ఉన్నప్పటికీ ఎల్పీ నేత పదవి మహేశ్వరరెడ్డికే ఇవ్వడంలో అర్థమేంటని ప్రశ్నించారు. ట్యాక్స్‌ల గురించి ఆయనకు బాగా అనుభవం ఉన్న వ్యక్తిలా మాట్లాడుతున్నారని ఎద్దేవా చేశారు. ప్రజలను తప్పుదోవ పట్టించేందుకు ఆయన నానాతంటాలు పడుతున్నారని విమర్శించారు.

కేసులకు బెదిరేది లేదు

- దోషుల భరతం పడతం : దిలీప్ కొణతాల

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

తనపై పెట్టిన కేసుకు బెదిరేది లేదని దిలీప్ కొణతాల తెలిపారు. ఈ మేరకు శుక్రవారం ఆయన ట్వీట్ చేశారు. తనకు న్యాయస్థానాలపై నమ్మకముందనీ, అసలు దోషుల భరతం పడతానని హెచ్చరించారు. తానెప్పటికీ తెలంగాణ ప్రయోజనాల కోసమే పని చేస్తామని చెప్పారు. సీఎం రేవంత్ రెడ్డి ప్రోద్బలంతోనే తనపై కేసు పెట్టారని ఆరోపించారు. రవాణాశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అధికారిక వాట్సప్ గ్రూప్‌లో ఆర్టీసీ కొత్త లోగో అంటూ పంపిన ఇమేజ్‌ను మీడియా మిత్రుల ద్వారా రూఢీ చేసుకున్నట్టు తెలిపారు. పాత ఆర్టీసీ లోగోలో ఉన్న చార్మినార్, కాకతీయ తోరణం కొత్త లోగోలో లేకపోవడాన్ని విమర్శిస్తూ సోషల్ మీడియాల పోస్ట్ పెట్టినట్టు తెలిపారు. ఒక రోజు తర్వాత ఆర్టీసీ ఉన్నతాధికారులు తనను సంప్రదించి తాము ఇంకా కొత్త లోగో ఖరారు చేయలేదని వివరణ ఇవ్వడంతో తన సోషల్ మీడియా నుంచి ఆ పోస్టులు తొలగించినట్టు చెప్పారు. అయినప్పటికీ రేవంత్ సర్కార్ తనపైనా, తన మిత్రుడు హరీశ్ రెడ్డిపై తప్పుడు కేసు బనాయించిందని తెలిపారు. కాంగ్రెస్ అనుకూల మీడియా సంస్థలు ఎన్‌టీవీ, వీ6, బిగ్ టీవీలు కూడా తప్పుడు లోగోలను ప్రచురించాయని తెలిపారు. ఎన్‌టీవీ తన సోషల్ మీడియాలో షేర్ చేసిన లోగోనే తాను షేర్ చేశాననీ, ఆ టీవీని ముట్టుకోని ఆర్టీసీ అధికారులు... తనపై మాత్రమే కేసులు పెట్టారని తెలిపారు.

టీఎస్‌ఎండీసీలో ఆరుగురు అధికారులపై వేటు

- మాతృసంస్థకు ముగ్గురు జీఎంలు, ముగ్గురు పీఓలు

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

తెలంగాణ రాష్ట్ర మినరల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్(టీఎస్ఎండీసీ)లో పనిచేస్తున్న ఉద్యోగుల అవినీతిపై రాష్ట్ర సర్కారు చర్యలకు పూనుకున్నది. అవినీతి ఆరోపణల నేపథ్యంలో ముగ్గురు జీఎంలు, మరో ముగ్గురు పీఓలపై ప్రభుత్వం వేటేసింది. వారిలో డిప్యూటేషన్‌పై జీఎంలుగా పనిచేస్తున్న పాండురంగారావు, దేవేందర్‌రెడ్డి, ప్రశాంతితో పాటు ప్రాజెక్టు ఆఫీసర్స్ (పిఓలు) దశరథం, తోట శ్రీధర్, సూపరింటెండెంట్ శ్రీనివాస్ ఉన్నారు. వారిని మాతృసంస్థకు పంపుతూ రాష్ట్ర సర్కారు ఉత్తర్వులను జారీ చేసింది. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి అవినీతి, అక్రమాలకు పాల్పడిన అధికారులపై చర్యలు తీసుకుంటున్న విషయం విదితమే.

టిమ్స్ ఆస్పత్రులపై ...

- కోమటిరెడ్డి వెంకటరెడ్డికి కనీస అవగాహన లేదు

-మాజీ మంత్రి హరీశ్‌రావు

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

టిమ్స్ ఆస్పత్రుల పట్ల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డికి కనీస అవగాహన లేదని మాజీ మంత్రి, బీఆర్ఎస్ నేత హరీశ్ రావు విమర్శించారు. ఈ మేరకు శుక్రవారం ఎక్స్‌లో అయన ట్వీట్ చేశారు. బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా టిమ్స్ ఆస్పత్రుల నిర్మాణాలు చేపట్టిందని గుర్తు చేశారు. జనాభా అవసరాలకు అనుగుణంగా, అత్యాధునిక, నాణ్యమైన వైద్యాన్ని పేద ప్రజలకు అందించేందుకు మాజీ సీఎం కేసీఆర్ ఆలోచనతో హైదరాబాద్‌కు నలువైపులా ఆయా టిమ్స్ ఆస్పత్రులను ఏర్పాటు చేసినట్టు తెలిపారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక ఐదు నెలలుగా ఆ నిర్మాణాలను, పనుల పర్యవేక్షణను గాలి కొదిలేసిందని విమర్శించారు. వాటి నిర్మాణాలను త్వరగా పూర్తిచేసి ప్రజలకు అందుబాటులోకి తేవాలనే ఆలోచన సర్కారుకు లేదని వాపోయారు. ఆయా నిర్మాణాలపై కనీస అవగాహన లేకుండా రోడ్లు, భవనాల శాఖ మంత్రి మాట్లాడటం దురదష్టకరమని పేర్కొన్నారు. టిమ్స్ ఎల్బీనగర్ ఆస్పత్రి నిర్మాణం జి ప్లస్ 14 అంతస్తులు మాత్రమేనని స్పష్టం చేశారు. అయితే 27 అంతస్తులు అని మాట్లాడడం అవగాహనా రాహిత్యానికి నిదర్శనమని ఎద్దేవా చేశారు.

విద్యార్థుల జీవితాలతో ఇంటర్ బోర్డు చెలగాటం

- సిల్వేరి సంహితకు తీవ్ర అన్యాయం
- వచ్చిన మార్కులు 97, వేసిన మార్కులు 77
- రీవెరిఫికేషన్‌లోనూ అవే మార్కులంటూ వెల్లడి

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

విద్యార్థుల జీవితాలతో ఇంటర్ బోర్డు అధికారులు చెలగాటమాడారు. మూల్యాంకనంలో చేసిన తప్పిదానికి ఇంటర్ ద్వితీయ సంవత్సరం చదివిన సిల్వేరు సంహిత తీవ్రంగా నష్టపోయారు. ఆమె ద్వితీయ సంవత్సరం కామర్స్ అండ్ అకౌంటెన్సీ సబ్జెక్టులో 97 మార్కులు సాధిస్తే మూల్యాంకనం చేసిన అధ్యాపకులు మాత్రం 77 మార్కులు వేశారు. ఇంటర్ ప్రథమ సంవత్సరంలో ఇంగ్లీష్‌లో 93, తెలుగులో 93, మ్యాథమెటిక్స్ ఏలో 45, మ్యాథమెటిక్స్ బీలో 42, ఎకనామిక్స్‌లో 95, కామర్స్ అండ్ అకౌంటెన్సీలో 98 మార్కులు సాధించారు. ద్వితీయ సంవత్సరంలో ఇంగ్లీష్‌లో 92, తెలుగులో 99, మ్యాథమెటిక్స్ ఏలో 46, మ్యాథమెటిక్స్ బీలో 47, ఎకనామిక్స్‌లో 99 మార్కులను పొందారు. కానీ ద్వితీయ సంవత్సరం కామర్స్ అండ్ అకౌంటెన్సీలో మాత్రం 77 మార్కులు వచ్చాయి. ఇంటర్ ఫలితాలను చూసి ఆమె తీవ్ర దిగ్భ్రాంతికి లోనయ్యారు. ఆమె చదివిన కాలేజీ అధ్యాపకులు కూడా షాక్‌కు గురయ్యారు. రీవెరిఫికేషన్‌కు దరఖాస్తు చేయాలని సూచించారు. దీంతో ఆమె రీవెరిఫికేషన్‌కు దరఖాస్తు చేశారు. కానీ ఆమెకు రీవెరిఫికేషన్‌లోనూ 77 మార్కులే వచ్చాయంటూ ఇంటర్ బోర్డు ప్రకటించింది. కానీ ఆమె రాసిన జవాబు పత్రాన్ని గమనిస్తే మూల్యాంకనం చేసిన అధ్యాపకులు తీవ్ర తప్పిదం చేశారు. తొలుత 97 మార్కులు వేసి దాన్ని 77 మార్కులకు తగ్గించడం గమనార్హం. ప్రతి ప్రశ్నకు తొలుత వేసిన మార్కులను చేరిపేసి తర్వాత మళ్లీ మార్కులు వేయడమే అందుకు నిదర్శనం. ఇంటర్ బోర్డు అధికారులు సిల్వేరు సంహితకు న్యాయం చేయాలనీ, ఆ సబ్జెక్టులో ఆమె సాధించిన 97 మార్కులను వేయాలని టిగ్లా ప్రధాన కార్యదర్శి మాచర్ల రామకృష్ణగౌడ్ కోరారు.



నేడే ఆరో దశ పోలింగ్

- ఎనిమిది రాష్ట్రాల్లో 58 లోక్‌సభ స్థానాలు
- ఒడిశాలో 42 అసెంబ్లీ స్థానాలకు..
- 11.13 కోట్ల ఓటర్లు.. 1.14 లక్షల పోలింగ్ కేంద్రాలు

నవతెలంగాణ-న్యూఢిల్లీ బ్యూరో

ఆరో దశ పోలింగ్‌కు సర్వం సిద్ధమైంది. దేశవ్యాప్తంగా ఎనిమిది రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాలలో 58 లోక్‌సభ స్థానాలకు నేడు ఉదయం 7 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు పోలింగ్ జరగనుంది. ఈ స్థానాల్లో 49 జనరల్, రెండు ఎస్టీ, ఏడు ఎస్సీ స్థానాలు ఉన్నాయి. 889 మంది అభ్యర్థులు పోటీ చేయనున్నారు. అలాగే ఒడిశాలో పోలింగ్ జరిగే 42 అసెంబ్లీ స్థానాల్లో 31 జనరల్, ఐదు ఎస్టీ, ఆరు ఎస్సీ స్థానాలు ఉన్నాయి. ఈ దశలో మొత్తం 11.13 కోట్ల ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకోనున్నారు. అందులో 5.84 కోట్ల మంది పురుషులు, 5.29 కోట్ల మంది మహిళలు, 5120 మంది ట్రాన్స్ జండర్ ఓటర్లు ఉన్నారు. 8.93 లక్షల మంది 85 ఏళ్ళ పైబడినవారు, 23.659 మంది వందేండ్ల పైబడిన వారున్నారు. 9.58 లక్షల మంది వికలాంగ ఓటర్లున్నారు. 1.14 లక్షల పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు కేంద్ర ఎన్నికల సంఘం తెలిపింది. 184 మంది పరిశీలకులు ఉన్నారు. అందులో 66 సాధారణ, 35 మంది పోలీసు, 83 వ్యయ పరిశీలకులు బాధ్యతలు నిర్వహిస్తున్నారు. 2,222 మంది ఫ్లయింగ్ స్క్వాడ్స్, 2,295 మంది స్టాటిక్ సర్వేలెన్స్ టీమ్స్, 819 వీడియో సర్వేలెన్స్ టీమ్స్, 569 వీడియో వ్యూవింగ్ టీమ్స్ ఎన్నికల విధుల్లో ఉన్నాయి. 927 అంతరాష్ట్ర, 257 అంతర్జాతీయ సరిహద్దుల చెక్ పోస్టల వద్ద తనిఖీలు ఏర్పాటు చేశారు. 20 ప్రత్యేక రైళ్ల ఏర్పాటు చేసినట్లు ఈసీ తెలిపింది.

విశ్వసనీయత లోపించిన ఎన్నికల ప్రక్రియ



ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేసేలా బీజేపీ తీరు

నిబంధనలను ఉల్లంఘిస్తూ ప్రచారాలు
కాషాయపార్టీ తీరుపై రాజకీయ విశ్లేషకులు, మేధావుల ఆందోళన

న్యూఢిల్లీ : భారత్‌లో ప్రస్తుతం లోక్‌సభ ఎన్నికలు ముగియటానికి మరో రెండు దశలు మిగిలి ఉన్నాయి. ఏడు దశల ఎన్నికల్లో భాగంగా ఐదు ఇప్పటికే ముగిశాయి. అయితే, ఎన్నికలకు ముందు నుంచి ఇప్పటి వరకు జరిగిన ఘటనలు, నెలకొన్న పరిస్థితులు మాత్రం ప్రజల్లో, రాజకీయ వర్గాల్లో ఆందోళనను రేకెత్తిస్తున్నాయి. ఈ సారి జరుగుతున్న లోక్‌సభ ఎన్నికల తీరు, ప్రక్రియ విశ్వసనీయతను కోల్పోయిన విధంగా కనిపిస్తున్నదని రాజకీయ విశ్లేషకులు, మేధావులు అంటున్నారు. గతంలో ఎన్నడూ లేనంతగా ఇది కనిపిస్తున్నదని కొన్ని ఘటనలను ఉటంకిస్తూ వారు చెప్తున్నారు. ముఖ్యంగా, ఎన్నికల నిబంధనలను ఉల్లంఘిస్తూ బీజేపీ ప్రచారాలు సాగించిందని అంటున్నారు.

ఎన్నికల సంఘం (ఈసీ) కొన్ని విషయాల్లో వ్యవహరించిన విధానం ఆశ్చర్యం కలిగిస్తున్నదనీ, అధికార పార్టీ విషయంలో ఒకలా.. ప్రతిపక్షాల విషయంలో మరొకలా వ్యవహరిస్తున్నదనే ఆందోళనను రాజకీయ పార్టీల నాయకులు వ్యక్తం చేస్తున్నారు. ఎన్నికల్లో అవకతవకలకు వ్యతిరేకంగా పౌర సమాజం, ఎన్నికల సంఘం విజయవంతంగా ఉద్యమించాయి. అయితే, రాజకీయ పార్టీలు ఎన్నికలను ఊపందుకునే తాజా సానుభూతి గురించి ఆలోచించాయి. ఓటర్లకు నగదు, మద్యం ప్రవాహంతో పాటు.. నియోజకవర్గాలలో భావోద్వేగ ప్రచారాలు సాగించిన సందర్భాలూ కనిపించాయి. కొన్నిసార్లు అల్లర్లు కూడా జరిగాయి. పార్టీలు ప్రత్యర్థి కుల, వర్గ, మత కలయికలను విచ్ఛిన్నం చేయటానికి ప్రయత్నించాయి.పార్టీలు తమ వార్షిక నివేదికలలో వెల్లడించిన మొత్తాల కంటే ప్రచారానికి చాలా ఎక్కువ ఖర్చు చేయడం ప్రారంభించాయి.

మొదటి ఐదు దశల్లో ఇవి స్పష్టంగా కనిపించాయి. ఆధునిక దుష్ప్రవర్తనలు (అధికంగా ఖర్చు చేయటం, తప్పుడు సమాచారం, ద్వేషపూరిత ప్రసంగాలు వంటివి) కొనసాగాయి. కొన్ని చోట్ల బూత్‌లు స్వాధీనం చేసుకోవటం, ఓటర్లను బెదిరించటం వంటివి చోటు చేసుకున్నాయి. ఇక ఎన్నికల ముందు ముఖ్యమంత్రులను అరెస్టు చేయటం, తిరుగుబాటు వర్గాలు పార్టీ చిహ్నాలను కైవసం చేసుకోవటం, ఓటింగ్‌కు ముందే అభ్యర్థులను అప్రతిహతంగా విజేతలుగా ప్రకటించడం వంటి సంఘటనలను రాజకీయ విశ్లేషకులు గుర్తు చేస్తున్నారు.

ఓటరుపై అణచివేత

రాజకీయ పార్టీలనే కాకుండా ఓటరు పైనా తన కుయుక్తులను బీజేపీ అమలు చేసిందని ప్రతిపక్ష పార్టీల నాయకులు ఆరోపిస్తున్నారు. ఓటరు జాబితాల నుంచి పేర్లు తొలగించటం, ఓటర్లను బెదిరించటం, డబ్బులు విచ్చలవిడిగా పంచటం, మద్యాన్ని ఏరులా పారించటం ఇందులో భాగమని వారు చెప్తున్నారు. కొన్ని ప్రదేశాల్లో బీజేపీ నాయకులు ఓటర్లను అడ్డుకున్నట్టు, తమకు ఓటు వేయకపోతే దాడులు చేసినట్టు కూడా కొన్ని వార్తలు వచ్చాయని వారు చెప్తున్నారు.

ప్రతిపక్షాలపై అణిచివేతలు

మోడీ పాలనలో ప్రతిపక్షాలపై అణచివేతలు ఎక్కువయ్యాయని విశ్లేషకులు చెప్తున్నారు. ఎన్నికలకు ముందు సీఎంలు, ఆయా రాష్ట్రాల మంత్రులు, కీలక రాజకీయ నాయకుల అరెస్టులు చోటు చేసుకున్నాయని అంటున్నారు. ఫలితంగా ప్రతిపక్ష పార్టీలను రాజకీయంగా నిరోధించవచ్చనే ఆలోచనను బీజేపీ చేసిందని ప్రతిపక్ష పార్టీల నాయకులు ఆరోపిస్తున్నారు.

పార్టీల్లో చీలికలు

ఏఐఏడీఎంకే, ఎన్సీపీ, శివసేన వంటి ప్రాంతీయ పార్టీల్లో చీలికలకు బీజేపీ కుట్రలు పన్నిందని వారు చెప్తున్నారు. ఆయా పార్టీల్లో తనకు మద్దతుగా నిలిచే ఏదో ఒక వర్గానికి బాసటగా నిలుస్తూ.. తిరుగుబాటు వర్గాలకు ఎన్నికల గుర్తులు లభించేలా తెరవెనక ప్రయత్నాలను కాషాయపార్టీ గట్టిగానే చేసిందని వారు గుర్తు చేస్తున్నారు. అలాగే, ఎన్నికలకు ముందు కాంగ్రెస్ లాంటి పార్టీల ఖాతాను స్తంభింపజేసి ఆర్థికంగా దెబ్బతీయాలని మోడీ సర్కారు భావించి, తన ప్రయత్నాన్ని అమలుపర్చిందని చెప్తున్నారు. గుజరాత్, మధ్యప్రదేశ్ వంటి రాష్ట్రాల్లోని కొన్ని సీట్లలో ప్రత్యర్థి అభ్యర్థులు బలవంతంగా తప్పుకున్నారనీ, దీని వెనక కూడా బీజేపీతో పాటు దాని అనుకూల హిందూత్వ శక్తుల ప్రయత్నాలు ఉన్నాయని విపక్షాలు బలంగా వాదిస్తున్నాయి.

ఓటు.. తారుమారు

కొందరు పార్టీ కార్యకర్తలు ఒకటి కంటే ఎక్కువ ఓట్లు వేస్తున్నారని కొన్ని వార్త కథనాలు కూడా వచ్చాయి. ఎవరికి ఓటు వేయాలో ప్రజలకు పోలింగ్ ఏజెంట్లు చెప్పిన వీడియోలు కూడా సామాజిక మాధ్యమాల్లో వైరల్‌గా మారాయని అంటున్నారు. ఇక బీజేపీ మాత్రం ఒక అడుగు ముందుకేసి..మోడీ ఫోటోలతో ఓటరు స్లిప్పులు పంచిందని చెప్తున్నారు. కొన్ని బీజేపీ అనుకూల సర్వే, వార్తా సంస్థలు ఒక ప్రత్యేక అజెండాతో కాషాయపార్టీకి అనుకూలంగా ఎగ్జిట్ పోల్ డేటాను విడుదల చేసి ప్రజలను ప్రభావితం చేశాయని కొందరు విశ్లేషకులు చెప్తున్నారు. ఈవీఎంలు, పోస్టల్ ఓట్లలో తప్పులు, స్ట్రాంగ్ రూమ్‌ల వద్ద భద్రతా వైఫల్యం వంటి వాటిని కూడా ఎన్నికల ప్రక్రియపై విశ్వసనీయత లోపించటానికి కారణాలుగా రాజకీయవేత్తలు, మేధావులు ఉదహరిస్తున్నారు.

మోడల్ కోడ్ ఉల్లంఘనలు

ఎన్నికల నియమావళి కోడ్‌ను ఉల్లంఘిస్తూ బీజేపీ అనేక చర్యలకు దిగిందనీ, ముఖ్యంగా, ద్వేషపూరిత ప్రసంగాలు, అతిగా ఖర్చు చేయటం, పార్టీ ప్రచారానికి ప్రజా నిధుల వినియోగం, ఓటింగ్ రోజు కూడా ప్రచారం జరపటం వంటివి చేసి బీజేపీ ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేసిందని వారు అంటున్నారు.



'బాయ్‌కాట్ ఎలక్షన్స్'

- ఢిల్లీ యూనివర్సిటీ గోడలపై నినాదాలు స్ప్రే
- తమ పనేనన్న బీఎస్‌సీఈఎం
- రెండు ఎఫ్ఐఆర్‌లు నమోదు.. దర్యాప్తు షురూ

న్యూఢిల్లీ : దేశ రాజధానిలో లోక్‌సభ ఎన్నికలకు ముందు కలకలం చోటు చేసుకున్నది. ఢిల్లీ యూనివర్శిటీ ప్రాంతంలో ఎన్నికలను బహిష్కరించాలంటూ, నక్సలిజాన్ని ప్రశంసిస్తూ కొన్ని నినాదాలు గోడలపై స్ప్రే చేసి కనబడ్డాయి. ఈ విషయాన్ని అధికారులు తెలిపారు. ఈ ఘటనకు సంబంధించి ఢిల్లీ పోలీసులు రెండు ఎఫ్ఐఆర్‌లు నమోదు చేశారు. గురువారం ఉదయం పెట్రోలింగ్ చేస్తున్న సమయంలో ఆ ప్రాంతంలో రాసిన నినాదాలను గమనించినట్టు పోలీసులు తెలిపారు. యూనివర్సిటీ గోడలు, పోలీసు బారికేడ్లపై 'బాయ్‌కాట్ ఎలక్షన్స్, జాయిన్ న్యూ డెమోక్రసీ (ఎన్నికలు బహిష్కరించండి, కొత్త ప్రజాస్వామ్యంలో చేరండి)', 'లాంగ్ లివ్ నక్సల్బరీ' వంటి నినాదాల రాతలు కనిపించాయి. కాగా, స్వయం ప్రకటిత యువజన సంస్థ భగత్ సింగ్ ఛత్ర ఏక్తా మంచ్(బీఎస్‌సీఈఎం) ఈ నినాదాలకు బాధ్యత వహించింది. యూనివర్శిటీ గోడలపై స్ప్రే చేసిన నినాదాల ఫొటోలను బీఎస్‌సీఈఎం తన ఇన్‌స్టాగ్రామ్ పేజీలో పోస్ట్ చేసింది. ఆస్తి పరువు నష్టం నిరోధక చట్టం కింద రెండు ఎఫ్ఐఆర్‌లు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు ప్రారంభించారు. కాగా, ఢిల్లీలోని మొత్తం ఏడు పార్లమెంట్ స్థానాల్లో లోక్‌సభ ఎన్నికలు నేడు జరగనున్నాయి. జూన్ 4న ఓట్ల లెక్కింపు జరిగి ఫలితాలు వెలువడన్నాయి.

88 సీట్లలో
ఐదేండ్ల కంటే తగ్గిన ఓటింగ్ శాతం

ఈ ఏడాది (2024)లో ఏడు దశల్లో లోక్‌సభ ఎన్నికలు జరుగుతున్నాయి. ఏప్రిల్ 19 నుంచి మే 20 వరకు ఐదు దశల్లో ఎన్నికల పోలింగ్ జరిగింది. ఈ దశల్లో జరిగిన పోలింగ్ శాతం విశ్లేషణ 2019లోని 409 సీట్లలో డేటాతో సరిపోల్చుకుంటే.. ఈ ఎన్నికల్లో పోలింగ్ శాతం తగ్గిందని కొన్ని సర్వేలు తెలిపాయి. ఈ ఎన్నికల్లో దాదాపు ఓటింగ్ శాతం తగ్గిందని తాజా సర్వేలు చెబుతున్నాయి. గత ఎన్నికలతో పోల్చితే ఈసారి 88 స్థానాల్లో (సుమారు ఐదింటిలో ఒకటి కంటే ఎక్కువ స్థానాల్లో) తక్కువశాతం పోలింగ్ నమోదైందని సర్వేలు వెల్లడించాయి.



తక్కువ ఓటింగ్ శాతం నమోదవ్వడం, లేదా ప్రత్యేకించి కొన్ని స్థానాల్లో అసలు జాబితాలోనే తక్కువ ఓట్లు ఉండడం వంటివి పరిశీలిస్తే కొన్ని రాష్ట్రాల్లో తేడాలున్నాయి. ఉదాహరణకు కేరళలోని మొత్తం 20 స్థానాల్లో ఓటింగ్ శాతం తగ్గింది. అలాగే ఉత్తరాఖండ్‌లో కూడా మొత్తం ఐదు స్థానాల్లో తక్కువ ఓటింగ్ నమోదైంది. ఇక ఈ రాష్ట్రంలో కనీసం ఆరు స్థానాల్లో మూడింటిలో తక్కువమంది ఓటు వేశారు. అలాగే రాజస్థాన్, తమిళనాడు రాష్ట్రాల్లో దాదాపు సగం స్థానాల్లో ఓటర్ల సంఖ్య గతం కన్నా తగ్గిపోయింది. ఈ రెండు రాష్ట్రాల్లో కనీసం 90 శాతం స్థానాల్లో తక్కువ పోలింగ్ నమోదైంది. ఇక ఉత్తరప్రదేశ్, మధ్యప్రదేశ్‌లలో కూడా మూడొంతుల స్థానాల్లో పోలింగ్ శాతం తక్కువగా నమోదైంది. అయితే హిందీ భాషా రాష్ట్రాల్లో కేవలం మూడింట ఒక వంతు సీట్లలో మాత్రమే 2019 కంటే తక్కువ ఓట్లను నమోదు చేశాయి.

గుజరాత్‌లో ఒక్కో స్థానంలో 25 శాతం మేర తగ్గిన పోలింగ్

గుజరాత్, పశ్చిమబెంగాల్‌లలో 2019 ఎన్నికలతో పోల్చితే దాదాపు అన్ని సీట్లలో తక్కువ పోలింగ్ నమోదైందని సర్వేలు తెలిపాయి. బెంగాల్లో ఓటర్ల సంఖ్య పెరిగినా కానీ పోలింగ్ శాతం మాత్రం ఆ రాష్ట్రంలో తగ్గింది. ఇక గుజరాత్‌లో నాలుగో వంతు స్థానాల్లో తక్కువ ఓట్లు పోలయ్యాయి. బీహార్‌లో చూస్తే 24కు గాను 21 స్థానాల్లో 2019 కంటే తక్కువ పోలింగ్ నమోదైంది.

మహారాష్ట్రలో 48 స్థానాలకు గాను 20 స్థానాల్లో తక్కువ పోలింగ్ నమోదైంది. ఆసక్తికరమైన విషయం ఏమిటంటే.. దేశవ్యాప్తంగా 2019 కంటే తక్కువ ఓటర్లు కలిగిన ఆరు స్థానాల్లో ఐదు మహారాష్ట్రలోనే ఉన్నాయి. వీటిల్లో పూణె, ముంబౌ సౌత్ నియోజకవర్గాలు కూడా ఉన్నాయి.

ఆంధ్రప్రదేశ్, జార్ఖండ్, కర్నాటక, ఒడిశా, తెలంగాణ, పశ్చిమబెంగాల్ 2019 కంటే ఈసారి తక్కువ ఓట్లు కలిగిన స్థానాలు లేవు. అయితే వాటిల్లో కొన్ని స్థానాల్లో తక్కువ ఓటింగ్ నమోదైంది. దేశంలో ఒక్క ఛత్తీస్‌గఢ్ రాష్ట్రంలో మాత్రం పోలింగ్ శాతంతోపాటు, తక్కువ ఓటర్ల సంఖ్య కలిగిన నియోజకవర్గాలు ఉన్నాయి.

కవితకు బెయిల్‌పై
విచారణ వాయిదా

- ఆమె పాత్రపై జూన్ 7న చార్జిషీట్ దాఖలు చేయండి
- 50 మందిలో కవిత ఒక్కరే మహిళ
- బెయిల్ ఇవ్వండి : విక్రమ్ చౌదరి



నవతెలంగాణ-న్యూఢిల్లీ బ్యూరో

ఢిల్లీ మద్యం కుంభకోణంలో అరెస్టై తీహార్ జైలులో ఉన్న బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత దాఖలు చేసిన బెయిల్ పిటిషన్‌పై విచారణ ఈనెల 27కు వాయిదా పడింది. ఈనెల 27, 28 (సోమ, మంగళవారం) తేదీల్లో ఈడీ, సీబీఐల సుదీర్ఘ వాదనలు వింటామని ఢిల్లీ హైకోర్టు స్పష్టం చేసింది. లిక్కర్ స్కాంలో ఈడీ, సీబీఐ కేసుల్లో బెయిల్ మంజూరు, అలాగే కవిత అరెస్టుకు ట్రయల్ కోర్టు సీబీఐకి అనుమతి, కస్టడీ ఇవ్వడాన్ని సవాల్ చేస్తూ కవిత ఢిల్లీ హైకోర్టులో వేర్వేరుగా పిటిషన్లు దాఖలు చేశారు. ఈ పిటిషన్లపై శుక్రవారం జస్టిస్ స్వర్ణకాంత శర్మతో కూడిన ఏకసభ్య ధర్మాసనం విచారణ చేపట్టింది. ఈడీ తరపు న్యాయవాది జోహెబ్ హుస్సేన్, సీబీఐ తరపున పబ్లిక్ ప్రాసిక్యూటర్, కవిత తరపు సీనియర్ న్యాయవాది విక్రమ్ చౌదరి హాజరయ్యారు. ఈడీ కేసులో కవిత బెయిల్ పిటిషన్‌పై కౌంటర్ దాఖలు చేసినట్లు జోహెబ్ హుస్సేన్ కోర్టుకు నివేదించారు. సీబీఐ కేసులో కవిత పిటిషన్ పై శనివారం కౌంటర్ దాఖలు చేస్తామని పబ్లిక్ ప్రాసిక్యూటర్ తెలిపారు. లిక్కర్ స్కాంలో కవిత పాత్రపై జూన్ 7న సప్లిమెంటరీ చార్జిషీట్ దాఖలు చేయనున్నట్లు కోర్టుకు నివేదించారు.

50 మంది నిందితుల్లో కవిత ఒక్కరే మహిళ

ఢిల్లీ లిక్కర్ స్కాంలో దర్యాప్తు సంస్థలు దాఖలు చేసిన చార్జిషీట్లలో మొత్తం 50 మంది నిందితుల్లో కవిత ఒక్కరే మహిళ అని, మహిళా చట్టాలను పరిగణనలోకి తీసుకొని ఆమెకు బెయిల్ ఇవ్వాలని ఆమె తరపు న్యాయవాది విక్రమ్ చౌదరి హైకోర్టును విజ్ఞప్తి చేశారు. కవిత అరెస్టులో అనేక చట్టపరమైన ఉల్లంఘనలు జరిగాయని కోర్టు దృష్టికి తీసుకెళ్లారు. వీటిపై సుప్రీం కోర్టులో ఆర్టికల్ 32 కింద పిటిషన్ దాఖలు చేశామని, ఆ కేసు జూలైకి వాయిదా పడిందన్నారు.

పరువు నష్టం కేసులో | నిర్ధారించిన ఢిల్లీ కోర్టు
మేధా పాట్కర్ దోషి

నవతెలంగాణ-న్యూఢిల్లీ బ్యూరో

ఢిల్లీ లెఫ్టినెంట్ గవర్నర్ వీకే సక్సేనా పెట్టిన పరువు నష్టం కేసులో మేధా పాట్కర్‌ను ఢిల్లీ కోర్టు దోషిగా నిర్ధారించింది. శుక్రవారం ఢిల్లీ కోర్టు నర్మదా బచావో ఆందోళన్ నాయకురాలు మేధా పాట్కర్‌పై 2001లో వినయ్ కుమార్ సక్సేనా దాఖలు చేసిన క్రిమినల్ పరువు నష్టం కేసులో ఆమెను దోషిగా నిర్ధారించింది. ప్రస్తుతం వీకే సక్సేనా ఢిల్లీ లెఫ్టినెంట్ గవర్నర్‌గా ఉన్నారు. ఐపీసీ, 1860లోని సెక్షన్ 500 ప్రకారం సాకేత్ కోర్టుల మెట్రోపాలిటన్ మేజిస్ట్రేట్ రాఘవ్ శర్మ నేరపూరిత పరువు నష్టం నేరానికి పాట్కర్‌ను దోషిగా నిర్ధారించారు. 2001లో సక్సేనా పాట్కర్‌పై కేసు పెట్టారు. అప్పుడు ఆయన అహ్మదాబాద్‌కు చెందిన ఎన్జీవో నేషనల్ కౌన్సిల్ ఫర్ సివిల్ లిబర్టీస్ చీఫ్‌గా ఉన్నారు. 2000 నవంబరు 25 నాటి ప్రెస్ నోట్‌లో "దేశభక్తుడి నిజమైన ముఖం" శీర్షికతో వెలువడిన వార్త వల్ల పట్కర్‌పై పరువు నష్టం కలిగించినందుకు సక్సేనా కేసు పెట్టారు. ప్రెస్ నోట్‌లో పాట్కర్ "హవాలా లావాదేవీల వల్ల బాధపడ్డ వీకే సక్సేనా స్వయంగా మాలేగావ్‌కు వచ్చి, నర్మదా బచావో ఆందోళన్‌ని మెచ్చుకుని, రూ. 40 వేల చెక్కు ఇచ్చారు. లోక్ సమితి తక్షణమే రసీదు, లేఖను పంపింది. కానీ చెక్కు క్యాష్ చేసుకోలేక బౌన్స్ అయింది. విచారణలో, ఖాతా ఉనికిలో లేదని బ్యాంక్ నివేదించింది" అని పేర్కొన్నారు. సక్సేనా పిరికివాడు, దేశభక్తుడు కాదని తెలిపారు



2001లో ఫిర్యాదు దాఖలు చేసిన తర్వాత, అహ్మదాబాద్‌లోని ఎంఎం కోర్టు ఐపీసీ సెక్షన్ 500 కింద నేరాన్ని పరిగణలోకి తీసుకుంది. పాట్కర్‌పై సీఆర్ పీసీ సెక్షన్ 204 ప్రకారం ప్రక్రియను జారీ చేసింది. 2003 ఫిబ్రవరి 03న, సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు దేశ రాజధానిలోని సీఎంఎం కోర్టుకు ఫిర్యాదును స్వీకరించింది. పాట్కర్ చర్యలు ఉద్దేశపూర్వకంగా, దురుద్దేశపూర్వకంగా ఉన్నాయని, సక్సేనా మంచి పేరును చెడగొట్టే లక్ష్యంతో ఉన్నాయని ఆయన స్థాయి, క్రెడిట్‌కు గణనీయమైన హాని కలిగించిందని న్యాయమూర్తి అన్నారు. మే 30న శిక్షపై వాదనలు వినిపించనున్నారు.

గరిష్ట స్థాయికి ద్రవ్యోల్బణం, నిరుద్యోగం

- బీజేపీపై ఆగ్రహంతో ప్రజలు
- రాజ్యాంగ రక్షణకు ఎన్నికలు : ఎస్పీ చీఫ్ అఖిలేశ్ యాదవ్

లక్నో : లోక్‌సభ ఎన్నికల ప్రచారంలో భాగంగా సమాజ్‌వాదీ పార్టీ(ఎస్పీ) అధినేత అఖిలేశ్ యాదవ్ ద్రవ్యోల్బణం, నిరుద్యోగం సమస్యల విషయంలో బీజేపీపై తీవ్ర స్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేశాడు. "బీజేపీ ఇచ్చిన ఏ వాగ్దానాలనూ నెరవేర్చనందున ప్రజలు కోపంగా ఉన్నారు. ద్రవ్యోల్బణం, నిరుద్యోగం అన్ని సమయాలలో గరిష్ట స్థాయికి చేరుకున్నది. ఈ ఎన్నికలు హిందూ-ముస్లిం, భారతదేశం-పాకిస్తాన్ గురించి కాదు. రాజ్యాంగాన్ని రక్షించడానికి సంబంధించినవి" అని ఎస్పీ చీఫ్ యూపీలోని జౌన్‌పూర్‌లో విలేకరులతో మాట్లాడుతూ అన్నారు. అణగారిన వర్గాల నుంచి రిజర్వేషన్లను బీజేపీ లాక్కున్నదని ఆయన ఆరోపించారు.

జౌన్‌పూర్ ఎన్నికల పోరు అనేక మలుపులు తిరుగుతూ చివరి నిమిషంలో అభ్యర్థిని మార్చిన బీజేపీ, ఎస్పీ, బీఎస్పీల మధ్య త్రిముఖ పోరుగా మారటం గమనార్హం. జౌన్‌పూర్ యాదవ్‌ల ప్రాబల్యం ఉన్న సీటు. ఇక్కడ ఎస్పీకి సంప్రదాయ ఓటు బ్యాంకు ఉన్నది. 2019లో ఎస్పీ-బీఎస్పీ అభ్యర్థి శ్యామ్ సింగ్ యాదవ్ విజయం సాధించారు. ఆ ఎన్నికల్లో ఆయన 80,936 ఓట్ల తేడాతో బీజేపీ అభ్యర్థి కృష్ణ ప్రతాప్ సింగ్‌పై గెలుపొందారు. 2014 లోక్‌సభ ఎన్నికల్లో బీజేపీ నుంచి కృష్ణ ప్రతాప్ 1,46,310 ఓట్ల తేడాతో విజయం సాధించారు. కాగా, యూపీలో మే 25న జరగనున్న లోక్‌సభ ఎన్నికల్లో ఆరో దశలో భాదోహి, సుల్తాన్‌పూర్, ప్రతాప్‌గఢ్, ఫుల్‌పూర్, అలహాబాద్, అంబేద్కర్ నగర్, శ్రావస్తి, దోమరియాగంజ్, బస్తీ, సంత్ కబీర్ నగర్, లాల్‌గంజ్, అజంగఢ్, జౌన్‌పూర్, మఛ్లిషహర్ లోక్‌సభ స్థానాలు ఉన్నాయి.



రెండు దశాబ్దాల్లో
2.33 మిలియన్ హెక్టార్లలో చెట్లు లాస్

- ప్రభుత్వానికి ఎన్జీటీ నోటీసు

న్యూఢిల్లీ : గత రెండు దశాబ్దాలుగా 2.33 మిలియన్ హెక్టార్లలో చెట్ల విస్తీర్ణం కోల్పోవటంపై నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్ (ఎన్జీటీ) గురువారం ప్రభుత్వానికి నోటీసు జారీ చేసింది. ప్రపంచంలో అటవీ నిర్మూలనలో భారత్ రెండో స్థానంలో ఉన్నదనే వాస్తవాన్ని కూడా ఇది గుర్తించింది. అటవీ నష్టమనేది.. అటవీ సంరక్షణ చట్టం, 1980, వాయు (కాలుష్య నివారణ మరియు నియంత్రణ) చట్టం, 1981, పర్యావరణ పరిరక్షణ చట్టం, 1986ను ఉల్లంఘిస్తున్నదని వివరించింది. జస్టిస్ ప్రకాష్ శ్రీవాస్తవ, జస్టిస్ అరుణ్‌కుమార్ త్యాగి నేతృత్వంలోని ద్విసభ్య ధర్మాసనం (నిపుణుడు డాక్టర్ ఎ. సెంథిల్ వేల్‌తో పాటు) సుమోటోగా తీసుకొని.. పర్యావరణ, అటవీ, వాతావరణ మార్పు మంత్రిత్వ శాఖ, కేంద్ర కాలుష్య నియంత్రణ బోర్డు, సర్వే ఆఫ్ ఇండియాకు నోటీసు జారీ చేసి స్పందించాలని ఆదేశించింది. 2000 నుంచి ఐదేండ్ల వ్యవధిలో, మార్చి 2024 వరకు, ఈశాన్య ప్రాంతాలకు సంబంధించిన నిర్దిష్ట సూచనలతో భారత్‌లో అటవీ విస్తీర్ణం స్థితిని వివరించే నివేదికను సమర్పించాలని ఎన్జీటీ.. సర్వే ఆఫ్ ఇండియా అధిపతిని ఆదేశించింది. తదుపరి విచారణకు కనీసం వారం ముందు నివేదికను సమర్పించాలని తెలిపింది. 2024 గ్లోబల్ ఫారెస్ట్ వాచ్ నివేదిక ప్రకారం.. భారత్ 2000 నుంచి 2.33 మిలియన్ హెక్టార్లలో చెట్లను కోల్పోయింది. ఇది ఆరు శాతం తగ్గుదలకు సమానం. 2001 నుంచి 2023 మధ్యకాలంలో ఐదు రాష్ట్రాలు 60 శాతం చెట్ల నష్టాన్ని చవిచూశాయని ఒక నివేదిక పేర్కొన్నది. అసోం అత్యధిక నష్టాన్ని చవిచూసింది. ఆ తర్వాత మిజోరం, అరుణాచల్ ప్రదేశ్, నాగాలాండ్, మణిపూర్‌లు ఉన్నాయి. ఒక్క అసోంలోనే 324,000 హెక్టార్లలో చెట్లను కోల్పోవటం గమనార్హం.

విమర్శలకూ ఓ హద్దుండాలి..

- బీజేపీ నేతలకు నవీన్ పట్నాయక్ స్ట్రాంగ్ కౌంటర్..!

భువనేశ్వర్ : విమర్శలకూ ఓ హద్దు ఉండాలని, అనారోగ్యం, వృద్ధాప్యంతో ఉన్న తనకు విశ్రాంతి ఇవ్వాలంటూ బీజేపీ నేతలు చేసిన వ్యాఖ్యలపై ఒడిశా సీఎం, బిజూ జనతాదళ్ అధ్యక్షుడు నవీన్ పట్నాయక్ కౌంటర్ ఇచ్చారు. తాను సంపూర్ణ ఆరోగ్యంతో ఉన్నానని, ప్రస్తుత లోక్‌సభ, అసెంబ్లీ ఎన్నికల్లో ప్రచారం చేస్తున్నానని పేర్కొన్నారు. ఈ సందర్భంగా శుక్రవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ బీజేపీ అధ్యక్షుడు జేపీ నడ్డా ఇతర నేతలు తనపై చేస్తున్న అబద్ధాల ప్రచారానికి ఓ హద్దుండాలన్నారు. తాను ఆరోగ్యంతో నెలల తరబడి ఎన్నికల ప్రచారంలో పాల్గొంటున్నట్టు చెప్పారు. తాను ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ సాయంతో వీడియో సందేశాలు విడుదల చేస్తున్నానని ఆరోపణలు చేస్తున్న బీజేపీ నేతలు తమ సొంత ఇంటెలిజెన్స్ వాడాలని హితవు పలికారు.

బిజూ జనతాదళ్ నేత వీకే పాండ్యన్ మాట్లాడుతూ ప్రజాదరణ గల ఒక సీఎంను కించ పర్చడాన్ని రాష్ట్ర ప్రజలు హర్షించరని వ్యాఖ్యానించారు. బీజేపీ నేతల వ్యాఖ్యలు దురదృష్టకరం అని చెప్పారు. ఒడిశా అసెంబ్లీ ఎన్నికల్లో ప్రభుత్వ ఏర్పాటుకు అవసరమైన మెజారిటీ సీట్లు బీజేడీ గెలుచుకుంటుందని విశ్వాసం వ్యక్తం చేశారు.

ప్రశాంత్ కిషోర్ బీజేపీ ఏజెంట్

తేజస్వి యాదవ్

పాట్నా : రాజకీయ వ్యూహకర్త ప్రశాంత్ కిషోర్ బీజేపీ ఏజెంట్ అని ఆర్జేడీ నేత తేజస్వి యాదవ్ అభివర్ణించారు. ఎన్నికల వ్యూహంలో భాగంగా కాషాయ పార్టీ ప్రశాంత్ కిషోర్‌కు నిధులు సమకూరుస్తోందని ఆయన ఆరోపించారు. శుక్రవారం పాట్నాలో విలేకరులతో తేజస్వి యాదవ్ మాట్లాడారు. బీజేపీ ఓటమి బాట పట్టడంతో మూడు, నాలుగు దశల పోలింగ్ అనంతరం ప్రశాంత్ కిషోర్‌ను రప్పించారని అన్నారు. జేడీయూ జాతీయ ఉపాధ్యక్షుడిగా ప్రశాంత్ కిషోర్‌ను నియమించానని నితీష్ కుమార్, కేంద్ర హోంమంత్రి అమిత్ షా సమక్షంలో ప్రకటించినా ఇప్పటి వరకూ అమిత్ షా కానీ, ప్రశాంత్ కిషోర్ కానీ తోసిపుచ్చలేదని చెప్పారు. ప్రశాంత్ కిషోర్ మొదటినుంచీ బీజేపీతో సన్నిహితంగా వ్యవహరిం చారని తెలిపారు. ఆయన ఏ పార్టీలో చేరినా ఆ పార్టీ తుడిచిపెట్టుకుపోతుందని ఎద్దేవా చేశారు. ప్రశాంత్ కిషోర్ తన సొంత పార్టీ జిల్లా అధ్యక్షులకు వేతనాలు చెల్లిస్తూ కొనసాగిస్తున్నారని, ఆయనకు అంత డబ్బు ఎక్కడి నుంచి వస్తోందని ప్రశ్నించారు. ఏటా వివిధ పార్టీలు, వ్యక్తులతో ఆయన పని చేస్తుంటారని, మీ డేటా తీసుకుని మరొకరికి ఇస్తారని ఆరోపించారు.

ప్రతి ఓటమి విజయానికి
పునాది రాయి - స్వామి వివేకానంద

సంపాదకీయం

ఇది పరాకాష్టేమో!



ఎప్పుడో వందేండ్ల క్రితం "మతములన్నియు మాసిపోవును జ్ఞానమొక్కటి నిలిచి వెలుగును " అన్నారు మహాకవి గురజాడ. కానీ, ఇప్పుడు ప్రధాని మోడీ మాటలు వింటుంటే మన గురజాడ ఏమైనా పొరబడ్డాడా?! అనిపిస్తోంది. "మొదట్లో, మా అమ్మ బతికి ఉన్నన్నాళ్లూ ఆమే నాకు జన్మనిచ్చిందేమో అనుకునేవాడిని. అమ్మ వెళ్లిపోయిన తర్వాత, నా మొత్తం అనుభవాలనూ కలిపి చూస్తే నాకు నిశ్చయంగా ఓ విషయం అర్థమయింది. నన్ను ఆ పరమాత్ముడే ఈ లోకానికి పంపించాడు. ఈ శక్తి ఒక భౌతికమైన శరీరంతో వచ్చింది కాదు. ఈ శక్తి ఏదో ఒక పనికోసం ఈశ్వరుడు నాకు ఇచ్చింది. నాకు ఈ జీవితమే కాదు, దయా, ప్రేరణా అన్నీ ఆయనే ఇచ్చాడు. పురుషార్థం సాధించే ఈ సామర్థ్యమూ ఆయనే ఇస్తున్నాడు. నిజానికి నేనేమీ కాను. నేను ఒక పనిముట్టును. నా రూపం ద్వారా ఈశ్వరుడు ఏమి చేయదలచుకున్నాడో అవి చేస్తున్నాడు. అందుకే నేనేమైనా చేస్తున్నానంటే బహుశా ఈశ్వరుడే నాతో చేయిస్తున్నాడని అనుకుంటాను"... న్యూస్ 18 విలేకరి రుబికా లియాఖత్‌తో ఇంటర్వ్యూలో నరేంద్ర మోడీ స్వయంగా అన్న మాటలివి. గురజాడ చెప్పిన జ్ఞానం మనిషి పుట్టుకనూ పరిణామాన్నీ శాస్త్రీయంగా నిర్ధారించినప్పటికీ ఇంకా ఇలాంటి వ్యాఖ్యలు చేయడాన్ని ఏమనాలీ. సాధారణంగా ఇలాంటి మాటలు ఎవరైనా అంటే పిచ్చి ముదిరి పాకాన పడింది అనుకుంటాం. కానీ అన్నది సాక్షాత్తూ ప్రధానమంత్రి గారు కాబట్టి అలా అనుకోలేం! మరి ఏమనుకోవాలీ?

> కండ్లల్లోకి సూటిగా చూస్తూ కూడా ఏ మాత్రం తడబడకుండా పచ్చి అబద్ధాలు చెప్పగల నేర్పరితనం వారిది. తల మీద నిలబడి సేవకులం అంటారు. ఇల్లు గుల్ల చేస్తూ ఇంటికి కాపలా ఉన్నామంటారు. చేతికీ, నోటికీ సంకెళ్లు తగిలించి స్వేచ్ఛ అంటే ఇదేనని నమ్మిస్తుంటారు. అంతటి "జ్ఞానం" వారిది. గురజాడ చెప్పిన జ్ఞానం వేరు. అది సమాజాన్ని ముందుకు నడిపిస్తుంది. సాధారణంగా నడకెప్పుడూ ముందుకే సాగుతుంది. కానీ ఇప్పుడు వెనక్కి నడిపించడమే "జ్ఞానం"గా ఆధిపత్యం చెలాయిస్తోంది. అంతమాత్రాన గురజాడ చెప్పిన జ్ఞానం నిలిచి వెలగక పోలేదు గానీ.. మతములేవియునూ సమసిపోలేదు.

గుంపుల నుండీ, జనపదాల నుండీ, రాచరికాల నుండీ, నియంతృత్వాల నుండీ ప్రజాస్వామ్యాల దాకా పురోగమించామనుకున్నామిన్నాళ్లు. మానవ వికాస చరిత్రను గొప్పగా చెప్పుకున్నామిన్నేళ్లు. కానీ ప్రధాని తన "జన్మ రహస్యం" వెల్లడించాక మనం మళ్లీ వెనక్కి మరలుతున్నామా! తిరోగమనమే పురోగమనమనే భ్రమల్లో తూగుతున్నామా! అని అనిపించక మానదు. ఎప్పుడో మధ్యయుగాల్లో రాజు దైవాంశ సంభూతుడంటే నిజమేనని నమ్మి కొన్ని వేల సంవత్సరాలు బానిసలుగా బతికిందీ సమాజం. కానీ అది అసత్యమని నిరూపించి సమాజ గమనాన్ని నేటి ఆధునిక ప్రజాస్వామ్య యుగానికి నడిపించింది జ్ఞానం. ఇప్పుడీ చారిత్రక పరిణామాన్నే అపహాస్యం చేస్తున్నాయి ప్రధాని వ్యాఖ్యలు. మధ్యయుగాల ఆలోచనా పునాదులపై వెలుస్తున్న ఈ విపరీత ధోరణులు వర్తమానానికి ప్రమాద సంకేతాలు. ఇన్నేండ్లుగా సాధించుకున్న ప్రగతిశీల భావావరణాన్ని పాతాళానికి దిగజార్చే మూఢత్వానికి ప్రతీకలు. అధికార సౌధాలపై కొలువుదీరేందుకు, అసంఖ్యాకులైన శ్రామిక జనావళిని అణచి ఉంచేందుకు మధ్యయుగాల్లో ప్రభువులకు దేవుడే దిక్కయ్యాడు. ఇప్పుడీ నయా ప్రభువులకూ ఆ దేవుడే దిక్కవుతున్నాడు!

వీరి "పరివారం" నుండి ఇలాంటి వింత వ్యాఖ్యలూ విపరీత పోకడలూ కొత్తేమీకాదు గానీ అందులో ఇది పరాకాష్ట. రుజువులకు అతీతమైన జ్ఞానం వీరిది. అది వీరి ఆదిగురువు "వీర"సావర్కార్ బుల్‌బుల్ పిట్ట రెక్కలమీద సవారీ చేస్తూ రోజూ రాత్రి అండమాన్ జైలు నుంచి బొంబాయి వచ్చి వెళ్లేవారని చెప్పడమే కాదు, ఏకంగా దానినొక పాఠ్యాంశంగానే భావితరాలకు బోధిస్తుంది. వినాయకుడికి ఏనుగు తల అమర్చడాన్ని ఉదహరిస్తూ పురాణకాలంలోనే ప్లాస్టిక్ సర్జరీలను నిర్ధారిస్తుంది. రామాయణంలో విమానయానాన్నీ మహాభారతంలో టెస్టుట్యూబ్ బేబీలను దర్శిస్తుంది. అంతెందుకు.. పూరీ జగన్నాథుడినే మోడీ భక్తుడిగా మార్చేస్తుంది. అందువల్ల ఇప్పుడు మోడీ దేవుడి ప్రతినిధిని అని చెప్పుకుంటే అదేమీ పెద్దగా ఆశ్చర్యమనిపించదు. కాకపోతే దేవుడే తననీ లోకానికి పంపించాడని ప్రధాన ఏలికే సెలవిస్తుంటే ఇక ఎన్నికలెందుకు! పనిలోపనిగా ఆయన 2047 దాకా తన అధికారాన్ని పొడిగించుకున్నారు. "దేవుడు నాకు మార్గం చూపిస్తున్నాడు. 2047 నాటికి లక్ష్యాన్ని సాధిస్తానని నాకు పూర్తి విశ్వాసం ఉంది. అప్పటిదాకా రోజుకు 24 గంటలపాటు పనిచేసేలా దేవుడే నన్ను నియమించాడు. ప్రత్యేక కార్యసాధన కోసం భగవంతుడు నన్ను పంపించాడు. దేవుడు నన్ను వెనక్కి పిలవ బోడు. ప్రపంచంలో ఇక్కడ తప్ప మరెక్కడా నాకు చోటులేదు" అని మరో ఇంటర్వ్యూలో కూడా అయన చెప్పుకొచ్చారు. అందు వల్ల "దేవుడు శాసించాడు.. మోడీ పాలిస్తాడు" ఇదే ఇప్పుడు జనం నమ్మాల్సి ఉంది.

అవును నమ్మాల్సిందే. ఎందుకంటే... కండ్లల్లోకి సూటిగా చూస్తూ కూడా ఏ మాత్రం తడబడకుండా పచ్చి అబద్ధాలు చెప్పగల నేర్పరితనం వారిది. తల మీద నిలబడి సేవకులం అంటారు. ఇల్లు గుల్ల చేస్తూ ఇంటికి కాపలా ఉన్నామంటారు. చేతికీ, నోటికీ సంకెళ్లు తగిలించి స్వేచ్ఛ అంటే ఇదేనని నమ్మిస్తుంటారు. అంతటి "జ్ఞానం" వారిది. గురజాడ చెప్పిన జ్ఞానం వేరు. అది సమాజాన్ని ముందుకు నడిపిస్తుంది. సాధారణంగా నడకెప్పుడూ ముందుకే సాగుతుంది. కానీ ఇప్పుడు వెనక్కి నడిపించడమే "జ్ఞానం"గా ఆధిపత్యం చెలాయిస్తోంది. అంతమాత్రాన గురజాడ చెప్పిన జ్ఞానం నిలిచి వెలగక పోలేదు గానీ.. మతములేవియునూ సమసి పోలేదు. సంస్కృతి పేరుతోనో, సంప్రదాయం పేరుతోనో, ఆచారాలు, నమ్మకాలు, విశ్వాసాల పేరుతోనో... తాజాగా మన ప్రధాని చెప్పినట్టు దేవుడి పేరుతోనో మూఢత్వం "వర్ధిల్లు"తూనే ఉంది...

భారతీయ ఉన్నత విద్యలో అతి రాజకీయీకరణ


ఫిలిప్ జీ. ఆల్ట్ బచ్

భారతీయ ఉన్నత విద్య ఎప్పుడూ రాజకీయమవుతూ వస్తున్నది. తమ రాజకీయ జీవికను ముందుకు తీసుకొని వెళ్ళి, తమకు మద్దతును సాధించుకునేందుకు రాజకీయ నాయకులు కళాశాలలు, విశ్వవిద్యాలయాల్ని స్థాపించారు. రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వ అధికారులు కొన్ని సమయాల్లో, రాజకీయంగా ప్రయోజనాలు పొందే అవకాశాలున్న ప్రాంతాల్లో నూతనంగా పోస్ట్ సెకండరీ విద్యా సంస్థలను ఏర్పాటు చేశారు. వాటిలో చాలా సంస్థలను వివిధ సామాజిక - సాంస్కృతిక అంశాల ప్రాతిపదికన ఓటర్ల డిమాండ్లను దృష్టిలో ఉంచుకొని స్థాపించారు. విశ్వవిద్యాలయాలకు పేర్లను పెట్టే, పేర్లు మార్చే రాష్ట్ర ప్రభుత్వాలు తరచుగా రాజకీయలకు ప్రభావితం అవుతున్నాయి. కొన్ని సందర్భాల్లో ప్రొఫెసర్లు, వైస్-ఛాన్సలర్లు, ప్రిన్సిపాళ్ల సామర్థ్యాన్ని పరిగణలోకి తీసుకోకుండానే ఇతర కారణాలతో విద్యా వ్యవస్థలో నియామకాలు లేదా పదోన్నతులు జరిగిపోతున్నాయి. ముఖ్యంగా అనేక అండర్ గ్రాడ్యుయేట్ కళాశాలల్లో విద్యావిషయక (అకడమిక్) స్వేచ్ఛా నిబంధనలను ఎప్పుడూ నికరంగా అనుసరించడం లేదు. ఉపాధ్యాయులు, వారు రాసే విషయంలో గానీ, బోధించే విషయంలో గానీ జాగ్రత్తగానే ఉన్నారు. అయినప్పటికీ, భారతీయ ఉన్నత విద్య, ముఖ్యంగా విశ్వ విద్యాలయాల్లో విద్యా విషయక స్వేచ్ఛ అంతర్జాతీయ నిబంధనల్ని అంటిపెట్టుకొని ఉంటుంది. సాధారణంగా, ప్రొఫెసర్లు వారి అభిప్రాయాల విషయంలో క్రమశిక్షణ పాటించాల్సి ఉంటుందనీ లేదా తాము తొలగించబడతామనే భయం అనేది లేకుండానే స్వేచ్ఛగా బోధించేవారు. వారు తమ పరిశోధనకు సంబంధించిన పని చేసుకొని, దానిని స్వేచ్ఛగా ప్రచురించుకోగలిగే వారు. మీడియాలో స్వేచ్ఛగా రాయడం, బహిరంగ వేదికలపైన స్వేచ్ఛగా మాట్లాడగలిగేవారు. ఉద్యోగస్వామ్యం (బ్యూరోక్రసీ)లో చిక్కుకున్న విశ్వవిద్యాలయాలు కొన్ని సందర్భాల్లో బోధనా సిబ్బందికి చెందిన నియామకాల విషయంలో రాజకీయ జోక్యానికి సంబంధించిన ఆరోపణలు ఎదుర్కొన్నాయి. అయితే ఇప్పటికే ఉన్న బోధనా సిబ్బంది పదోన్నతుల విషయంలో వారు సాపేక్షంగా స్వయం ప్రతిపత్తిని ఉపయోగించారు.


ప్రాథమిక రాజకీయ మార్పు

నిజాయితీగా చెప్పాలంటే, భారతీయ ఉన్నత విద్య ప్రాథమికంగా రాజకీయీకరణ జరిగింది. ఇది, విద్యాసంస్థలకు, విద్యాపరమైన వృత్తికి, సాధారణ మేధో జీవితాలకు తీవ్రమైన పెను ప్రమాదాన్ని కలుగజేస్తుంది. ఈ ధోరణుల్ని, సాధారణంగా సమాజంలో "ఔదార్యం లేని పోకడలలో" భాగంగా చూడవచ్చు. ఇలాంటి పరిణామాలలో భారతదేశం కూడా ఒంటరిగా ఏమీ లేదు. ఏదో ఒక సమయంలో భారతదేశ బలమైన అకడమిక్ భాగస్వాములతో సహా మిగిలిన ప్రపంచం అంతా విద్యా వ్యవస్థలోని ఈ క్షీణతను గమనిస్తుంది. భారతదేశం, ప్రపంచ ఉన్నత విద్యలో ఉన్నత స్థాయిలో ఉండాలని కోరుకునే సమయంలో ఈ క్షీణత వారి నిర్ణయాలను ప్రభావితం చేయవచ్చు.

మార్పుల్లో కొన్ని ఉదాహరణలు

కొద్ది రోజుల క్రితమే, కాంగ్రెస్ పార్టీ నాయకుడు రాహుల్ గాంధీ, రాజకీయ కారణాలతో నియమించబడిన వైస్-ఛాన్సలర్ల గురించి వ్యాఖ్యానించి, తీవ్రమైన విమర్శలను ఎదుర్కొన్నాడు. కానీ వాస్తవం ఏమంటే, భారతీయ జనతాపార్టీ (బీజేపీ) అధికారులు దేశ వ్యాప్తంగా యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ల స్థానాలను, రాజకీయంగా వారికి అనుకూలంగా ఉన్న వ్యక్తులతో భర్తీ చేస్తున్నారు. వారిలో చాలామంది తక్కువ విద్య ఉన్నవారు లేదా ఉన్నత విద్య లేనివారు ఉన్నారు. ఇలా నియమితులైన వారు, తమకు రాజకీయంగా అనుకూలంగా ఉన్న సిబ్బందితో, ఇంకా ఇతర అనేక మార్పుల ద్వారా యూనివర్సిటీలను పునర్నిర్మాణం చేస్తున్నారు. స్వాతంత్ర్యానంతర భారతదేశ చరిత్రలో విద్యా వ్యవస్థలో ఇలాంటి ప్రత్యక్ష జోక్యం సర్వ సాధారణంగా మారిపోవడం ఇదే ప్రథమం. కేరళ, తమిళనాడు, పశ్చిమబెంగాల్, పంజాబ్ లాంటి బీజేపీయేతర రాష్ట్ర ప్రభుత్వాలు, రాష్ట్రాల్లోని యూనివర్సిటీలకు ఛాన్సలర్లుగా

> స్వాతంత్ర్యానంతర భారతదేశ చరిత్రలో విద్యా వ్యవస్థలో ఇలాంటి ప్రత్యక్ష జోక్యం సర్వ సాధారణంగా మారిపోవడం ఇదే ప్రథమం. కేరళ, తమిళనాడు, పశ్చిమబెంగాల్, పంజాబ్ లాంటి బీజేపీయేతర రాష్ట్ర ప్రభుత్వాలు, రాష్ట్రాల్లోని యూనివర్సిటీలకు ఛాన్సలర్లుగా కేంద్ర ప్రభుత్వం చేత నియమించబడిన (వీరికి వైస్-ఛాన్సలర్ల నియామకపు ప్రక్రియను నియంత్రించే అధికారం ఉంటుంది) గవర్నర్లను తొలగించే ప్రయత్నం చేస్తున్నాయి. విద్యాపరమైన స్వేచ్ఛ కూడా దాడికి గురవుతున్నది. ముఖ్యంగా సామాజిక శాస్త్రాలు, మానవీయ శాస్త్రాలలో స్వీయ నిరోధకం (సెల్ఫ్ సెన్సార్ షిప్) సర్వసాధారణంగా మారడం బహుశా అత్యంత దుర్మార్గమైన విషయం.



> నిజాయితీగా చెప్పాలంటే, భారతీయ ఉన్నత విద్య ప్రాథమికంగా రాజకీయీకరణ జరిగింది. ఇది, విద్యాసంస్థలకు, విద్యాపరమైన వృత్తికి, సాధారణ మేధో జీవితాలకు తీవ్రమైన పెను ప్రమాదాన్ని కలుగజేస్తుంది. ఈ ధోరణుల్ని, సాధారణంగా సమాజంలో "ఔదార్యం లేని పోకడలలో" భాగంగా చూడవచ్చు. ఇలాంటి పరిణామాలలో భారతదేశం కూడా ఒంటరిగా ఏమీ లేదు. ఏదో ఒక సమయంలో భారతదేశ బలమైన అకడమిక్ భాగస్వాములతో సహా మిగిలిన ప్రపంచం అంతా విద్యా వ్యవస్థలోని ఈ క్షీణతను గమనిస్తుంది. భారతదేశం, ప్రపంచ ఉన్నత విద్యలో ఉన్నత స్థాయిలో ఉండాలని కోరుకునే సమయంలో ఈ క్షీణత వారి నిర్ణయాలను ప్రభావితం చేయవచ్చు.

కేంద్ర ప్రభుత్వం చేత నియమించబడిన (వీరికి వైస్-ఛాన్సలర్ల నియామకపు ప్రక్రియను నియంత్రించే అధికారం ఉంటుంది) గవర్నర్లను తొలగించే ప్రయత్నం చేస్తున్నాయి. విద్యాపరమైన స్వేచ్ఛ కూడా దాడికి గురవుతున్నది. ముఖ్యంగా సామాజిక శాస్త్రాలు, మానవీయ శాస్త్రాలలో స్వీయ నిరోధకం (సెల్ఫ్ సెన్సార్ షిప్) సర్వసాధారణంగా మారడం బహుశా అత్యంత దుర్మార్గమైన విషయం. రాష్ట్ర అధికారుల నుండి లేదా బీజేపీ అనుకూల మీడియా నుండి తమకు సమస్యలు సృష్టించవచ్చు అని భావించి, పరిశోధనలను ప్రచురించడానికి సీనియర్ విద్యావేత్తలు కూడా భయపడుతున్నారు. ప్రముఖ ప్రొఫెసర్లు వివాదాస్పదమైన విషయాలను ప్రచురించిన సందర్భంలో వారి యూనివర్సిటీలు వారిని రక్షించనటువంటి కేసులు అనేకం ఉన్నాయి. రాజ్యాంగ విలువల స్వేచ్ఛ, పౌరులందరికీ సమానమైన గౌరవం కోసం ప్రయత్నం చేసే రాజకీయాలకు మద్దతిస్తూ తాను బహిరంగంగా రాయడం, యూనివర్సిటీకి ఇబ్బందులు తెచ్చి పెట్టినట్టు ప్రముఖ రాజకీయ శాస్త్రవేత్త ప్రతాప్ భాను మెహతా, 2021లో అశోకా యూనివర్సిటీకి సమర్పించిన తన రాజీనామా లేఖలో పేర్కొన్నారు. తమ స్వతంత్రత కోసం ప్రముఖ గౌరవనీయమైన పత్రికలకు అనుమతులు లేకుండా పోయాయి. భారత విద్యావ్యవస్థకు ఉన్నత స్థాయిలో ఈ ఒత్తిళ్లు ఉన్నాయనే వాస్తవం, మొత్తం భారతీయ ఉన్నత విద్యా వ్యవస్థ గురించి చాలా తెలియజేస్తుంది. ఓ.పీ. జిందాల్ విశ్వవిద్యాలయంలో అధ్యాపకురాలిగా పనిచేస్తున్న ప్రొఫెసర్ సమీనా దాల్వాయ్, తన గౌరవానికి భంగం కలిగించే ఒక చెడు ప్రచారాన్ని ఆన్‌లైన్‌లో ఎదుర్కొంది. మితవాద గ్రూపులు ఆమెపై చెడు ప్రచారాన్ని రచించడంతో పాటు ఆమెకు వ్యతిరేకంగా పోలీసులకు ఫిర్యాదు కూడా చేశాయి.

విశ్వవిద్యాలయ క్యాంపస్‌లో రాజకీయాల వల్ల విద్యార్థులు కూడా గందరగోళంలో పడ్డారు. ఇటీవల కాలంలో టాటా ఇనిస్టిట్యూట్ ఆఫ్ సోషల్ సైన్సెస్ (టీఐఎస్ఎస్), "దేశ వ్యతిరేక కార్యకలాపాలు" ఆరోపణలపై ఒక పీహెచ్‌డీ విద్యార్థిని బహిష్కరించింది. అయితే, కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న "విద్యార్థి వ్యతిరేక విధానాలకు" వ్యతిరేకంగా జరిగిన నిరసన ప్రదర్శనలో పాల్గొన్నందుకే అతడ్ని బహిష్కరించారని, బహిష్కరించబడిన ఈ విద్యార్థి గతంలో నాయకత్వం వహించిన 'ద ప్రోగ్రెసివ్ స్టూడెంట్స్ ఫోరం' పేర్కొంది.

జవహర్ లాల్ నెహ్రూ విశ్వవిద్యాలయం లాంటి సాంప్రదాయ వామపక్ష భావాలు గల విశ్వవిద్యాలయాలలో, అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ లాంటి మితవాద సంఘాలు గతంలో కంటే మరింత చురుకుగా ఉంటున్నప్పటికీ సాంప్రదాయ క్యాంపస్ రాజకీయాలు కొనసాగుతున్నాయి. అయితే కొత్తవిషయం ఏమంటే, తమ తరగతి గదుల్లో వారి రాజకీయాలను విభేదించే వారి ప్రొఫెసర్ల పైన విద్యార్థులు క్యాంపస్‌లోని పరిపాలనా విభాగానికి ఫిర్యాదులు చేస్తున్నారు. కొన్ని సందర్భాల్లో ఇలాంటి ఫిర్యాదులు, బోధనా సిబ్బందిపై క్రమశిక్షణా చర్యలకు దారి తీస్తున్నాయి. ఈ ధోరణుల వల్ల పౌర జీవనానికి, భారతీయ ఉన్నత విద్యా వ్యవస్థకు అసాధారణమైన రీతిలో ప్రమాదం జరుగుతున్నది.

అన్నిటికంటే ముఖ్యమైన విషయం ఏమిటంటే, ఏ సమాజానికైనా ఒక స్వతంత్రమైన, స్వేచ్ఛాయుతమైన విద్యా వ్యవస్థ చాలా ముఖ్యం. విద్యాపరమైన వృత్తికి, అపరిమితమైన, అదుపులేని పరిశోధనల్లో నిమగ్నమవడానికి, వారి విద్యా నైపుణ్యం ఉన్న విషయాలకు సంబంధించి మాట్లాడే, ఆ విషయాల్ని ప్రచురించే సామర్థ్యాన్ని కలిగి ఉండే స్వేచ్ఛ ఉండాలి. ఇది స్టెమ్ (సైన్స్, టెక్నాలజీ, ఇంజనీరింగ్, మ్యాథమ్యాటిక్స్) రంగాలలో వలె, "సాఫ్ట్ సైన్సెస్"కు కూడా వర్తిస్తుంది. విశ్వవిద్యాలయాలలో అనేకమంది అగ్రశ్రేణి మేధావులు, విశ్లేషకులు ఉన్న భారతదేశంలో ఇది ప్రత్యేకంగా ఉండవచ్చు. భారతదేశం ప్రపంచ స్థాయి విశ్వవిద్యాలయాలను నిర్మించాలని, ప్రపంచ వ్యాప్తంగా ఉన్న అత్యుత్తమ విశ్వవిద్యాలయాలతో పాలుపంచుకోవాలని కోరుకుంటుంది కాబట్టి విద్యాపరమైన స్వేచ్ఛ, స్వతంత్రతలు ఉండడం అత్యంత ఆవశ్యకం.

("ద హిందూ" సౌజన్యంతో)
(వ్యాస రచయిత సెంటర్ ఫర్ ఇంటర్నేషనల్ హయ్యర్ ఎడ్యుకేషన్, బోస్టన్ కాలేజీ మాజీ ప్రొఫెసర్, వ్యవస్థాపక డైరెక్టర్)
అనువాదం: బోడపట్ల రవీందర్
9848412451

మెయిల్ @ నవతెలంగాణ

సోషల్ మీడియాతో జర జాగ్రత్త!


శిగ శంకర్
9177033044

కరోనాకు ముందు సోషల్ మీడియా కేవలం పట్టణ ప్రాంతాల్లోనే ఉండేది.. ఇప్పుడు గ్రామాల్లోకి పాకింది. చిన్న పిల్లవాడి నుంచి వృద్ధుల వరకు సోషల్ మీడియా లేకుండా ఒక్కరోజు గడిపే పరిస్థితి లేదు. ఆఫీసులో బాయ్ నుంచి ఆఫీసర్ దాకా, ఇంట్లో పనిమనిషి నుంచి గృహిణి వరకు నిత్యం సోషల్ మీడియాతో టచ్‌లో ఉండాల్సిందే.. వాట్సాప్, ఇన్‌స్టా గ్రామ్, యూట్యూబ్, ఫేస్ బుక్, ట్విట్టర్, స్నాప్ ఇలా సోషల్ మీడియాలో ఏదో ఒక రూపంలో హ్యాంగ్ అవుతున్నారు.ఇంతగా మనుషుల జీవితాల్లోకి చొచ్చుకుపోయిన సోషల్ మీడియా లాభమా? నష్టమా? అనే చర్చ నేడు తెరపైకి వస్తున్నది. ఒకప్పుడు నిమిషాలకే పరిమితమై చూసేవాళ్లు సోషల్ మీడియా ఇప్పుడు గంటల తరబడి అదే వ్యసనంగా మార్చుకుంటున్నారు. సోషల్ మీడియా రెండువైపులా పదునున్న కత్తి..జాగ్రత్తగా వాడుకుంటే కొత్త కొత్త ఇన్ఫర్మేషన్ తెలియడంతో పాటు అవగాహన, క్రియేటివిటీ పెరుగుతుంది. అలా కాకుండా దాన్ని అబద్ధాల ప్రచారం కోసం లేనిది ఉన్నట్లుగా ట్రోలింగ్ చేయడంతో మనుషుల ప్రాణాలకు పెనుముప్పుగా మారుతుంది. అనేక మంది జీవితాలను నాశనం చేస్తుంది కూడా. అలాగే యూట్యూబ్ ఇన్‌స్టాగ్రామ్, ట్విట్టర్, ఫేస్‌బుక్‌లతో రాత్రికి రాత్రి స్టార్ అయినవాళ్లు ఎంతోమంది ఉన్నారు. ఎక్కడో మారుమూల పల్లెల నుంచి వచ్చిన వాళ్లు ఫేమస్ అయ్యారు. దాన్ని నిలుపుకోవడం కూడా కత్తి మీద సాములాంటిదే.

ఈ సోషల్ మీడియా సామాన్యుడిని ఓవర్‌నైట్ సెలబ్రెటీని చేసేస్తుంది. ఓ సామాన్య వ్యాపార వేత్తని నిమిషాల్లో ఫేమస్ చేసేస్తుంది. అంతవరకు బాగానే ఉన్నా... మధ్యలో ఏదో జరిగి దివాలా తీశాడో ఇక అంతే.! ఇక ఆ తర్వాత కూడా వద్దు! నన్ను వదిలేయండన్న వినకుండా వెంటపడి వాడి గురించి వీడియోలు తీసి పెట్టేస్తుంది. అంతకుముందు వాళ్లకు ఏదైతే పాపులారిటీ తెచ్చిపెట్టిందో అదే వాళ్ల కష్టాలకూ, కన్నీళ్లకు కారణమవుతుంది. అలా బలైన వాళ్లు ఎందరో ఉన్నారు. కరోనా తర్వాత ప్రపంచమంతా సోషల్ మీడియాకు కనెక్ట్ అయింది మారుమూల ప్రాంతాల్లో మహిళలు సైతం యూట్యూబ్ చూడటానికి అలవాటుపడ్డారు. గ్రామం, పట్టణం అనే తేడా లేకుండా రీల్స్ చేసి వాట్సాప్‌లో పెడుతున్నారు. వాస్తవానికి వీటిలో ఆనందం ఉంటే, మరికొంతమందికి చిక్కులు తెచ్చి పెడుతుంది. పెద్దలను చూసి పిల్లలపై ఆ ప్రభావం పడితే చదువులకు నష్టం జరిగే అవకాశముంటుంది. ఇప్పటికే చాలామంది పిల్లలు ఫోన్ చూడకుండా అన్నం కూడా తినడం లేదు. అంటే దాని ప్రభావం ఒక్కసారి ఎలా ఉందో ఊహించుకోవచ్చు. సోషల్ మీడియా అంతగా విస్తరించని రోజుల్లో మనుషులకు మనుషులకు ఆత్మీయ బంధం ఉండేది...ఇప్పుడు చూస్తే ఒకరితో ఒకరు మాట్లాడే తీరిక లేకుండా పోయింది. అంతా ఒకే ఇంట్లో ఉంటున్నా.. ఎవరికి వారు తన స్మార్ట్ ఫోన్‌లో బిజీ అయిపోయారు. అందరూ ఒకే దగ్గర ఉన్న మాట్లాడుకోవడం కరువైపోయింది. కుటుంబ సభ్యుల మధ్యనే కోపతాపాలు, చిరాకులు పెరిగిపోయాయి. ఎక్కడో దూరంగా ఉన్న దోస్తులతో గంటల తరబడి చాటింగ్‌లు చేస్తారు గాని ఇంట్లో పక్కనే ఉండే అమ్మ నాన్న పలకరిస్తే మాత్రం బిజీగా ఉన్నామని చిరాకు పడతారు.

మరి ఇంతకూ సోషల్ మీడియా అసలే మానేయాలా అంటే ఆ అవసరం లేదంటున్నారు సామాజిక నిపుణులు. గంటల తరబడి కాకుండా రోజులో ఎంతో కొంత సమయం కేటాయిస్తే సరిపోతుంద ంటున్నారు. సోషల్ మీడియాలో వచ్చే ఫేక్ న్యూస్‌లను గ్రూపులలో ప్రచారం చేయడం, ఎదుటివారిని గాయపరిచే మాటలకు దూరంగా ఉండాలని హెచ్చరిస్తున్నారు. సోషల్ మీడియాను ఆత్మీయులు సన్నిహి తులతో టచ్‌లో ఉండేందుకు.. మంచి విషయాలను పంచుకు నేందుకు... కొత్త విషయాలు తెలుసు కునేందుకు వినియోగిం చుకోవాలని విశ్లేష కులు చెప్తున్నారు. అది కూడా గంటల తరబడి మునిగిపోకుండా రోజంతా కలిపి గంటో, అరగంటో టైం లిమిట్ పెట్టుకొని ఉంటే మంచిదని కూడా వారు రికమెండ్ చేస్తున్నారు. గనుక ఇకపై మీరు కూడా సోషల్ మీడియాను జాగ్రత్తగా వాడాలని ఆశిస్తున్నాను.

'కామన్ స్కూల్' కలేనా?


పాకాల శంకర్ గౌడ్
9848377734

'భారతదేశపు భవిష్యత్తు తరగతి గదిలో రూపొందుతుంది' ఇది కొఠారి కమిషన్ చెప్పిన మాట. ఆ తరగతి గది కులమతాల కతీతంగా, సామాజిక అసమానతలకతీతంగా రూపొంది జాతీయ సమగ్రతకు తోడ్పడుతుందని, లౌకికత్వాన్ని కలిగి ఉండాలని కమిషన్ పేర్కొన్నది.. కమిషన్ ఏర్పడి 60 ఏండ్లు గడిచినా వారి ఆశయ సాధనకు నాటి నుండి నేటి వరకు చిత్తశుద్ధితో కృషి చేసిన పాలకులు లేరు. స్వతంత్ర భారతంలో విద్యా కమిషన్లు ఏర్పాటు చేయడం, కమిషన్ల ప్రతిపాదనలను పక్కన పెట్టడం జరుగు తున్నదే. ఓట్ల పండుగ వస్తే చాలు. మేధావి వర్గం 'ప్రజలకు ఏమివ్వాల్సిన అవసరం లేదు నాణ్యమైన విద్య, వైద్యం ఇస్తే చాలు' అనే చర్చ చేస్తుంది. ఇది ప్రతి ఐదేండ్లకోసారి జరిగేదే. పాపం వారి మాటలు రాజకీయ నేతలకు రుచించవనుకోండి. పార్టీలు మాత్రం 'విద్య, వైద్యం తప్ప అన్ని ఉచితంగా ఇస్తాం' అన్నట్లుగా మాట్లాడతాయి.జాతీయ విద్యా విధానం ప్రతిపాదించి, పార్లమెంట్‌లో ఆమోదించి, అరవై ఏండ్లు గడిచినా, అనేకమంది పాలకులు మారినా దేశంలో నేటికి కామన్ స్కూల్ (కామన్ స్కూల్ ఎడ్యుకేషన్) అమలు నోచుకోని హామీగానే మిగిలింది. దీనికి బాధ్యత ఎవరిది? ప్రశ్నించలేని ప్రజలదా, లేదంటే వారి ఓట్లతో గద్దెనెక్కి హామీలు అమలు చేయని పాలకులదా? పౌర సమాజం ఆలోచించాల్సిన అవసరముంది.

దేశంలోని పాఠశాల విద్యారంగాన్ని, ఉన్నత విద్యారంగాన్ని పరిశీలించి తగిన సిఫారసులు చేయడానికి నాటి యుజిసి చైర్మన్ డి ఎస్ కొఠారి అధ్యక్షతన కమిషన్ ఏర్పాటు చేసింది నాటి కేంద్ర ప్రభుత్వం. 'సమాజంలో ధనవంతులకు పేదవారికి మధ్య, చదువుకున్నవారికి చదువు రాని వారికి మధ్య, వివిధ మతాల, కులాల మధ్య ఉన్న దూరం విద్యారంగాన్ని ప్రభావితం చేసింది. ఈ విభేదాలు అంతరాల్లో చిక్కుకొని ప్రజలు విభజింపబడి ఉన్నారు. సామాజిక విభజన ఒక సాధారణ ప్రభుత్వ పాఠశాలను సమాజానికి దూరంగా ఉంచింది' అని కొఠారి కమిషన్ గ్రహించి, ప్రత్యామ్నాయంగా విద్యారంగంలో కామన్ స్కూల్ విధానాన్ని అమలు చేయాలని మొట్టమొదటిసారిగా 1964- 66లో ప్రతిపాదించింది. 1968లో మొదటి జాతీయ విద్యా విధానంలో, 1986లో రెండవ విధానంలో, 1992లో సవరించిన సంస్కరణలో ఈ కామన్ స్కూల్ ఎడ్యుకేషన్ పొందుపర చబడింది. 1986, 1992 విధాన ప్రకటనలను పార్లమెంటు కూడా ఆమోదించింది. ప్రపంచంలో అభివృద్ధి చెందిన, అభివృద్ధి చెందుతున్న దేశాల్లో ఏదో ఒక రూపంలో కామన్ స్కూల్ విధానం అమలులో ఉంది.

అయితే కొఠారి కమిషన్ ఏర్పడే నాటికి దేశవ్యాప్తంగా వివిధ యాజమాన్యాల కింద వివిధ రకాలుగా పాఠశాలలు నడపబడుతున్నాయి. ప్రభుత్వ పాఠశాలలు,స్థానిక సంస్థలు నడుపుతున్న పాఠశాలలు, ప్రయివేటు,ఎయిడెడ్ పాఠశాలలు, స్వచ్ఛంద సంస్థ నడుపుతున్న పాఠశాలలు, కొన్ని గుర్తింపు లేని పాఠశాలలు ఉన్నాయి. ప్రభుత్వ విద్యారంగ విస్తరణ కోసం పాఠశాల సంఖ్యను పెంచడం కంటే కామన్ స్కూల్ విధానాన్ని ప్రవేశపెట్టాలని, ఆవేశ ప్రాంత పాఠశాల విధానం మీద ఆధారపడి ఈ కామన్ స్కూల్ ఎడ్యుకేషన్ ఉండాలని కొఠారి కమిషన్ చెప్పింది.సామాజిక విభజనకు సంబంధించిన ప్రభావాలు పాఠశాల మీద పడకూడదని, పాఠశాల స్థానిక సమాజంతో సన్నిహితంగా కలిసిపోవాలని, సామాజిక భాగస్వామ్యం పెరిగి జాతీయ అభివృద్ధికి ముఖ్యంగా సామాజిక సమగ్రతకు, జాతీయ సమగ్రతకు దోహద పడాలని కొఠారి కమిషన్ భావించింది. కామన్ స్కూల్ విధానంలో ప్రభుత్వ పాఠశాలలకు స్థానిక సంస్థల పాఠశాలకు మాత్రమే కాకుండా ప్రయివేటు పాఠశాలలకు కూడా కొఠారి కమిషన్ చోటు కల్పించింది. ప్రయివేటు పాఠశాలలు ప్రభుత్వ పాఠశాలలు మాదిరిగానే పనిచేస్తూ సేవా దృక్పథం



కలిగి ఉండాలని భావించింది. ఆవాస ప్రాంత పాఠశాల విధానంలో ఒక పాఠశాలకు దాని ఆవాస ప్రాంతాన్ని గుర్తించి ఆ ప్రాంతంలో ఉన్న విద్యార్థులందరూ కుల,మత, జాతి తో సంబంధం లేకుండా ఆర్థిక స్థితిగతులతో సంబంధం లేకుండా సామాజిక హోదాతో సంబంధం లేకుండా ఆవాస ప్రాంతంలో ఉన్న పాఠశాలలకు మాత్రమే వెళ్లాలి.

సమాజంలోని ఉన్నత వర్గాల చెందిన వారు కూడా ఆవాస ప్రాంతం పాఠశాలకు రావడం వలన వారికి సాధారణ విద్యార్థులతో జీవిత అనుభవాలను పంచుకునే అవకాశం కలుగుతుందని, కుల మతతత్వాలకు అతీతంగా ప్రజల్లో లౌకికతత్వం పెరుగుతుందని భావించింది. ఆర్థికంగా సామాజికంగా పలుకుబడి కలిగిన వర్గాలకు చెందిన వారు ఆవాస ప్రాంత పాఠశాలలకు రావడం వలన పలుకుబడి గల వర్గాలు కామన్ స్కూల్ మీద ఆవాస ప్రాంత పాఠశాలల మీద మొత్తంగా ప్రభుత్వ విద్యా రంగం మీద ఆసక్తి కలిగి ఉంటాయని కమిషన్ అభిప్రాయపడింది. కామన్ స్కూల్ విధానం విద్యారంగంలో ఒక విప్లవం వంటిదని సమాజంలో జరగవలసిన సామాజిక ఆర్థిక సాంస్కృతిక విప్లవాలకి అది బాట వేస్తుందని కొఠారి కమిషన్ భావించింది.ఈ కామన్ స్కూల్ లక్ష్య సాధన కోసం ప్రభుత్వాలకి కాలవ్యవధిని నిర్ణయించింది. దీర్ఘకాలికంగా 20 సంవత్సరాల కాలంలో కామన్ స్కూల్‌లు ఏర్పాటు ప్రక్రియ పూర్తి చేయాలని భావించింది. ఆ గడువు 1986తో ముగిసిపోయింది. ఇప్పటికీ పాలకులు పట్టించుకున్న దాఖలాలు లేవు.

విద్య వ్యాపారీకరణ, కార్పొరేటీకరణ 1980దశకంలో ప్రారంభమైంది.1990లో ఇది బాగా విస్తరించింది. నేడు విద్యారంగం ప్రయివేటు కార్పొరేటివ్ శక్తుల కదంబ హస్తాల్లో బంధీ అయి విలవిల్లాడుతున్నది. దేశంలోని ప్రజలకు కామన్ స్కూల్ కలగానే మిగిలిపోయింది.నూతన జాతీయ విద్యా విధానం (ఎన్ఇపి-2020) ప్రకారం విద్యలో పెట్టిన పెట్టుబడులు మానవ వనరులు తయారు చేస్తాయని, అవి ప్రపంచ మార్కెట్‌లను అభివృద్ధి పరుస్తాయని, నైపుణ్యవంతమైన ప్రపంచ స్థాయి విద్యార్థులను తయారు చేసే విధంగా రూపొందుతాయని కేంద్రం ప్రకటించింది. కానీ కామన్ స్కూల్ ఏర్పాటు దిశగా చర్యలు లేవు.పాలకులకు చిత్తశుద్ధి ఉంటే ఇప్పటికైనా కామన్ స్కూల్ ఆశయాన్ని అమలు చేసే దిశగా, భారత రాజ్యాంగ మౌలిక లక్ష్యసాధనకు కఅషి చేయాల్సిన అవసరం ఉంది.

> తెలంగాణ రాష్ట్రంలో టీ(బీ)ఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి రాకముందు ఇచ్చిన హామీ 'కేజీ టు పీజీ'. వారి పదేండ్ల పాలనలో ఇది అమలుకు నోచుకోలేదు. కలెక్టర్ కొడుకైనా, కడుపేదవాడి బిడ్డ అయినా ఒకే బడిలో చదివేలా విద్యావిధానాన్ని రూపొందించి అమలు చేస్తామని గత ప్రభుత్వం ప్రగల్భాలు పలికింది. విద్యారంగంలో ఉన్న వివిధ యాజమాన్యాలను ఒకే యాజమాన్యం కిందికి తీసుకొచ్చి కామన్ స్కూల్ సిస్టంగా ఏర్పాటు చేస్తామని (కేజీ టు పీజీ) చెప్పింది. ఇంత గొప్ప పథకం ఎందుకు విఫలమైంది. దాని పట్ల పాలకులు చిత్తశుద్ధి కొరవడిందా? లేదంటే ప్రయివేటు విద్యారంగాన్ని ప్రోత్సహించిందా? కేవలం గురుకులాలను ప్రోత్సహిస్తూ మిగతా బడులను నిర్లక్ష్యం చేసింది. కుల, మతాలకతీతంగా ఉండాల్సిన ఆ గురుకులాల్ని కూడా కలుషితం చేసింది. ఎస్సీ,ఎస్టీ, బీసీ, మైనార్టీల పేరుతో ఏర్పాటు చేసి చిన్నప్పటి నుంచే విద్యార్థుల హృదయాల్లో కుల, మత విషబీజాలు నాటుకునేలా చేసింది.

తెలంగాణ రాష్ట్రంలో టీ(బీ)ఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి రాకముందు ఇచ్చిన హామీ కేజీ టు పీజీ'. వారి పదేండ్ల పాలనలో ఇది అమలుకు నోచుకోలేదు. కలెక్టర్ కొడుకైనా, కడుపేదవాడి బిడ్డ అయినా ఒకే బడిలో చదివేలా విద్యావిధానాన్ని రూపొందించి అమలు చేస్తామని గత ప్రభుత్వం ప్రగల్భాలు పలికింది. విద్యారంగంలో ఉన్న వివిధ యాజమాన్యాలను ఒకే యాజమాన్యం కిందికి తీసుకొచ్చి కామన్ స్కూల్ సిస్టంగా ఏర్పాటు చేస్తామని (కేజీ టు పీజీ) చెప్పింది. ఇంత గొప్ప పథకం ఎందుకు విఫలమైంది. దాని పట్ల పాలకులు చిత్తశుద్ధి కొరవడిందా? లేదంటే ప్రయివేటు విద్యారంగాన్ని ప్రోత్సహించిందా? కేవలం గురుకులాలను ప్రోత్సహిస్తూ మిగతా బడులను నిర్లక్ష్యం చేసింది. కుల, మతాలకతీతంగా ఉండాల్సిన ఆ గురుకులాల్ని కూడా కలుషితం చేసింది. ఎస్సీ,ఎస్టీ, బీసీ, మైనార్టీల పేరుతో ఏర్పాటు చేసి చిన్నప్పటి నుంచే విద్యార్థుల హృదయాల్లో కుల, మత విషబీజాలు నాటుకునేలా చేసింది.

ప్రస్తుతం కొత్త ప్రభుత్వం మండలానికి ఒక ఇంటర్నేషనల్ స్కూల్ పెడతామని, వాటిలో మంచి వసతులు కల్పించి, అంతర్జాతీయ స్థాయిలో మెరుగైన విద్యను ఉచితంగా అందిస్తామంటుంది. మంచిదే..కానీ దానికొక నిర్దిష్ట ప్రణాళిక ప్రకటించి అమలు చేస్తే బాగుంటుంది. ఏండ్లుగా కొనసాగుతున్న ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక సౌకర్యాలు లేక ప్రయివేటు స్కూళ్లను తల్లిదండ్రులు ఆశ్రయిస్తున్నారు. వెంటనే వీటిని మెరుగుపరచాలి. ప్రీ ప్రైమరీలను ప్రారంభించి, ఉన్నత పాఠ శాలలను మినీ గురుకులాలుగా మార్చాలి. ఉపాధ్యాయుల కొరత లేకుండా చర్యలు తీసుకోవాలి. కుల,మత, సామాజిక ఆర్థిక అసమానతలకు అతీతంగా అందరికీ నాణ్యమైన విద్య అందించే దిశగా చర్యలు తీసుకుంటే కామన్ స్కూల్ కల కొంతవరకైనా నిజమయ్యే అవకాశం ఉంటుంది.

పాలిసెట్‌కు 89.23 శాతం హాజరు

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రాష్ట్రంలో పాలిటెక్నిక్, డిప్లొమా, వ్యవసాయ, ఉద్యానవన, వెటర్నరీ కోర్సుల్లో ప్రవేశాలకు నిర్వహించిన పాలిసెట్-2024 రాతపరీక్ష శుక్రవారం ప్రశాంతంగా ముగిసింది. ఈ మేరకు రాష్ట్ర సాంకేతిక విద్యా శిక్షణా మండలి (ఎస్‌బీటీఈటీ) కార్యదర్శి, పాలిసెట్ కన్వీనర్ పుల్లయ్య శుక్రవారం ఒక ప్రకటన విడుదల చేశారు. శుక్రవారం ఉదయం 11 నుంచి మధ్యాహ్నం 1.30 గంటల వరకు ఈ పరీక్షను రాష్ట్రంలోని 259 పరీక్షా కేంద్రాల్లో నిర్వహించామని తెలిపారు. 92,808 మంది దరఖాస్తు చేసుకుంటే 82,809 (89.23 శాతం) మంది అభ్యర్థులు పరీక్షకు హాజరయ్యారని వివరించారు. బాలురు 51,618 మంది దరఖాస్తు చేయగా, 46,313 (89.72 శాతం) మంది పరీక్ష రాశారని పేర్కొన్నారు. బాలికలు 41,190 మంది దరఖాస్తు చేస్తే, 36,496 (88.60 శాతం) మంది హాజరయ్యారని తెలిపారు. 12 రోజుల్లోగా పాలిసెట్ ఫలితాలను విడుదల చేస్తామని పేర్కొన్నారు.

జూన్ 20 నుంచి పాలిసెట్ ప్రవేశాల కౌన్సెలింగ్

రాష్ట్రంలో పాలిటెక్నిక్, డిప్లొమా, వ్యవసాయ, ఉద్యానవన, వెటర్నరీ కోర్సుల్లో 2024-25 విద్యాసంవత్సరంలో ప్రవేశాలకు నిర్వహించిన పాలిసెట్ కౌన్సెలింగ్ ప్రక్రియ వచ్చేనెల 20 నుంచి ప్రారంభం కానుంది. ఈ మేరకు పాలిసెట్ ప్రవేశాల కన్వీనర్, విద్యాశాఖ ముఖ్యకార్యదర్శి బుర్రా వెంకటేశం శుక్రవారం షెడ్యూల్‌ను విడుదల చేశారు.

పాలిసెట్ ప్రవేశాల కౌన్సెలింగ్ ప్రక్రియ రెండు విడతల్లో నిర్వహిస్తామని తెలిపారు. వచ్చేనెల 20 నుంచి 24 వరకు ఆన్‌లైన్‌లో ప్రాథమిక సమాచారం అందుబాటులో ఉంటుందనీ, ప్రాసెసింగ్ ఫీజు చెల్లించొచ్చనీ, ధ్రువపత్రాల పరిశీలనకు స్లాట్ బుక్ చేసుకోవాలని సూచించారు. వచ్చేనెల 22 నుంచి 25 వరకు ధ్రువపత్రాల పరిశీలన జరుగుతుందని వివరించారు. అదేనెల 22 నుంచి 27 వరకు వెబ్‌ఆప్షన్ల నమోదుకు అవకాశముందని పేర్కొన్నారు. జూన్ 30న తొలివిడత పాలిసెట్ ప్రవేశాలకు సీట్లను కేటాయిస్తామని తెలిపారు. అదేనెల 30 నుంచి జులై నాలుగో తేదీ వరకు ఫీజు చెల్లించాలనీ, వెబ్‌సైట్ ద్వారా సెల్ఫ్ రిపోర్టింగ్ చేయాలని సూచించారు. జులై ఏడో తేదీ నుంచి పాలిసెట్ తుదివిడత కౌన్సెలింగ్ ప్రక్రియ ప్రారంభమవుతుందని పేర్కొన్నారు. అదేనెల ఏడు, ఎనిమిది తేదీల్లో ఆన్‌లైన్‌లో ప్రాథమిక సమాచారం అందుబాటులో ఉంటుందనీ, ప్రాసెసింగ్ ఫీజు చెల్లించొచ్చనీ, ధ్రువపత్రాల పరిశీలనకు స్లాట్ బుక్ చేసుకోవాలని వివరించారు. అదేనెల తొమ్మిదిన ధ్రువపత్రాల పరిశీలన జరుగుతుందని తెలిపారు. తొమ్మిది, పది తేదీల్లో వెబ్‌ఆప్షన్లను నమోదు చేయాలని సూచించారు. అదేనెల 13న తుదివిడత ప్రవేశాలకు సీట్లు కేటాయిస్తామని పేర్కొన్నారు.

అదేనెల 13 నుంచి 15 వరకు ఫీజు చెల్లించాలనీ, వెబ్‌సైట్ ద్వారా సెల్ఫ్ రిపోర్టింగ్ చేయాలని కోరారు. జులై 17 వరకు కాలేజీల్లో చేరేందుకు తుది గడువు ఉందని వివరించారు. అదేనెల 15 నుంచి తరగతులు ప్రారంభమవుతాయని తెలిపారు. అదేనెల 15 నుంచి 17 వరకు ఓరియెంటేషన్ తరగతులను నిర్వహిస్తామని పేర్కొన్నారు. జులై 23న స్పాట్ అడ్మిషన్ల షెడ్యూల్‌ను విడుదల చేస్తామని తెలిపారు. పూర్తి వివరాల కోసం జూన్ పది నుంచి https://tgpolycet.nic.in సంప్రదించాలని సూచించారు. అభ్యర్థులు ధ్రువపత్రాలను సిద్ధం చేసుకోవాలని కోరారు.

SURYALATA SPINNING MILLS LIMITED

Regd. Office : Surya Towers, 1St Floor,105, Sardar Patel Road,Secunderabad - 500 003.
CIN: L18100TG1983PLC003962 - GSTIN : 36AADCS0823M1ZA
Tel 040-27774200,27819908/09 , Fax: 040-27846859, Email- mail@suryalata.com , website : www.suryalata.com

31 మార్చ్, 2024తో ముగిసిన త్రైమాసికం మరియు సంవత్సరానికి స్టాండ్అలోన్ మరియు కన్సాలిడేటెడ్ ఆడిట్‌చేసిన ఆర్థిక ఫలితాల సారాంశం

(రూ.లక్షల్లో)

క్ర. సం.	వివరాలు	స్టాండ్అలోన్					కన్సాలిడేటెడ్				
		ముగిసిన త్రైమాసికం			ముగిసిన సంవత్సరానికి		ముగిసిన త్రైమాసికం			ముగిసిన సంవత్సరానికి	
		ఆడిట్‌చేసినవి	ఆడిట్‌చేయనివి	ఆడిట్‌చేసినవి	ఆడిట్‌చేసినవి	ఆడిట్‌చేసినవి	ఆడిట్‌చేసినవి	ఆడిట్‌చేయనివి	ఆడిట్‌చేసినవి	ఆడిట్‌చేసినవి	ఆడిట్‌చేసినవి
		31.03.2024	31.12.2023	31.03.2023	31.03.2024	31.03.2023	31.03.2024	31.12.2023	31.03.2023	31.03.2024	31.03.2023
1	ఆపరేషన్ల నుండి పూర్తి ఆదాయం	11,834	11,473	10,798	44,551	48,310	12,108	11,710	11,220	45,515	48,732
2	కాలవ్యవధి కొరకు నికర లాభం/(నష్టం) (పన్ను, మినహాయింపుగల మరియు/ లేదా అసాధారణ ఐటెంలకు ముందు)	586	271	869	1,807	4,329	793	448	1,201	2,527	4,660
3	పన్నుకు ముందు కాలవ్యవధికి నికర లాభం/(నష్టం) (మినహాయింపుగల మరియు/లేదా అసాధారణ ఐటెంల తరువాత)	586	271	869	1,714	4,329	793	448	1,201	2,434	4,660
4	పన్ను తరువాత కాలవ్యవధికి నికర లాభం/(నష్టం) (మినహాయింపుగల మరియు/ లేదా అసాధారణ ఐటెంల తరువాత)	349	203	514	1,193	3,103	540	369	782	1,865	3,434
5	కాలవ్యవధి కొరకు పూర్తి సమగ్ర ఆదాయం (కాలవ్యవధిలో కంప్రైసింగ్ లాభం (పన్ను తరువాత) మరియు ఇతర సమగ్ర ఆదాయం (పన్ను తరువాత)	382	203	539	1,226	3,128	573	369	807	1,898	3,459
6	ఈక్విటీ వాటా మూలధనం	427	427	427	427	427	427	427	427	427	427
7	గత సంవత్సరం యొక్క బ్యాలెన్స్ షీటులో చూపినట్లుగా రిజర్వులు (రివాల్యుయేషన్ రిజర్వులు మినహాయించి)	-		-							
8	వాటా ఒక్కింటికి రాబడి (రూ.10/-చొప్పున) (కొనసాగుతున్న & నిలిచిపోయిన ఆపరేషన్ల కొరకు) బేసిక్ : (రూ.)	8.18	4.76	12.04	27.96	72.73	12.66	8.66	18.33	43.70	80.48
	డైల్యూటెడ్ : (రూ.)	8.18	4.76	12.04	27.96	72.73	12.66	8.66	18.33	43.70	80.48

గమనికలు:
1) సెబీ (లిస్టింగ్ ఆబ్లిగేషన్ అండ్ డిస్‌క్లోజర్ రిక్వైర్‌మెంట్స్) రెగ్యులేషన్స్, 2015 యొక్క రెగ్యులేషన్ 33 క్రింద స్టాక్ ఎక్స్ఛేంజీతో దాఖలు చేయబడిన 31.03.2024తో ముగిసిన త్రైమాసికం& సంవత్సరానికి కన్సాలిడేటెడ్ మరియు స్టాండ్అలోన్ ఆడిట్‌చేసిన ఆర్థిక ఫలితాల యొక్క వివరణాత్మక నమూనాకు పైపేర్కొన్నవి సారాంశం. 31.03.2024తో ముగిసిన త్రైమాసికం& సంవత్సరానికి కన్సాలిడేటెడ్ మరియు స్టాండ్అలోన్ ఆడిట్‌చేసిన పూర్తి వివరాలు స్టాక్ ఎక్స్ఛేంజీలు అనగా బిఎస్ఇ వెబ్‌సైట్లు: www.bseindia.com మరియు కంపెనీ వెబ్‌సైట్: www.suryalata.com పై అందుబాటులో ఉన్నాయి.
2) పై పేర్కొన్న కన్సాలిడేటెడ్ మరియు స్టాండ్అలోన్ ఆడిట్‌చేసిన ఆర్థిక ఫలితాలు ఆడిట్ కమిటీచే సమీక్షించబడినవి మరియు 23 మే, 2024న నిర్వహించబడిన బోర్డు ఆఫ్ డైరెక్టర్ల సమావేశంలో ఆమోదించబడినవి. 31 మార్చ్, 2024తో ముగిసిన త్రైమాసికం & సంవత్సరానికి ఫలితాలపై పరిమిత సమీక్షను కంపెనీ చట్టబద్ధమైన ఆడిటర్లు నిర్వహించారు.
3) ఐఎన్‌డి-ఏఎస్ రూల్స్ (సవరించినట్లుగా)తో చదవగల కంపెనీల చట్టం, 2023లోని సెక్షన్ 133 క్రింద నిర్దేశించినట్లుగా ఇండియన్ అకౌంటింగ్ స్టాండర్డ్స్ (ఐఎన్‌డి-ఏఎస్)తో అనుసరించి ఆర్థిక ఫలితాలు సిద్ధం చేయబడినవి.
4) నాన్-ప్రమోటర్ షేర్‌హోల్డర్లకు 31 మార్చ్, 2024తో ముగిసిన ఆర్థిక సంవత్సరానికి రూ.10/- చొప్పున పూర్తిగా చెల్లించిన ఈక్విటీ వాటాకు సెలెక్టెడ్ డివిడెండ్ 20% (అనగా) రూ.2/- చొప్పున కంపెనీ యొక్క బోర్డు ఆఫ్ డైరెక్టర్లు సిఫారసుచేశారు.

బోర్డు ఆఫ్ డైరెక్టర్ల తరపున& కొరకు
Suryalata Spinning Mills Limited
సం/-
విఠల్‌దాస్ అగర్వాల్
మేనేజింగ్ డైరెక్టర్
(DIN : 00012774)

ప్రదేశం: సికింద్రాబాద్
తేది: 23 మే, 2024

B2B SOFTWARE TECHNOLOGIES LIMITED

6-3-1112, 3rd Floor, AVR Tower, Begumpet, Hyderabad - 500 016.
Phone: 040-23372522. Fax: 040-23322385. Email:Investorservice@b2bsoftech.com
CIN: L72200TG1994PLC018351, Website: www.b2bsoftech.com

31 మార్చ్, 2024తో ముగిసిన త్రైమాసికం& సంవత్సరానికి ఆడిట్‌చేసిన ఆర్థిక ఫలితాలు (స్టాండ్అలోన్ & కన్సాలిడేటెడ్)

(రూ.లక్షల్లో)

వివరాలు	స్టాండ్అలోన్				కన్సాలిడేటెడ్			
	ముగిసిన త్రైమాసికం			ముగిసిన సంవత్సరానికి	ముగిసిన త్రైమాసికం			ముగిసిన సంవత్సరానికి
	31.03.2024	31.12.2023	31.03.2023	31.03.2024	31.03.2024	31.12.2023	31.03.2023	31.03.2024
ఆపరేషన్ల నుండి పూర్తి ఆదాయం	489.10	296.97	394.27	1392.32	626.13	463.89	533.22	2032.28
కాలవ్యవధి కొరకు నికర లాభం/(నష్టం) (పన్ను& మినహాయింపుగల ఐటెంలకు ముందు)	114.80	63.22	93.56	227.47	77.58	102.35	93.45	239.52
పన్నుకు ముందు కాలవ్యవధి కొరకు నికరలాభం/(నష్టం)(మినహాయింపుగల ఐటెంల తరువాత)	114.80	63.22	93.56	227.47	77.58	102.35	93.45	239.52
పన్ను తరువాత కాలవ్యవధి కొరకు నికరలాభం/(నష్టం) (మినహాయింపుగల ఐటెంల తరువాత)	91.21	45.73	101.71	172.45	53.98	84.84	101.59	184.50
కాలవ్యవధి కొరకు పూర్తి సమగ్ర ఆదాయం (కాలవ్యవధి కొరకు కంప్రైసింగ్ లాభం/(నష్టం) (పన్ను తరువాత) మరియు ఇతర సమగ్ర ఆదాయం (పన్ను తరువాత)	90.62	45.73	90.65	171.86	53.39	84.84	90.54	183.91
చెల్లించిన ఈక్విటీ వాటామూలధనం (ముఖ విలువ రూ.10/- చొప్పున)	1,158.54	1,158.54	1,158.54	1,158.54	1,158.54	1,158.54	1,158.54	1,158.54
గత సంవత్సరం యొక్క బ్యాలెన్స్ షీట్‌లో చూపినట్లుగా ఇతర ఈక్విటీ (రివాల్యుయేషన్ రిజర్వు మినహాయించి) ఇతర ఈక్విటీ	760.36	669.74	588.51	760.36	842.82	789.02	657.40	842.82
నికర విలువ	1,918.90	1,828.28	1,747.05	1,918.90	2,001.36	1,947.56	1,815.94	2,001.36
బేసిక్ మరియు డైల్యూటెడ్ వాటా ఒక్కింటికి రాబడి (రూ.10/- చొప్పున)	0.79	0.39	0.88	1.49	0.47	0.73	0.88	2.06

గమనికలు: సెబీ (లిస్టింగ్ అండ్అదర్ డిస్‌క్లోజర్ రిక్వైర్‌మెంట్స్) రెగ్యులేషన్స్, 2015 యొక్క రెగ్యులేషన్ 33 క్రింద స్టాక్ ఎక్స్ఛేంజీలతో దాఖలుచేసిన ముగిసిన త్రైమాసికం & సంవత్సరానికి ఆర్థిక ఫలితాల వివరణాత్మక ఫార్మాట్ యొక్క సారాంశం పై విధంగా ఉన్నది. ముగిసిన త్రైమాసికం మరియు అర్థ సంవత్సరానికి ఆర్థిక ఫలితాల (స్టాండ్అలోన్ & కన్సాలిడేటెడ్) పూర్తి వివరాలు స్టాక్ ఎక్స్ఛేంజి వెబ్‌సైట్లు: www.bseindia.com. ఫలితాలు కంపెనీ యొక్క వెబ్‌సైట్: www.b2bsoftech.com పై అప్‌లోడ్ చేయబడినవి.

బి2బి సాఫ్ట్‌వేర్ టెక్నాలజీస్ లిమిటెడ్
31 మార్చ్, 2024 నాటికి కండెన్స్‌డ్ బ్యాలెన్స్ షీట్ (స్టాండ్అలోన్ & కన్సాలిడేటెడ్)
(పూర్తి మొత్తాలు భారతీయ రూపాయల్లో, పేర్కొనకపోతే షేర్ డాటా మినహా)

(రూ.లక్షల్లో)

వివరాలు	స్టాండ్అలోన్		కన్సాలిడేటెడ్	
	31 మార్చ్, 2024	31 మార్చ్, 2023	31 మార్చ్, 2024	31 మార్చ్, 2023
అస్తులు				
నాన్-కరెంట్ అసెట్స్				
(a) ఆస్తి, ప్లాంట్ మరియు ఇక్విప్‌మెంట్	30.75	37.16	30.75	37.16
(b) ఇంటంజిబుల్ అసెట్స్	0.01	0.01	0.01	0.01
(c) ఫైనాన్షియల్ అసెట్స్				
(i) ఇన్వెస్ట్‌మెంట్స్	33.81	33.81	-	-
(ii) రుణాలు	60.00	60.00	60.00	60.00
(iii) ఇతర ఫైనాన్షియల్ అసెట్స్	-	-	-	-
(d) వ్యత్యాస పన్ను అసెట్స్ (నికర)	-	9.15	-	9.15
(e) ఇతర నాన్-కరెంట్ అస్తులు	7.47	7.47	7.47	7.47
	132.05	147.60	98.23	113.79
2. ప్రస్తుత అస్తులు				
(a) ఇన్వెంటరీలు	14.86	11.27	14.86	11.27
(b) ఫైనాన్షియల్ అసెట్స్				
(i) ప్రస్తుత ఇన్వెస్ట్‌మెంట్స్	1,387.74	1,309.76	1,387.74	1,309.76
(ii) ట్రేడ్ రిసీవబుల్స్	186.23	120.46	186.23	120.46
(iii) క్యాష్ మరియు క్యాష్ ఇక్విలెంట్స్	114.77	95.88	231.04	198.59
(iv) పై పేర్కొన్నవి (2) కాకుండా బ్యాంకు బ్యాలెన్స్	285.86	158.96	285.86	158.96
(v) రుణాలు	2.03	2.09	2.03	2.09
(vi) ఇతర ఫైనాన్షియల్ అసెట్స్	0.38	3.03	0.38	3.03
(c) కరెంట్ ట్యాక్స్ అసెట్స్ (నికర)	-	-	-	-
(d) ఇతర ప్రస్తుత అస్తులు	76.18	85.94	76.18	85.94
	2,068.05	1,787.40	2,184.32	1,890.11
3. అమ్మకం కొరకు నిర్వహించిన నాన్-కరెంట్ అసెట్స్				
మొత్తం అస్తులు	2,200.10	1,934.99	2,282.56	2,003.88
II. ఈక్విటీ మరియు లయబిలిటీస్				
A. ఈక్విటీ				
(a) ఈక్విటీ షేర్ క్యాపిటల్	1,159.31	1,159.31	1,159.31	1,159.31
(b) ఇతర ఈక్విటీ	760.36	588.51	842.82	657.40
	1,919.67	1,747.82	2,002.13	1,816.71
B. లయబిలిటీస్				
1. నాన్-కరెంట్ లయబిలిటీస్				
(a) ఫైనాన్షియల్ లయబిలిటీస్	-	-	-	-
(I) రుణాలు	-	-	-	-
(ii) ఇతర ఫైనాన్షియల్ లయబిలిటీస్	-	-	-	-
(b) ప్రొవిజన్స్	-	-	-	-
(c) వ్యత్యాస పన్ను లయబిలిటీస్ (నికర)	16.39	-	16.39	-
(d) ఇతర నాన్-కరెంట్ లయబిలిటీస్				
	16.39	-	16.39	-
2. కరెంట్ లయబిలిటీస్				
(a) ఫైనాన్షియల్ లయబిలిటీస్				
(I) రుణాలు				
(ii) ట్రేడ్ పేయబుల్స్	-	-	-	-
మైక్రో ఎంటర్‌ప్రైజెస్ & స్మాల్ ఎంటర్‌ప్రైజెస్ యొక్క పూర్తి బాకీపడిన బకాయిలు				
మైక్రో ఎంటర్‌ప్రైజెస్ & స్మాల్ ఎంటర్‌ప్రైజెస్ కాకుండా క్రెడిటర్స్ యొక్క పూర్తి బాకీపడిన బకాయిలు	25.92	6.20	25.92	6.20
(iii) ఇతర ఫైనాన్షియల్ లయబిలిటీస్	11.32	7.21	11.32	7.21
(b) ఇతర కరెంట్ లయబిలిటీస్	207.87	156.36	207.87	156.36
(c) షర్ట్-టర్మ్ ప్రొవిజన్స్	-	-	-	-
(d) కరెంటు ట్యాక్స్ లయబిలిటీస్ (నికర)	18.93	17.40	18.93	17.40
	264.05	187.17	264.04	187.17
మొత్తం ఈక్విటీ మరియు లయబిలిటీస్	2,200.10	1,934.99	2,282.56	2,003.88

బోర్డు ఆఫ్ డైరెక్టర్ల ఉత్తర్వుల మేరకు
వి బాల సుబ్రమణ్యం
పూర్తికాలిక డైరెక్టర్
DIN: 06399503

ప్రదేశం: హైదరాబాద్
తేది: 24 మే, 2024

Astra Microwave Products Limited

EXPLORE INNOVATE INVENT

Regd. office: Astra Towers, Survey No: 12(Part), Opp. CII Green Building,
Hitech City, Kondapur, Hyderabad, Telangana, India -500038
Phone: +91-040-46618000, 46618001, Fax: +91-040-46618048
Email: info@astramwp.com, Website: www.astramwp.com, CIN: L29309TG1991PLC013203

మార్చి 31, 2024తో ముగిసిన త్రైమాసికం మరియు సంవత్సర కాలానికి ఆడిట్‌చేసినవి ఆర్థిక ఫలితాల సారాంశం ఇండియన్ అకౌంటింగ్ స్టాండర్స్ (ఐఎన్‌డి ఎఎస్)కు అనుగుణంగా కలవు

(రూ.లక్షల్లో)

వివరాలు	స్టాండ్అలోన్					కన్సాలిడేటెడ్				
	ముగిసిన త్రైమాసికం			ముగిసిన సం॥కి		ముగిసిన త్రైమాసికం			ముగిసిన సం॥కి	
	31.03.2024 ఆడిట్‌చేసినవి	31.12.2023 ఆడిట్‌చేయనివి	31.03.2023 ఆడిట్‌చేసినవి	31.03.2023 ఆడిట్‌చేసినవి	31.03.2024 ఆడిట్‌చేసినవి	31.03.2024 ఆడిట్‌చేసినవి	31.12.2023 ఆడిట్‌చేయనివి	31.03.2023 ఆడిట్‌చేసినవి	31.03.2023 ఆడిట్‌చేసినవి	31.03.2024 ఆడిట్‌చేసినవి
1. ఆపరేషన్ల నుండి పూర్తి ఆదాయం	35257.62	22981.41	25634.45	80727.25	90425.73	35395.50	23101.73	25844.37	81551.57	90,882.02
2. కాలవ్యవధిలో నికర లాభం/ (నష్టం) (పన్ను, మినహాయింపు గల మరియు/లేదా అసాధారణ ఐటెంలకు ముందు)	6787.91	5620.15	1681.35	10290.63	15165.17	6749.52	5495.87	1933.03	9891.30	14698.66
3. పన్నుకు ముందు కాలవ్యవధిలో నికర లాభం/ (నష్టం) (మినహాయింపుగల మరియు అసాధారణ ఐటెంల తరువాత)	6787.91	5620.15	1681.35	10290.63	15165.17	7127.64	5749.88	1795.33	9594.75	15901.34
4. పన్ను తరువాత కాలవ్యవధిలో నికర లాభం/(నష్టం) (మినహాయింపుగల మరియు /లేదా అసాధారణ ఐటెంల తరువాత)	5039.35	4204.36	1236.28	7664.75	11299.07	5384.14	4337.83	1352.29	6982.95	12050.61
5. కాలవ్యవధిలో పూర్తి సమగ్ర ఆదాయం (కాలవ్యవధి కొరకు (సమీకృత లాభం/(నష్టం)(పన్ను తరువాత) మరియు ఇతర సమగ్ర ఆదాయం (పన్ను తరువాత)	4881.16	4229.42	1058.15	7546.34	11216.05	5250.87	4363.52	1165.77	6916.14	12000.31
6. ఈక్విటీ వాటా మూలధనం	1898.90	1898.90	1732.23	1732.23	1,898.90	1898.90	1898.90	1732.23	1732.23	1898.90
7. ఇతర ఈక్విటీ	0.00	0.00	0.00	63570.10	94919.56	0.00	0.00	0.00	62530.15	94663.87
8. వాటా ఒక్కింటికి రాబడి (రూ.2/- చొప్పున)										
బేసిక్ :	5.31	4.43	1.43	8.85	12.00	5.67	4.57	1.56	8.06	12.80
డైల్యూటెడ్ :	5.31	4.43	1.43	8.85	12.00	5.67	4.57	1.56	8.06	12.80

గమనిక: సెబీ (లిస్టింగ్ & అదర్ డిస్‌క్లోజర్ రిక్వైర్‌మెంట్స్) రెగ్యులేషన్స్, 2015 యొక్క రెగ్యులేషన్ 33 క్రింద స్టాక్ ఎక్స్ఛేంజ్‌లతో దాఖలు చేసిన మార్చి 31, 2024తో ముగిసిన త్రైమాసికం మరియు సంవత్సర కాలానికి సంబంధించిన ఆర్థిక ఫలితాలు వివరణాత్మక ఫార్మాట్ యొక్క సారాంశం పై విధంగా ఉన్నది. మార్చి 31, 2024తో ముగిసిన త్రైమాసికం కాలానికి మరియు సంవత్సర కాలానికి సంబంధించిన ఆర్థిక ఫలితాలు యొక్క పూర్తి వివరాలు స్టాక్ ఎక్స్ఛేంజిల వెబ్‌సైట్‌లలో (www.bseindia.com) మరియు (www.nseindia.com) మరియు కంపెనీ వెబ్‌సైట్‌లో (www.astramwp.com) అందుబాటులో ఉన్నాయి.
కంపెనీల చట్టం, 2013లోని సెక్షన్ 133 తో పాటు అందులో జారీచేసిన సంబంధిత రూల్స్‌తో చదవదగిన మరియు ఇండియన్ అకౌంటింగ్ స్టాండర్డ్స్ (ఐఎన్‌డి ఎఎస్)కు అనుగుణంగా పైన పేర్కొన్న ఫలితాలు ఇవ్వబడ్డాయి.

బోర్డు ఆఫ్ డైరెక్టర్ల కొరకు మరియు తరపున
సం/-
ఎస్ గురునాథ రెడ్డి
మేనేజింగ్ డైరెక్టర్
DIN No: 00003828

ప్రదేశం : హైదరాబాద్
తేది : 24-05-2024

www.astramwp.com

GACM TECHNOLOGIES LIMITED
(Formerly known as Stampede Capital Limited)

REGISTERED OFFICE: KURA Towers, 10th Floor, D. No. 1-11-254 &1-11-255 S.P. Road,
Begumpet, Hyderabad-500016, Telangana, India. CIN: L67120TG1995PLC020170
WEBSITE: https://www.gacmtech.com/ EMAIL ID: cs@gacmtech.com CONTACT: 040-69086900/84

31 మార్చ్, 2024తో ముగిసిన త్రైమాసికం మరియు వార్షికం కొరకు ఆడిట్‌చేసిన స్టాండలోన్ & కన్సాలిడేటెడ్ ఆర్థిక ఫలితాల సారాంశం

(అంకెలు రూ.లక్షల్లో)

వివరాలు	స్టాండ్అలోన్					కన్సాలిడేటెడ్				
	ముగిసిన త్రైమాసికం			ముగిసిన సంవత్సరం		ముగిసిన త్రైమాసికం			ముగిసిన సంవత్సరం	
	31.03.2024	31.12.2023	31.03.2023	31.03.2024	31.03.2023	31.03.2024	31.12.2023	31.03.2023	31.03.2024	31.03.2023
	(Audited)	(Unaudited)	(Audited)	(Audited)	(Audited)	(Audited)	(Unaudited)	(Audited)	(Audited)	(Audited)
ఆపరేషన్ల నుండి పూర్తి రెవెన్యూ	214.64	142.85	342.25	724.15	963.82	221.97	149.60	362.05	751.39	1044.40
మొత్తం వ్యయాలు	182.79	113.86	323.85	613.71	1,085.45	189.91	119.74	335.10	637.26	1,160.71
మినహాయింపుగల, అసాధారణ ఐటంలు & పన్నుకు ముందు ఆపరేషన్ల నుండి లాభం/(నష్టం)	31.85	28.99	18.40	110.44	(121.63)	32.96	29.86	26.95	114.13	(116.31)
మినహాయింపుగల ఐటంలు	-------	-------	-------	-------	-------	-------	-------	-------	-------	-------
అసాధారణ ఐటంలు	-------	-------	-------	-------	-------	-------	-------	-------	-------	-------
పన్నుకుముందు కానీ మినహాయింపుగల మరియు అసాధారణ ఐటంల తరువాత సాధారణ కార్యకలాపాల నుండి లాభం/(నష్టం)	31.85	28.99	18.40	110.44	(121.63)	32.96	29.86	26.95	114.13	(116.31)
పన్ను వ్యయాలు	-------	-------	-------	-------	-------	0.08	0.26	1.38	0.79	1.38
పన్ను తరువాత సాధారణ కార్యకలాపాల నుండి నికర లాభం/(నష్టం)	31.85	28.99	18.40	110.44	(121.63)	32.88	29.60	25.57	113.34	(117.69)
ఇతర సమగ్ర ఆదాయం	-------	-------	-------	-------	-------	-------	-------	-------	-------	-------
పూర్తి ఇతర సమగ్ర ఆదాయం	-------	-------	-------	-------	-------	-------	-------	-------	-------	-------
పూర్తి సమగ్ర ఆదాయం	31.85	28.99	18.40	110.44	(121.63)	32.88	29.60	25.57	113.34	(117.69)
చెల్లించిన ఈక్విటీ వాట మూలధనం (ముఖ విలువ వాటాకు రూ.1/- చొప్పున)	3993.96	3993.96	2870.60	2870.60	2870.60	3993.96	3993.96	2870.60	3993.96	2870.60
గత అకౌంటింగ్ సంవత్సరం యొక్క బ్యాలెన్స్ షీట్ ప్రకారం రివాల్యుయేషన్ రిజర్వులు మినహా రిజర్వులు	-------	-------	-------	(3,291.74)	(3,540.04)	-------	-------	-------	(3,280.78)	(3,531.99)
వాటా ఒక్కింటికి రాబడి (అసాధారణ ఐటంలకు ముందు & తరువాత)										
బేసిక్	0.00797	0.0073	0.00641	0.02765	-0.04237	0.0082	0.0074	0.089	0.0284	-0.0410
డైల్యూటెడ్	0.00798	0.0073	0.00642	0.02765	-0.04244	0.0082	0.0074	0.089	0.0284	-0.0411

గమనిక: 1) 31 మార్చ్, 2024తో ముగిసిన త్రైమాసికం & సంవత్సరానికి పైన పేర్కొన్న ఆడిట్‌చేసిన ఆర్థిక ఫలితాలు ఆడిట్ కమిటీచే సమీక్షించబడినవి & 23 మే, 2024న నిర్వహించిన వారి సమావేశంలో బోర్డు ఆఫ్ డైరెక్టర్లచే ఆమోదించబడినవి మరియు కంపెనీ యొక్క చట్టబద్ధమైన ఆడిటర్లు ఆడిట్ నిర్వహించారు.
2) ఇండియన్ స్టాండర్డ్స్ అకౌంటింగ్ ప్రిన్సిపుల్స్ 34లోని పద్ధతులు మరియు నియమాలకు అనుగుణంగా పైన పేర్కొన్న ఆర్థిక ఫలితాలు తయారు చేయబడినవి. కంపెనీల చట్టం,2013లోని సెక్షన్133 ప్రకారం మధ్యంతర ఫైనాన్షియల్ రిపోర్టింగ్ నిర్దేశించిన అనుగుణంగా మరియు నిర్దేశించిన రూల్స్‌కు అనుగుణంగా అకౌంటింగ్ ప్రిన్సిపుల్స్ జనరల్‌గా ఆమోదించబడింది.
3) పై పేర్కొన్న ఆర్థిక ఫలితాలు స్టాక్ ఎక్స్ఛేంజీల వెబ్‌సైట్ అనగా www.bseindia.com www.nseindia.com నందు మరియు కంపెనీ వెబ్‌సైట్: www.stampedecap.com నందు లభించును.
4) కంపెనీ ఒకేఒక ఫైనాన్షియల్ కన్సల్టెన్సీ సర్వీసెస్‌ను నిర్వహిస్తున్నది. దాని ప్రకారం, ఆపరేటింగ్ సెగ్మెంట్‌పై ఐఎన్‌డి ఏఎస్ 108 ప్రకారం ప్రత్యేకరిపోర్టబుల్ సెగ్మెంట్లు లేవు.
5) 31 మార్చ్, 2024 మరియు 31 మార్చ్, 2023తో ముగిసిన త్రైమాసికపు అంకెలు అనునవి పూర్తి ఆర్థిక సంవత్సరం మరియు వరుసగా 31 డిసెంబర్, 2023 & 31 డిసెంబర్, 2022 మూడవ త్రైమాసికం వరకు ప్రచురించిన ఆడిట్‌చేయని సంవత్సరం నుండి తేదీ కి సంబంధించి ఆడిట్‌చేసిన అంకెల మధ్య బ్యాలెన్సింగ్ అంకెలు, అవి పరిమిత సమీక్షకు లోబడి ఉన్నాయి.
6) గత సంవత్సరం/కాలవ్యవధి అంకెలు అనునవి ప్రస్తుత కాలవ్యవధితో పోల్చుటకు వీలుగా రీగ్రూప్ మరియు రీకాస్ట్ చేయబడినవి.

వివరాలు	ముగిసిన త్రైమాసికం			ముగిసిన సంవత్సరం	
	31.03.2024	31.12.2023	31.03.2023	31.03.2024	31.03.2023
	(Audited)	(Unaudited)	(Audited)	(Audited)	(Audited)
ఆపరేషన్ల నుండి ఆదాయం	214.64	142.85	341.48	724.15	963.82
పన్ను తరువాత నికర లాభం	31.85	28.99	18.40	110.44	(121.63)
కాల వ్యవధి కొరకు లాభం	31.85	28.99	18.40	110.44	(121.63)

For and on behalf of GACM TECHNOLOGIES LIMITED
సం/-
శ్రీనివాస్ మాయ
పూర్తి కాలపు డైరెక్టర్

తేది: మే 23, 2024
ప్రదేశం: హైదరాబాద్

మున్సిపల్ కార్మికురాలిపై లైంగిక వేధింపులు దారుణం

- శానిటేషన్ ఫీల్డ్ అసిస్టెంట్‌ను అరెస్టు చేయాలి : సీఐటీయూ

నవతెలంగాణ బ్యూరో–హైదరాబాద్

మేడ్చల్ జిల్లా కుత్బుల్లాపూర్‌లోని గాజుల రామారం 25వ సర్కిల్ పరిధిలో మున్సిపల్ కార్మికురాలిపై లైంగిక వేధింపులకు పాల్పడిన శానిటేషన్ ఫీల్డు అసిస్టెంట్ కిషన్‌ను అరెస్టు చేయాలని శ్రామిక మహిళా సమన్వయ కమిటీ(సీఐటీయూ అనుబంధం) రాష్ట్ర కన్వీనర్ ఎస్వీ. రమ డిమాండ్ చేశారు. శుక్రవారం ఈ మేరకు ఆమె ఒక ప్రకటన విడుదల చేశారు. అధికారాన్ని అడ్డం పెట్టుకుని కార్మికురాలిని లైంగికంగా వేధించడం దారుణమని పేర్కొన్నారు. అతన్ని చట్టపరంగా కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు.

మల్లారెడ్డికి మరో షాక్

- చెరువు ఎఫ్‌టీఎల్‌లో అక్రమంగా నిర్మించిన ప్రహరీ కూల్చివేత



నవతెలంగాణ–శామీర్‌పేట

మాజీ మంత్రి, మేడ్చల్ ఎమ్మెల్యే మల్లారెడ్డికి మరో షాక్ తగిలింది. మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా శామీర్‌పేట్ మండలం బొమ్మరాసిపేట గ్రామ పరిధిలోని పెద్ద చెరువు ఎఫ్‌టీఎల్ స్థలంలో అక్రమంగా నిర్మించిన ప్రహరీ గోడను శుక్రవారం ఇరిగేషన్ అధికారులు కూల్చేశారు. వివరాల్లోకెళ్తే.. బొమ్మరాసిపేట రెవెన్యూ పరిధిలోని పెద్ద చెరువుకు సంబంధించిన సర్వే నెంబర్ 317, 407, 408లో ఎఫ్‌టీఎల్, బఫర్ జోన్ భూమిలో మాజీ మంత్రి మల్లారెడ్డి అక్రమంగా ప్రికాస్ట్ వాల్ (ప్రహరీ గోడ) నిర్మించారు. దానిపై అధికారులకు గ్రామస్తుల నుంచి ఫిర్యాదులు వచ్చాయి. దాంతో శుక్రవారం అధికారులు జేసీబీ సహాయంతో గోడను కూల్చేశారు. ఈ కార్యక్రమంలో ఇరిగేషన్ అధికారులు, ఆర్ఐ కుమార్, డీఎల్‌పీఓ సాంబి రెడ్డి, ఎంపీఓ సునీత, పంచాయతీ కార్యదర్శులు దేవేందర్ రావు, శ్రీనివాస్, విజయ్ కుమార్, బిల్ కలెక్టర్లు పాల్గొన్నారు.

కులగణన చేశాకే స్థానిక ఎన్నికలు నిర్వహించాలి

- బీసీ రిజర్వేషన్ల అమలుకు

మిలియన్ మార్చ్ తరహా ఉద్యమం : బూర



నవతెలంగాణ బ్యూరో–హైదరాబాద్

కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రంలో కులగణన చేసి బీసీ రిజర్వేషన్లు తేల్చాకే స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని బీజేపీ నేత బూర నర్సయ్యగౌడ్ డిమాండ్ చేశారు. బీసీ రిజర్వేషన్ల అమలు కోసం మిలియన్ మార్చ్ తరహాలో ఉద్యమం చేస్తామని హెచ్చరించారు. బీసీ వెల్ఫేర్ కోసం ఏటా రూ.20 కోట్లు కేటాయించాలని డిమాండ్ చేశారు. శుక్రవారం హైదరాబాద్‌లోని బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడారు. బీజేపీకి 400 సీట్లొస్తే రాజ్యాంగం, రిజర్వేషన్లను రద్దు చేస్తారని కాంగ్రెస్ పార్టీ ప్రచారం చేయడాన్ని ఖండించారు. మతపర రిజర్వేషన్లతో 70 నుంచి 75 శాతం మేర బీసీలకు మమతా బెనర్జీ వెన్నుపోటు పొడిచారని ఆరోపించారు. పశ్చిమ బెంగాల్‌లో చట్ట విరుద్ధంగా ముస్లిం ఉపకులాలకు ఇచ్చిన ఓబీసీ హోదాను రద్దు చేస్తూ కలకత్తా హైకోర్టు తీర్పునివ్వడాన్ని స్వాగతిస్తున్నామన్నారు. బెంగాల్ ఎన్నికల్లో బీజేపీ అధిక సీట్లను గెలుస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీ నేతల డీఎన్ఏలోనే బీసీ వ్యతిరేకత ఉందని విమర్శించారు.

టీఎస్‌యూటీఎఫ్ ఆడిట్ కమిటీ కన్వీనర్

షేక్ మహబూబ్ అలీ ఆకస్మిక మృతి

- ఎమ్మెల్సీ నర్సిరెడ్డి, టీఎస్‌యూటీఎఫ్ రాష్ట్ర కమిటీ సంతాపం



నవతెలంగాణ బ్యూరో – హైదరాబాద్

టీఎస్‌యూటీఎఫ్ రాష్ట్ర ఆఫీసు బేరర్, ఆడిట్ కమిటీ కన్వీనర్, ఖమ్మం జిల్లా సీనియర్ నాయకుడు షేక్ మహబూబ్ అలీ (60) ఆకస్మికంగా శుక్రవారం మరణించారు. తీవ్రమైన గుండెపోటు రావడంతో హైదరాబాద్‌లో ఆయన తుదిశ్వాస విడిచారు. దీంతో కుటుంబ సభ్యులు శోకసంద్రంలో మునిగిపోయారు. ఆయనకు భార్య, ఇద్దరు కుమారులు, కుమార్తె ఉన్నారు. వచ్చేనెల ఎనిమిదో తేదీన నిర్వహించబోయే తన కుమార్తె వివాహ నిమిత్తం పెళ్లి బట్టలు, ఆభరణాల కొనుగోలు కోసం ఆయన హైదరాబాద్‌కు వచ్చారు. కూకట్‌పల్లిలోని ఒక నగల దుకాణంలో షాపింగ్ చేస్తూ తీవ్రమైన గుండెపోటు తో కుప్పకూలిపోయారు. కుటుంబ సభ్యులు పక్కనే ఉన్న ప్రయివేటు ఆస్పత్రికి తరలించగా అప్పటికే మరణించినట్టు వైద్యులు ధృవీకరించారు. సమాచారం తెలిసిన వెంటనే టీఎస్‌యూటీఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు కె జంగయ్య, ప్రధాన కార్యదర్శి చావ రవి, నాయకులు డి మస్తాన్ రావు ఆస్పత్రికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఆయన భౌతికకాయాన్ని ఖమ్మం పంపించేందుకు సహకరించారు. శనివారం మధ్యాహ్నం ఖమ్మంలో మహబూబ్ అలీ అంత్యక్రియలు జరుగుతాయని కుటుంబ సభ్యులు తెలిపారు.

ఆర్థిక క్రమశిక్షణకు మారుపేరు

మహబూబ్ అలీ 1989లో చింతూరు మండలంలో ఉపాధ్యాయునిగా నియమితులయ్యారు. అప్పటినుంచి యూటీఎఫ్‌లో చురుకుగా పనిచేశారు. ఉమ్మడి ఖమ్మం జిల్లాలో వివిధ మండలాల్లో అధ్యక్ష, ప్రధాన కార్యదర్శిగా, జిల్లా కార్యదర్శిగా బాధ్యతలు నిర్వహించారు. సంఘం విస్తరణకు విశేష కృషి చేశారు. తెలంగాణ ఏర్పడిన నాటి నుంచి రాష్ట్ర ఆడిట్ కమిటీ సభ్యునిగా, గత రెండేండ్లుగా ఆడిట్ కమిటీ కన్వీనర్‌గా, రాష్ట్ర ఆఫీసు బేరర్‌గా పనిచేస్తున్నారు. ఆర్థిక క్రమశిక్షణకు మారు పేరుగా నిలిచారు. జిల్లా, మండల కమిటీల జమా ఖర్చుల నిర్వహణ, ఆడిటింగ్‌పై కార్యకర్తలకు తర్ఫీదునిచ్చారు. సంఘ కార్యక్రమాల్లోనూ, ఆర్థిక వ్యవహారాల్లోనూ ముక్కుసూటిగా వ్యవహరించేవారు. ఉపాధ్యాయుల సర్వీసు విషయాలపై మంచి అవగాహన కలిగి తరగతులను బోధించేవారు. జిల్లాలో ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి ఆయన ఎంతో కృషి చేశారు. మంచి ఉపాధ్యాయునిగా పనిచేసిన ఆయన అన్ని పాఠశాలల్లోనూ గుర్తింపు పొందారు. ప్రస్తుతం ఆయన ఖమ్మం గ్రామీణ మండలం ఎంవి పాలెం ఉన్నత పాఠశాలలో హిందీ స్కూల్ అసిస్టెంట్‌గా పనిచేస్తున్నారు.

అలీ మరణం ఉపాధ్యాయులకు తీరనిలోటు : ఎమ్మెల్సీ నర్సిరెడ్డి

టీఎస్‌యూటీఎఫ్ రాష్ట్ర ఆడిట్ కమిటీ కన్వీనర్ మహబూబ్ అలీ మరణం ఉపాధ్యాయులకు తీరనిలోటని ఎమ్మెల్సీ నర్సిరెడ్డి తెలిపారు. ఆయన మరణం పట్ల సంతాపం, కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని ప్రకటించారు.

నిబద్ధత కలిగిన నాయకుడిని కోల్పోయాం : టీఎస్‌యూటీఎఫ్

నిబద్ధత కలిగిన నాయకుడిని కోల్పోవటం సంఘానికి, ఉపాధ్యాయులకు తీరని లోటని టీఎస్‌యూటీఎఫ్ రాష్ట్ర కమిటీ తెలిపింది. ఆయన మరణం పట్ల టీఎస్‌యూటీఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు కె జంగయ్య, ప్రధాన కార్యదర్శి చావ రవి సంతాపం, ఆయన కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని ప్రకటించారు.

ఫీజుల నియంత్రణ చట్టం చేయాలి

- ప్రభుత్వ పాఠశాలల్లో సరైన వసతుల్లేవ్..
- వ్యాపారంగా మారిన విద్య
- తమిళనాడు, రాజస్థాన్ రాష్ట్రాల్లో బెస్ట్ ఫీజుల నియంత్రణ చట్టం :ఎస్ఎఫ్ఐ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నాగరాజు
- 'రాష్ట్రంలో ఫీజుల నియంత్రణ చట్టం–ఆవశ్యకత'పై రౌండ్ టేబుల్ సమావేశం



నవతెలంగాణ–సిటీబ్యూరో/కాప్రా

రాష్ట్రంలో ఫీజుల నియంత్రణ చట్టం అమలు చేయాలని ఎస్ఎఫ్ఐ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నాగరాజు అన్నారు. మేడ్చల్–మల్కాజిగిరిలోని ఈసీఐఎల్ ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యాలయంలో శుక్రవారం 'రాష్ట్రంలో ఫీజుల నియంత్రణ చట్టం – ఆవశ్యకత' అనే అంశంపై రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి రాథోడ్ సంతోష్ తీర్మానాన్ని ప్రవేశపెట్టారు. ప్రయివేటు, కార్పొరేట్ విద్యాసంస్థల్లో ఫీజుల నియంత్రణ చట్టం అమలు చేయాలని, చట్టం అమలు కోసం రాబోయే రోజుల్లో పెద్దఎత్తున పోరాటం రూపొందిస్తామని తీర్మానం ప్రవేశపెట్టారు. అనంతరం నాగరాజు మాట్లాడుతూ.. ఫీజుల నియంత్రణ చట్టం తీసుకొస్తామని సీఎం రేవంత్ రెడ్డి ప్రకటించినా.. ఇప్పటి వరకు ఎలాంటి చొరవా చూపలేదన్నారు. ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా 374 విద్యాసంస్థల్లో సర్వే చేసినట్టు తెలిపారు. ప్రజలు విద్యార్థుల ఫీజుల కోసం రూ.వందల కోట్లు ఖర్చు చేస్తున్నట్టు తేలిందన్నారు. ప్రభుత్వ విద్యారంగంపై తల్లిదండ్రులకు నమ్మకం లేకుండా పోయిందని, దీనికి కారణం అక్షరాలా రాష్ట్ర ప్రభుత్వమే అని చెప్పారు. ప్రభుత్వ స్కూళ్లలో సరైన సౌకర్యాలు, సరిపడా టీచర్స్ లేరన్నారు. ప్రయివేటు, కార్పొరేట్ స్కూల్స్ వర్క్‌షాప్స్ పేరుతో తల్లిదండ్రులను ఆకర్షిస్తున్నాయని తెలిపారు. హైదరాబాద్, రంగారెడ్డి, మేడ్చల్–మల్కాజిగిరి జిల్లాల్లో విద్య వ్యాపారమైందన్నారు. ఈ మూడు జిల్లాల్లోనే దాదాపు రూ.82వేల కోట్ల బిజినెస్ నడుస్తోందన్నారు. నర్సరీకే రూ.లక్ష నుంచి రూ.4 లక్షల వరకు వసూలు చేస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు.

15 రాష్ట్రాల్లో ఫీజుల నియంత్రణ చట్టం అమలులో ఉందని, వీటిని మోడల్‌గా తీసుకుని తెలంగాణలోనూ అమలు చేయాలని డిమాండ్ చేశారు. దేశంలోనే బెస్ట్ ఫీజుల నియంత్రణ చట్టం తమిళనాడు, రాజస్థాన్ రాష్ట్రాల్లో అమల్లో ఉందన్నారు. విద్యా హక్కు చట్టం ప్రకారం ఎస్సీ, ఎస్టీ విద్యార్థులకు ప్రయివేట్ విద్యాసంస్థల్లో 25 శాతం సీట్లు ఇవ్వాలని ఉన్నా అమలు కావడం లేదన్నారు.

ఎన్‌పీఆర్‌డీ రాష్ట్ర అధ్యక్షులు వెంకట్ మాట్లాడుతూ.. ప్రయివేటు, కార్పొరేట్ స్కూల్స్ రూ.వేల కోట్లు దోచుకుంటున్నాయన్నారు. ప్రభుత్వ స్కూల్స్‌ని అభివృద్ధి చేయడం లేదన్నారు. జేవీవీ రాష్ట్ర కార్యదర్శి వరప్రసాద్ మాట్లాడుతూ.. విద్యకు జీడీపీలో 6 శాతం నిధుల కేటాయింపు జరగాలని ప్రతిపాదిస్తే.. రాష్ట్ర ప్రభుత్వం 2.81 శాతం మాత్రమే కేటాయించినట్టు తెలిపారు.

అక్షరాస్యత పెరిగితే ప్రశ్నిస్తారనీ, ఎదురు తిరుగుతారనే కారణాలతోనే ప్రభుత్వాలు ప్రభుత్వ పాఠశాలలను అభివృద్ధి చేయడం లేదని ఆరోపించారు. నేపాల్‌లో 77 శాతం, శ్రీలంకలో 92 శాతం, బాంగ్లాదేశ్‌లో 74 శాతం, పాకిస్థాన్‌లో 58 శాతం అక్షరాస్యత ఉందని తెలిపారు. జపాన్, రష్యాను ఏషియన్ టైగర్స్ అంటారని, ఎందుకంటే అక్కడ 99 శాతం అక్షరాశ్యత ఉందని అన్నారు. ఢిల్లీలో ప్రభుత్వ పాఠశాలలు చాలా బాగున్నాయని, తెలంగాణలోనూ అభివృద్ధి చేయాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు కార్తీక్, రాథోడ్ సంతోష్, ఐద్వా జిల్లా కార్యదర్శి ఎం.వినోద, నాయకులు శారద, సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు ఎర్ర అశోక్, ఏఐఎస్ఎఫ్ జిల్లా కన్వీనర్ అన్వర్, ఏఐఎస్ఎఫ్ కాప్రా మండల కన్వీనర్ సతీష్, ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి సత్యప్రసాద్, ఏఐవైఎఫ్ నాయకులు ప్రసాద్, మహేష్, స్ఫూర్తి గ్రూప్ బాధ్యులు శ్రీమన్నారాయణ, ఏఎస్‌రావు నగర్ విజ్ఞాన వేదిక నాయకులు యాదగిరిరావు, జేవీవీ జిల్లా అధ్యక్షుడు శ్రీనివాస్, ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు వంశీ, జిల్లా సహాయ కార్యదర్శులు అవినాష్, కార్తీక్, జిల్లా కమిటీ సభ్యులు మహేశ్వర్, శివ పాల్గొన్నారు.

ఆరు గ్యారంటీలతో అందలం..

ఆరు నెలల్లోనే వక్రబుద్ధి బహిర్గతం

- మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీశ్‌రావు
- అభ్యర్థుల గుణగణాలను పరిశీలించండి : ఎంపీ నామ
- మంచి వ్యక్తులను ఎన్నుకునే సంప్రదాయం : బీఆర్ఎస్ ఎమ్మెల్సీ అభ్యర్థి రాకేశ్‌రెడ్డి
- పట్టభద్రులారా మీ ఓటు వృధా కానీయొద్దు : ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్



నవతెలంగాణ–సత్తుపల్లి

ఆరు గ్యారంటీ పథకాలతో అందలమెక్కిన కాంగ్రెస్ పార్టీ నిజస్వరూపం ఆరు నెలల్లోనే బహిర్గతమైందని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీశ్‌రావు అన్నారు. ఖమ్మం జిల్లా మధిర నియోజకవర్గంలోని బోనకల్, పాలేరు నియోజకవర్గంలోని బారుగూడెం గ్రామం, సత్తుపల్లి మండలంలోని ఎంఆర్ గార్డెన్‌లో పట్టభద్రులతో శుక్రవారం నిర్వహించిన ఆత్మీయ సమ్మేళన సభలో హరీశ్‌రావు పాల్గొని ప్రసంగించారు. కాంగ్రెస్ పార్టీ అందరిని మోసం చేసిందన్నారు. గులాబీ జెండా పుట్టిన కాడ్నుంచి ఈ సీటు బీఆర్ఎస్‌దేనన్నారు. ప్రస్తుతం జరగనున్న ఎమ్మెల్సీ ఎన్నికలు ఆషామాషీ కావని, ఈ ఎన్నికలు మన పిల్లల భవిష్యతు బాగుండాలని కోరుకొనే ఎన్నికలని తెలిపారు. ఇంతకు ముందు ఎన్నికైన పల్లా రాజేశ్వరరెడ్డి పట్టభద్రుల కోసం నిరంతరం పనిచేశారన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక ఒక్క ఉద్యోగ నోటిఫికేషన్‌ను కూడా వేయలేక పోయారని ఆరోపించారు. ఎన్నికలకు ముందు నిరుద్యోగ భృతి ఇస్తామని గొప్పలు చెప్పిన కాంగ్రెస్ నాయకులు ఇప్పుడేమో ఆ హామీ ఇవ్వలేదని బుకాయిస్తున్నారని విమర్శించారు. కాంగ్రెస్ అభ్యర్థి గెలవకపోయినా వారికి ఏ ఢోకా ఉండదని, ఒకవేళ కాంగ్రెస్ అభ్యర్థిని గెలిపిస్తే పట్టభద్రుల పక్షాన మాట్లాడే అవకాశం ఉండదన్నారు. అదే రాకేశ్‌రెడ్డిని గెలిపిస్తే.. అందరి సమస్యలపై ప్రభుత్వాన్ని నిలదీసే దమ్ము అతనికి ఉందన్నారు.ఖమ్మం ఎంపీ నామ నాగేశ్వరరావు మాట్లాడుతూ.. ఎవరి గుణం ఎలాంటిదో అందరికి తెలిసిందేనన్నారు. బీజేపీ, కాంగ్రెస్ అభ్యర్థుల గుణగణాలను పరిశీలించి ఎవరికి ఓటెయ్యాలో విజ్ఞులైన పట్టభద్రులు నిర్ణయించుకోవాలని కోరారు. మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య మాట్లాడుతూ.. మీడియాను అడ్డం పెట్టుకొని బ్లాక్ మెయిల్ చేసే వ్యక్తికి ఓటెయ్యాలా, నిరంతరం ప్రజలకు సేవ చేస్తున్న వ్యక్తికి ఓటెయ్యాలా అనే అంశాన్ని పరిగణనలోకి తీసుకోవాలన్నారు. ఎమ్మెల్సీ అభ్యర్థి ఏనుగుల రాకేశ్‌రెడ్డి మాట్లాడుతూ.. పార్టీలతో సంబంధం లేకుండా మంచి వ్యక్తులను ఎన్నుకొనే సంప్రదాయం మనకున్నదని, ఇప్పుడు కూడా అదే సంప్రదాయాన్ని కొనసాగించాలని పట్టభద్రులను కోరారు. బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ మాట్లాడుతూ.. రాకేశ్‌రెడ్డిని గెలిపించుకోవడం ద్వారా పేద బిడ్డల భవిష్యతు గొప్పగా మారే అవకాశం ఉంటుందన్నారు. మీ ఓటు వృధా కాకుండా మొదటి ప్రాధాన్యత ఓటును 3వ నెంబరులో ఉన్న బీఆర్ఎస్ అభ్యర్థి రాకేశ్‌రెడ్డికి వేయాలని కోరారు. ఈ సమావేశంలో ఐదు మండలాల నుంచి బీఆర్ఎస్ ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, పట్టభద్రులు పెద్దఎత్తున పాల్గొన్నారు.

మోడల్ స్కూళ్లలో ప్రవేశాలకు ప్రిన్సిపాళ్లను సంప్రదించండి

- అదనపు సంచాలకులు శ్రీనివాసాచారి

నవతెలంగాణ బ్యూరో – హైదరాబాద్

రాష్ట్రంలోని మోడల్ స్కూళ్లలో 2024–25 విద్యాసంవత్సరంలో ఆరో తరగతిలో మొత్తం సీట్లతోపాటు ఏడు నుంచి పదో తరగతి ప్రవేశాలకు సంబంధించి ఖాళీ సీట్ల భర్తీ కోసం నిర్వహించిన ప్రవేశ పరీక్ష ఫలితాలు విడుదల చేశామని మోడల్ స్కూళ్ల అదనపు సంచాలకులు ఎస్ శ్రీనివాసాచారి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. గతనెల ఏడో తేదీన ప్రవేశ పరీక్ష నిర్వహించామనీ, 62,983 మంది దరఖాస్తు చేస్తే 51,877 (82.37 శాతం) మంది విద్యార్థులు హాజరయ్యారని పేర్కొన్నారు. విద్యార్థుల మార్కులు, ర్యాంకులు, మెరిట్ జాబితాను పాఠశాల వారీగా రూపొందించి సంబంధిత మోడల్ స్కూళ్ల ప్రిన్సిపాళ్లకు పంపించామని వివరించారు. పరీక్షకు హాజరైన విద్యార్థులు ప్రవేశాలకు సంబంధిత మోడల్ స్కూల్ ప్రిన్సిపాళ్లను సంప్రదించాలని సూచించారు. దరఖాస్తు ఫారం, హాల్‌టికెట్‌తోపాటు అవసరమైన ధ్రువపత్రాలను తీసుకెళ్లాలని కోరారు. ఇతర వివరాలకు telanganams.cgg.gov.in వెబ్‌సైట్‌నుసంప్రదించాలని సూచించారు.

'రైసీ' మరణంపై షియా కౌన్సిల్ సంతాపం

నవతెలంగాణ–హైదరాబాద్‌బ్యూరో

ఇరాన్ అధ్యక్షుడు హయతుల్లా సయ్యద్ ఇబ్రహీం రైసీ మృతిపై నేషనల్ షియా కౌన్సిల్ తీవ్ర సంతాపం తెలిపింది. కౌన్సిల్ జాతీయ అధ్యక్షులు షబ్బీర్ అలీ మీర్జా, వైస్ ప్రెసిడెంట్ అబిద్ హుస్సేన్ సయ్యద్(అబ్బాస్), జనరల్ సెక్రెటరీ హిదయత్ అలీ మీర్జా తదితరులు హైదరాబాద్‌లోని ఇరాన్ కౌన్సిలేట్ జనరల్ మెహదీ షారూఖీని కలిసి తమ ప్రగాఢ సానుభూతిని తెలిపారు.

కోర్టుకీడుస్తాం...

డీజీపీకి మాజీ మంత్రి కేటీఆర్ హెచ్చరిక

నవతెలంగాణ–హైదరాబాద్‌బ్యూరో

టీఎస్ఆర్టీసీకి సంబంధించి నకిలీ లోగోలు సృష్టించిన వారిపై పోలీసులు కేసులు పెట్టడాన్ని మాజీ మంత్రి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కే తారకరామారావు తప్పుపట్టారు. ఈ మేరకు 'ఎక్స్' ద్వారా డీజీపీ, ఆర్టీసీ ఎమ్‌డీలను ప్రశ్నించారు. కాంగ్రెస్‌కు అనుబంధంగా ఉన్న హ్యాండిల్స్‌పై, కొత్త ఆర్టీసీ లోగోను చూపడం ప్రారంభించిన మీడియా సంస్థలైన ఎన్‌టీవీ, బిగ్ టీవీ, వెలుగుపై ఎందుకు కేసులు పెట్టడం లేదని రాసుకొచ్చారు.

'ఇండియా'తోనే సర్వతోముఖాభివృద్ధి

- దేశ ప్రజలు మార్పును కోరుకుంటున్నారు
- మోడీది నియంతృత్వ పోకడ
- ఫరీద్ కోట్‌లో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క



నవతెలంగాణబ్యూరో–హైదరాబాద్

ఇండియా బ్లాక్ అధికారంలోకి వస్తే సుస్థిర ఆర్థిక విధానాలతో దేశ సర్వతోముఖాభివృద్ధికి కృషి చేస్తామని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క అన్నారు. శుక్రవారం పంజాబ్ రాష్ట్రంలోని ఫరీద్‌కోట్ లోక్‌సభ నియోజకవర్గ పరిధిలో ఆయన విలేకర్లతో మాట్లాడారు. అంతకు ముందు పలు సభలు, సమావేశాల్లో ప్రసంగించారు. డిప్యూటీ సీఎం వరుసగా మూడో రోజు ఫరీద్‌కోట్ పార్లమెంటు నియోజకవర్గ పరిధిలో విస్తృతంగా ప్రచారాన్ని కొనసాగించారు. మరోవైపు పార్టీ నేతలను సమన్వయం చేస్తూ సభలు నిర్వహిస్తున్నారు. స్థానిక ఓటర్లతో మాట్లాడి పరిస్థితులను తెలుసుకుంటున్నారు. గత పదేండ్లుగా మోడీ ప్రభుత్వం అనుసరించిన పక్షపాత వైఖరి, వేధింపుల కారణంగా మన దేశం నుంచి అనేక ప్రయివేటు పెట్టుబడులు తరలిపోయాయని ఆవేదన వ్యక్తం చేశారు. పెద్ద నోట్ల రద్దు, జీఎస్టీ భారం, ఆకస్మిక లాక్‌డౌన్ తదితర నిర్ణయాలు కొద్దిమంది పారిశ్రామికవేత్తలకు కాసుల పంట పండించాయని విమర్శించారు. మోడీ ప్రభుత్వ తప్పిదాల వల్ల దేశ ఆర్థికాభివృద్ధి దెబ్బతిన్నదని చెప్పారు. యూపీఏ హయాంలో దేశానికి పెట్టుబడులు భారీగా తరలివచ్చాయని గుర్తు చేశారు. పారిశ్రామిక వేత్తల్లో నెలకొన్న అపనమ్మకాన్ని రానున్న ఇండియా బాక్ ప్రభుత్వం తొలగిస్తుందని భరోసా ఇచ్చారు. చట్టబద్ధమైన పాలనతో అందరి విశ్వాసాన్ని పొందుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. తమ ప్రభుత్వం ఏర్పడితే దేశ ఆర్థికరంగం ఒడిదుడుకులకు గురవుతుందనీ, స్టాక్ మార్కెట్లు పతనమవుతాయంటూ బీజేపీ నాయకులు పెట్టుబడిదారుల్లో భయాందోళనలు రేకెత్తిస్తున్నారని విమర్శించారు. అయితే రాజ్యాంగాన్ని, ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించేందుకు దేశ ప్రజలు ఆసక్తిగా ఉన్నారని తెలిపారు. వారు మార్పును కోరుకుంటున్నారని ఆయన వివరించారు. విద్వేష రాజకీయాలతో దేశం విసిగిపోయిందనీ, ఇప్పుడు సొంత సమస్యల పరిష్కారానికి ఓటర్లు సిద్ధమయ్యారని గుర్తు చేశారు. యువత ఉద్యోగాల కోసం, రైతులు కనీస మద్దతు ధర కోసం, రుణమాఫీ కోసం, మహిళలు ఆర్థిక స్వాతంత్ర్యం స్వావలంబన కోసం, కార్మికులు వేతనాల రక్షణ కోసం, ఇండియా బ్లాక్‌కు ఓట్లు వేస్తున్నట్టు తెలిపారు. ప్రజల మధ్య శతృత్వాన్ని, రాష్ట్రాల మధ్య విద్వేషాలను పెంచేలా ప్రధాని మోడీ ప్రసంగాలున్నాయని ఆక్షేపించారు. మోడీ అన్నీ తానై మొత్తం దేశాన్ని నడపాలనుకోవడం ఆయన నియంతృత్వ పోకడలకు నిదర్శనమన్నారు. ఏటా రెండు కోట్ల ఉద్యోగాలు, విదేశాల్లో ఉన్న నల్లధనాన్ని వెనక్కి రప్పించడం, రైతుల ఆదాయాన్ని రెట్టింపు చేయడం వంటి హామీలను బీజేపీ నెరవేర్చలేదని విమర్శించారు. రిజర్వేషన్లు, రాజ్యాంగం అనే ప్రధాన అంశాలే ఎజెండాగా లోక్‌సభ ఎన్నికలు జరుగుతున్నాయని తెలిపారు. రాజ్యాంగాన్ని బీజేపీ మార్చాలనుకుంటున్నదనీ, ప్రజాస్వామ్యాన్ని అణిచివేయాలని చూస్తున్నదని విమర్శించారు. అందుకే ఈ ఎన్నికలు దేశానికి చాలా ముఖ్యమైనవి అని ఈ సందర్భంగా భట్టి విక్రమార్క వివరించారు.

విభజన హామీలు అమలు చేయని మోడీ

- దొడ్డు వడ్లకూ రాష్ట్ర ప్రభుత్వం బోనస్ ఇవ్వాలి :సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని



నవతెలంగాణ బ్యూరో – హైదరాబాద్

తెలంగాణ ఏర్పడిన పదేండ్ల కాలంలో కేంద్రంలోని మోడీ ప్రభుత్వం విభజన హామీలను అమలు చేయలేదని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు విమర్శించారు. తెలంగాణ, ఏపీకి చేసిందేమీ లేదన్నారు. హైదరాబాద్ మఖ్దూంభవన్‌లో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ బీజేపీ తాచు పాములాంటిదనీ, దానికి తలతోపాటు తోకలోనూ విషం ఉంటుందని చెప్పారు. ఆ పార్టీది దేశాన్ని ఖండఖండాలుగా విభజించే రాక్షస ఆలోచనా విధానమని అన్నారు. మరో వందేండ్ల వరకు తానే ప్రధానిగా ఉంటానంటూ మోడీ చెప్తున్నారనీ, ఇలాంటి నిరంకుశ, నియంతృత్వ, ఏక వ్యక్తి పాలనను ఎక్కడా చూడలేదన్నారు. పార్లమెంట్ ఎన్నికల ఫలితాల తర్వాత బీఆర్ఎస్‌కు చెందిన 25 ఎమ్మెల్యేలు కాంగ్రెస్‌లో చేరతారంటూ బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్ రెడ్డి ప్రకటించారనీ, దీన్నిబట్టి ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ గెలుస్తుందని అంగీకరించినట్టేనని అన్నారు. తెలంగాణ ఏర్పాటుకు ముందు కేంద్రం అనేక వాగ్దానాలు చేసిందనీ, విభజన చట్టంలోని బయ్యారం స్టీల్ ఫ్యాక్టరీ, వరంగల్ కోచ్ ఫ్యాక్టరీ, గిరిజన విశ్వవిద్యాలయం, ఐఐఎం, షెడ్యూల్ 9లో సంస్థల విభజన పూర్తి కాలేదని విమర్శించారు. బీజేపీకి 400 సీట్లు వస్తే రాజ్యాంగాన్ని మార్చేస్తామంటూ ఆ పార్టీ నాయకులు చెప్తున్నారనీ, మోడీ మాత్రం మార్చబోమంటున్నారని చెప్పారు. ముస్లిం రిజర్వేషన్లు తొలగించడమంటే రాజ్యాంగ వ్యతిరేకం కాదా? అని ప్రశ్నించారు. ఏదో ఒక పేరుతో హిందూ, ముస్లింల విభజన తీసుకొచ్చి రెచ్చగొట్టేందుకు ప్రయత్నించారని విమర్శించారు. ఇష్టానుసారంగా మాట్లాడుతున్న మోడీపై ఎన్నికల కమిషన్ ఎలాంటి చర్యలు తీసుకునే పరిస్థితుల్లో లేదన్నారు. పార్లమెంట్ ఎన్నికల ఫలితాలు ఇండియా కూటమికి అనుకూలంగా ఉంటాయని చెప్పారు. శ్రీరాముని కళ్యాణం జరగకుండానే తలంబ్రాలు పంచడం పాపమని ఆయన అన్నారు. రాష్ట్రంలో ఆర్థిక సంక్షోభానికి కేసీఆర్ పాలన కారణమని విమర్శించారు. మేధావులు, వివిధ రంగాల నిపుణులు, రాజకీయ పార్టీల నాయకుల సలహాలతో కాంగ్రెస్ ప్రభుత్వం ముందుకెళ్లాలని సూచించారు. ప్రాణహిత–చేవెళ్ల ప్రాజెక్టును నిర్మించాలనీ, పాలమూరు–రంగారెడ్డిని పూర్తి చేయాలని కోరారు. వరి వేస్తే ఉరి అని చెప్పిన కేసీఆర్‌కు వ్యవసాయం గురించి మాట్లాడే హక్కు లేదన్నారు. సన్నబియ్యానికి బోనస్ ఇవ్వ డాన్ని స్వాగతిస్తున్నా మనీ, దొడ్డు వడ్లకూ వర్తింప చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జాతీయ సమితి సభ్యులు పల్లా వెంకట్‌రెడ్డి, రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పశ్యపద్మ తదితరులు పాల్గొన్నారు.

మళ్లీ పెరుగుతున్న ఎండలు

- నేరెళ్లలో 45.6 డిగ్రీలు
- మరింత పెరిగే అవకాశం
- పలు జిల్లాలకు రెడ్ అలర్ట్ జారీ
- బంగాళాఖాతంలో వాయుగుండం
- తేలికపాటి నుంచి మోస్తరు వర్ష సూచన

నవతెలంగాణ బ్యూరో–హైదరాబాద్

రాష్ట్రంలో అకాల వర్షాలతో కొన్ని రోజుల పాటు తగ్గిన ఎండలు క్రమంగా మళ్లీ పెరుగుతున్నాయి. వచ్చే మూడ్రోజుల్లో చాలా జిల్లాల్లో మూడు డిగ్రీల మేర పగటిపూట ఉష్ణోగ్రతలు పెరిగే అవకాశముందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం ప్రధాన అధికారి కె.నాగరత్న తెలిపారు. శుక్రవారం జగిత్యాల జిల్లా నేరెళ్లలో 45.6 డిగ్రీల గరిష్ట ఉష్ణోగ్రత రికార్డయింది. శనివారం ఆదిలాబాద్, మంచిర్యాల, నిర్మల్, నిజామాబాద్, జగిత్యాల, పెద్దపల్లి జిల్లాల్లో ఉష్ణోగ్రతలు 45 డిగ్రీలు దాటే అవకాశముండటంతో ఆ జిల్లాలకు రెడ్ అలర్ట్‌ను టీఎస్‌డీపీఎస్ జారీ చేసింది. మిగతా జిల్లాలను ఆరెంజ్ హెచ్చరిక జాబితాలో చేర్చింది.

శుక్రవారం ఉదయం 8:30 నుంచి రాత్రి 9 గంటల వరకు రాష్ట్రంలో 56 ప్రాంతాల్లో వర్షపాతం నమోదైంది. జోగులాంబ గద్వాల జిల్లా గద్వాలలో అత్యధికంగా 4.8 సెంటీమీటర్ల వర్షం కురిసింది.

ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలో పలుచోట్ల మోస్తరు వర్షం పడింది.పశ్చిమ మధ్య బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం వాయుగుండంగా బలపడింది. ఇది బంగ్లాదేశ్‌లోని ఖేర్పురకు దక్షిణ నైరుతి దిశలో 750 కిలోమీటర్ల దూరంలో కేంద్రీకృతమై ఉంది. ఇది క్రమంగా తీవ్ర తుఫాన్‌గా బలపడి ఈ నెల 26 అర్ధరాత్రి సమయంలో పశ్చిమ బెంగాల్‌లోని సాగర్ ఐలాండ్–బంగ్లాదేశ్‌లోని ఖేర్పుర మధ్యలో తీరం దాటే అవకాశముంది. మరోవైపు నైరుతి రుతుపవనాలు కూడా చురుగ్గా కదులుతున్నాయి. దక్షిణ బంగాళాఖాతం, అండమాన్ నికోబార్ దీవుల్లోని మిగిలిన ప్రాంతం, ఉత్తర బంగాళాఖాతంలోని కొన్ని ప్రాంతాలకు విస్తరించాయి. రాష్ట్రంలో వచ్చే రెండు రోజుల్లో భూపాలపల్లి, ములుగు, భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం, నల్లగొండ, సూర్యాపేట, మహబూబాబాద్, యాదాద్రి భువనగిరి, రంగారెడ్డి, హైదరాబాద్, మేడ్చల్ మల్కాజిగిరి, జనగాం, సిద్దిపేట, వికారాబాద్, సంగారెడ్డి, మెదక్ జిల్లాల్లో అక్కడక్కడా తేలికపాటి నుంచి మోస్తరు వర్షం కురిసే సూచనలున్నాయని హైదరాబాద్ వాతావరణ కేంద్రం తెలిపింది. సోమవారం నుంచి రాష్ట్రంలో పొడివాతావరణం ఏర్పడే అవకాశముందని పేర్కొంది.

అత్యధిక ఉష్ణోగ్రతలు నమోదైన ప్రాంతాలు

నేరెళ్ల (జగిత్యాల)	45.6 డిగ్రీలు
కొండాపూర్(మంచిర్యాల)	44.9 డిగ్రీలు
హాజీపూర్(మంచిర్యాల)	44.5 డిగ్రీలు
కమలాపూర్(పెద్దపల్లి)	44.4 డిగ్రీలు
బుద్దేశ్‌పల్లి(జగిత్యాల)	44.3 డిగ్రీలు

తీన్మార్ మల్లన్నకు టీఎస్‌సీపీఎస్‌ఈయూ మద్దతు

నవతెలంగాణ బ్యూరో – హైదరాబాద్

ఉమ్మడి నల్లగొండ–ఖమ్మం–వరంగల్ జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న తీన్మార్ మల్లన్న అలియాస్ చింతపండు నవీన్‌కు తెలంగాణ రాష్ట్ర కాంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీమ్ ఎంప్లాయిస్ యూనియన్ (టీఎస్‌సీపీఎస్‌ఈయూ) సంపూర్ణ మద్దతు ప్రకటించింది. ఆ సంఘం రాష్ట్ర కార్యవర్గ సమావేశంలో తీర్మానం చేసింది. ఈ మేరకు టీఎస్‌సీపీఎస్‌ఈయూ రాష్ట్ర అధ్యక్షులు స్థితప్రజ్ఞ, ప్రధాన కార్యదర్శి కల్వల్ శ్రీకాంత్, కోశాధికారి నరేష్ గౌడ్ శుక్రవారం ఒక ప్రకటన విడుదల చేశారు. సీపీఎస్ ఉద్యోగ, ఉపాధ్యాయ కుటుంబాల పట్టభద్రులు తప్పకుండా సీపీఎస్ రద్దు –పాత పెన్షన్ పునరుద్ధరణకు కృషి చేసే తీన్మార్ మల్లన్నకు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని కోరారు.

ఓటెయ్యలేకపోతున్న వలసకార్మికులు

కొన్నేండ్లుగా తమ హక్కును వినియోగించుకోలేని పరిస్థితి

- ఎన్నికల పండుగకు దూరంగా లక్షలాది మంది కార్మికులు
- ఆర్థిక అవసరాలే కారణం
- ఇదో సంక్లిష్ట సమస్య.. ఈసీ ప్రత్యేక నిబంధనలు రూపొందించాలి
- మేధావులు, నిపుణుల సూచన



న్యూఢిల్లీ : దేశంలో సార్వత్రిక ఎన్నికల సమరం కొనసాగుతున్నది. అన్ని వర్గాల ప్రజలు తమ ఓటు హక్కును వినియోగించుకుంటూ నాయకులను ఎన్నుకుంటున్నారు. కానీ, దేశంలోని వలసకార్మికుల విషయంలో మాత్రం ఓటు హక్కు వినియోగం జరగటం లేదు. తన స్వంత ఇంటికివేలాది కిలోమీటర్ల దూరానికి వచ్చి, తాత్కాలికంగా నివాసం ఉంటూ, పూట గడవటం కోసం శ్రమకోర్చే వలసకార్మికులు ఓటు హక్కుకు దూరంగా ఉంటున్నారు. రెక్కాడితే కానీ డొక్కాడని వలసకార్మికులు స్వంత ఇండ్లకు వెళ్లలేక ఎన్నికల పండుగలో భాగం కాలేకపోతున్నారు. ఈ సమస్య ఇప్పటి నుంచే కాదనీ, ఏండ్లుగా ఇది కనిపిస్తున్నదని విశ్లేషకులు చెప్తున్నారు. " నేను పని వెతుక్కుంటూ వేరే ప్రాంతానికి వెళ్లాను. నాది బీహార్‌లోని అరారియా. ఇంటిని వదిలి వెళ్లిన తర్వాత నేను 25 ఏండ్లలో ఏ ఎన్నికల్లోనూ ఓటు వేయలేదు" అని 51 ఏండ్ల వలస వ్యవసాయ కూలీ జబ్బర్ ఖాన్ అన్నాడు. జబ్బార్ ఖాన్ లాంటి వలసకార్మికులు లక్షలాది మంది ఇలాగే ఓటు హక్కు వినియోగించుకోలేకపోతున్నారని మేధావులు, విశ్లేషకులు అంటున్నారు. ఈ విషయంలో ఎన్నికల సంఘం ప్రత్యేక నిబంధనలను రూపొందించాలని వారు సూచిస్తున్నారు.

దేశ అభివృద్ధిలో కీలకమైన కార్మిక వర్గం మొత్తం ఎన్నికలలో పాల్గొనటం ఒక సంక్లిష్ట సమస్యగా మిగిలిపోయిందని మేధావులు అంటున్నారు." చాలా మంది కార్మికులు తమ రోజువారీ వేతనాల ఖర్చుతో ఓటు వేయటానికి ఇష్టపడరు. కాబట్టి ఆర్థిక అవసరాలు తరచుగా పౌర విధులను అధిగమిస్తాయి" అని పాటియాలాకు చెందిన కార్మిక హక్కుల కార్యకర్త విజయ్ వాలియా అన్నారు. తన ఓటు హక్కును వినియోగించుకోవటానికి ఇంటికి తిరిగి వెళ్లటానికయ్యే ఖర్చు వలసకార్మికుడు భరించలేడనీ, ఇందుకు ఆర్థిక పరిస్థితులతో పాటు సమయాభావమూ ముఖ్యమైన కారణమని కార్మిక నాయకులు చెప్తున్నారు. "ఎన్నికల కంటే మా కుటుంబాన్ని పోషించటం ముఖ్యం. మేము పనిని వదిలి వెళ్లలేము" అని బీహార్‌లోని అరారియా జిల్లా సైద్‌పూర్ గ్రామానికి చెందిన ఆరుగురు వ్యక్తుల బృందంలో ఒకడైన జబ్బార్ తెలిపాడు.

అయితే, కొన్ని పరిశోధనల ప్రకారం.. ఈ సమస్య కేవలం వ్యవసాయ కూలీలకే పరిమితం కాదు. కూరగాయలు, ధాన్యం మార్కెట్లలో లక్షలాది మంది భవన నిర్మాణ కార్మికులు, ఇతర కార్మికులు, వివిధ ప్రయివేటు, ప్రభుత్వ రంగాలలో ఉపాధి పొందుతున్న వేలాది మంది ప్రజలు కూడా ఓటు వేయటానికి వారి స్వస్థలాలకు తిరిగి రావటానికి కష్టపడుతున్నారు. చాలా మంది కార్మికులు తమ ఓటు హక్కును ప్రస్తుత పని ప్రదేశాలకు బదిలీ చేసుకోలేదు. బీహార్, యూపీల నుంచి ఉపాధి కోసం ఇతర రాష్ట్రాలకు నివాసితులు అత్యధికంగా వలస వెళ్లారని ఎన్నికల గణాంకాలతో వెల్లడైంది.

2011 జనాభా లెక్కల ప్రకారం.. భారత్‌లో 4.14 కోట్ల మంది అంతర్-రాష్ట్ర వలస కార్మికులు ఉన్నారు. ఇందులో 30 లక్షల మందికి పైగా యూపీ నుంచే ఉండటం గమనార్హం. 2020-21 సర్వే ప్రకారం.. 1.23 కోట్ల మంది అంతర్-రాష్ట్ర వలసదారులు, 5.2 కోట్ల మంది అంతర్గత వలసదారులు ఉంటే ఇందులోనూ యూపీ నుంచే అధిక వాటా ఉండటం గమనార్హం. కేంద్ర ప్రభుత్వ ఇ-శ్రమ్ పోర్టల్‌లో దేశ వ్యాప్తంగా 29.6 కోట్ల మంది అసంఘటిత కార్మికులు నమోదయ్యారు. వీరిలో దాదాపు 50 శాతం మంది కార్మికులు వారి స్వస్థలాలకు దూరంగా ఉపాధి పొందుతున్నారు. ఇది దేశంలోనే అత్యధికంగా యూపీలో 8.34 కోట్ల మంది కార్మికులను నమోదు చేసింది. 2011 జనాభా లెక్కల ప్రకారం.. దేశంలో 41.4 కోట్ల మంది అంతర్-రాష్ట్ర వలస కార్మికులు ఉన్నారు. అయినప్పటికీ, వారి జనాభాపై తాజా గణాంకాలు లేవు. కానీ అంతర్జాతీయ కార్మిక సంస్థ(ఐఎల్ఓ) ఈ సంఖ్యను 45 కోట్లుగా పేర్కొన్నది. ఇది 2030 నాటికి 50 కోట్లకు పెరుగుతుందని అంచనా వేసింది.

రాజకీయ పరిశీలకుడు, రాజకీయ శాస్త్ర రిటైర్డ్ ప్రొఫెసర్ రామ్‌జీ లాల్ మాట్లాడుతూ.. "లక్షలాది మంది వలస కార్మికుల ఓటు హక్కును కోల్పోవడం భారతదేశ ప్రజాస్వామ్యంలో ఒక స్పష్టమైన సమస్య ఎన్నికలలో పాల్గొనటం కంటే ఆర్థికపరమైన ఆవశ్యకతలు ప్రాధాన్యతను సంతరించుకున్నందున.. ఈ కార్మికులు ఓటు వేయకుండా నిరోధించే వ్యవస్థాగత అడ్డంకులను పరిష్కరించడం చాలా కీలకం" అని చెప్పారు. తమ నివాస స్థలం నుంచి ఓటు వేసేందుకు ప్రత్యేక హక్కులు ఉన్న కాశ్మీరీ వలసదారుల నమూనాలపై.. వలసదారులు ఓటు హక్కును వినియోగించుకునేలా ఈసీ ప్రత్యేక నిబంధనలను రూపొందించాలని నిపుణులు సూచిస్తున్నారు.

ఎమ్మెల్సీ ఎన్నిక రోజు సెలవు

మద్యం షాపులు బంద్

నవతెలంగాణ-హైదరాబాద్‌బ్యూరో

ఈనెల 27న జరిగే వరంగల్- ఖమ్మం-నల్గొండ పట్టభద్రుల నియోజకవర్గం ఎమ్మెల్సీ ఉప ఎన్నిక రోజు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు సాధారణ సెలవును మంజూరు చేస్తూ ఎన్నికల సంఘం ప్రధానాధికారి వికాస్‌రాజ్ ఉత్తర్వులు జారీ చేశారు. ఈ మేరకు ఆయా జిల్లాల కలెక్టర్లు స్థానికంగా ఉత్తర్వులు ఇవ్వాలని ఆదేశించారు. వరంగల్, హన్మకొండ, మహబూబాబాద్, జయశంకర్ భూపాలపల్లి, జనగాం, ములుగు, సిద్దిపేట, ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం, నల్గొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి జిల్లాలకు ఈ ఉత్తర్వులు వర్తిస్తాయి. ప్రయివేటు సంస్థల్లో కూడా పోలింగ్‌కు వెళ్లే ఉద్యోగులకు వేతనంతో కూడిన ములుగు, సిద్దిపేట, ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం, నల్గొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి జిల్లాలకు ఈ ఉత్తర్వులు వర్తిస్తాయి. ప్రయివేటు సంస్థల్లో కూడా పోలింగ్‌కు వెళ్లే ఉద్యోగులకు వేతనంతో కూడిన సెలవు ఇవ్వాలనీ, ఆ మేరకు జిల్లా ఎన్నికల అధికారులు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. 26వ తేదీ సాయంత్రం నుంచి 28వ తేదీ ఉదయం వరకు ఆయా జిల్లాల్లోని మద్యం షాపులు మూసివేయాలని పేర్కొన్నారు.

సీఎంపై ఫిర్యాదును స్వీకరించండి

హైకోర్టులో బీజేపీ పిటీషన్

నవతెలంగాణ-హైదరాబాద్‌బ్యూరో

పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా కొత్తగూడెంలో నిర్వహించిన కాంగ్రెస్ జన జాతర సభలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నిరాధార ఆరోపణలు చేశారనీ, వాటిపై ఇచ్చిన ప్రయివేటు ఫిర్యాదును స్పెషల్ మేజిస్ట్రేట్ కోర్టు విచారించకపోవడాన్ని భారతీయ జనతా పార్టీ (బీజేపీ) హైకోర్టులో సవాల్ చేసింది. ఈ పిటీషన్‌ను జస్టిస్ బీ విజయ్‌సేన్‌రెడ్డి విచారించారు. కింది కోర్టు ప్రయివేటు ఫిర్యాదుపై విచారణ జరిపేలా ఉత్తర్వులు జారీ చేరాలని బీజేపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కే వెంకటేశ్వర్లు హైకోర్టులో పిటీషన్ దాఖలు చేశారు. ప్రతివాదులు కౌంటర్ దాఖలు చేయాలని న్యాయమూర్తి నోటీసులు జారీ చేశారు. విచారణను జూన్ 4వ తేదీకి వాయిదా వేశారు.

మాజీ మంత్రి మల్లారెడ్డికి హైకోర్టులో చుక్కెదురు

- భూ వివాదం కేసులో ప్రభుత్వానికి నోటీసులు

నవతెలంగాణ-హైదరాబాద్‌బ్యూరో

హైదరాబాద్ నగరంలోని జీడిమెట్లలోని భూవివాదంపై పోలీసులు నమోదు చేసిన కేసులో మాజీ మంత్రి, బీఆర్ఎస్ నేత మల్లారెడ్డికి హైకోర్టులో రిలీఫ్ లభించలేదు. సర్వే 82, 83లోని రెండున్నర ఎకరాల వివాదస్పద స్థలంపై రెవెన్యూ, పోలీసులు జోక్యం చేసుకోకుండా ఉత్తర్వులు ఇవ్వాలంటూ మల్లారెడ్డి, ఆయన కొడుకు మహేందర్‌రెడ్డి, మర్రి రాజశేఖర్‌రెడ్డి హైకోర్టులో వేసిన పిటిషన్‌ను జస్టిస్ ఏ అనిల్‌కుమార్ విచారించారు. వివాదస్పద భూమికి సంబంధించి సివిల్ కోర్టుల్లో పలు వ్యాజ్యాలు పెండింగ్‌లో ఉన్నందున తమ ముందున్న పిటిషన్లల్లో మధ్యంతర ఉత్తర్వులు ఇవ్వలేమన్నారు. కౌంటర్ పిటీషన్ దాఖలు చేయాలని ప్రభుత్వాన్ని ఆదేశించారు. తమ భూమిలోకి తమ అనుమతి లేకుండా సర్వే చేసేందుకు ఈ నెల 18న తహసిల్దారుతో పాటు పోలీసులు అక్రమంగా చొరబడ్డారనీ, వారెవరూ ఈ విషయంలో జోక్యం చేసుకోకుండా ఉత్తర్వులు ఇవ్వాలని మంత్రి మల్లారెడ్డి, ఇతరులు తమ పిటీషన్‌లో కోరారు. దీనిపై ఇరువర్గాల వాదనలు విన్న న్యాయమూర్తి ఈ వివాదంపై కింది కోర్టులోని కేసులతోపాటు ఇతర వివరాలు అందజేయాలని ప్రభుత్వాన్ని ఆదేశించి, విచారణను వారానికి వాయిదా వేశారు.

వియత్నాంలో అగ్నిప్రమాదం-14 మంది మృతి

వియత్నాం : వియత్నాంలోని హనోయి అపార్ట్‌మెంట్‌లో జరిగిన అగ్నిప్రమాదంలో 14 మంది మతి, ముగ్గురు గాయపడ్డారు. ఒక చిన్న అపార్ట్‌మెంట్ భవనంలో గురువారం అర్ధరాత్రి అగ్నిప్రమాదం సంభవించింది. ఈ ప్రమాదంలో సుమారు 14 మంది మతి చెందగా, మరో ముగ్గురు గాయపడ్డారని స్థానిక మీడియా శుక్రవారం తెలిపింది. ముందుగా మంటలు ప్రారంభమై అనేక పేలుళ్ల జరగగా మంటలు చెలరేగాయని వియత్నాం అధికారిక న్యూస్ ఏజెన్సీ తెలిపింది.

విరిగిపడిన కొండచరియలు

- వందమందికిపైగా మృతి
- పదుల సంఖ్యలో క్షతగాత్రులు
- పేకమేడల్లా కూలిన ఇండ్లు
- బండరాళ్లు, చెట్లతో సహాయక చర్యలకు ఆటంకం
- పసిఫిక్ దేశం పాపువా న్యూ గునియాలో ఘటన



మెల్‌బోర్న్ : ఎటు చూసినా మృతదేహాలే.. ఎక్కడ చూసినా శిథిలాలే.. గాఢ నిద్రలో ఉండగానే మత్యువు ముంచుకొచ్చింది. రెప్పపాటులో గ్రామమంతా సమాధి అయిపోయింది. పసిఫిక్ దేశం పాపువా న్యూ గునియాలో ప్రకతి విపత్తు సంభవించింది. పోర్ట్ మోరెస్బీకి వాయువ్యంగా 600 కిలోమీటర్ల దూరంలో ఉన్న ఎంగా ప్రావిన్స్‌లోని మారుమూల గ్రామమైన కౌకలంలో శుక్రవారం తెల్లవారుజామున 3 గంటల ప్రాంతంలో కొండచరియలు విరిగిపడి బీభత్సం సృష్టించాయి. దీంతో వందల ఇండ్లు పేకమేడల్లా కుప్పకూలాయి. బడుగు జీవుల జీవితాలు ఛిద్రమయ్యాయి. ఈ దుర్ఘటనలో 100 మందికిపైగా మృతి చెందినట్టు ఆస్ట్రేలియా అధికారిక మీడియా వెల్లడించింది. పదుల సంఖ్యలో ప్రజలు గాయపడినట్టు తెలిపింది. ప్రజలు నిద్రలో ఉన్న సమయంలో ఈ ఘటన చోటుచేసుకోవడంతో ప్రాణనష్టం భారీగా వాటిల్లింది. శిథిలాల కింద నలిగిపోయిన వారి కోసం గ్రామస్తులు వెంటనే సహాయక చర్యలు చేపట్టారు. అనేక ఇండ్లు పూర్తిగా నేలమట్టమై బండరాళ్ల,

చెట్ల కింద కూరుకుపోవడంతో సహాయక చర్యలకు ఆటంకం కలుగుతోంది. ఇప్పటి వరకు 100కు పైగా మతదేహాలను వెలికి తీశారు. మతుల సంఖ్య మరింత పెరిగే అవకాశముంది. కాగా.. ఈ గ్రామానికి పోలీసులు, సహాయక బందాలు ఇంకా చేరుకోలేదని సమాచారం. మతుల సంఖ్యపై పాపువా న్యూ గునియా ప్రభుత్వం ఇంకా అధికారిక ప్రకటన జారీ చేయలేదు.

పూర్తి సమాచారం అందలేదు : ప్రధాని జేమ్స్ మరాపే

ప్రస్తుతం అక్కడ ఉన్న పరిస్థితిపై ప్రభుత్వానికి ఇంకా పూర్తి సమాచారం అందలేదని ప్రధాని జేమ్స్ మరాపే తెలిపారు. అయితే కొండచరియలు విరిగిపడి మరణించిన వారి కుటుంబాలకు తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు. కొండచరియలు విరిగిపడిన ప్రాంతంలో సహాయక చర్యలు ప్రారంభించినట్టు చెప్పారు. మతదేహాలను వెలికితీయడానికి, మౌలిక సదుపాయాలను పునర్నిర్మించడానికి పీఎన్జీ డిఫెన్స్ ఫోర్స్, విపత్తు అధికారులు, వర్క్స్ అండ్ హైవేస్ డిపార్ట్‌మెంట్ అధికారులు ఘటనా స్థలికి చేరుకుంటున్నారు. మరోవైపు చెట్లు, రాళ్ల శిథిలాల కింద ఉన్న మతదేహాలను నివాసితులు బయటకు తీస్తున్న వీడియోలు సోషల్ మీడియాలో చక్కర్లు కొడుతున్నాయి.

పరిస్థితి దారుణం : గ్రామ నివాసి

'చుట్టూ భారీ రాళ్ల, మొక్కలు, చెట్లు, కూలిపోయిన భవనాలతో పరిస్థితి దారుణంగా తయారైంది. దీంతో మతదేహాల ఆచూకీ దొరకడం కష్టమవుతోంది' అని గ్రామ నివాసి నింగ రోల్ చెప్పారు. పాపువా న్యూ గునియా 800 భాషలతో కూడిన ఓ దేశం. ఇక్కడి ప్రజల ప్రధాన జీవనాధారం వ్యవసాయం. 10 మిలియన్ల జనాభా ఉన్న ఈ దేశం ఆస్ట్రేలియా తర్వాత అత్యధిక జనాభా కలిగిన దక్షిణ పసిఫిక్ దేశం.

జూన్ 27 నుంచి ఇంజినీరింగ్ ప్రవేశాలకు కౌన్సిలింగ్

- 29 నుంచి ధ్రువపత్రాల పరిశీలన
- జులై 8 వరకు వెబ్‌ఆప్షన్ల నమోదు
- 12న తొలివిడత సీట్ల కేటాయింపు
- మూడు విడతల్లో ఎప్‌సెట్ కౌన్సెలింగ్ షెడ్యూల్ విడుదల

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్



రాష్ట్రంలో ఇంజినీరింగ్ ప్రథమ సంవత్సరంలో 2024-25 విద్యాసంవత్సరంలో ప్రవేశాల కోసం వచ్చేనెల 27 నుంచి కౌన్సెలింగ్ ప్రక్రియ ప్రారంభం కానుంది. శుక్రవారం హైదరాబాద్‌లో ఎప్‌సెట్ ప్రవేశాల కమిటీ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో విద్యాశాఖ ముఖ్యకార్యదర్శి బుర్రా వెంకటేశం, ఉన్నత విద్యామండలి చైర్మెన్ ఆర్ లింబాద్రి, ఇతర సభ్యులు పాల్గొన్నారు. అనంతరం ఎప్‌సెట్ కౌన్సెలింగ్ షెడ్యూల్‌ను విడుదల చేశారు. వచ్చేనెల 27 నుంచి ఆగస్టు ఎనిమిదో తేదీ వరకు మూడు విడతల్లో ఇంజినీరింగ్ ప్రవేశాల కౌన్సెలింగ్ ప్రక్రియను నిర్వహిస్తామని తెలిపారు. అదేనెల 27 నుంచి జులై ఐదో తేదీ వరకు ఆన్‌లైన్‌లో ప్రాథమిక సమాచారం, ప్రాసెసింగ్ ఫీజు చెల్లింపు, ధ్రువపత్రాల పరిశీలన కోసం స్లాట్ బుకింగ్ చేసుకోవాలని సూచించారు. వచ్చేనెల 29 నుంచి జులై ఆరో తేదీ వరకు ధ్రువపత్రాల పత్రాల పరిశీలన నిర్వహిస్తామని వివరించారు. అదేనెల 30 నుంచి జులై ఎనిమిదో తేదీ వరకు వెబ్‌ఆప్షన్లను నమోదు చేసేందుకు అవకాశముందని తెలిపారు. అదేనెల 12న తొలివిడత సీట్ల కేటాయింపు ఉంటుందని పేర్కొన్నారు. అదేనెల 12 నుంచి 16వ తేదీ వరకు ఫీజు చెల్లించాలనీ, వెబ్‌సైట్ ద్వారా సెల్ఫ్ రిపోర్టింగ్ చేయాలని సూచించారు.

జులై 19 నుంచి ఇంజినీరింగ్ ప్రవేశాలకు రెండో విడత కౌన్సెలింగ్ ప్రక్రియ ప్రారంభమవుతుందని బుర్రా వెంకటేశం తెలిపారు. అదేరోజు ఆన్‌లైన్‌లో ప్రాథమిక సమాచారం, ప్రాసెసింగ్ ఫీజు చెల్లింపు, ధ్రువపత్రాల పరిశీలన కోసం స్లాట్ బుకింగ్ వంటి ప్రక్రియను చేపట్టేందుకు అవకాశముందని వివరించారు. అదేనెల 20న ధ్రువపత్రాల పరిశీలన ఉంటుందని పేర్కొన్నారు. జులై 20, 21 తేదీల్లో వెబ్‌ఆప్షన్లను నమోదు చేయాలని కోరారు. అదేనెల 24న రెండో విడత సీట్లు కేటాయిస్తామని వివరించారు. అదేనెల 24 నుంచి 26 వరకు ఫీజు చెల్లింపుతోపాటు వెబ్‌సైట్ ద్వారా సెల్ఫ్ రిపోర్టింగ్ చేయాలని సూచించారు. 27న విద్యార్థుల ప్రవేశాల వివరాలను కాలేజీలు అప్‌డేట్ చేయాలని కోరారు.

జులై 30 నుంచి తుదివిడత కౌన్సెలింగ్

ఇంజినీరింగ్ ప్రవేశాల కోసం జులై 30 నుంచి తుదివిడత కౌన్సెలింగ్ ప్రక్రియను చేపడతామని బుర్రా వెంకటేశం తెలిపారు. అదేరోజు ప్రాథమిక సమాచారం అందుబాటులో ఉంటుందనీ, ప్రాసెసింగ్ ఫీజు చెల్లించాలనీ, ధ్రువపత్రాల పరిశీలనకు స్లాట్ బుకింగ్ చేసుకోవాలని కోరారు. అదేనెల 31న ధ్రువపత్రాల పరిశీలన ఉంటుందని తెలిపారు. అదేనెల 31 నుంచి ఆగస్టు రెండో తేదీ వరకు వెబ్‌ఆప్షన్ల నమోదుకు అవకాశముందని పేర్కొన్నారు. ఆగస్టు ఐదో తేదీన తుదివిడత సీట్లు కేటాయిస్తామని వివరించారు. ఐదు నుంచి ఏడో తేదీ వరకు ఫీజు చెల్లింపుతోపాటు వెబ్‌సైట్ ద్వారా సెల్ఫ్ రిపోర్టింగ్ చేయాలని సూచించారు. ఆయా తేదీల్లోనే అభ్యర్థులకు కేటాయించిన కాలేజీల్లో రిపోర్టు చేయాలని కోరారు. ఆగస్టు 17న స్పాట్ అడ్మిషన్ల కోసం మార్గదర్శకాలను విడుదల చేస్తామని తెలిపారు. గతేడాది ఏ ర్యాంకు వారికి ఏ కాలేజీలో సీటు వచ్చిందన్న వివరాలను www.://tgeapcet.nic.in వెబ్‌సైట్‌ను సంప్రదించాలని సూచించారు. వచ్చేనెల 19న పూర్తిస్థాయి నోటిఫికేషన్‌తోపాటు తాజా మార్గదర్శకాలు ఆ వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉంటాయని వివరించారు. అభ్యర్థులు, తల్లిదండ్రులు కౌన్సెలింగ్‌కు అవసరమైన ధ్రువపత్రాలను సిద్ధం చేసుకోవాలని కోరారు.

ఆర్మూర్ బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే జీవన్‌రెడ్డిపై కేసు

- ఈర్లపల్లిలో ఫంక్షన్ హాల్ కూల్చి భూ కబ్జా
- చేవెళ్ల పీఎస్‌లో బాధితుడి ఫిర్యాదు
- జీవన్‌రెడ్డితోపాటు కుటుంబ సభ్యులపైనా ఎఫ్ఐఆర్ నమోదు



నవతెలంగాణ-చేవెళ్ల

బీఆర్ఎస్ నేత, నిజామాబాద్ జిల్లా ఆర్మూర్ మాజీ ఎమ్మెల్యే ఆశన్నగారి జీవన్ రెడ్డి మాల్‌ను నిజామాబాద్‌లో అధికారులు స్వాధీనం చేస్తున్న విషయం మరవకముందే రంగారెడ్డి జిల్లా చేవెళ్లలో ఆయనపై మరో భూ కబ్జా కేసు నమోదైంది. తన ఫంక్షన్ హాల్ కూల్చి ఆ భూమిని జీవన్‌రెడ్డి కబ్జా చేశారని బాధితుడు దామోదర్‌రెడ్డి చేవెళ్ల పోలీసుస్టేషన్‌లో ఫిర్యాదు చేయగా.. ఆయనతో పాటు ఆయన కుటుంబ సభ్యులపైనా పోలీసులు పలు సెక్షన్ల కింద కేసు నమోదు చేశారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. చేవెళ్ల పోలీసు స్టేషన్ పరిధిలోని ఈర్లపల్లిలోని సర్వేనెంబర్ 32, 35, 36, 38, 55లో దామోదర్‌రెడ్డి అనే వ్యక్తి 20 ఎకరాల 20 గుంటల భూమిని 2022లో కొనుగోలు చేసి అక్కడే ఫంక్షన్ హాల్ నిర్మించారు. ఆ ఫంక్షన్ హాల్ పక్కనే ఆర్మూర్ మాజీ ఎమ్మెల్యే జీవన్‌రెడ్డి పొలం ఉంది. 2023లో జీవన్ రెడ్డి ఆ ఫంక్షన్ హాల్‌ను కూల్చి వేసి దామోదర్‌రెడ్డి కొనుగోలు చేసిన భూమిని కబ్జా చేసినట్టు ఆరోపణలు వచ్చాయి. ఈ విషయంపై ఇరువురి మధ్య కొంతకాలంగా వివాదం కొనసాగు తోంది. అయితే రెండ్రోజుల క్రితం దామోదర్‌రెడ్డి ఆ స్థలంలోకి వెళ్లగా.. అక్కడున్న కాపలాదారులు అతన్ని అడ్డుకున్నారు. దాంతో ఆయన జీవన్‌రెడ్డిపై చేవెళ్ల పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఆక్రమించిన తన స్థలంలో కాపలాగా పెట్టుకున్న పంజాబీ గ్యాంగ్.. తనపై దాడికి పాల్పడిందని, మరణాయుధాలు చూపించి తనను బెదిరించారని దామోదర్‌రెడ్డి ఫిర్యాదులో పేర్కొన్నారు. బాధితుడి ఫిర్యాదు మేరకు జీవన్‌రెడ్డితోపాటు ఆయన కుటుంబ సభ్యులపై ఐపీసీ సెక్షన్ 447, 427, 341, 386, 420, 506 ఆర్/ డబ్ల్యూ 34 కింద కేసు నమోదు చేశారు. ఇదిలా ఉంటే వీరి ఇరువురి స్థలాల పక్కన రోడ్డుకు ప్రభుత్వ స్థలం కూడా ఉందని, ఆ స్థలం నుంచే ఫంక్షన్ హాల్‌కు రోడ్డు వేసుకున్నారని స్థానికులు ఆరోపించారు. వీరి నుంచి ప్రభుత్వ స్థలాన్ని కాపాడాలని వారు కోరుతున్నారు.

ఉదయం పూట..నడి రోడ్డుపై మద్యం తాగుతూ హల్‌చల్

- యువతీ యువకుని దురుసు ప్రవర్తన
- మార్నింగ్ వాకర్స్‌తో వాగ్వాదం



నవతెలంగాణ-నాగోల్

పొద్దు పొద్దున్నే ఓ యువతీ యువకుడు నడిరోడ్డుపై మద్యం తాగుతూ హంగామా సృష్టించారు. మార్నింగ్ వాకర్స్‌తో వాగ్వాదానికి దిగి దురుసుగా ప్రవర్తించారు. ఈ ఘటన హైదరాబాద్ లోని నాగోల్ పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. శుక్రవారం ఉదయం 6 గంటల ప్రాంతంలో నాగోల్ డివిజన్ ఫతుల్లాగూడ సమీపంలో గుర్తుతెలియని యువకుడు, యువతి కారులో వచ్చారు. సర్వీస్ రోడ్డుపైనే మద్యం తాగుతూ హల్‌చల్ చేశారు. బీర్లు, సిగరెట్ తాగుతూ కారులో పాటలు పెట్టుకున్నారు. దాంతో పబ్లిక్ ప్లేస్‌లో ఈ న్యూసెన్స్ ఏంటని వాకింగ్ చేస్తున్న వారు ప్రశ్నించడంతో యువతీ యువకుడు వాగ్వాదానికి దిగి దుర్భాషలాడారు. "మీరు తాగట్లేదా..' అంటూ యువతి దుర్భాషలాడగా.. వాకర్స్‌లో ఒకరు ఫోన్ ద్వారా పోలీసులకు సమాచారాన్ని ఇవ్వడానికి ప్రయత్నించారు. దాంతో అతని వద్ద నుంచి వారు ఫోన్ లాక్కోవడానికి ప్రయత్నించారు. వాకర్స్ ఇది మంచి పద్ధతి కాదని వారిని వారించారు. అయినా వారు స్థానికులతో దురుసుగా ప్రవర్తించడంతో యువతీయువకున్ని పోలీసులు అరెస్టు చేశారు. ఈ ఘటనకు సంబంధించి వీడియో సోషల్ మీడియాలో వైరలవుతోంది. ఇదిలా ఉండగా, ఫతుల్లాగూడ సర్వీసు రోడ్డులో వెలుగులోకి రాని ఇలాంటి సంఘటనలు ఎన్నో ఉన్నాయని, పలువురు యువకులు కార్లు, బైకుల రైడింగ్‌లు చేయడంతో ప్రమాదాలు జరిగిన సంఘటనలూ ఉన్నాయని స్థానికులు చెబుతున్నారు. పోలీసుల పర్యవేక్షణ లేకపోవడం వల్లే ఇలాంటి ఘటనలు జరుగుతున్నాయని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత ఉన్నతాధికారులు, స్థానిక అధికారులు స్పందించి ఫతుల్లాగూడ సర్వీస్ రోడ్డులో పర్యవేక్షణ చేస్తూ ఇలాంటి ఘటనలు చోటుచేసుకోకుండా చర్యలు చేపట్టాలని కోరుతున్నారు.

తప్పుడు ప్రకటనలతో ఆయుర్వేద మందులు

- రంగారెడ్డి, నిజామాబాద్ జిల్లాల్లో పట్టివేత

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

న్యూమోనియా, మధుమేహం చికిత్స కోసమంటూ తప్పుడు ప్రకటనలతో రాష్ట్రంలో పలువురు ఆయుర్వేద మందులను అమ్ముతున్నారు. ఇలా ప్రకటించడం డ్రగ్స్ అండ్ మ్యాజిక్ రెమెడీస్ (ఆబ్జెక్షనబుల్ అడ్వర్టైజ్ మెంట్స్) యాక్ట్, 1954ను ఉల్లంఘించడమే అవుతుంది. డ్రగ్ కంట్రోల్ అధికారులు చేస్తున్న వరుస దాడుల్లో ఇప్పటికే ఇలాంటి పలు మందులను స్వాధీనం చేసుకున్న సంగతి తెలిసిందే. తాజాగా నిర్వహించిన దాడుల్లో రంగారెడ్డి జిల్లా గండిపేటలో న్యూమోనియాకు చికిత్స అంటూ ఆయుర్వేద మెడిసిన్ పేరుతో ఆర్థోవిన్ గోల్డ్ ఆయిల్ అమ్ముతుండగా స్వాధీనం చేసుకున్నారు. దీనిని మధ్యప్రదేశ్‌లోని ఇండర్, సాన్వార్, ఇమా తహశీల్, బడోడియా ప్రాంతంలోని ఫార్మా రీసర్చ్ ల్యాబ్ తయారు చేస్తున్నట్టు గుర్తించారు. నిజామాబాద్ పట్టణ ప్రాంతంలోని ఒక మెడికల్ షాపులో డయాబెటిక్ కు చికిత్స పేరుతో ఆయుర్వేదిక్ మెడిసిన్ పేరుతో అమ్ముతున్న అమ్లా జ్యూస్‌ను స్వాధీనం చేసుకున్నారు. దీనిని విజయవాడలోని గవర్నర్ పేట, దూబగుంట వారి వీధిలోని మన్ ఫర్ ఆయుర్వేదిక్ డ్రగ్స్‌లో తయారు చేసినట్టు అధికారులు తెలిపారు.

గంట వ్యవధిలో తండ్రీ కూతురు మృతి

- పరిస్థితి విషమించి కూతురు, ఆస్పత్రికి వెళ్తూ రోడ్డు ప్రమాదంలో తండ్రి..
- వీరన్నగుట్టతండాలో విషాదం



నవతెలంగాణ-రెంజల్

గంట వ్యవధిలో ఆ ఇంటి మహాలక్ష్మి, ఇంటి పెద్దదిక్కు ఇద్దరూ దూరమవడంతో ఆ కుటుంబానికి తీరని శోకం మిగిలింది. ఆస్పత్రిలో చికిత్స పొందుతూ కూతురు మృతిచెందగా.. విషయం తెలుసుకొని ఆస్పత్రికి వెళ్తూ రోడ్డు ప్రమాదంలో తండ్రి మృతిచెందిన విషాదకర ఘటన నిజామాబాద్ జిల్లా రెంజల్ మండలం వీరన్నగుట్ట తండాలో గురువారం రాత్రి జరిగింది. వివరాల్లోకి వెళ్తే.. రెంజల్ మండలంలోని వీరన్న గుట్ట తండాకు చెందిన రాథోడ్ లక్ష్మణ్ (60) తన కుమార్తె మాలోత్ జ్యోతి (35)ని 15 ఏండ్ల కిందట అబ్బాపూర్ తండాకు చెందిన మలావత్ ప్రకాష్‌కు ఇచ్చి వివాహం చేశారు. వీరికి ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. గత నాలుగు సంవత్సరాల కిందట ప్రకాష్ మరో అమ్మాయిని వివాహం చేసుకోవడంతో భార్యాభర్తల మధ్య వివాదం చోటు చేసుకుంది. భార్యాభర్తలు తరుచూ గొడవలు జరుగుతున్నాయి. ఈ క్రమంలో ఈ నెల 21న జ్యోతి పురుగుల మందు తాగడంతో హుటాహుటిన జిల్లా ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. కాగా చికిత్స పొందుతూ పరిస్థితి విషమించి గురువారం రాత్రి మృతిచెందింది. అయితే అంతకుముందు తన కూతురికి ఆస్పత్రిలో టిఫిన్ ఇచ్చేందుకు ఎక్స్ఎల్‌పై తండా నుంచి జిల్లా కేంద్రానికి వెళ్తున్న ఆమె తండ్రి రాథోడ్ లక్ష్మణ్‌ను గుర్తు తెలియని వాహనం ఢీకొనడంతో అక్కడికక్కడే మృతిచెందాడు. సుమారు గంట వ్యవధిలో ఇద్దరూ మృతిచెందడంతో తండాలో విషాదచాయలు అలుముకున్నాయి.

పల్లె దవా'ఖాళీ'లు..



- వ్యాధుల కాలం వచ్చేసింది.. దృష్టి పెట్టని నేషనల్ హెల్త్ మిషన్
- రాష్ట్రవ్యాప్తంగా 4వేలకు పైగా ఆస్పత్రుల్లో సగం మందే డాక్టర్లు
- భర్తీకి పలుమార్లు నోటిఫికేషన్లు ఇస్తున్నా ముందుకు రాని వైద్యులు
- ఇటు డాక్టర్లు.. అటు సహాయక సిబ్బంది లేక అక్కడక్కడ మూత

గత ప్రభుత్వం ప్రారంభించిన పల్లె దవాఖానలకు ఖాళీల జబ్బు పట్టుకుంది. పలుమార్లు నోటిఫికేషన్లు వేస్తున్నా గ్రామీణ ప్రాంతాల్లో వైద్యం చేసేందుకు డాక్టర్లు ముందుకు రాకపోవడంతో రూ.లక్షల వ్యయంతో నిర్మించిన హాస్పిటల్స్ అలంకారప్రాయంగా మారాయి. రాష్ట్రవ్యాప్తంగా నాలుగు వేలకు పైగా దవాఖానలు ఉండగా సగం చోట్లనే డాక్టర్లు ఉండటం గమనార్హం.

నవతెలంగాణ- ఖమ్మం ప్రాంతీయ ప్రతినిధి / ఖమ్మం:

గ్రామీణ ప్రాంతాల ప్రజలకు వైద్య సేవలను చేరువ చేసేందుకు గ్రామీణ ప్రాంతాల్లోని హెల్త్ సబ్‌సెంటర్లను ప్రభుత్వం పల్లె దవాఖానాలుగా మార్చి అందులో ఎంబీబీఎస్ డాక్టర్‌ను పెట్టాలని నిర్ణయించింది. కానీ రూరల్ ప్రాంతాల్లో పనిచేసేందుకు వైద్యులు ముందుకు రావడం లేదు. దాంతో ఆయుష్ వైద్యులు (ఆయుర్వేదం), చివరకు స్టాఫ్‌నర్స్‌తోనైనా సరిపెట్టాలనుకుంది. అయినప్పటికీ రాష్ట్రవ్యాప్తంగా రెండువేలకు పైగా దవాఖానాల్లో పోస్టులు ఖాళీగా ఉన్నాయి. పలుమార్లు నోటిఫికేషన్లు వేస్తున్నా ఖమ్మం జిల్లాలో 11, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో 27 చోట్ల పూర్తిగా ఖాళీలు ఉండటం గమనార్హం.

తెలంగాణ వ్యాప్తంగా ఉన్న 4,830 ప్రాథమిక ఆరోగ్యకేంద్రాలను పల్లె దవాఖానాలుగా 2021లో నాటి రాష్ట్రప్రభుత్వం మార్చింది. ప్రాథమిక ఆరోగ్యకేంద్రాలుగా ఉన్నప్పుడు ఒక ఏఎన్ఎం మాత్రమే ఉండేవారు. ఆమెకు ఆశా, అంగన్‌వాడీ కార్యకర్తలు సహకరించేవారు. దీనివల్ల రోగాలు ముమ్మరంగా వచ్చే వర్షాకాలంలో ఏరియా, జిల్లా కేంద్ర ప్రభుత్వ ఆస్పత్రులపై భారం పడేది. ఓపీ విపరీతంగా ఉండటంతో జ్వరం వంటివాటికి గ్రామీణ ప్రాంతాల్లోనే వైద్యసేవలు అందేలా ప్రభుత్వం పల్లెదవాఖానాల రూపంలో ప్రణాళిక చేసింది. వీటిలో ఒక డాక్టర్, ఫస్ట్ ఏఎన్ఎం, సెకండ్ ఏఎన్ఎంను స్టాఫ్‌గా నిర్ధారించారు. ఎంబీబీఎస్ వైద్యులు లేనిచోట మిడిల్ లెవల్ హెల్త్ ప్రొవైడర్ (ఎంఎల్‌హెచ్‌పీ)ను నియమించారు. బీఎస్సీ నర్సింగ్, బీఏఎంఎస్ అభ్యర్థులను వైద్యులుగా ఎంపిక చేస్తున్నారు. వారు పట్టణాల్లో ప్రభుత్వ నియామకాల్లో ఎంపిక కావడంతో కొందరు వెళ్లి పోతుంటే.. పీజీ సీట్లు రావడంతో మరికొందరు రిజైన్ చేస్తున్నారు. పనిచేస్తున్న ఎంఎల్‌హెచ్‌పీలకు కేంద్రం 60శాతం, రాష్ట్ర ప్రభుత్వం 40శాతం వేతనం చెల్లిస్తుంది. కానీ కేంద్రం నుంచి సకాలంలో నిధులు రాలేదన్న సాకుతో వేతనాలు నిలిపివేస్తుండటంతో వైద్యులు ఆందోళన చేయాల్సిన పరిస్థితులు కూడా ఉత్పన్నమవుతున్నాయి. ఈ నేపథ్యంలోనే చాలా మంది పల్లె దవాఖానాలపై విముఖత చూపుతున్నట్టు తెలుస్తోంది. జలుబు, జ్వరం, ఫ్లూ లక్షణాలతో వచ్చిన వారికి పల్లెదవాఖానాల్లో మందులు అందిస్తున్నారు. ఇతర అనారోగ్య సమస్యలున్న వారిని జిల్లా కేంద్ర ప్రభుత్వ ఆస్పత్రి, ప్రాంతీయ ఆస్పత్రులకు రెఫర్ చేస్తున్నారు.

భద్రాద్రిలో 27.. ఖమ్మంలో 11 చోట్ల ఖాళీలు..

భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో మొత్తం 153 పల్లె దవాఖానాలు ఉండగా వివిధ పీహెచ్‌సీల పరిధిలో కాచంపల్లి, వరాయిగూడెం, వెడతపురం, తుంగారం, దోసిల్లపల్లి, నాచారం, గట్టుగూడెం, ఎర్రగుంట, పెంటలం, అనంతారం, గశెట్టిపల్లి, కొమ్ముగూడెం, కే.గంగారం, పొగిళ్లపల్లి, తిమ్మంపేట, మణుగూరు భగత్‌సింగ్‌నగర్, పగిడేరు, సుందరయ్యనగర్, ముత్యాలంపేట, రాజీవ్‌నగర్ కాలనీ, పట్వారీగూడెం లింగంపల్లి, పెనగడప శ్రీ ఇంక్లైన్, రేగళ్ల చాతకొండ-1,రొంపేడు 24 పిట్, రాగబోయినగూడెం, సత్యనారాయణపురం, ఉల్వనూరు కిన్నెరసానిలో ఎంఎల్‌హెచ్‌పీలు లేరు. ఖమ్మం జిల్లాలో 161 పల్లెదవాఖానలు ఉండగా వాటిలో 63 చోట్ల ఖాళీలు ఉండటంతో పార్లమెంట్ ఎన్నికలకు ముందు నోటిఫికేషన్ వేశారు. వీటిలో కొన్ని భర్తీ కాగా ఇప్పటికీ 11 చోట్ల పూర్తిగా ఖాళీలు ఉన్నాయి. నాటి నోటిఫికేషన్‌లో ఎంపికైన కొందరు ఇంకా జాయిన్ కాలేదు. ఆ ఖాళీలు కూడా అలానే ఉంటున్నాయి.

ఒక్కో దవాఖాన నిర్మాణానికి రూ.20 లక్షలు..

చాలా చోట్ల పల్లె దవాఖానలు పాత పంచాయతీ భవనాలు, స్కూల్ బిల్డింగ్‌లు, గ్రంథాలయాల్లో కొనసాగుతున్నాయి. ఈ నేపథ్యంలో రూ.20 లక్షల వ్యయంతో పంచాయతీరాజ్ శాఖ ఆధ్వర్యంలో నూతన బిల్డింగ్‌లను నిర్మిస్తున్నారు. ఈ దవాఖానాలో మూడు గదులు, ఓ స్టోర్ రూం.. మొత్తం 1020 చదరపు అడుగులు ఉండేలా వీటిని డిజైన్ చేశారు.

మూతపడిన మల్లెమడుగు పల్లె దవాఖాన

రూ.20 లక్షల వ్యయంతో ఖమ్మం సమీపంలోని రామన్నపేట కాలనీలో నిర్మించిన మల్లెమడుగు పల్లెదవాఖానలో సిబ్బంది ఎవరూ లేరు. గత ప్రభుత్వ హయాంలో నిర్మించిన ఈ ఆస్పత్రిని రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఈ ఏడాది జనవరి 10వ తేదీన ప్రారంభించారు. ఎంఎల్‌హెచ్‌పీ, ఏఎన్ఎం-1, ఏఎన్ఎం-2 పోస్టులన్నీ ఖాళీగా ఉండటంతో ఇది నాటి నుంచి మూతబడే ఉంటోంది. అప్పుడప్పుడు స్థానిక ఆశా కార్యకర్త వచ్చి కాసేపు ఉండి వెళ్తోంది. ఖమ్మం జిల్లాలో ఇలా 11 పూర్తిస్థాయి ఖాళీలతో అలంకారప్రాయంగా ఉంటున్నాయి. ఖమ్మానికి సమీపంలో ఉన్న ఈ హాస్పిటల్‌లో పోస్టులు భర్తీ కాకపోవడం గమనార్హం.

ప్రభుత్వాన్ని ప్రశ్నించే వాడు కావాలి..

- బ్లాక్ మెయిల్ దందాలకు కేరాఫ్ తీన్మార్ మల్లన్న
- విద్యావంతుడైన రాకేష్‌రెడ్డిని గెలిపించండి : నకిరేకల్ పట్టభద్రుల సమావేశంలో మాజీ మంత్రి కేటీఆర్



నవతెలంగాణ-నకిరేకల్

ప్రభుత్వాన్ని ప్రశ్నించేవాడు ప్రజా ప్రతినిధి కావాలే తప్ప.. తొత్తుగా ఉండేవాడు అవసరం లేదని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ అన్నారు. శుక్రవారం నల్లగొండ జిల్లా నకిరేకల్ పట్టణ కేంద్రంలోని సువర్ణ గార్డెన్ ఫంక్షన్ హాల్‌లో ఎమ్మెల్సీ ఎన్నికల సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గ్రాడ్యుయేట్ల ఎన్నికల్లో పట్టబద్రులు విచక్షణతో ఓటేయాలని కోరారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి రుణమాఫీ అని చెప్పి మోసం చేసిండని విమర్శించారు. ధాన్యం బోనస్ విషయంలో కూడా మాట తప్పిండన్నారు. ఇన్ని అబద్ధాలు ఆడుతున్న కాంగ్రెస్‌కు ఎమ్మెల్సీ ఎన్నికల్లో సరైన బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు. నోటిఫికేషన్ ఇవ్వకుండా ఉద్యోగాలు ఇచ్చామని అబద్ధాలాడి ప్రజలను మోసం చేస్తున్నారన్నారు. 30వేల ఉద్యోగాల కోసం కేసీఆర్ రిక్రూట్ మెంట్ చేస్తే వాటికి ఇప్పుడు కాగితాలు పంచుతూ.. తామే ఉద్యోగాలిచ్చామని ప్రచారం చేసుకుంటున్నారని విమర్శించారు. బీఆర్ఎస్ పార్టీ పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి రాకేష్ రెడ్డి గొప్ప విద్యావంతుడు.. ఆయనకు ఓట్లు వేస్తే ప్రభుత్వంపై కొట్లాడి పట్టభద్రుల సమస్యలపై పోరాటం చేస్తాడు అని అన్నారు. ఈ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీకి మద్దతు ఇవ్వాలని కోరారు. కాంగ్రెస్ అభ్యర్థి పచ్చి బ్లాక్‌మెయిలర్ అని విమర్శించారు. తీన్మార్ మల్లన్నపై 56 క్రిమినల్ కేసులు ఉన్నాయని, అందులో అమ్మాయిలు పెట్టిన కేసులే 10 దాకా ఉన్నాయని అన్నారు. అతన్ని చట్టసభల్లోకి రానివ్వకుండా బుద్ధి చెప్పాలన్నారు. జీవో 46ను రద్దు చేసేందుకు మా ప్రభుత్వంలో అన్ని సిద్ధం చేసినం.. దురదృష్టవశాత్తు అప్పటికే ఎన్నికల కోడ్ వచ్చి ప్రాసెస్ నిలిచిపోయిందన్నారు. ఇప్పుడు ఆ జీవోను రద్దు చేసే వరకు పోరాటం చేస్తామన్నారు. మాజీ మంత్రి గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి మాట్లాడుతూ.. సమాజంలో చెడ్డవాన్ని గెలిపిస్తే సమాజం ప్రమాదంలో పడుతుందన్నారు. ఈ సమావేశంలో మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య, జిల్లా పరిషత్ చైర్మెన్లు బండా నరేందర్‌రెడ్డి, ఎలిమినేటి సందీప్ రెడ్డి, బీఆర్ఎస్ సూర్యాపేట జిల్లా అధ్యక్షుడు బడుగుల లింగయ్య యాదవ్, కార్మిక విభాగం రాష్ట్ర అధ్యక్షుడు రాంబాబు యాదవ్, ఎంపీ అభ్యర్థి క్యామ మల్లేష్, మాజీ ఎమ్మెల్యే గాదరి కిషోర్, నాయకులు చెరుకు సుధాకర్, దూదిమెట్ల బాలరాజు పాల్గొన్నారు.

నర్సింగ్ విద్యార్థిని మృతితో భద్రాచలంలో ఉద్రిక్తత

- పారా మెడికల్ కాలేజీ యాజమాన్యాన్ని శిక్షించాలంటూ.. దళిత, ఆదివాసీ సంఘాల నిరసనలు



నవతెలంగాణ-భద్రాచలం రూరల్

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా భద్రాచలం పట్టణంలోని ఒక ప్రయివేట్ పారా మెడికల్ కాలేజీలో విద్యార్థిని మృతికి కారణమైన కాలేజీ యాజమాన్యాన్ని కఠినంగా శిక్షించాలని దళిత, గిరిజన సంఘాలు డిమాండ్ చేశాయి. శుక్రవారం కాలేజీ ఎదుట నిరసన చేపట్టగా ఉద్రిక్తతకు దారి తీసింది. పట్టణంలోని ఓ పారామెడికల్ కళాశాలలో నర్సింగ్ మొదటి సంవత్సరం చదువుతున్న విద్యార్థి కారుణ్య.. గురువారం తెల్లవారుజామున అనుమానాస్పద స్థితిలో తన హాస్టల్ గదిలో పడిపోయి ఉంది. గమనించిన కళాశాల యాజమాన్యం హుటాహుటిన ప్రభుత్వ ఏరియా ఆస్పత్రికి తరలించగా.. చికిత్స పొందుతూ పరిస్థితి విషమించి గురువారం రాత్రి మృతి చెందింది. విద్యార్థిని మృతికి కళాశాల యాజమాన్యమే కారణమని ఆరోపిస్తూ దళిత, గిరిజన సంఘాల ఆధ్వర్యంలో శుక్రవారం ఉదయం కళాశాల ఎదుట ఆందోళన చేపట్టారు. ఆందోళనకారులతో చర్చించేందుకు కళాశాల చైర్మెన్ అక్కడికి చేరుకోగా విద్యార్థిని కుటుంబ సభ్యులు, బంధువులు, నిరసనకారులు ఆగ్రహానికి గురై ఆయనపై దాడికి యత్నించారు. పోలీసులు వెంటనే స్పందించి ఆందోళనకారులను అదుపు చేశారు. చైర్మెన్‌ని సురక్షితంగా అక్కడి నుంచి తరలించారు. దాంతో ఉద్రిక్త పరిస్థితి నెలకొంది. మృతురాలి కుటుంబ సభ్యులకు తగిన న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. విషయం తెలుసుకున్న పలు రాజకీయ పార్టీలు బాధిత కుటుంబ సభ్యులకు మద్దతుగా ఇటు పోలీసులతో అటు కళాశాల యాజమాన్యంతో చర్చలు జరిపే ప్రయత్నాలు చేశారు. ఈ క్రమంలో గిరిజన సంఘాలు, దళిత సంఘాల మధ్య ఒక్కసారిగా ఆధిపత్య పోరు బట్టబయలైంది. విద్యార్థి మృతిని కొన్ని సంఘాలు తప్పుదోవ పట్టిస్తున్నాయని దళిత సంఘాల నాయకులు ఆరోపిస్తూ నిరసన చేపట్టారు. కాగా కుటుంబ సభ్యులు రాజకీయ పార్టీల సమక్షంలో కళాశాల యాజమాన్యంతో చర్చలు జరిపారు. విద్యార్థిని మృతిపై కుటుంబ సభ్యులు పోలీసులకు ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసి విచారణ చేపట్టారు.

మేడిగడ్డ వద్ద భారీ శబ్దాలు..

- తాత్కాలికంగా ఆగిన మరమ్మతులు



నవతెలంగాణ-మహాదేవపూర్

జయశంకర్-భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండలంలోని కాళేశ్వరం ప్రాజెక్టు పరిధిలోని మేడిగడ్డ వద్ద భారీ శబ్దాలు రావడంతో మరమ్మతులను తాత్కాలికంగా నిలిపివేశారు. గత ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్మాణం చేపట్టి అనతి కాలంలోనే పూర్తి చేసిన కాళేశ్వరం ప్రాజెక్టులో ప్రధాన భాగమైన మేడిగడ్డ బ్యారేజీ గతేడాది కుంగిపోవడంతో చర్చనీయాంశంగా మారింది. ఈ క్రమంలో రాబోయే వర్షాకాలంలో నీటిని విడుదల చేయడానికి ఎలాంటి ప్రమాదం ఏర్పడకుండా 7వ బ్లాక్‌లోని 1వ గేటు నుంచి 22వ గేటు వరకు రాష్ట్ర ప్రభుత్వం మరమ్మతులు చేపట్టింది. కాంగ్రెస్ ప్రభుత్వం మేడిగడ్డ కుంగుబాటును సీరియస్‌గా తీసుకుని ఎన్‌డీఎస్ఏ కమిటీ నివేదిక ప్రకారం అధికారులను ఆదేశించడంతో ప్రాజెక్టు ఏడో బ్లాకులోని 18, 19, 20 21 పిల్లర్లు కుంగాయని నిర్ధారించారు. దిద్దుబాటు చర్యలకు పూనుకున్న రాష్ట్ర ప్రభుత్వం నేషనల్ డ్యామ్ సేఫ్టీ అథారిటీ రిపోర్ట్ ప్రకారం ఎన్‌డీఎస్ఏ బృందం, ఎల్అండ్‌టీ సంస్థ బృందం రంగంలోకి దిగి పనులు చేపట్టాయి. ఈ క్రమంలో 16వ గేట్ ఎత్తే క్రమంలో భారీ శబ్దాలతో ప్రకంపనలు చోటు చేసుకున్నా యని ఇంజినీరింగ్ అధికారులు వారి ప్రయత్నాలను విరమించుకున్నారు. భారీ సైజులో ఉన్న గేట్లను ఎత్తే క్రమంలో పునాదిపై ఒత్తిడి పడి పిల్లర్లు మరింతగా కుంగే అవకాశం ఉందని అధికారులు అంచనాకు వచ్చినట్టు సమాచారం. గతంలో వచ్చిన వరదల కారణంగా బ్యారేజీకి దిగువన నీటి అడుగులో పెద్ద ఎత్తున ఇసుక కొట్టుకుపోవడంతో భారీ గుంత ఏర్పడింది. దాంతో గ్రౌటింగ్ పనుల ద్వారా గుంతను పూడ్చే ప్రయత్నం చేస్తున్నారు. 7వ బ్లాక్ పిల్లర్ల వద్ద ఇసుక బస్తాలతో మరమ్మతులు చేపట్టగా పిల్లర్ల దిగువ భాగంలో నీటిని మోటార్లతో ఎత్తి పోస్తున్నారు.

ఈ నేపథ్యంలో ఇంజినీర్లు చేస్తున్న ప్రయత్నం సఫలమైతే రాబోయే రోజుల్లో మరమ్మతులు చేపట్టి ఎలాంటి ప్రమాదం లేకుండా గేట్లను ఎత్తి నీటిని విడుదల చేసే అవకాశం ఉంది. ఇదే విషయమై బ్యారేజీ పనుల్లో ఉన్న కొంతమందిని వివరణ కోరగా.. ఎలాంటి శబ్దం రాలేదని, ఇదంతా కట్టుకథ అని చెప్పారు.

ఇంటర్ అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ పరీక్షలు ప్రారంభం

- ఫస్టియర్‌కు 91.72 శాతం, సెకండియర్‌కు 91.69 శాతం హాజరు

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రాష్ట్రంలో ఇంటర్మీడియెట్ అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ పరీక్షలు శుక్రవారం నుంచి ప్రారంభమయ్యాయి. ఈ మేరకు ఇంటర్ బోర్డు కార్యదర్శి శృతి ఓజా ఒక ప్రకటన విడుదల చేశారు. ఇంటర్ ప్రథమ సంవత్సరం విద్యార్థులకు సెకండ్ లాంగ్వేజ్ పేపర్-1 పరీక్షను నిర్వహించామని తెలిపారు. 85,165 మంది దరఖాస్తు చేయగా, 78,113 (91.72 శాతం) మంది హాజరయ్యారని వివరించారు. 7,052 (8.28 శాతం) మంది విద్యార్థులు గైర్హాజరయ్యారని పేర్కొన్నారు. ఖమ్మంలో ఇద్దరు విద్యార్థులపై మాల్ ప్రాక్టీస్ కేసులను నమోదు చేశామని వివరించారు. ఇంటర్ ద్వితీయ సంవత్సరం విద్యార్థులకు సెకండ్ లాంగ్వేజ్ పేపర్-2 పరీక్షను నిర్వహించామని తెలిపారు. 32,310 మంది దరఖాస్తు చేస్తే, 29,625 (91.69 శాతం) మంది పరీక్ష రాశారని వివరించారు. 2,685 (8.31 శాతం) మంది గైర్హాజరయ్యారని పేర్కొన్నారు. హైదరాబాద్‌లో ఒక విద్యార్థిపై మాల్ ప్రాక్టీస్ కేసును నమోదు చేశామని తెలిపారు.

డిసెంబరు నాటికి మేడిగడ్డ మరమ్మతులు..!?

ఐదు కమిటీలు వేసినా అడుగుల్లో తడబాటే

నవతెలంగాణ ప్రత్యేక ప్రతినిధి-హైదరాబాద్

కాళేశ్వరంలోని బ్యారేజీలకు మరమ్మతులు ఇప్పట్లో సాధ్యం కావని సాగునీటిరంగ నిపుణులు అంచనా వేస్తున్నారు. జూన్ రెండో వారం నుంచి వానాకాలం సీజన్ ప్రారంభం కానున్నట్టు వాతావరణ శాఖ చెబుతున్నది. మరో రెండు వారాల్లో ఎన్డీఎస్ఏ సిఫారసులను అమలుచేయడం సాధ్యం కాదనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నవి. మేడిగడ్డ బ్యారేజీ తీవ్రంగా దెబ్బతినడంతో ఇప్పట్లో మరమ్మతులు చేయడం సాధ్యం కాదనే ప్రచారం జలసౌధలో జరుగుతున్నది. 'మేము ప్రయత్నాలు చేస్తున్నాం..సాధ్యమైనంత మేర మరమ్మతులు చేస్తాం..మిగిలింది కాలం నిర్ణయిస్తుంది' అని ఒక ఉన్నతాధికారి వ్యాఖ్యానించారు. 'నాకు తెలిసి ఆ బ్యారేజీకి ఇప్పుడు మరమ్మతులు చేయడం అనవసరం.. వానల తర్వాతే దాని సంగతి తేల్చాలి.. డిసెంబరు వరకు మరమ్మతులు చేయడానికి అవకాశం ఉంది..ఎన్డీఎస్ఏ సిఫారసుల ప్రకారం వరదను ఆపకుండా వదిలేయాలి' అని మరో అధికారి అభిప్రాయపడ్డారు. వర్షాల వరదకు ఆటంకం కాకుండా మేడిగడ్డ గేట్లను మొత్తం ఎత్తేయాలి.. అలాగే ఇసుక మేటలను తొలగించాలి.. ఇప్పుడా పని జరుగుతున్నది కదా అని అభిప్రాయపడ్డారు. దిలావుండగా ప్రాణహిత నదికి ఇప్పటికే వరద వస్తున్నట్టు సాగునీటిశాఖ అధికారులు అంటున్నారు .వానలు పెరిగి జూన్ రెండో వారం నాటికి అది ఉధృతమయ్యే అవకాశం ఉందనీ, అప్పుడే అసలు పరీక్ష ఎదురుకానుందని అంటున్నారు. బ్యారేజీ ప్రస్తుత సామర్థ్యాన్ని అంచనా వేయడం కూడా కష్టంగానే ఉందని ఇంజినీర్లు చెబుతున్నారు. గతంలో ఎన్డీఎస్ఏ బృందాలు రెండుసార్లు వచ్చి బ్యారేజీని తనిఖీ చేశాయి. వచ్చే వానాకాలం వరదను బ్యారేజీ తట్టుకుంటుందని చెప్పడం కష్టమేననీ, గ్యారంటీ లేదని అభిప్రాయపడిన సంగతి తెలిసిందే. అలాగే సీడబ్ల్యూసీకి చెందిన పుణే బృందం కూడా రెండు రోజుల కింద వచ్చి పరిశీలించింది. ఇప్పుడు బ్యారేజీ దగ్గర టెస్టులు జరుగుతున్నాయి. మరమ్మతుల కంటే ముందు వీటిని నిర్వహించాలని ఎన్డీఎస్ఏ సిఫారసు చేసిన సంగతి తెలిసిందే. జియో ఫిజికల్, జియో టెక్నికల్ పరీక్షలు చేసిన తర్వాత మరమ్మతులు చేయాలని ఎన్డీఎస్ఏ ఆదేశించిన నేపథ్యంలో సాగునీటి శాఖ ఇంజినీర్లు వర్కింగ్ ఏజెన్సీ ఎల్ అండ్ టీతో కలిసి పరీక్షలకు పూనుకుంది. శుక్రవారం మేడిగడ్డ బ్యారేజీ వద్ద పరీక్షల సందర్భంగా భారీ శబ్దాలు వచ్చినట్టు తెలిసింది. మేడగడ్డి బ్యారేజీకి మొత్తం 85 గేట్లున్నాయి. ఏడో బ్లాకులోని 16వ గేటు తొలగించే క్రమంలో శబ్దాలు చోటు చేసుకున్నాయని సమాచారం. ఆ గేటు కింది భాగంలో గోతులు ఉన్నట్టు ప్రచారం జరిగింది. ఈ విషయాలను సాగునీటి శాఖ ఇంజినీర్లు ధృవీకరించడం లేదు. 16,17,18,19, 21, 21 గేట్లు పూర్తిగా బిగుసుకుపోయాయని తెలిసింది. వాటిని ఎత్తాలంటే వాటికింది భాగంలో ఉన్న రాఫ్ట్‌ను తొలగించాల్సి ఉంటుందని ఇంజినీర్లు అంటున్నారు. ఆ తర్వాతే గేట్లు ఎత్తాల్సి ఉంటుందని చెబుతున్నారు. కాగా ఆరో బ్లాకుకు ప్రమాదం పొంచి ఉందని అంటున్నవారూ లేకపోలేదు. వానాకాలంలో రైతులు, ఇతర సాగునీటి అవసరాలను తీర్చేందుకు ఎల్లంపల్లి రిజర్వాయర్‌ను వాడుకుంటే సరిపోతుందని రిటైర్డ్ ఇంజినీర్లు, సాగునీటిరంగ నిపుణులు చెబుతున్నారు.



యుద్ధ ప్రాతిపదికన మరమ్మతులు చేయాలని సర్కారు ఆదేశించినా, బ్యారేజీ భౌతిక పరిస్థితులు సహకరించకపోవచ్చని కూడా అంటున్నారు. వర్షాలు ఆటంకం కానున్నాయని అంటున్నారు. మేడిగడ్డ బ్యారేజీ ఎగువన రాక్‌ఫిల్డ్ డ్యామ్ లేదా రబ్బరు డ్యామ్ కట్టాలని భావిస్తున్నారు. ఇథమిద్దంగా ఎలాంటి నిర్ణయం తీసుకోనప్పటికి, ఆ దిశగా అధికార యంత్రాంగం ప్రణాళికలు రూపొందిస్తున్నది. పురాతన కాలంనాటి ఐడియాలజీ ప్రకారం వీటిని నిర్మించి వరదను నియంత్రించడం, తద్వారా సాగునీటి అవసరాలు తీర్చుకోవాలనే అంచనా ఉంది. ఇందుకోసం రూ. 600 కోట్లు ఖర్చువుతాయనీ, ఈ నిధులను ఎల్అండ్‌టీనే భరిస్తుందని అంటున్నారు.

బిజినెస్

పదేండ్లలో రూ.8లక్షల కోట్లకు యూజ్డ్‌ కార్ల మార్కెట్‌



- ఫైనాన్స్‌లో రెట్టింపు మార్కెట్‌ లక్ష్యం : కార్స్‌24 వ్యవస్థాపకుడు గజేంద్ర వెల్లడి

హైదరాబాద్‌ : వినియోగించిన కార్ల (యూజ్డ్‌ కార్ల)కు ఫైనాన్సింగ్‌లో తమ సంస్థకు ప్రస్తుతం ఐదు శాతం మార్కెట్‌ వాటా ఉందని కార్స్‌ 24 ఫౌండర్‌ గజేంద్ర జంగిడ్‌ తెలిపారు. కార్స్‌24 ఫైనాన్షియల్‌ సర్వీసెస్‌ ప్రయివేటు లిమిటెడ్‌ (సిఎఫ్‌ఎస్‌పిఎల్‌) వచ్చే ఐదేండ్లలో రుణాల జారీలో రెట్టింపు వాటా సాధించాలని లక్ష్యంగా పెట్టుకుందన్నారు. శుక్రవారం హైదరాబాద్‌లో ఆయన మీడియాతో మాట్లాడుతూ.. 2034 నాటికి దేశంలో యూజ్డ్‌ కార్ల అమ్మకాల మార్కెట్‌ రూ.8.3 లక్షల కోట్లకు చేరొచ్చని అంచనా వేశారు. ప్రస్తుతం ఇది రూ.2.07 లక్షల కోట్లు (25 బిలియన్‌ డాలర్లు)గా ఉందన్నారు. ఈ రంగంలో విస్తృత అవకాశాలు ఉన్నాయని తెలిపారు. హైదరాబాద్‌లో 69 శాతం యూజ్డ్‌ కార్లను ఫైనాన్స్‌ పద్ధతిలోనే కొనుగోలు చేస్తున్నారన్నారు. ఈ ఒక్క నగరంలోనే రూ.497 కోట్లకు మించి రుణాలను పంపిణీ చేశామని తెలిపారు. రుణాల జారీలో ప్రతీ ఏడాది సగటున 30 శాతం వృద్ధిని సాధిస్తున్నామన్నారు. ఐ10, ఐ20, బలెనో మోడళ్లకు ఎక్కువ డిమాండ్‌ ఉందని వెల్లడించారు. పట్టణ ప్రాంతాల్లో ఆదాయాలు పెరగడంతో కార్ల కొనుగోళ్లకు ఆసక్తి చూపుతున్నారన్నారు. తెలంగాణలో ప్రతీ నెల 1000 కార్లపైగా అమ్మకాలు చేస్తున్నామని, దీంతో యూజ్డ్‌ కార్ల అమ్మకాలు పెరుగుతున్నాయని హర్షం వ్యక్తం చేశారు. తమ కార్యకలాపాల విస్తరణకు పెట్టుబడులు కొనసాగుతాయన్నారు. దేశంలోని 200 నగరాల్లో కార్యకలాపాలు కలిగి ఉందని, మరో 50 పట్టణాలకు విస్తరించాలని నిర్దేశించుకున్నట్టు వెల్లడించారు. జారీ చేస్తున్న రుణాల్లో సగటు విలువ రూ.5.9 లక్షలుగా ఉందన్నారు. యూజ్డ్‌ కార్లకు గరిష్టంగా ఆరేండ్ల కాలపరిమితితో రుణాలు జారీ చేస్తున్నామన్నారు. వడ్డీ రేటు 15 శాతం నుంచి ప్రారంభమవుతుందన్నారు.

ఏఐ నిపుణులకు 50 శాతం వేతనం అదనం

న్యూయార్క్‌ : కృత్రిమ మేధా (ఏఐ)లోని నిపుణులు, ఇంజనీర్లకు టెక్‌ కంపెనీలు అధిక వేతనాన్ని ఆఫర్‌ చేస్తున్నాయి. సాధారణ సాఫ్ట్‌వేర్‌ ఇంజనీర్లతో పోల్చితే ఏఐ స్కిల్స్‌ కలిగిన వారికి 50 శాతం అధికంగా వేతనాలను పలు కంపెనీలు అందించడానికి ముందుకు వస్తున్నాయని లెవెల్స్‌.ఎఫ్‌వైఐ డేటా తెలిపింది. ఏఐ, ఏఐయేతర ఇంజనీర్ల మధ్య వేతన వ్యత్యాసాలు దాదాపు 50 శాతం వరకూ ఉన్నాయని విశ్లేషించింది. అమెరికాలో ఈ ఏడాది ఏప్రిల్‌లో ఏఐ సాఫ్ట్‌వేర్‌ ఇంజనీర్ల వార్షిక వేతనం రూ.2.5 కోట్లు (3లక్షల డాలర్లు) వరకూ ఉండగా ఏఐయేతర టెకీల వేతనం కేవలం రూ. 83 లక్షలుగా ఉంది. ఏఐ, ఏఐయేతర సాఫ్ట్‌వేర్‌ ఇంజనీర్ల మధ్య ఈ వేతన వ్యత్యాసం 2022లో 30 శాతం ఉండగా.. ప్రస్తుతం ఇది దాదాపు 50 శాతానికి పెరిగింది. ఏఐలో మెరుగైన నైపుణ్యాలు కలిగిన ఉద్యోగులను తీసుకోవడంలో గూగుల్‌, మైక్రోసాఫ్ట్‌, మెటా పోటాపోటీగా వ్యవహరిస్తున్నాయి.

ఫ్లిప్‌కార్ట్‌లో గూగుల్‌ రూ.2900 కోట్ల పెట్టుబడులు

న్యూఢిల్లీ : బెంగళూరు కేంద్రంగా పని చేస్తోన్న ఇ-కామర్స్‌ సంస్థ ఫ్లిప్‌కార్ట్‌లో ఆల్ఫాబెట్‌కు చెందిన గూగుల్‌ 350 మిలియన్‌ డాలర్ల (దాదాపు రూ.2900 కోట్లు) పెట్టుబడులు పెట్టింది. దీంతో ఫ్లిప్‌కార్ట్‌లో గూగుల్‌ మైనారిటీ వాటాను పొందనుంది. అయితే ఎంత వాటా కొనుగోలు చేసిందనే విషయాన్ని స్పష్టంగా వెల్లడించలేదు. ఫ్లిప్‌కార్ట్‌లో ప్రస్తుతం అమెరికాకు చెందిన వాల్‌మార్ట్‌ 85 శాతం వాటా కలిగి ఉంది.

అపోలో మైక్రోసిస్టమ్స్‌ అమ్మకాల్లో 27శాతం వృద్ధి

హైదరాబాద్‌ : 2023-24 ఆర్థిక సంవత్సరం మార్చితో ముగిసిన నాలుగో త్రైమాసికం (క్యూ4)లో 26.76 శాతం వృద్ధితో రూ.135.44 కోట్ల రెవెన్యూ సాధించినట్లు అపోలో మైక్రో సిస్టమ్స్‌ లిమిటెడ్‌ వెల్లడించింది. ఈ ఎలక్ట్రో, ఎలక్ట్రానిక్స్‌ మెకానికల్‌ సొల్యూషన్స్‌ సంస్థ ఇంతక్రితం ఏడాది ఇదే త్రైమాసికంలో రూ.106.85 కోట్ల రెవెన్యూ ఆర్జించింది. ఇదే సమయంలో రూ.7.22 కోట్లుగా ఉన్న నికర లాభాలు.. గడిచిన క్యూ4లో 79.22 శాతం వృద్ధితో రూ.12.94 కోట్లకు చేరాయని ఆ కంపెనీ తెలిపింది. 2023-24లో కంపెనీ నికర లాభాలు 65.97 శాతం పెరిగి రూ.31.12 కోట్లుగా.. అమ్మకాలు 24.91 శాతం వృద్ధితో రూ.371.63 కోట్లుగా నమోదయ్యాయి.

పాడి రుణాల్లోకి గోద్రెజ్‌ కాపిటల్‌



న్యూఢిల్లీ : దక్షిణాదిలో డెయిరీ ఫామ్‌ రుణాల విభాగంలోకి ప్రవేశించినట్లు గోద్రెజ్‌ కాపిటల్‌ తెలిపింది. క్రీమ్‌లైన్‌ డైరీ ప్రొడక్ట్స్‌, ఈ డైరీ భాగస్వామం ద్వారా పాడి పరిశ్రమ రంగంలోని రైతులను బలోపేతం చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు తెలిపింది. ఆంధ్రప్రదేశ్‌, తెలంగాణ, కర్నాటక, తమిళనాడు, మహారాష్ట్రలోని రైతులకు మద్దతునిచ్చేందుకు ప్రణాళికలు సిద్ధం చేసినట్లు వెల్లడించింది. చిన్న డైరీ ఫామ్‌ యజమానులకు ఆర్థిక సహాయం అందించనున్నట్లు ఆ సంస్థ ఎండీ, సీఈఓ మనీష్‌ షా తెలిపారు.

పర్సనలైజ్డ్‌ మెడిసిన్‌కు డిమాండ్‌

డాక్టర్‌ రెడ్డీస్‌ సీఈఓ దీపక్‌ సప్రా



హైదరాబాద్‌ : పర్సనలైజ్డ్‌ మెడిసిన్‌ (వ్యక్తిగతీకరించిన ఔషధం)లకు డిమాండ్‌ పెరుగుతోందని డాక్టర్‌ రెడ్డీస్‌ లాబరేటరీస్‌ సీఈఓ దీపక్‌ సప్రా అన్నారు. హైదరాబాద్‌లో జరిగిన డీఎక్స్‌ఈఎం 2024 సమ్మిట్‌లో ఆయన మాట్లాడుతూ.. వచ్చే ఐదేండ్లలో ప్రపంచ వ్యాప్తంగా 15 నుంచి 20 కొత్త పర్సనలైజ్డ్‌ మందులు రావొచ్చన్నారు. ఈ విషయంలో భారత్‌ కూడా అత్యంత అభివృద్ధి చెందిన దేశాలతో సమానంగా పురోగమిస్తోందన్నారు. కొత్త ఔషధ ఆవిష్కరణకు 10 నుంచి 15 ఏండ్లు అవసరం ఉంటుందన్నారు. ఇందుకోసం వేల కోట్ల రూపాయలు వ్యయం చేయాల్సి ఉంటుందన్నారు. టెక్నాలజీతో ఆధారితమైన ఇన్నోవేషన్‌ సహకారం వల్ల డ్రగ్స్‌ని వేగంగా, తక్కువ ఖర్చుతో కనుగొనడానికి అవకాశాలు మెరుగుపడ్డాయని తెలిపారు. భారత కంపెనీలు తమ లాభాల్లోంచి కేవలం 0.8 శాతం మాత్రమే ఆర్‌అండ్‌డీ కోసం ఖర్చు చేస్తున్నాయని.. అదే దక్షిణ కొరియాలో 5.2 శాతం వ్యయం చేస్తున్నాయన్నారు.

నవనామి నుంచి మెగాలియో ప్రాపర్టీ



హైదరాబాద్‌ : నగరానికి చెందిన ప్రముఖ రియల్‌ ఎస్టేట్‌ డెవలపర్‌ అయిన నవనామి ప్రాజెక్ట్స్‌ కొత్తగా ది మెగాలియోను ఆవిష్కరించినట్లు తెలిపింది. అప్పా జంక్షన్‌ పీరంచెరులో విలాసవంతమైన నివాస ప్రాజెక్ట్‌గా దీన్ని అభివృద్ధి చేస్తున్నామని నవనామి వ్యవస్థాపకుడు, ఎండీ నవీన్‌ గద్దె తెలిపారు. దాదాపు 4.1 ఎకరాలలో విస్తరించి ఉన్న మెగాలియో చుట్టూ దాదాపు 1200 ఎకరాలలో పచ్చదనం కనువిందు చేస్తుందన్నారు. రక్షిత జలవనరులైన హిమాయత్‌ సాగర్‌, ఉస్మాన్‌ సాగర్‌ల పరిసరాల్లో భవిష్యత్‌ నివాసితులకు సహజమైన వాతావరణానికి హామీ కల్పిస్తుందన్నారు. రెండు ఐకానిక్‌ టవర్లు కలిగి ఉంటాయని.. మొత్తం 150 నివాసాలను అందుబాటులోకి తెస్తున్నామన్నారు. ఈ ప్రాజెక్టు రాజీవ్‌ గాంధీ అంతర్జాతీయ విమానాశ్రయం నుండి కేవలం 20 నిమిషాల దూరంలో, ఫైనాన్షియల్‌ డిస్ట్రిక్ట్‌ నుండి కేవలం 15 నిమిషాల దూరంలో ఉంటుందన్నారు.

ఎంజీఎన్‌ఆర్‌ఈజీఎస్‌ సమగ్ర మార్పు అవసరం

- రాష్ట్రాలపై ఆర్థిక భారం మోపొద్దు
- సహకార పర్యవేక్షణ యంత్రాంగం అవసరం :కేంద్రానికి నిపుణులు, విశ్లేషకుల సూచన



న్యూఢిల్లీ : మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం(ఎంజీఎన్‌ఆర్‌ఈజీఎస్‌) అమలు తీరుపై గత కొన్నేండ్లుగా అనేక సందేహాలు, అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. కోవిడ్‌ కాలంలో గ్రామీణ కార్మికులకు సహాయం చేయటానికి ఇది ఒక ప్రధాన సాధనంగా మారింది. కష్టకాలంలో లక్షలాది మంది గ్రామీణ ప్రజలను ఆదుకున్నది. యూపీఏ హయాంలో అమలులోకి వచ్చిన ఈ చట్టం అమలుపై మాత్రం ప్రస్తుతం కేంద్రంలోని బీజేపీ నేతృత్వంలోని ఎన్డీయే ప్రభుత్వం మాత్రం కుట్రపూరితంగా వ్యవహరిస్తున్నదని నిపుణులు, విశ్లేషకులు అంటున్నారు. బడ్జెట్‌లో కేటాయింపులలో కోతలు విధించటమేపనిగా మోడీ సర్కారు వ్యవహరిస్తున్నదని చెప్తున్నారు. ప్రతి ఏడు బడ్జెట్‌లో జరిపిన కేటాయింపులు తక్కువే అయినా.. వాటి ఖర్చు విషయంలో రాష్ట్రాలపై భారాన్ని మోపాలని చూస్తున్నదని వారు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అలాంటి పరిస్థితే వస్తే చట్టంలో సమగ్ర మార్పులు అవసరమని వాదిస్తున్నారు.

2008-09లో ప్రపంచ ఆర్థిక సంక్షోభం కారణంగా దేశంలో ఆర్థిక వృద్ధి 3.1 శాతానికి పడిపోయింది. 2007-08లో 7.7 శాతం వృద్ధితో పోలిస్తే ఇది తీవ్ర క్షీణత. తర్వాతి సంవత్సరాల్లో స్థూల దేశీయోత్పత్తి (జీడీపీ) కోలుకున్నప్పటికీ, ఉద్యోగాలపై ప్రభావం గణనీయంగా ఉన్నది. కోవిడ్‌ కాలంలో భారత ఆర్థిక వ్యవస్థ పడిపోయినా.. ఉపాధి హామీ మాత్రం గ్రామీణ ప్రాంత ప్రజలను ఆదుకున్నది. వారికి ఉపాధిని చూపింది. 2020-21లో ఈ చట్టం కింద ఉద్యోగాల కోసం డిమాండ్‌ పెరిగింది. నిజానికి, ఈ చట్టం ప్రారంభం నుంచి ఆర్థిక వ్యయం మొత్తం వార్షిక కేంద్ర ప్రభుత్వ వ్యయంలో 3 శాతానికి(లేదా జీడీపీలో 0.5 శాతానికి పైగా) పెరిగిన సంవత్సరాల్లో మాత్రమే భారత ఆర్థిక వ్యవస్థ కష్టాల్లో కూరుకుపోయింది. 2023-24లో కేంద్రం మొత్తం వ్యయంలో ఎంజీఎన్‌ఆర్‌ఈజీఎస్‌ కేవలం 1.9 శాతాన్ని మాత్రమే కలిగి ఉన్నది. ఇది 2014-15లో (అంతకుముందు 2006-07లో) ఆర్థిక వ్యవస్థ మెరుగ్గా ఉన్నందున ఉద్యోగాల కోసం డిమాండ్‌ చాలా తక్కువగా ఉన్నప్పుడు అదే స్థాయిలో ఉన్నది. సంక్షోభ సంవత్సరాల తర్వాత కూడా గ్రామీణ ఉద్యోగాలకు డిమాండ్‌ కొనసాగితే.. ముఖ్యంగా గ్రామీణ ఆర్థిక వ్యవస్థలో అన్నీ బాగాలేవని సంకేతమని విశ్లేషకులు చెప్తున్నారు.



ఎంజీఎన్‌ఆర్‌ఈజీఎస్‌ ప్రభుత్వానికి ఆందోళన కలిగించిందనీ, ఈ పథకాన్ని చిన్న చూపు చూస్తున్నదని అంటున్నారు. ఉపాధి హామీ పథకం నిర్వహణ ఖర్చును కేంద్రం మాత్రమే భరిస్తుంది. అయితే పథకం కింద జరిగే పనిని మాత్రం రాష్ట్రాలు పర్యవేక్షిస్తాయి. ఈ చట్టంలో రాష్ట్రాలు ఆర్థిక వాటాను కలిగి ఉంటే.. చట్టం కింద నిధులు సమకూర్చిన పని నాణ్యత మెరుగుపడుతుందనీ, ఇది మరింత ఉత్పాదక, ఉపయోగకరమైన ఆస్తుల సృష్టికి దారితీస్తుందని నిపుణులు చెప్తున్నారు. కొన్ని రాష్ట్రాలు చట్టంలోని నిబంధనలను దుర్వినియోగం చేసే అవకాశం ఉన్నది. ఉపాధి హామీ చట్టం అనేది డిమాండ్‌-ఆధారిత చట్టంగా ఉద్దేశించబడింది. ఇక్కడ ఉద్యోగాలు కోరుతూ కష్టాల్లో ఉన్న కార్మికులు ఉన్నప్పుడే ప్రాజెక్టులకు డబ్బు ఖర్చు చేయాలి. రాష్ట్రాలు తమ సొంత బడ్జెట్‌ల కింద అమలు చేయాల్సిన ప్రస్తుత ప్రాజెక్టులకు ఎంజీఎన్‌ఆర్‌ఈజీఎస్‌ ఖర్చుల ద్వారా నిధులు ఇవ్వకూడదు. ప్రస్తుతం, పర్యవేక్షణ లేకపోవటం అటువంటి అనాలోచిత వినియోగానికి దారి తీస్తున్నదని విశ్లేషకులు చెప్తున్నారు. వేతనాలు సాపేక్షంగా ఎక్కువగా ఉన్న రాష్ట్రాల్లో ఇటువంటి దుర్వినియోగం ఎక్కువగా కనిపిస్తున్నదని మీడియా నివేదికల సమాచారాన్ని వారు ఉటంకిస్తున్నారు. ఈ రాష్ట్రాలు తమ సొంత సంక్షేమ పథకాలకు నిధుల కోసం చట్టం కేటాయింపులను మళ్లించే అవకాశమున్నదని చెప్తున్నారు.

గత కొన్ని సంవత్సరాల డేటా ప్రకారం.. 2018-2022 మధ్య పశ్చిమ బెంగాల్‌ ఎంజీఎన్‌ఆర్‌ఈజీఎస్‌ కింద నిధులను అత్యధికంగా ఉపయోగిస్తున్నది. ఆ తర్వాత తమిళనాడు, ఏపీ, యూపీ, ఎంపీ, రాజస్థాన్‌, కర్నాటకలు ఉన్నాయి. 2023-24 డేటా ప్రకారం.. కేవలం ఐదు దక్షిణాది రాష్ట్రాలు ఏపీ, కర్నాటక, కేరళ, తమిళనాడు, తెలంగాణలు ఈ పథకం కోసం కేంద్రం ఖర్చు చేసిన మొత్తం డబ్బులో మూడింట ఒక వంతు కంటే ఎక్కువ ఖర్చు చేశాయి. 2022-23, 2023-24లో, కేంద్రం ఆదేశాలను పాటించనందున, ఉపాధి హామీ చట్టంలోని సెక్షన్‌ 27 ప్రకారం పశ్చిమ బెంగాల్‌ ఈ పథకం కింద నిధులు నిరాకరించబడింది. కాబట్టి, నిబంధనలను పాటించని రాష్ట్రం నుంచి పథకం కింద నిధులను నిలిపివేసే అధికారం కేంద్రానికి ఉంటే, అటువంటి దుర్వినియోగాన్ని నిరోధించడానికి పర్యవేక్షించే యంత్రాంగాన్ని ఎందుకు బలోపేతం చేయటం లేదని విశ్లేషకులు ప్రశ్నిస్తున్నారు. రాష్ట్రాలు తమ రాష్ట్రాలలో ఎంజీఎన్‌ఆర్‌ఈజీఎస్‌ కింద వెచ్చించే ఖర్చులో 20 లేదా 40 శాతం పంచుకోవాలని కోరడం వల్ల కేంద్రంపై ఆర్థిక భారం తగ్గుతుంది కానీ.. నిధుల దుర్వినియోగం సమస్య పరిష్కారం కాదని అంటున్నారు. కాబట్టి, ఎట్టి పరిస్థితుల్లోనూ రాష్ట్రాలు పథకం వ్యయాన్ని పంచుకునేలా చేస్తే చట్టాన్ని కూడా సవరించాల్సి ఉంటుందని అంటున్నారు. ఉపాధి హామీ అనేది గ్రామీణ భారత్‌లో ఉద్యోగాల సంక్షోభాన్ని పరిష్కరించటానికి అనేక ఉపయోగకరమైన స్వల్పకాలిక సాధనాల్లో ఒకటి. కేంద్రం తన ఆర్థిక భారాన్ని తగ్గించుకునే బదులు, సహకార పర్యవేక్షణ యంత్రాంగం ద్వారా దాని అమలు సమస్యలను పరిష్కరించడంపై మరింత దృష్టి పెట్టాలని నిపుణులు సూచిస్తున్నారు.

శివన్‌ కుట్టికి న్యూ ఇండియా అస్యూరెన్స్‌ మద్దతు



హైదరాబాద్‌ : సైన్యంలో సుబేదారుగా పని చేసిన శివన్‌ కుట్టి విరమణ తర్వాత 25 ఏండ్లుగా న్యూ ఇండియా అస్యూరెన్స్‌లో ఏజెంట్‌గా పని చేస్తున్నారు. అప్పుడప్పుడు తన ద్విచక్ర వాహనమైన రాయల్‌ ఎన్ఫీల్డ్‌ పై దూరప్రాంతాలకు 3000 కిలోమీటర్ల పైన ప్రయాణం చేసి తిరిగి హైదరాబాద్‌కు వస్తూ ఉంటారు. 75 ఏండ్ల శివన్‌ శనివారం నుంచి 20 రోజుల ప్రణాళికతో లడక్‌కు ప్రయాణం ప్రారంభించనున్నారు. ఈ సందర్భంగా శుక్రవారం ఉప్పల్‌లోని న్యూ ఇండియా రీజనల్‌ ఆఫీస్‌ వద్ద డిప్యూటీ జనరల్‌ మేనేజర్‌ ప్రశాంత్‌ బిశ్వాస్‌ తమ సంస్థ తరుపున న్యూ ఇండియా జెండా, జర్కిన్‌, రూ.5000 గిఫ్ట్‌ కార్డు ప్రోత్సాహక బహుమతిగా ఆయనకు అందజేశారు. శివన్‌ జాతీయ సమైక్యత వర్ధిల్లాలని వారు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పరిశ్రమ భవన్‌ న్యూ ఇండియా కార్యాలయం హెడ్‌ శ్యామ సుందరి, రీజనల్‌ మేనేజర్స్‌ చిన్‌ సి చంద్ర, గీత, రాజా, రీజనల్‌ కార్యాలయం సిబ్బంది పాల్గొన్నారు.

సహకార బ్యాంకుల కోసం 'ఇంటెలెక్ట్‌ డిజిటల్‌ కోర్‌' ప్రారంభం

ఇంటెలెక్ట్‌ డిజైన్‌ ఎరీనా ఇండియా వెల్లడి


నవతెలంగాణ - హైదరాబాద్‌

దేశంలోని సహకార బ్యాంకుల కోసం 'ఇంటెలెక్ట్‌ డిజిటల్‌ కోర్‌'ని ప్రారంభించినట్లు ఇంటెలెక్ట్‌ డిజైన్‌ ఎరీనా ఇండియా, సౌత్‌ ఏషియా సీఈవో రమణన్‌ ఎస్‌వి తెలిపారు. ఇందులో యూపీఐ లావాదేవీలు నిర్వహించగల సామర్థ్యం, ఇంటర్నెట్‌ బ్యాంకింగ్‌ సేవలను ఉపయోగించుకునే సామర్థ్యం ఉంటుంద న్నారు. ఈ సేవలను అందించడం ద్వారా యువత ఆకాంక్షలను తీర్చడం సహకార బ్యాంకులకు అత్యవసరమన్నారు. దీన్ని గ్రేడ్‌ బ్యాంకింగ్‌ టెక్నాలజీ సూట్‌ ఈఎంసీహెచ్‌. ఏఐతో రూపొందించబడిందన్నారు. ఇది ప్రపంచంలోనే అతిపెద్ద ఓపెన్‌ ఫైనాన్స్‌ ప్లాట్‌ఫారమ్‌ అయిన 'ఫస్ట్‌ ప్రిన్సిపల్స్‌' థింకింగ్‌ ద్వారా ఆర్థిక సంస్థల సాంకేతిక పరిష్కారాలను రూపొందించడానికి సిద్ధం చేశారన్నారు. ప్రపంచంలోని అతిపెద్ద బ్యాంకుల్లో కొన్నింటిని నిర్వహిస్తున్న కంపోజబుల్‌, కోర్‌ బ్యాంకింగ్‌ టెక్నాలజీపై ఆధారపడి ఉన్నాయన్నారు. ఇంటెలెక్ట్‌ డిజిటల్‌ ఇండియా చొరవతో సహకార బ్యాంకులకు అదే నైపుణ్యాన్ని అందిస్తున్నామని తెలిపారు. మూడు దశాబ్దాల డొమైన్‌ నైపుణ్యంతో 'డిజైన్‌ థింకింగ్‌'తో సహకార బ్యాంకుల కోసం ఇంటెలెక్ట్‌ డిజిటల్‌ కోర్‌ని ప్రారంభించామన్నారు.

సాయుధ బలగాలపై కేంద్రం మరో కుట్ర

సీఏపీఎఫ్‌ను విలీనం ఆలోచనను వెల్లడించిన జాతీయ భద్రతా సలహాదారు అజిత్‌ దోవల్‌

న్యూఢిల్లీ : ఇప్పటికే అగ్నివీర్‌ పథకంతో యువ సైనికుల భవిష్యత్‌ను ప్రశ్నార్థకం చేసిన కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం సైన్యంపై మరో కుట్రకు తెగబడుతోంది. సెంట్రల్‌ ఆర్మడ్‌ పోలీస్‌ ఫోర్సెస్‌ (సీఏపీఎఫ్‌)ను విలీనం చేయాలని భావిస్తోంది. ఈ విషయాన్ని జాతీయ భద్రతా సలహాదారు (ఎన్‌ఎస్‌ఏ) అజిత్‌ దోవల్‌ శుక్రవారం సూచన ప్రాయంగా వెల్లడించారు. జాయింట్‌ థియేటర్‌ కమాండ్‌ ఆధారంగా సెంట్రల్‌ ఆర్మడ్‌ పోలీస్‌ ఫోర్సెస్‌ (సీఏపీఎఫ్‌)ను విలీనం చేయాలనే ఆలోచన ఉన్నట్లు చెప్పారు. న్యూఢిల్లీలోని విజ్ఞాన్‌ భవన్‌లో జరిగిన బోర్డర్‌ సెక్యూరిటీ ఫోర్స్‌ (బీఎస్‌ఎఫ్‌) ఇన్వెస్టిచర్‌ వేడుక, రుస్తమ్‌ జీ స్మారక ఉపన్యాసంలో మాట్లాడుతూ అజిత్‌ దోవల్‌ ఈ విషయాన్ని తెలిపారు. సీఏపీఎఫ్‌లు లేదా పారామిలిటరీలో 'సమైక్యత' అవసరమని అన్నారు. ఇలాంటి చర్యతో డబ్బు ఆదా చేయడం మాత్రమే కాకుండా యుద్ధం లేదా శాంతి సమయాల్లో మొహరింపుల్లో ఏకీకృతను ఇది తీసుకుని వస్తుందని అన్నారు. ఎన్‌ఎస్‌ఏ హోదాలో ఈ విషయాన్ని తాను చెప్పడం లేదని, ఒక పోలీస్‌ అధికారిగానే ఈ సూచన చేస్తున్నానని ధోవల్‌ పేర్కొన్నారు. 'సెంట్రల్‌ పోలీస్‌ ఆర్గనైజేషన్స్‌, సీఏపీఎఫ్‌ల్లో విలీనం గురించి మనం ఆలోచించాలి. మేం ఇప్పుడు ఎంతో శక్తివంతంగా ఉన్నాం. ప్రొక్యూర్‌మెంట్‌, కమ్యూనికేషన్‌, ట్రైనింగ్‌, ప్రామాణీకరణ వంటి అనేక విషయాల్లో మనం ఒకే రకమైన ఇంటర్‌-మింగింగ్‌ విధులను నిర్వహిస్తున్నాం. అయితే వేరువేరుగా ఈ పనులన్నీ చేస్తున్నాం. జాయింట్‌ థియేటర్‌ కమాండ్‌ను సైన్యంలో అమలు చేయడం చాలా కష్టం. ఎందుకంటే వాయుసేనకు చెందిన అధికారి ఆర్మీ నౌక దళానికి చెందిన బృందాలను కూడా నియంత్రించాలంటే చాలా కష్టం. ఎందుకంటే వారి పరికరాలు, వ్యూహాలు, ఆదేశాలు, నియంత్ర వ్యవస్థలు వేరువేరుగా ఉంటాయి' అని ధోవల్‌ అన్నారు. అయితే సీఏపీఎఫ్‌లో విధులు ఒకే విధంగా ఉంటాయని చెప్పారు. అలాగే, 'యుద్ధం లేదా శాంతి సమయాల్లో మన అవసరాలు ఎలా ఉన్నా. మనం 30 బెటాలియన్ల సీఏపీఎఫ్‌లను మొహరించాలి. సరిహద్దుల్లో ఒకవేళ బీఎస్‌ఎఫ్‌ అందుబాటులో లేకపోతే, సీఆర్‌పీఎఫ్‌లు కూడా ఈ విధులను నిర్వహించాలి. ఎందుకంటే వారు సుశిక్షితులు. వారి పరికారాలు, కమ్యూనికేషన్‌ వస్తువులు ఒక విధంగా ఉంటాయి. ఒక బృందంలో కొంతమంది సీఏపీఎఫ్‌, కొంతమంది బీఎస్‌ఎఫ్‌ సిబ్బంది ఉన్నా ఫరవాలేదు. వారు కలిసిపోగలరు' అని ధోవల్‌ తెలిపారు. అలాగే దేశంలో భారీ సంఘటన జరిగినప్పుడు మనం అంతర్గత భద్రత కోసం బీఎస్‌ఎఫ్‌ మొహరించడం గురించి ఆలోచించాలి' అని కూడా ధోవల్‌ చెప్పారు.



సీఏపీఎఫ్‌ను విలీనం చేయాలనే సూచనపై పలువురు మండిపడుతున్నారు. ఇది సైన్యంపై నిరంకుశత్వానికి దారి తీస్తుందని, సైన్యంలో నిష్పాక్షితను దూరం చేస్తుందని విమర్శిస్తున్నారు. కాగా, సుమారు పది లక్షల మంది సిబ్బంది ఉన్న సీఏపీఎఫ్‌ల్లో బీఎస్‌ఎఫ్‌, సీఆర్‌పీఎఫ్‌, ఐటీబీపీ, సీఐఎస్‌ఎఫ్‌, ఎస్‌ఎస్‌బీ, అస్సాం రైఫిల్స్‌ వంటి విభాగాలు ఉన్నాయి. బీఎస్‌ఎఫ్‌ను ఎక్కువగా పాకిస్థాన్‌, బంగ్లాదేశ్‌ సరిహద్దుల వెంబడి మోహరిస్తున్నా.. 2009 నుంచి వామపక్ష తీవ్రవాద ప్రభావ ప్రాంతాల్లోనూ మొహరిస్తుంది. సీఆర్‌పిఎఫ్‌ను అంతర్గత భద్రతా విధుల కోసం వినియోగిస్తున్నారు. ఈశాన్య, జమ్ముకాశ్మీర్‌ రాష్ట్రాల్లో ఎక్కువగా మోహరిస్తున్నారు. ఐటీబీపీని చైనా సరిహద్దుల వెంబడి మోహరిస్తున్నారు. సెంట్రల్‌ ఇండస్ట్రియల్‌ సెక్యూరిటీ ఫోర్స్‌ (సీఐఎస్‌ఎఫ్‌)కు పాత్ర ప్రభుత్వ ఇన్‌స్టాలేషన్‌లను రక్షించడం, విమానాశ్రయాలు, మెట్రో స్టేషన్స్‌ వద్ద మోహరించడం వంటి విధులు కేటాయించారు. సశాస్త్ర సీమా బల్‌ (ఎస్‌-ఎస్‌బీ) నేపాల్‌, భూటాన్‌ సరిహద్దులను రక్షిస్తుంది. మయన్మార్‌తో సరిహద్దుల వెంబడి అస్సాం రైఫిల్స్‌ మోహరించి ఉంది. సీఏపీఎఫ్‌లో నేషనల్‌ డిజాస్టర్‌ రెస్పాన్స్‌ ఫోర్స్‌ (ఎన్‌డీఆర్‌ఎఫ్‌), నేషనల్‌ సెక్యూరిటీ గార్డ్‌ (ఎన్‌ఎస్‌జీ) కూడా ఉన్నాయి.

యూరోపియన్‌ యూనియన్‌ హత్య బెదిరింపుతో 'బ్లాక్‌మెయిల్‌' చేస్తోంది

జార్జియా ప్రధాని

గత వారం హత్యాయత్నం నుంచి బయట పడిన స్లోవాక్‌ ప్రధానమంత్రి రాబర్ట్‌ ఫికోకు పట్టిన గతే తనకు కూడా పడుతుందని యూరోపియన్‌ కమిషనర్‌ తనతో చెప్పాడని జార్జియా ప్రధాన మంత్రి ఇరాక్లీ కోబాఖిడ్జే అన్నాడు. జార్జియాలోని విదేశీ ఎన్‌జీఓలు తమ నిధులను బహిర్గతం చేయాల్సిన అవసరం ఉన్న చట్టాన్ని తన ప్రభుత్వం ముందుకు తెస్తే పశ్చిమ దేశాలు తనపై "అనేక చర్యలు" తీసుకుంటాయని పేరులేని కమిషనర్‌ ఇటీవల ఫోన్‌ కాల్‌లో హెచ్చరించాడని గురువారంనాడు ఒక ఫేస్‌బుక్‌ పోస్ట్‌లో కోబాఖిడ్జే చెప్పాడు.

మే 15న హండ్లోవా పట్టణంలో ప్రభుత్వ సమావేశానికి వెలుపల మద్దతుదారులతో కలిసినప్పుడు ఫికోపై అనేకసార్లు కాల్పులు జరిగాయి. అతన్ని వెంటనే ఆసుపత్రికి తరలించారు. అత్యవసర శస్త్రచికిత్స చేసిన తరువాత ప్రస్తుతం అతను గాయాల నుంచి కోలుకుంటున్నాడు. ఉక్రెయిన్‌కు సైనిక సహాయాన్ని ఫికో నిలిపివేయడానికి నిరసనగా హత్యాయత్నానికి పాల్పడినట్లు కాల్పులు జరిపిన 71 ఏళ్ల కవిపై అభియోగాలు వచ్చాయి.

జార్జియా పార్లమెంట్‌ గత వారం 'ట్రాన్స్‌పరెన్సీ ఆఫ్‌ ఫారిన్‌ ఇన్‌ఫ్లూయెన్స్‌ యాక్ట్‌'ను ఆమోదించింది. చట్టం ప్రకారం ఎన్జీవోలు, మీడియా సంస్థలు, వ్యక్తులు విదేశాల నుంచి తమ నిధులలో 20 శాతం కంటే ఎక్కువ పొందుతున్న వారు "విదేశీశక్తి ప్రయోజనాలను ప్రోత్సహించే" సంస్థలుగా నమోదు చేసుకోవాలి. వారి దాతలను బహిర్గతం చేయాలి. ఈ చట్టాన్ని జార్జియా పాశ్చాత్య అనుకూల అధ్యక్షురాలు సలోమ్‌ జౌరాబిచ్విలి వీటో చేయగా, పార్లమెంటు వీటోను తొలిగిస్తుందని భావిస్తున్నారు. అమెరికా, బ్రిటన్‌, ఇతర పాశ్చాత్య దేశాలలో ఇలాంటి, ఇంతకంటే మరింత కఠినమైన విదేశీ ప్రభావ చట్టాలు ఉన్నప్పటికీ, జార్జియా విదేశీ ఏజెంట్‌ చట్టాన్ని అమెరికా, యూరోపియన్‌



యూనియన్‌ అధికారులు తీవ్రంగా ఖండించారు.

"మేము ఈ రకమైన అవమానకరమైన బ్లాక్‌మెయిల్‌కు చాలా కాలంగా అలవాటు పడ్డాము" అని కోబాఖిడ్జ్‌ రాశాడు. "రాబర్ట్‌ ఫికోపై జరిగిన హత్యాయత్నానికి సమాంతరంగా గ్లోబల్‌ వార్‌ పార్టీ రూపంలో మేము జార్జియాలో గందరగోళాన్ని తీసుకురావడానికి ఏదైనా చేయగల అత్యంత ప్రమాదకరమైన శక్తితో వ్యవహరిస్తున్నామని మాకు తెలుసు" అని జార్జియా ప్రధాని అన్నాడు. పారదర్శకత చట్టం లేకుండా, దేశంలో కార్యకలాపాలు నిర్వహిస్తున్న విదేశీ నిధులను అందుకుంటున్న ఎన్‌జీఓలు 2014లో ఉక్రెయిన్‌లో అమెరికా మద్దతుతో జరిగిన 'మైదాన్‌' తిరుగుబాటు వంటి తిరుగుబాటును సులభంగా ప్రేరేపించగలవని బుధవారంనాడు జార్జియాకు చెందిన ఛానల్‌ 1కి ఇచ్చిన ఇంటర్వ్యూలో కోబాఖిడ్జే అన్నాడు. "మాకు పారదర్శకత కావాలి. మేము ఈ దేశంలో బురద నీటిని వదిలివేయకూడదనుకుంటున్నాము. ఎందుకంటే 'జార్జియన్‌ మైదాన్‌' మన దేశాన్ని చాలా తీవ్రమైన పరిణామాలకు, దాని 'ఉక్రెనైజేషన్‌'కి దారి తీస్తుంది. మేము దీనితో ఏకీభవించలేము" అని అతను చెప్పాడు.

ప్రపంచ గమనం

బ్రిటన్‌ ముందస్తు సాధారణ ఎన్నికలు

రష్యాకు వ్యతిరేకంగా 'నాటో' ప్రత్యక్ష యుద్ధానికి నాంది



జులై 4న సార్వత్రిక ఎన్నికలు జరుగుతాయని బ్రిటన్‌ ప్రధాని రిషి సునాక్‌ బుధవారం చేసిన ప్రకటన తన సొంత కన్జర్వేటివ్‌ ఎంపీలకు కూడా షాక్‌ ఇచ్చింది.

పోల్స్‌లో ప్రతిపక్ష లేబర్‌ పార్టీ కంటే టోరీలు 20 పాయింట్లు వెనుకబడి ఉండటంతో మంత్రులు, వెనుక బెంచ్‌లు ఈ నిర్ణయాన్ని "పిచ్చి"గా పేర్కొన్నారు. ప్రధాన మంత్రి తన ప్రకటన చేయడానికి కుండపోత వర్షంలో డౌనింగ్‌ స్ట్రీట్‌ వెలుపల నిలబడటానికి ఒక గంట కంటే తక్కువ సమయంలో పిలిచే క్యాబినెట్‌ సమావేశం వరకు సునాక్‌ సన్నిహిత మంత్రివర్గ మిత్రులు చీకటిలో ఉంచబడ్డారు.

ఏది ఏమైనప్పటికీ, సునాక్‌ నిర్ణయం, దాని అమలు వేగం, గోప్యత బ్రిటీష్‌ పాలక వర్గం, యుఎస్‌లోని దాని సామ్రాజ్యవాద మిత్రపక్షాల లెక్కలతో ముడిపడి ఉన్నాయి. యుద్ధంపై పెరుగుతున్న వ్యతిరేకతను నివారించడానికి, భారీ తీవ్రతరం కోసం రాజకీయ ఫ్రేమ్‌వర్క్‌ను రూపొందించడానికి ముందస్తు ఎన్నికలు అవసరం. రష్యాతో వివాదం.

తన ప్రకటనలో, ఉక్రెయిన్‌లో రష్యాకు వ్యతిరేకంగా నాటో వాస్తవిక యుద్ధాన్ని వేగంగా పెంచడం తన పరిశీలనలలో ప్రధానమైనది అని సునాక్‌ స్పష్టం చేశాడు. "ప్రచ్ఛన్న యుద్ధం ముగిసినప్పటి నుంచి ప్రపంచం మరింత ప్రమాదకరంగా ఉన్న సమయంలో ఈ ఎన్నికలు జరుగుతాయి" అని ఆయన ప్రకటించారు. "పుతిన్‌ రష్యా ఉక్రెయిన్‌లో క్రూరమైన యుద్ధం చేస్తోంది, అతను విజయం సాధిస్తే అక్కడ ఆగడు."

"మధ్యప్రాచ్యంలో ఇస్లామిస్ట్‌ తీవ్రవాద శక్తులు ప్రాంతీయ, అంతిమంగా ప్రపంచ స్థిరత్వాన్ని బెదిరిస్తున్నాయి," అయితే "చైనా సాంకేతికతలో ఆధిక్యాన్ని దొంగిలించడం ద్వారా 21వ శతాబ్దంలో ఆధిపత్యం చెలాయించాలని చూస్తోంది, వలసలు సమగ్రతను బెదిరించేందుకు శత్రు రాజ్యాలు ఆయుధాలు చేస్తున్నాయి. మన సరిహద్దుల గురించి."

సార్వత్రిక ఎన్నికలపై యుద్ధం జాతీయ భద్రతపై దృష్టి కేంద్రీకరించడం అనేది ఉక్రెయిన్‌ సంఘర్షణలో కొత్త దశ కోసం అధునాతన సన్నాహాల ద్వారా నిర్దేశించబడుతుంది, ఇందులో రష్యాను నేరుగా లక్ష్యంగా చేసుకోవడానికి నాటో ఆయుధాలను ఉపయోగించడం, యుద్ధ ప్రాంతానికి నాటో దళాలను పంపడం కూడా ఉంటుంది.

యూఎస్‌, యూకే సామ్రాజ్య వాదానికి కేంద్ర సైనిక మిత్రుడు, ఉక్రెయిన్‌లో ప్రత్యేక దళాలను పంపడం, వేలాది మంది ఉక్రేనియన్‌ దళాలకు శిక్షణ ఇవ్వడంతో సహా ఉక్రెయిన్‌లో ప్రతి ఒక్క ఎత్తుగడలో ముందంజలో ఉంది. ఫిబ్రవరి 24, 2022న మొదటిసారిగా బోరిస్‌ జాన్సన్‌ నేతృత్వంలో వివాదం చెలరేగింది. తన ప్రభుత్వాన్ని నిర్వచించడానికి యుద్ధానికి బ్రిటీష్‌ మద్దతు కావాలని జాన్సన్‌ కోరుకున్నాడు.

అయితే 230,000 మందికి పైగా ప్రాణాలను బలిగొన్న మహమ్మారి సమయంలో అనుసరించిన హంతక మంద రోగనిరోధక శక్తి ఎజెండా కోసం, బ్రిటన్‌లో తీవ్ర కక్షపూరిత విభేదాలు, మిలియన్ల మంది ద్వేషంతో చుట్టుముట్టబడిన బ్రిటన్‌లోని లోతైన అస్థిర ప్రభుత్వంపై వాషింగ్టన్‌ అంతటా ఆధారపడవలసి వచ్చింది.

జూలై 7, 2022న జాన్సన్‌ టోరీ పార్టీ నాయకత్వానికి రాజీనామా చేయవలసి వచ్చింది, రష్యాకు వ్యతిరేకంగా నాటో ప్రాక్సీ యుద్ధంలో పదవి నుంచి పడిపోయిన ప్రధాన సామ్రాజ్యవాద శక్తికి మొదటి అధిపతి అయ్యాడు.

సీపీఐ(ఎం) నందనవనం శాఖ నూతన కార్యదర్శిగా యాదయ్య



నవతెలంగాణ - హస్తినాపురం

సీపీఐ(ఎం) హస్తినాపురం డివిజన్ నందనవనం శాఖ నూతన కార్యదర్శిగా మంథని యాదయ్య ఎన్నికయ్యారు. ఈ మేరకు శుక్రవారం ఆయన మాట్లాడుతూ పార్టీ నాయకులు తనపై ఉంచిన నమ్మకాన్ని నిలబెడుతూ... డివిజన్‌లో పార్టీ బలోపేతానికి ఎల్లవేళలా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. స్థానిక ప్రజా సమస్యల పైన పోరాటాలు చేస్తానని అన్నారు. ప్రజల పక్షాన నిలబడుతూ సీపీఐ(ఎం) కార్యాచరణను ప్రజల్లోకి తీసుకెళ్తానని చెప్పారు. తనపై నమ్మకంతో శాఖ కార్యదర్శిగా నియమించిన పార్టీ నాయకులకు, శాఖ సభ్యులకు మంథని యాదయ్య ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

ప్రహరీ కూల్చివేత



నవతెలంగాణ- మేడ్చల్

మేడ్చల్ మండల పరిధిలోని గౌడవెల్లి గ్రామంలో విష్ణుతేజ వెంచర్ నిర్వాహకులు అక్రమంగా నిర్మించిన ప్రహరీ గోడను శుక్రవారం పంచాయతీ కార్యదర్శి శాంతి ఆధ్వర్యంలో జేసీబీ సహాయంతో కూల్చివేశారు. గ్రామంలోని సర్వే నంబర్ 615, 620, 642, 680లో విష్ణుతేజ వెంచర్ నిర్వాహకులు అక్రమంగా ప్రహరీ గోడ నిర్మించడంతో జిల్లా అధికారుల ఆదేశాలనుసారం ప్రహరీ గోడను కూల్చివేశామని పంచాయతీ కార్యదర్శి శాంతి తెలిపారు.

లోక్ సభ ఎన్నికల నిర్వహణలో

ఎన్నికల సెల్ పాత్ర అభినందనీయం





- సీపీ తరుణ్ జోషి ఐపీఎస్
- ఎన్నికల సెల్ అధికారులు, సిబ్బందికి నగదు రివార్డులు అందించిన కమిషనర్

నవతెలంగాణ- సిటీబ్యూరో

లోక్ సభ ఎన్నికల నిర్వహణలో సమర్థవంతంగా విధులు నిర్వర్తించిన రాచకొండ ఎన్నికల సెల్ అధికారులు, సిబ్బందిని కమిషనర్ తరుణ్ జోషి శుక్రవారం అభినందించి నగదు రివార్డులు అందించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ ఎన్నికల సెల్ పనితీరును డీజీపీ ఆఫీసుతో పాటు ఎన్నికల అబ్జర్వర్లు కూడా ప్రశంసించినట్టు తెలిపారు. లోక్ సభ ఎన్నికల నిర్వహణలో ఎలక్షన్ సెల్ పాత్ర ఎంతో ముఖ్యమని, ఎన్నికల నోటిఫికేషన్ విడుదల నుండి ఎన్నికలు ముగిసే వరకు ప్రతీ దశలోనూ ఎన్నికల సెల్ తమ బాధ్యతను సమర్థవంతంగా నిర్వర్తించిందని తెలిపారు. ఎన్నికల నిర్వహణ అనేది ఎన్నో సవాళ్లతో కూడుకున్నదని, క్షేత్రస్థాయిలో బందోబస్తు విధులు నిర్వర్తిస్తున్న అన్ని విభాగాల పోలీసు సిబ్బందికి ఎలక్షన్ సెల్ చక్కటి మార్గనిర్దేశనం చేసిందని పేర్కొన్నారు. ఎన్నికల నోటిఫికేషన్ విడుదల అయినప్పటి నుండి రాచకొండ పరిధిలోని అన్ని ప్రాంతాలలోనూ జరుగుతున్న పరిణామాలను ఎప్పటికప్పుడు ఎలక్షన్ సెల్ ద్వారా పర్యవేక్షించడం వల్ల ఎటువంటి ఇబ్బందులూ లేకుండా ఎన్నికల ప్రక్రియ ముగిసింది అన్నారు. విధి నిర్వహణలో ఉన్న అన్ని విభాగాల అధికారులు, సిబ్బంది ప్రతి ఒక్కరూ తమ బాధ్యతను సక్రమంగా నిర్వర్తించడం వల్లనే ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు లేకుండా ఎన్నికలు ప్రశాంతంగా జరిగాయి అని పేర్కొన్నారు.

స్వాతంత్రం వచ్చేనాటికే రెండు వేల సహకార బ్యాంకులు

- రిటైర్డ్ ఆర్బీఐ అధికారి వైద్యనాథ్

నవతెలంగాణ- నాగోల్

భారతదేశంలో సహకార బ్యాంకుల ఏర్పాటు 1904లోనే ప్రారంభమైందని, దేశంలో స్వాతంత్రం వచ్చేనాటికే రెండు వేల సహకార బ్యాంకులు ఉన్నాయని రిటైర్డ్ ఆర్బీఐ అధికారి ఆర్ఎం వైద్యనాథ్ తెలిపారు. నాగోల్ డివిజన్‌లోని స్వాగత్ గ్రాండ్‌లో మల్టీస్టేట్ విశాఖపట్నం కో-ఆపరేటివ్ బ్యాంక్ నాగోల్ బ్రాంచ్ 109 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా శుక్రవారం జరిగిన మహాజన సభ కార్యక్రమానికి ఆయన అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వాతంత్ర అనంతరం భారత దేశంలో 40 సంవత్సరాల పాటు సహకార వ్యవ స్థను పూర్తి బలిష్ఠం చేయడానికి కిందిస్థాయి వర్గాలను ఆర్థికంగా నిలదొక్కుకోవడానికి పాలక వర్గం నుంచి ఆర్బీఐకి సూచనలు చేస్తూ సహకార బ్యాంకులను వివిధ స్థాయిలో బలవంతం చేస్తూ వచ్చిందని అన్నారు.

తర్వాత పూర్తి వ్యాపార దృష్టి తోటి ప్రజల ఆర్థిక స్థితిగతులను లెక్కలోకి తీస ఎకోకుండా దేశ పాలకుల అశ్రద్ధ, బ్యాంకింగ్ రంగం నిపుణుల స్వార్థంతో సహకార బ్యాం కులను దేశంలో బలహీన పరచడానికి ఆర్బీఐని ఉపయో గించుకోవడం మొదలుపెట్టా రని, తద్వారా సహకార బ్యాం కులపై చిన్న చూపు చూస్తూ తీవ్ర మైనటువంటి ఒత్తిడి తేవడా నికి అనేక నిబంధనలు తీసుకొచ్చారని, అయినా కొన్ని బ్యాం కులు నిలదొక్కు కొని ముందుకు సాగు తూ వస్తున్నాయన్నారు. సహకార బ్యాంకులను ప్రజలే రక్షించుకో వాలని ఈ సందర్భంగా వైద్య నాథ్ పిలుపునిచ్చారు.







అనంతరం డైరెక్టర్ జెవి సత్యనారాయణ మాట్లా డుతూ విశాఖపట్నం కో-ఆపరేటివ్ బ్యాంకు అన్ని రకాల ఖాతాదారులకు అనేక సంక్షేమ పథకాలు ప్రవేశ పెడుతూ ముందుకు వెళ ్తుందన్నారు. ప్రమాద బీమా, ఆరోగ్య బీమా, విద్యావంతులకు ప్రోత్సాహకార పథకాలు, సులభతరమైన రుణాలు, వీధి వ్యాపారస్తులకు వారి చెంతకే రుణాలు అందించేందుకు అనేక సులభమైన పద్ధతులను ప్రవేశపెట్టిందన్నారు. నేటి వరకు 52 శాఖలు పద్నాలుగు సొంత భవనాలు కలిగి సభ్యులు మరియు ఉద్యోగులు, పాలకవర్గం శ్రమతో మరిన్ని బ్రాంచుల ఏర్పాటుకు కృషి చేస్తున్నామని చెప్పారు.

మరో డైరెక్టర్ నారాయణస్వామి మాట్లాడుతూ బ్యాం కులో రుణాలు పొందిన వారు పరిమితులలో వ్రుణం చెల్లించినట్ల యితే నాలుగు పర్సెంట్ తిరిగి చెల్లిస్తామని తెలిపారు. ఈ సమావేశంలో పాల్గొన్నటువంటి 450 మంది షేర్ హోల్డర్లు తమ వంతు సహాయ సహకారాలు అందించాలని కోరారు. అనంతరం నాగోల్ శాఖ సంప్రదింపుల కమిటీని ఎన్నుకోవడం జరిగిందన్నారు. కమిటీ సభ్యులుగా నారాయణరెడ్డి, గోవిందరావు, సుధాకర్ రెడ్డి, బొడ్డుపల్లి కృష్ణ, ఎం.వి మూర్తి, నాగజ్యోతిలను ఎన్నుకున్నట్లు తెలిపారు.

ఘనంగా వాసవి మాత

కన్యకాపరమేశ్వరి జయంతి ఉత్సవాలు



నవతెలంగాణ - చైతన్యపురి

వాసవి మాత కన్యకా పరమేశ్వరి జయంతి ఉత్సవ వేడుకలను ఆర్కేపురం డివిజన్ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు ప్రొద్దటూరు శ్రీనివాస్ గుప్తా ఆధ్వర్యంలో ఆర్కేపురంలోని వైష్ణవి కన్వెన్షన్‌లో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎమ్మెల్సీ దయానంద్ గుప్తా, అమరావతి లక్ష్మీనారాయణ, రంగారెడ్డి జిల్లా ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు తాడేపల్లి వెంకటేశం గుప్తలు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆర్యవైశ్యుల కుల దైవం వాసవి మాత జయంతిని జరుపుకోవడం చాలా సంతోషంగా ఉంది అన్నారు. అభిషేకం, కుంకుమార్చనలో సుమారు 500 మంది మహిళామణులు పాల్గొన్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇమ్మడి జ్యువెలర్స్ అధినేత ఇమ్మడి రమేష్, ఆర్కే పురం ఆర్యవైశ్య సంఘం జనరల్ సెక్రటరీలు నాగేంద్రయ్యా, శ్రవణ్ కుమార్, కోశాధికారి అరవేటి వేణు మాధవ్, ఆర్గనైజింగ్ సెక్రటరీ శ్యామ్, రామిని సద్గుణ, లక్ష్మీ సుబ్రమణ్యం, శ్రీలత, నాచం లక్ష్మీ వాణి శ్రీ, గంధం పద్మ తదితరులు పాల్గొన్నారు.

నేడు విద్యుత్ ఉండని ప్రాంతాలు

నవతెలంగాణ - హయత్ నగర్

విద్యుత్ మరమ్మతుల కారణంగా హయత్‌నగర్‌లోని పలు ప్రాంతాలలో విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడుతుందని హయత్ నగర్ ఏఈ ఆంజనేయులు శుక్రవారం ఓ ప్రకటన విడుదల చేశారు. 33/11కేవీ హయత్ నగర్ ఎస్ఎస్ నుండి 11కేవీ లెక్చరర్స్ కాలనీ ఫీడర్ లో ఉదయం7.30 నిముషాల నుండి 8గంటల వరకు, లెక్చరర్స్ కాలనీ, వినాయక నగర్ కాలనీ, ఆర్టీసీ సూపర్ వైజర్ కాలనీ, యల్ ఐ సీ కాలనీ పరిధితో పాటుగా 33/11కేవీ హయత్ నగర్ నుండి 11కేవీ మధురా నగర్‌లో ఉదయం 8.30నిముషాల నుండి 9గంటల వరకు విద్యుత్ అంతరాయం ఉంటుందన్నారు. దీనికి విద్యుత్ వినియోగదారులు సహకరించాలని కోరారు.

స్విమ్మింగ్ పోటీల్లో లక్ష్మణ్‌రెడ్డి అద్భుత ప్రదర్శన



నవతెలంగాణ - సిటీబ్యూరో

ఎంఎల్ఆర్ఐటీ కళాశాల చైర్మన్ మర్రి లక్ష్మణ్ రెడ్డి పాన్ ఇండియా మాస్టర్స్ గేమ్స్‌లో స్విమ్మింగ్ పోటీల్లో అద్భుత ప్రదర్శన కనబర్చారు. ఈ సందర్భంగా కాలేజీ ఫౌండర్ సెక్రెటరీ, మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి, ప్రిన్సిపాల్ డాక్టర్ కె.శ్రీనివాసరావు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మర్రి రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ మర్రి లక్ష్మణ్ రెడ్డి తామకందరికీ స్ఫూర్తిగా నిలిచారని తెలిపారు. లక్ష్మణ్‌రెడ్డిని ఆదర్శంగా తీసుకుని తమ కళాశాలలో అంతర్జాతీయ స్థాయి క్రీడా సదుపాయాలు కల్పించామని తెలిపారు. ప్రతి ఏడాదీ రూ.1.5 కోట్లు క్రీడాకారుల కోటాలో స్కాలర్ షిప్స్ ఇచ్చి క్రీడలు, క్రీడాకారులను ప్రోత్సహిస్తున్నామని తెలిపారు.

నవతెలంగాణ కథనానికి స్పందన



నవతెలంగాణ- కీసర

నాగారం మున్సిపాలిటీ రాంపల్లి గ్రామంలో ఎస్సీ కాలనీలో విద్యుత్ తీగలకు చెట్లు కొమ్మలు ఏపుగా పెరిగాయి. దీనిపై గురువారం నవతెలంగాణ దిన పత్రికలో 'రాంపల్లిలో కరెంటు కష్టాలు' అనే శీర్షికతో ప్రచురితమైన కథనానికి విద్యుత్ శాఖ అధికారులు స్పందించి.. కరెంటు తీగలతో అల్లుకున్న చెట్ల కొమ్మలను తొలగించారు.



నవతెలంగాణ - సంతోష్ నగర్

తిరుమల తిరుపతి శ్రీవారిని భగవాన్ ఫౌండేషన్ చైర్మన్ దూదు చౌహాన్ తన కుటుంబ సభ్యులతో కలిసి దర్శించుకున్నారు. ఈ సందర్భంగా వారు ప్రత్యేక పూజలు చేశారు.

గౌతమ్ మోడల్ స్కూల్ పై చర్యలు తీసుకోవాలి



- ఏఐవైఎఫ్ నాయకులు
- పుస్తకాలు విక్రయిస్తున్న గదిని సీజ్ చేసిన మండల విద్యాశాఖ అధికారులు

పాఠ్యపుస్తకాలను విక్రయిస్తున్న గది సీజ్...

ఏఐవైఎఫ్ ఫిర్యాదుతో కాప్రా మండల విద్యాశాఖ అధికారులు స్పందించి, విచారణ జరిపి.. కుషాయిగూడలోని గౌతమ్ మోడల్ స్కూల్‌లో పాఠ్యపుస్తకాలను విక్రయిస్తున్న గదిని మండల విద్యాశాఖ సెక్షన్ అధికారి శేఖర్ సీజ్ చేశారని తెలిపారు.

నవతెలంగాణ- కాప్రా

కుషాయిగూడలోని గౌతమ్ మోడల్ స్కూల్‌పై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ అఖిల భారత యువజన సమాఖ్య జిల్లా కార్యదర్శి టి. సత్య ప్రసాద్ ఆధ్వర్యంలో శుక్రవారం ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏఐవైఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కల్లూరు ధర్మేంద్ర, ఏఐవైఎఫ్ మేడ్చల్ జిల్లా కార్యదర్శి టి. సత్య ప్రసాద్‌లు మాట్లాడుతూ.. జీవో నెం.1లో స్పష్టంగా విద్యాశాఖ అనేక నియమ నిబంధనలను పొందుపరిచిందన్నారు. ప్రధానంగా ఫీజులు, పాఠ్యపుస్తకాలు, స్కూల్ యూనిఫాం, టై, బెల్ట్ వంటి అంశాలను నిశితంగా పొందుపరిచిందని గుర్తుచేశారు. ఏ ప్రైవేట్, కార్పొరేట్ పాఠశాలల్లో కూడా ఆయా పాఠశాలలకు సంబంధించిన పేరుతో ముద్రించిన పాఠ్యపుస్తకాలను, ఇతర వస్తువులను పాఠశాల ఆవరణలో విక్రయాలు చేయరాదని స్పష్టంగా ఆదేశాలున్నాయన్నారు. కానీ ఆ ఆదేశాలను బేఖాతరు చేస్తూ గౌతమ్ మోడల్ స్కూల్ నిర్లక్ష్యంగా మొదటి అంతస్థులోని తరగతి గదిలో పాఠ్యపుస్తకాలను విక్రయిస్తున్నదని ఆరోపించారు. రాష్ట్ర ప్రభుత్వం ఫీజుల నియంత్రణ చట్టాన్ని రూపొందించి, అమలు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ మేడ్చల్ జిల్లా ఉపాధ్యక్షుడు శేఖర్, కిరణ్, ఏఐఎస్ఎఫ్ మేడ్చల్ జిల్లా ఉపాధ్యక్షుడు ఏడే. సతీష్ కుమార్, కాప్రా మండల కార్యదర్శి మహేష్ తదితరులు పాల్గొన్నారు.



టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్‌ను కలిసిన ఉప్పల



నవతెలంగాణ - నాగోల్

టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్, ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్‌ను గాంధీభవన్‌లో రాష్ట్ర పర్యాటక అభివృద్ధి సంస్థ మాజీ చైర్మన్, టీపీసీసీ ప్రచార కమిటీ రాష్ట్ర కో కన్వీనర్ ఉప్పల శ్రీనివాస గుప్తా శుక్రవారం కలిశారు. తర్వాత ఆయనకు జన్మదిన శుభాకాంక్షలు చెప్పారు. ఈ సందర్భంగా మహేష్ కుమార్ గౌడ్‌ను శాలువాతో సన్మానించి, బహుమతిని అందజేశారు.

వరద తెచ్చిన బురదతో అవస్థలు..





నవతెలంగాణ - హస్తినాపురం

ఇటీవల కురిసిన వర్షాలకు హస్తినాపురం డివిజన్ పరిధిలోని పలు కాలనీలు జలమయమైన సంగతి విధితమే. పి.ఎస్.ఆర్ కాలనీ, సాగర్ ఎంక్లేవ్ కాలనీ, రెడ్డి కాలనీలతో పాటు పలు కాలనీ లలో వరద నీటి వలన బురద ఏర్పడింది. దీంతో వాహన దారులు , స్థానికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. వెంటనే ప్రజాప్రతినిధులు, సంబంధిత అధికారులు స్పందించి సమస్యలను పరిష్కరించాలని స్థానికులు కోరుతున్నారు.

ఘనంగా షేక్ అక్బర్ జన్మదిన వేడుకలు



నవతెలంగాణ - ఎల్బీనగర్

మలక్‌పేట్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి షేక్ అక్బర్ జన్మదిన వేడుకలను మలక్‌పేట్ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఘనంగా నిర్వహించారు. మూసారాం బాగ్‌లోని రజక భవనంలో నాయకులు ఏర్పాటు చేసిన వేడుకలకు షేక్ అక్బర్ హాజరై కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు, కార్యకర్తలు, అభిమానులు షేక్ అక్బర్‌ను శాలువాలతో సన్మానించి, జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం మలక్‌పేట్ బి బ్లాక్స్ లోని పిన్ బధిరుల ఆశ్రమ పాఠశాల విద్యార్థులకు నోట్ పుస్తకాలు పంపిణీ చేశారు. ఈ వేడుకల్లో కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆశ్వాక్, కొమిరెల్లి రాజశేఖర్ రెడ్డి, సునీత్ పత్తి, ఘంట్ల కృష్ణ, మన్నాన్, ధన్వంత్, భువనగిరి చంద్రశేఖర్ పాల్గొన్నారు.



నవతెలంగాణ - సంతోష్ నగర్

మలక్‌పేట్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి, కంటెస్టెంట్ ఎమ్మెల్యే షేక్ అక్బర్ జన్మదినాన్ని ఆ పార్టీ నాయకులు కొమిరెల్లి రాజశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. తర్వాత ఆయనకు బొకేలు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రేటర్ కాంగ్రెస్ ఓబీసీ వైస్ చైర్మన్ చౌకి రవికుమార్ పటేల్, గ్రేటర్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి కే శివమ్మ, కే ఎం అశ్వక్ ఖాన్, వెంకట్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

నూతన కార్యవర్గ సభ్యులకు సత్కారం

పలు అభివృద్ధి పనులు చేపట్టాలని కోరుతూ
కార్పొరేటర్‌కు వినతి పత్రం అందజేత

నవతెలంగాణ- కాప్రా

భవానీ నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ నూతన కార్యవర్గ సభ్యులను కార్పొరేటర్ శుక్రవారం తన నివాసంలో సత్కరించారు. ఈ సందర్భంగా నూతన కార్యవర్గ సభ్యులు భవానీ నగర్లో చేపట్టాల్సిన పలు అభివృద్ధి పనులపై వినతి పత్రాన్ని కార్పొరేటర్‌కు అందజేశారు. భవానీ నగర్‌లో ఉన్న డ్రైనేజీ సమస్యను, అవసరమైన చోట్ల రోడ్లను కూడా వేయిస్తానని కార్పొరేటర్ హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కాలనీ అధ్యక్షులు రాగిరి మోహన్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి కంచర్ల మధుసూదన్‌రెడ్డి, వై. సత్యనారాయణ, సిహెచ్. కృష్ణారెడ్డి, డి. ఆనంద్ కుమార్, భవాని అశోక్ రాయుడు, కే. శ్రీధర్ రెడ్డి, జె. శ్రీధర్ రెడ్డి, సురేందర్, వీర ప్రతాప్ రెడ్డి పాల్గొన్నారు.



అనుమతి లేని పాఠశాలలను మూసేయ్యాలి

- ఏఐవైఎఫ్ హైదరాబాద్ వర్కింగ్ ప్రెసిడెంట్ షేక్ మహమూద్



నవతెలంగాణ - సంతోష్‌నగర్

ప్రభుత్వ అనుమతిలేని సైదాబాద్ మండల పరిధిలోని ప్రైవేట్ పాఠ శాలలను మూసివేయాలని ఏఐవైఎఫ్ హైదరాబాద్ వర్కింగ్ ప్రెసిడెంట్ షేక్ మహమూద్ డిమాండ్ చేశారు. ఈ మేరకు ఆయన సైదాబాద్ మండల ఉప విద్యాశాఖాధికారిని శుక్రవారం కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రైవేట్ పాఠశాల ఆవరణలో పాఠ్యపుస్తకాల అమ్మకాన్ని అరికట్టాలన్నారు. ఫీజుల నియంత్రణ కమిటీని ఏర్పాటు చేయాలని కోరారు. ప్రభుత్వ పాఠశాలల్లో పర్య వేక్షణ చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో సైదాబాద్ మండల రేంజ్ 1 ఆఫీసర్, పాష తదితరులు పాల్గొన్నారు.



సీటీ మెట్రో ప్యాలెస్ ఫంక్షన్ హాల్‌లో 129 డివిజన్ మహిళా అధ్యక్షురాలు హేమలతరెడ్డి కుమార్తె నూతన వస్త్రాలంకరణ వేడుకల్లో 129 డివిజన్ కార్పొరేటర్ మంత్రి సత్యనారాయణతో కలిసి కుత్బుల్లాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ నేత, కౌన్సిలర్ శంభీపూర్ క్రిష్ణ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన చిన్నారిని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో నాయకులు లక్ష్మన్, శ్రీనివాస్, యాదయ్య, బాలక్రిష్ణ, మల్లేష్, మహేష్, కుటుంబ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు. నవతెలంగాణ-కుత్బుల్లాపూర్

నేడు విద్యుత్ ఉండని ప్రాంతాలు

నవతెలంగాణ-కేపీహెచ్‌బీ

విద్యుత్ మరమ్మత్తుల కారణంగా శనివారం 33/11 కెవి హెచ్ఎంటీ హిల్స్ సబ్ స్టేషన్ నుంచి వెలువడే 11 కెవి దశ 2 ఫీడర్ పరిధిలో ఉదయం11:00 గంటల నుంచి 12:30 గంటల వరకు విద్యుత్ సరఫరాను నిలిపివేస్తున్నట్లు భాగ్యనగర్ విద్యుత్ ఎఈ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. భాగ్య నగర్ ఫేజ్-2, ప్రతిమ హాస్పిటల్ లేన్, శివపార్వతి థియేటర్ లేన్, అడ్డగుట్ట రోడ్ నెం 2లలో, 33/11కెవి హెచ్ఎంటీ హిల్స్ సబ్ స్టేషన్ నుండి వెలువడే 11కెవి వినాయక మధ్యాహ్నం 1:30 నుంచి 3:00 గంటల వరకు. హెచ్ఎంటీ శాతవాహన నగర్, రాంకీ పెర్ల్, శివాలయం ఆలయం వెనుక వైపు, 3:30 నుంచి 5 గంటల వరకు 3:30 నుండి 5:00 వరకు 33/11కెవి హెచ్ఎంటీ హిల్స్ సబ్ స్టేషన్ నుండి 33/11కెవి అడ్డగుట్ట ఫీడర్. భాగ్య నగర్ ఫేజ్ -3, ఎంఎస్ఆర్ స్కూల్ లేన్, రామాలయం టెంపుల్ వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం కలుగుతుందని తెలిపారు. వినియోగదారులు గమనించి తమ సిబ్బందికి సహకరించాలని కోరారు.

ఎమ్మెల్సీ జన్మదిన వేడుకలు



నవతెలంగాణ-కేపీహెచ్‌బీ

కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్, ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్ జన్మదిన వేడుకలు శుక్రవారం ఘనంగా జరుపుకున్నారు. కూకట్‌పల్లి నియోజకవర్గం నుంచి కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షుడు శేరి సతీష్ రెడ్డి ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున తరలివెళ్లి మహేష్ కుమార్ గౌడ్‌కు పుష్పగుచ్ఛాన్ని అందించి, జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ పేదల సంక్షేమానికి కట్టుబడి పని చేస్తుందన్నారు. పేదల పెన్నిధి అయిన మహేష్ కుమార్ గౌడ్ కాంగ్రెస్ పార్టీలో కీలక పదవిలో ఉండి రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకువచ్చిన వారిలో మహేష్ కుమార్ గౌడ్ ఒకరని చెప్పక తప్పదు అన్నారు. పేదల పక్షాన నిలిచి ఉండే పార్టీ కాంగ్రెస్ అయితే దేశంలో దారిద్ర్య నిర్మూలనకు కృషి చేసిన రాజకీయ పార్టీ కాంగ్రెస్ అని కొనియాడారు. నిరంతరం ప్రజల కోసం పరితపించే మహేష్ కుమార్ గౌడ్ నిండు నూరేండ్లు కలకాలం వర్ధిల్లాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో అబ్దుల్ బాకీ, ప్రభాకర్ రెడ్డి నగర్ అధ్యక్షులు సంజీవరావు, కాంగ్రెస్ నాయకులు రేష్మ, బి బ్లాక్ అధ్యక్షురాలు పొన్నం రజిత, కేపీహెచ్‌బీ డివిజన్ ప్రెసిడెంట్ అరవింద, నితీష్ కుమార్ గౌడ్, అక్బర్ భాయ్, అల్లావుద్దీన్ పాల్గొన్నారు.

ప్రజలకు మెరుగైన సేవలందించాలి

- మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ గౌతమ్
- ప్రభుత్వాస్పత్రుల్లో వైద్య సేవలపై సమీక్ష

నవతెలంగాణ-సిటీబ్యూరో

ప్రభుత్వాస్పత్రుల్లో అందుబాటులో ఉన్న వనరులను పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకుంటూ ప్రజలకు మరింత మెరుగైన సేవలందించాలని మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ గౌతమ్ ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్‌లోని వీసీ మీటింగ్ హాల్ వైద్య, ఆరోగ్యశాఖ అధికారులతో ప్రభుత్వాస్పత్రుల ద్వారా జిల్లా ప్రజలకు అందుతున్న వైద్య సేవలపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఒక్కొక్క విభాగాల వారీగా సమీక్షిస్తూ ప్రభుత్వాస్పత్రుల ద్వారా సాధారణ ప్రసవాలు, సిజేరియన్ ఎంత మేరకు జరుగుతున్నాయని తెలుసుకున్నారు. సిజేరియన్ (సి సెక్షన్) తగ్గించాలన్నారు. జిల్లా ప్రోగ్రాం ఆఫీసర్ తప్పనిసరిగా ప్రభుత్వ ప్రయివేటు హాస్పిటల్స్‌ను సందర్శించి సి-సెక్షన్ ఆడిట్ నిర్వహించాలన్నారు. బస్తీ దవాఖానాల్లో మెడిసిన్ అందుబాటులో ఉండేలా చూడాలన్నారు. స్క్రీనింగ్ పరీక్షలు ఏ విధంగా జరుగుతున్నాయనీ, ఎలా నిర్వహిస్తున్నారని అడిగి తెలుసుకున్నారు. ఇప్పటి వరకు ఆరోగ్యశ్రీ క్రింద ఎన్ని కేసులు వచ్చాయని ఆరా తీశారు. 108 వెహికల్స్ పని తీరు గురించి సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు. స్క్రీనింగ్ పరీక్షలు తదుపరి బస్తీ దవాఖానా, పీహెచ్‌సీల్లో హైపర్ టెన్షన్, షుగర్ మందుల పంపిణీ గురించి, నెలకి ఎంతమంది తీసుకుంటున్నారని అధికారులు వివరించారు. మందులు తీసుకోని వారికి అవగాహన కల్పించి ప్రభుత్వం ఉచితంగా ఇస్తున్నట్టు వివరించాలన్నారు. జిల్లాలో ఆర్‌బీఎస్‌కే టీముల పని తీరు గురించి సంబంధిత అధికారులు వివరించారు. ఎన్‌డీసీ, ఇమ్యునైజేషన్, మాత ఆరోగ్య సేవలు మరింత బలోపేతం చేయాలన్నారు. బర్త్ ప్లానింగ్, కాన్పుల సంఖ్య, ఎన్‌సీడీ, టెలీ కన్సల్టేషన్ సేవలపై ప్రజలకు విస్తృతంగా అవగాహన కల్పించాలన్నారు. 100శాతం గర్భిణులు ప్రభుత్వాస్పత్రుల్లో సాధారణ ప్రసవాలకు వెళ్లేలా వైద్య అధికారులు ప్రోత్సహించాలన్నారు. టీబీ రోగులకు అందిస్తున్న సేవల గురించి అడిగి తెలుసుకున్నారు. సీహెచ్‌సీల్లో వ్యాక్సిన్లు అందుబాటులో ఉంచాలన్నారు. మినీ హబ్స్ ఏర్పాటు గురించి ఆరా తీశారు. సీజనల్ వ్యాధులు ప్రబలకుండా తగు చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ అభిషేక్ అగస్త్య, జిల్లా వైద్యాధికారి రఘునాథస్వామి, డీసీహెచ్, ప్రోగ్రాం ఆఫీసర్లు, సూపరింటెండెంట్, జిల్లా వైద్యాధికారులు, జిల్లా ఇమ్యూనైజేషన్ అధికారి, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.



నేషనల్ త్రోబాల్ చాంపియన్ షిప్‌కు ముఖ్యమంత్రికి ఆహ్వానం

- అసోసియేషన్ ఆర్గనైజింగ్ చైర్మెన్ సత్యం శ్రీరంగం

నవతెలంగాణ-బాలానగర్



నేషనల్ త్రోబాల్ సీనియర్ 47వ ఛాంపియన్ షిప్ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని శుక్రవారం రేవంత్ రెడ్డి నివాసంలో తెలంగాణ త్రోబాల్ అసోసియేషన్ అధ్యక్షులు, ఆర్గనైజింగ్ చైర్మెన్, టీపీసీసీ అధికార ప్రతినిధి డా.సత్యం శ్రీరంగం ప్రత్యేకంగా ఆహ్వానించారు. ఈ మేరకు అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం హైదరాబాద్ హయత్‌నగర్‌లోని వర్డ్ అండ్ డీడ్ ఎడ్యుకేషనల్ అకాడమీలో జూన్ 6 నుంచి 8 వరకు జరిగే 47 వ సీనియర్ నేషనల్ త్రోబాల్ ఛాంపియన్ షిప్‌కి ఆహ్వాన పత్రం అందజేశారు. భారతదేశంలోని 25 రాష్ట్రాల నుంచి క్రీడాకారులు పాల్గొనే ఈ ప్రతిష్టాత్మక ఈవెంట్‌ను రేవంత్ రెడ్డి చేతుల మీదుగా ప్రారంభించాలని ఆయన విజ్ఞప్తి చేసారు.

విత్తనాల పట్ల రైతులు అప్రమత్తంగా ఉండాలి

- మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా

వ్యవయాధికారి రేఖామేరి

నవతెలంగాణ-సిటీబ్యూరో



వానాకాలం సీజన్ మొదలవుతున్న తరుణంలో రైతులు విత్తనాలు కొనుగోలు చేయడానికి సిద్ధమవుతున్న సమయంలో అక్రమ మార్గాన నాణ్యత లేని విత్తనాలను తక్కువ ధరకు అమ్ముతారనీ, జిల్లా రైతాంగం అప్రమత్తంగా ఉండాలని మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా వ్యవసాయ అధికారి రేఖ మేరీ అన్నారు. విత్తనాల కొనుగోలు విషయంలో రైతులు తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి వివరించారు. ప్రతి గ్రామంలో విస్తృత అవగాహనా కార్యక్రమాలు ఏర్పాటు చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమాన్ని స్థానికంగా ఉన్న ఏఈఓ/ఏవో, పంచాయతీ సెక్రెటరీల ఆధ్వర్యంలో నిర్వహించనున్నట్టు తెలిపారు. ఈనెల 28వ తేదీ నుంచి ఈ అవగాహనా కార్యక్రమాలు ప్రారంభమవుతాయని తెలిపారు. ఉదయం 7:30 నుంచి 11:30 వరకు కార్యక్రమాలు ఉంటాయనీ, ఇక్కడ వితనాలు కొనే ముందు రైతులు తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి వివరించనున్నట్టు తెలిపారు.

కొన్ని సూచనలు ఇలా..

1.విత్తనాలను వ్యవసాయ శాఖ ద్వారా అనుమతి పొందిన అధీకత డీలర్స్ నుంచి మాత్రమే కొనుగోలు చేయాలి.

2.ప్యాకింగ్, లేబుల్ గల విత్తనాలను మాత్రమే కొనుగోలు చేయాలి. 3.కాల పరిమితి చెల్లిన విత్తనాలను కొనుగోలు చేయకూడదు. అలాంటి విత్తనాలైమైనా ఉంటే తక్షణమే స్థానిక వ్యవసాయ అధికారులకు సమాచారం అందించాలి. 4.రైతులు కొనుగోలు చేసిన డీలర్ దగ్గర నుంచి బిల్లు తప్పనిసరిగా తీసుకోవాలి. 5.విత్తన పాకెట్, బిల్లును పంట కాలం పూర్తయ్యే వరకు భద్రంగా ఉంచుకోవాలి.

6.విడిగా విత్తనాలను గుర్తు తెలియని వ్యక్తుల నుంచి, లైసెన్స్ లేని స్థలం నుంచి ఎట్టి పరిస్థితుల్లో కొనుగోలు చేయరాదు.

యూనివర్సిటీలో వీసీల పోస్టులు భర్తీ చేయాలి



- జేఎన్‌టీయూహెచ్

విద్యార్థి నేత ఎరవెల్లి జగన్

నవతెలంగాణ, కేపీహెచ్‌బీ

తెలంగాణ రాష్ట్రంలో రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న యూనివర్సిటీలో వీసీల పోస్టులను రాజకీయాలకతీతంగా భర్తీ చేయాలని జేఎన్‌టీయూ హెచ్ యూనివర్సిటీ విద్యార్థి నేత ఎరవెల్లి జగన్ అన్నారు. ఈ సందర్భంగా ఎరవెల్లి జగన్ మాట్లాడుతూ జూన్ 2, స్వరాష్ట్ర ఆవిర్భావ దినోత్సవంలోపు రెగ్యులర్ వీసీలను నియమించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గత ప్రభుత్వం చేసిన తప్పుడు నిర్ణయాల వల్ల గత ప్రభుత్వానికి అనువుగా ఉన్న వ్యక్తులకే వీసి పోస్టులను కట్టబెట్టి యూనివర్సిటీలను భ్రష్టు పట్టించారని ఆవేదన వ్యక్తం చేశారు. తక్షణమే గత ప్రభుత్వంలో రాష్ట్ర వ్యాప్తంగా నియమించిన యూనివర్సిటీల వైస్ ఛాన్సలర్ పై కాంగ్రెస్ ప్రభుత్వం తక్షణమే విచారణ చేపట్టాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. తెలంగాణ రాష్ట్రంలోనే అత్యున్నతమైన సాంకేతిక విశ్వవిద్యాలమైన జేఎన్‌టీయూహెచ్ యూనివర్సిటీకి టెక్నికల్ బ్యాక్ గ్రౌండ్, జేఎన్‌టీయూ హెచ్ యూనివర్సిటీలో ప్రొపెసర్స్‌గా పని చేసిన ప్రొపెసర్స్‌నే నియమించాలని తెలిపారు. తక్షణమే రెగ్యులర్ వైస్ ఛాన్సలర్ నియామకంపై దృష్టి కేంద్రీకరించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. తాజాగా నియమించిన వీసీలు ఐఏఎస్ అధికారులు ప్రభుత్వంలోని ఆయా శాఖలలో బాధ్యత నిర్వహించేవారు కావడం వలన విశ్వవిద్యాలయాల పరిపాలన బాధ్యతలు నిర్వహించడం విద్యార్థుల సంక్షేమానికి ఆటంకం అవుతుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వానికి రాష్ట్ర విశ్వవిద్యాలయాల అభివృద్ధి పట్ల చిత్తశుద్ధి ఉంటే తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం జూన్ రెండులోపు ప్రొఫెసర్లను వైస్ ఛాన్సలర్‌గా నియమించాలని పేర్కొన్నారు. విద్యార్థుల సమస్యల పరిష్కారం కేంద్రంగా యూనివర్సిటీలో నిరంతరం అందుబాటులో ఉండే వైస్ ఛాన్సలర్ ఉంటే ఉపయోగమని అన్నారు. తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం ప్రొఫెసర్లను రెగ్యులర్ వైస్ ఛాన్సలర్‌గా నియమించాలని, అదేవిధంగా విద్యాభివృద్ధి కోసం యూనివర్సిటీల అభివృద్ధి కోసం ప్రభుత్వం కృషి చేయాలని కోరారు. తక్షణమే పెండింగ్‌లో ఉన్న స్కాలర్‌షిప్ రియంబర్స్మెంట్ విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో విద్యార్థి నాయకులు మార్వాడి అభిషేక్, రుద్రపాటి జాహ్నవి, వొజ్జల జ్యోత్స్న, చంద్రశేఖర్ ఆజాద్, కోడం సంతోష్, లింగాల సాగర్, నునావత్ ప్రశాంత్, ఉదయ్ తదితర విద్యార్థులు పాల్గొన్నారు.

ఇంటి తాళం పగలగొట్టి బంగారం చోరీ

నవతెలంగాణ-ఘట్కేసర్

తాళం పగులగొట్టి ఓ ఇంట్లో 16 తులాల బంగారు, 35 తులాల వెండి అభరణాలతో పాటు రూ. లక్షా 40 వేల నగదును అపహరించుకెళ్ళిన సంఘటన పోచారం ఐటీసీ పోలీసుస్టేషన్ శుక్రవారం చోటుచేసుకుంది. పోలీసులు, బాధితురాలు తెలిపిన వివరాల ప్రకారం.. పోచారం మున్సిపల్, రాయల్ కుటీర్ సమీపంలో నివాసం ఉండే బిజిలి తిరుపతి, సరిత దంపతులకు బీబీనగర్ మండలం, రుద్రవెల్లి గ్రామంలో పందుల పెంపకం చేపట్టారు. కాగా ఈ నెల 23 మధ్యాహ్నం ఇంటికి తాళం వేసి రుద్రవెల్లిలోని పందుల షెడ్ వద్దకు వెళ్ళి తిరిగి శుక్రవారం ఉదయం వచ్చి చూసేసరికి తాళం పగులగొట్టి ఉంది. లోపలికి వెళ్ళి చూసేసరికి బీరువాలోని వస్తువులన్న చిందరవం దరగా పడి ఉన్నాయి. బీరువాలోని 16 తులాల బంగారు, 35 తులాల వెండి ఆభరణాలతో పాటు లక్షా 40 వేల నగదును గుర్తుతెలియని దుండగులు అపహరించుకెళ్ళారు. ఎంతో కష్టపడి సంపాదించుకున్న బంగారు. వెండి, నగదు పోయిందని తిరుపతి, సరితలు బోరున విలపించారు. అనంతరం పోలీసులుకు సమాచారం ఇవ్వడంతో, సంఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు దొంగతనం జరిగిన తీరును పరిశీలించారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్టు పోలీసులు తెలిపారు

భర్త ఆత్మహత్య

నవతెలంగాణ-అల్వాల్

భార్య విడాకులకు దరఖాస్తు చేసిందని మనస్తాపంతో భర్త ఆత్మహత్య చేసుకున్నాడు. ఈ ఘటన అల్వాల్ కానాజీగూడ ఇందిరానగర్ లో చోటుచేసుకుంది. పోలీసులు, స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. ఇందిరానగర్‌లో నివసించే ప్రమోద్ కుమార్ (36)కు 4 ఏండ్ల క్రితం సౌజన్యతో వివాహం జరిగింది. పెండ్లయిన కొన్ని నెలల వ్యవధిలోనే మనస్పర్థల కారణంగా విడిపోయి వేర్వేరుగా ఉంటున్నారు. ఈ క్రమంలో సౌజన్య విడాకులకు దరఖాస్తు చేయడంతో ప్రమోద్ మరింత కుంగిపోయాడు. తన గదిలో ఉరేసుకుని ఆత్మహత్య పాల్పడాడు. మృతుడి తల్లి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి విచారణ జరుపుతున్నట్టు పోలీసులు తెలిపారు.

డిప్యూటీ ఉప కమిషనర్‌కు మెమోరాండం అందజేత



నవతెలంగాణ-కుత్బుల్లాపూర్

మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా పరిధిలోని కుత్బుల్లాపూర్ నియోజకవర్గం కుత్బుల్లాపూర్ సర్కిల్ డిప్యూటీ ఉప కమిషనర్‌కి, మున్సిపల్ స్టాఫ్ అండ్ ఔట్సోర్సింగ్ వర్కర్స్ యూనియన్ ఏఐటీయూసీ రాష్ట్ర కార్యదర్శి వనంపల్లి జైపాల్ రెడ్డి కార్మిక నాయకులతో కలిసి మెమొరాండం అందజేశారు. ముఖ్యంగా జంట సర్కిల్లో యందు పారిశుద్ధ్య విధులు పర్యవేక్షిస్తున్న ఎస్ఎఫ్ఐలు కార్మికులను మానసికంగా, లైంగికంగా వేధింపులకు గురి చేస్తూన్నారు. నెలవారి మామూళ్లకు అలవాటు పడి ఇవ్వని వారిపై కక్షపూరిత చర్యలకు పూనుకుంటున్నారని తెలిపారు. తమ పర్యవేక్షణ లేకుండానే మహిళా కార్మికులను నైట్ డ్యూటీలు చేయిస్తున్నారని తక్షణమే వీరిపై శాఖాపరమైన చర్యలు తీసుకొని అవసరమైతే వేరే సర్కిళ్లకు బదిలీ చేయాలని డిమాండ్ చేశారు.

ప్రజా ప్రతినిధుల ఇండ్లలో పనిచేస్తున్నారని గతంలో ఫిర్యాదు చేయడం జరిగింది. ఎస్ఎఫ్ఐ కక్షపూరిత చర్యలకు ఆపకపోతే కార్మికులతో పెద్ద ఎత్తున జోనల్ కమిషనర్ కార్యాలయాన్ని ముట్టడించి, పై అధికారుల దృష్టికి సమస్యను తీసుకెళ్తామని హెచ్చరించారు. కార్మికుల సమస్యలను పరిష్కరించి, కార్మికులకు న్యాయం చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ జిల్లా కార్యదర్శి శేఖర్, ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు కే.స్వామి, జిల్లా కార్యదర్శి వి. శ్రీనివాసులు, రాష్ట్ర మున్సిపల్ సంగం కోశాధికారి వి.హరినాధరావు, పారిశుద్ధ్య కార్మికులు పాల్గొన్నారు.

గుర్తింపు లేని పాఠశాలలపై చర్యలు తీసుకోవాలి

- ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి రాథోడ్ సంతోష్
- ప్రయివేట్, కార్పొరేట్ విద్యాసంస్థల్లో విద్య హక్కు చటాన్ని పటిష్టంగా అమలు చేయాలి
- 1 నుంచి 7 తరగతి వరకు పర్మిషన్ తీసుకొని 8,9,10వ తరగతులు నడిపిస్తున్న స్కూల్స్ పై కఠిన చర్యలు తీసుకోవాలి



నవతెలంగాణ-మేడ్చల్

మేడ్చల్ మండల పరిధిలో గుర్తింపు లేని ప్రయివేట్, కార్పొరేట్ విద్యాసంస్థలపై చర్యలు తీసుకోవాలని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి రాథోడ్ సంతోష్ విద్యా అధికారులను డిమాండ్ చేశారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ ఇప్పటివరకు గుర్తింపు లేని పాఠశాలలపై చర్యలు తీసుకోకపోవడం సిగ్గుచేటని విమర్శించారు. ప్రయివేటు, కార్పొరేట్ విద్యాసంస్థలు అకాడమిక్ సంవత్సరం ప్రారంభం కాకముందే అడ్మిషన్ పేరిట విద్యార్థుల దగ్గర నుంచి లక్షల రూపాయలు వసూలు చేస్తూ దోపిడీకి పాల్పడుతున్న విద్య అధికారులు మాత్రం స్పందించడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. జిల్లా,మండలాల వ్యాప్తంగా 1వ తరగతి నుండి 7వ తరగతి వరకు పర్మిషన్ తీసుకొని అదనంగా 8,9,10 వ తరగతులు ఎలాంటి పర్మిషన్ లేకుండా నడుపుతున్న విద్యాసంస్థలపై కఠిన చర్యలు కోరారు. పాఠశాల బిల్డింగ్స్ అపార్ట్‌మెంట్‌లలో, డబుల్ బెడ్ రూమ్ ఇండ్లలో పెట్టుకున్న కూడా విద్య హక్కు చట్టానికి విరుద్ధమని తెలిసిన కూడా అధికారులు అనుమతులు ఇస్తున్నారని మండిపడ్డారు. విద్య హక్కు చట్టం ప్రకారం పేద,బడుగు బలహీన వర్గాల విద్యార్థులకు 25 శాతం ఉచిత నిర్బంధ విద్య కేటాయించవలసిన ప్రయివేట్, కార్పొరేట్ విద్యా సంస్థలు కేటాయించకపోవడం సిగ్గుచేటని అన్నారు.ఒక బ్రాంచ్ పై పర్మిషన్ తీసుకొని కార్పొరేట్ విద్యాసంస్థలు నాలుగు నుండి పది వరకూ విద్యాసంస్థలు నడుపుతున్న పట్టించుకోని అధికా రులు పట్టించుకోవడం లేదని ఆందోళన వ్యక్తం చేశారు.ప్రైవేట్, కార్పొరేటు విద్యాసంస్థల్లో విద్య హక్కు చటాన్ని పటిష్టంగా అమలు చేయాలని లేనిపక్షంలో విద్య హక్కు చట్టాన్ని అమలు చేసేంతవరకు పోరాటాన్ని కొనసాగిస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

అంతర్జాతీయ కరాటే పోటీలలో కూకట్‌పల్లి విద్యార్థుల ప్రతిభ



నవతెలంగాణ-బాలానగర్

గోవాలో ఇటీవల అంతర్జాతీయ కరాటే పోటీలను నిర్వహించారు. ఈ పోటిలలో 5 దేశాల నుంచి 15 రాష్ట్రాల నుంచి విద్యార్థి, విద్యార్థినీలు పాల్గొన్నారు. హైదరాబాద్ కూకట్‌పల్లి జపాన్ షోటోకాన్ అకాడమికి చెందిన విద్యార్థినులు, పూనమ్ కుమారి, కీర్తి (క్రూస్) విభాగంలో ప్రథమ స్థానంత నిలిచి బంగారు పతకాలు, సర్టిఫికెట్లను అందుకున్నారు. ఫైట్ విభాగంలో పూనమ్ కుమారి మొదటిస్థానంలో నిలువగా, కీర్తి, ద్వితీయ స్థానంలో నిలిచారు. అదేవిధంగా ఫైట్ విభాగంలో గోలుకుమార్, మొక్షిత్ కార్తికలు, ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానంలో నిలిచారు. వీరికి డా. సుమాన్ ఆల్వార్ చేతులమీదుగా మెడల్స్, ట్రోఫీ, సర్టిపికెట్ల అందుకున్నారు. అనంతరం కారాటే లెజెంజ్ సుమా తర్వార్ మాట్లాడుతూ విద్యార్థిలకు కావలిసింది మొట్ట మొదటగా ఏకాగ్రత, క్రమశిక్షతో పాటు కరాటి ఇతర వంటివి చాలా అవసరమని దీనివల్ల చాలా ఉపయోగాలు ఉన్నాయనీ తెలిపారు. దేహదారుడ్య సామార్థంతో ఆరోగంగా వుంటారని పేర్కొన్నారు. మును ముందు, క్రీడల కోటాలో ఉద్యోగాలు సాధించవచ్చని అన్నారు. ఈ విభాగంలో కోచ్ (ఫౌండర్) అకాడమీ డైరెక్టర్ వి. రమేష్ చారి, కఠిన విందానలతో కష్టపడి ఎన్నో విజయాలు సాధించారు.

షటర్ తాళాలు పగలగొట్టిన వ్యక్తిపై కేసు

- తమకు రక్షణ కల్పించాలని

పోలీసులకు బాధితుల వినతి

నవతెలంగాణ-కీసర



షట్టర్ తాళాలు పగులగొట్టిన ఘటనలో ఓ వ్యక్తిపై కేసు నమోదు చేసిన సంఘటన కీసర పోలీస్ స్టేషన్‌లో నమోదయింది. ఈ సందర్భంగా బాధితులు తెలిపిన వివరాల ప్రకారం.. కీసర ప్రధాన చౌరస్తాలోని కమలాదేవి చౌదరికి చెందిన ఇంటి నెంబర్ 3- 82లో గత రెండు సంవత్సరాలుగా ఉద్దమరి సోమయ్య అనే వ్యక్తి కిరాయికి తీసుకొని రియల్ ఎస్టేట్ వ్యాపారం చేస్తున్నాడు. శుక్రవారం నాడు కీసర గ్రామానికి చెందిన జూపల్లి అశోక్ అనే వ్యక్తి.. ఉద్దమర్రి సోమయ్య రియల్ ఎస్టేట్ ఆఫీస్ షట్టర్ తాళాలు పగలగొట్టి ఈ షెటర్ తనదే అంటూ.. ఎలా దీంట్లో ఉంటావని బెదిరిస్తూ నాన దుర్భాషలాడారని సోమయ్య కీసరలో విలేకరుల సమావేశంలో పేర్కొన్నారు. ఇదే విషయమై సదరు ఇంటి యజమాని కమలాదేవి చౌదరి మాట్లాడుతూ... ఉద్దమర్రి సోమయ్యకు తాను కిరాయికి ఇచ్చిన మాట వాస్తవమేనని గత రెండు సంవత్సరాలుగా అతను తమకు కిరాయి చెల్లిస్తున్నారని తెలిపారు. ఆ షట్టర్ తాళాలు పగలగొట్టిన జూపల్లి అశోక్ పై పోలీసులు వెంటనే చట్ట ప్రకారం చర్యలు తీసుకోవాలని, సోమయ్య ఇంటి యజమాని కమలాదేవి డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఉద్దమర్రి సోమయ్య కీసర పోలీస్ స్టేషన్లో జూపల్లి అశోక్ పై ఫిర్యాదు చేశారు. సమావేశంలో కమలాదేవి చౌదరి కుటుంబ సభ్యులు కలూరాం చౌదరి, రాహుల్‌లు పాల్గొన్నారు.

కాల్‌టెక్స్ లూబ్రికెంట్స్ అంబాసిడర్‌గా రవీంద్ర జడేజా

నవతెలంగాణ-సిటీబ్యూరో

కాల్‌టెక్స్ లూబ్రికెంట్స్, ప్రముఖ భారత క్రికెటర్ రవీంద్ర జడేజాను బ్రాండ్ అంబాసిడర్‌గా నియమించుకుంది. ఈ వ్యూహాత్మక ప్రచారం ద్వారా, దేశం అంతటా కాల్‌టెక్స్ లూబ్రికెంట్స్ దశ్యమానతను పెంచడానికి, క్రికెట్‌లో జడేజాకు ఉన్న జనాధారణను ఉపయోగించుకుని బ్రాండ్ ట్యాగ్‌లైన్ అయిన ' కాల్‌టెక్స్ యాని కమిట్‌మెంట్'తో ప్రచారం చేయడమే బ్రాండ్ తన లక్ష్యంగా పెట్టుకుంది. ఈ సందర్భంగా షెవరన్ ఇంటర్నేషనల్ ప్రొడక్ట్స్ మార్కెటింగ్, సేల్స్ సపోర్ట్ జనరల్ మేనేజర్ మార్క్ బౌచెట్ల్ మాట్లాడుతూ "రవీంద్ర జడేజా విజయగాథతో పాటు, ఆట పట్ల అతనికి ఉన్న శ్రద్ధ, అంకితభావం, కాల్‌టెక్స్ బ్రాండ్‌కు ఉన్న విలువలతో సరిగ్గా సరిపోతాయి. అతని మద్దతుతో, మేం దేశం అంతటా విస్తృంగాఉన్న ప్రేక్షకులను చేరుకుని, మా కస్టమర్‌లకు ఆల్ రౌండర్ లూబ్రికెంట్ ప్రొవైడర్‌గా కాల్‌టెక్స్ స్థానాన్ని బలోపేతం చేయడమే లక్ష్యంగా పెట్టుకున్నాం" అని తెలిపారు.

IN THE COURT OF THE MOTOR ACCIDENT CLAIMS TRIBUNAL IN THE COURT OF SPL SESSIONS JUDGE FOR TRIAL OF OFFENCES AGAINST WOMEN AT: KHAMMAM

M.A.T.O.P.NO. 657 OF 2022

BETWEEN:-

Mallela Uma @ Umadevi and another ... Claim Petitioners

AND

Bokka Sandeep Reddy & another ... Respondents

To.

Bokka Sandeep Reddy, S/o. Venkat Reddy, Age: Major, Occ: Driver-cum-Owner of Lorry Bearing No TS 08 UJ - 5909, R/o. SY NO 507-511, N R UNICENT SCHOOL, Bowrampet, Dundigal, Gandimaisamma Mandal, Medchal District, Telangana State - 500043.

Take Notice that the above named Claim Petitioners have filed the above O.P. against the respondents claiming compensation. The above case is stands posted to **28-06-2024** for 'your appearance. Therefore, you are here by directed to appear before the Hon'ble court on **28-06-2024 at about 10-30 A.M.** in person or through an advocate without fail. Failing which the matter will be decided ex-parte against you.

// by order of the Hon'ble court //

YEGINATI NAGESWAR RAO

24-05-2024 Advocate, Khammam

Khammam. Cell.98483 68823

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
12
సికింద్రాబాద్ - సనత్‌నగర్ - జూబ్లీహిల్స్
శనివారం | మే 25, 2024 | www.navatelangana.com

హై టెన్షన్ వైర్లు తాకి బాలికకు విద్యుద్ఘాతం

- ఆస్పత్రికి తరలింపు

నవతెలంగాణ- జూబ్లీహిల్స్

హై టెన్షన్ వైర్లు తాకి బాలిక విద్యుద్ఘాతానికి గురైన ఘటన రహమత్ నగర్ లో చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. మహబుబాబాద్ నుంచి ఓ బాలిక వేసవి సెలవులకు రహమత్ నగర్ లోని ఎస్ ఎస్ బీ నగర్‌లోని తన అమ్మమ్మ ఇంటికి వచ్చింది. శుక్రవారం ఇంటి మేడపైకి ఎక్కి ఆడుతుండగా ఆమె చేయి హై టెన్షన్ వైర్లకు తాకడంతో విద్యుద్ఘాతానికి గురైంది. వెంటనే గమనించిన బంధువులు చికిత్స నిమిత్తం హుటాహుటిన గాంధీ ఆస్పత్రికి తరలించారు. ఆమె ప్రాణాపాయ స్థితిలో ఉన్నట్టు ప్రత్యక్ష సాక్షులు, బంధువులు, డాక్టర్లు తెలిపారు. గతంలో కూడా హై టెన్షన్ వైర్లు తాకి అనేకమంది చనిపోయారు. అయినా కూడా రాజకీయ నాయకులు గానీ ,విద్యుత్ శాఖ అధికారులు గానీ హైటెన్షన్ వైర్లు ఎలాంటి చర్యలు తీసుకొనుటలేదని స్థానికులు వాపోతున్నారు. ఇప్పటికైనా కాంగ్రెస్ ప్రభుత్వం చర్యలు తీసుకొని ఇండ్లపైగా వెళ్తున్న హై

వెంకట రమణకు డిప్యూటీ మేయర్ నివాళులు



నవతెలంగాణ-ఓయూ

మూసి నది అభివృద్ధి సంస్థ (ఎంఆర్ డీసిఎల్) సూపరింటెండెంట్ ఇంజనీర్ వెంకట రమణ అనారోగ్యంతో మరణించిన విషయం తెలిసిందే. శుక్రవారం ఆయన అంత్యక్రియలు తార్నాక డివిజన్ లోని లాలాపేట్ స్మశానవాటికలో జరగగా, వారి పార్థివా దేహానికి జీహెచ్ఎంసి డిప్యూటీ మేయర్ మోతె శ్రీలత శోభన్ రెడ్డి అయిన పార్థీవ దేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.



కాంగ్రెస్ అభ్యర్థి తీన్మార్ మల్లన్నకే మద్దతు..

- నిరుద్యోగుల జీవితాలతో చెలగాటమాడిన బీఆర్ఎస్, బీజేపీలను ఓడించాలి
- మాల మహానాడు మాల ప్రజా సంఘాల జేఏసీ చైర్మెన్ జి చెన్నయ్య

నవతెలంగాణ-బంజారాహిల్స్

నల్గొండ వరంగల్ ఖమ్మం ఎమ్మెల్సీ పట్టభద్రుల ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి తీన్మార్ మల్లన్నకే మాల మహానాడు మాల ప్రజాసంఘాల జేఏసీ సంపూర్ణ మద్దతు తెలియజేస్తుందని, బహుజన వర్గాల బిడ్డ మల్లన్నకు దళిత బహుజన పట్టభద్రులంతా మద్దతు తెలిపి భారీ మెజార్టీతో గెలిపించాలని మాల మహానాడు మాల ప్రజా సంఘాల జేఏసీ చైర్మన్ జి చెన్నయ్య పిలుపునిచ్చారు.శుక్రవారం బంజారాహిల్స్ మాల మహానాడు జాతీయ కార్యాలయంలో మాల ప్రజా సంఘాల జేఏసీ వర్కింగ్ చైర్మెన్‌లు బూర్గుల వెంకటేశ్వర్లు, గోపూజ రమేష్,మన్నే శ్రీధర్ రావులతో కలిసి ఆయన మాట్లాడారు...

గతంలో బీఆర్ఎస్ పాలనలో వారు నిరుద్యోగుల జీవితాలతో చెలగాట మాడారని పేపర్ లీకేజీలతో విద్యార్థి నిరుద్యోగుల ఉసురు తీశారని ఆ పార్టీకి పట్టభద్రులు ఈ ఎన్నికల్లో గుణపాఠం చెప్పాలన్నారు. పదేండ్లలో బీజేపీ కేంద్రంలో ఉద్యోగాలు భర్తీ చేయకపోగా పబ్లిక్ రంగ సంస్థలను ప్రయివేటు పరం చేసిందని అన్నారు. బీజేపీ బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థులను ఓడించి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి తీన్మార్ మల్లన్నకు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని పట్టభద్రులకు వారు కోరారు.ఈ విలేకరుల సమావేశంలో మాల మహానాడు రాష్ట్ర ఉపాధ్యక్షులు తాలూకా రాజేష్,గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షులు బైండ్ల శ్రీనివాస్,నాయకులు గోకుల కళ్యాణ్, జి రాజు,డి బాలకష్ణ,టి విజయ్,కే రాజు తదితరులు పాల్గొన్నారు.

అలనాటినాటి జైలు ఖానా..
నేడు వ్యాపార కేంద్రం...

- మోండా మార్కెట్ సమీపంలో నిజాం పాలకులు నిర్మించిన పాత జైల్ ఖానా
- నిజాం పాలకులు నిర్మించిన మొట్టమొదటి జైలు ఇదే
- ప్రస్తుతం జీహెచ్ఎంసీ పరిధిలో..
- చిన్న చిన్న దుకాణాలకు అద్దెకు





నవతెలంగాణ-బేగంపేట్

ఈ చిత్రంలో చూస్తున్నది నిజాం ప్యాలెస్ అన్నిస్తోందా... అలా అనుకుంటే పొరబాటే. నిజాం పాలకులు ఖైదీల కోసం నిర్మించినటువంటి మొట్టమొదటి జైలు ఇది. మోండా మార్కెట్ సమీపంలో ఉన్న ఈ పాత జైల్ ఖానా నేడు వ్యాపార కేంద్రంగా మారింది. నిజాం పాలనలో ఖైదీలను, తప్పు చేసిన వ్యక్తులను శిక్షించేందుకు ఆనాడు ఈ జైలును నిర్మించారు. అయితే రెండు వందల ఏండ్లు కావొస్తున్నా ఈ జైలు నేటికి చెక్కు చెదరకుండా ఉంది. బల్దియా ఏర్పడిన తర్వాత ఆ జైలును జీహెచ్ఎంసీ పరిధిలోకి తీసుకొని చిన్నచిన్న దుకాణాలకు బల్దియా అద్దెకు ఇచ్చింది. దీంతో ప్రస్తుతం ఈ జైలు పరిసర ప్రాంతం ఒక వ్యాపార కేంద్రంగా ఉంది.

హార్డ్వేర్ వస్తువులు ఇంకా పనిముట్లు, బట్టల దుకాణాలు పరుపుల దుకాణాలు దాని చుట్టుపక్కల విక్రయాలు జరుగుతూ వాణిజ్య కేంద్రంగా బాసిల్లుతోంది. ముషీరాబాద్ జైలు నిర్మించన్నంత వరకు సివిల్ ఖైదీలందరిని పాలకులు ఇక్కడే బంధించేవారు. 1916లో ముషీరాబాద్‌లో సెంట్రల్ జైలు ఆనాడు నిర్మాణం జరగడంతో ఈ జైలు నిరుపయోగంగా ఉండేది. స్వాతంత్ర్యం సిద్ధించిన తర్వాత బల్దియా ఈ జైలును ఆధీనంలోకి తీసుకుని మడిగెలను ఏర్పాటుచేసి వాణిజ్య కేంద్రాలుగా మార్చింది. ఇదిలా ఉంటే ఆనాడే సివిలియన్స్ కోసం నిజాం నిర్మించిన ఈ జైలును ఉపయోగిస్తుండేవారు. కాగా మిలటరీ, బ్రిటీషు సైనికులు తిరుమలగిరిలోని మిలటరీ జైలు వాడుకలో ఉండేది. హైదరాబాద్ మహానగరంలో నిర్మించిన మొట్టమొదటి జైలే పాత జైల్ ఖానా కావడం విశేషం. ఆ తర్వాత చంచల్ గూడలో ఉన్న ఉన్న జైలును ముషీరాబాద్‌లో నిర్మించారు. అది కూడా ఖైదీల సంఖ్య పెరిగిపోవడంతో చర్లపల్లిలో నూతన జైలు నిర్మాణం చేపట్టి జైలును గాంధీ ఆస్పత్రి నిర్మాణానికి ఉపయోగపడేలా నిర్మించారు. రాష్ట్రంలో పెద్ద ఆస్పత్రి గాంధీ ఆస్పత్రి ఉండేది. అయితే అప్పట్లో గాంధీ ఆస్పత్రిలో సౌకర్యాలు లేకపోవడం, రోగుల సంఖ్య రోజురోజుకు పెరిగిపోవడంతో ఆస్పత్రిని తరలించాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకున్నది. రైల్వే స్టేషన్‌కు బస్టాండ్ కు సమీపంలో ఎక్కడా స్థలం లేకపోవడంతో ముషీరాబాద్ లో ఉన్న జైలుఖానాను తీసేసి పేద ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా గాంధీ ఆస్పత్రిని కట్టారు. అన్ని ప్రజలకు దగ్గరగా ఉండేలా బస్సు సౌకర్యం, రైల్వే స్టేషన్‌కు సమీపంలో ఉండేలా గాంధీ ఆస్పత్రిని కట్టారు.



డబ్ల్యూహెచ్ఓ సిఫార్సు చేసిన ఓఆర్ఎస్ తీసుకోండి

- వైద్య నిపుణులు



నవతెలంగాణ-బంజారాహిల్స్...

వేడిని తట్టుకోవడానికని డిహైడ్రేషన్ కోసం ఆరోగ్య సంస్థ సిఫార్సు చేసిన ఓఆర్ఎస్ తీసుకోవాలి కానీ షుగర్ డ్రింక్స్ వద్దే వద్దు అని ప్రముఖ వైద్య నిపుణులు మాగ్నా సెంటర్స్ చీఫ్ కన్సల్టెంట్ పీడియాట్రిషన్ డాక్టర్ శివరంజని సంతోషిని, డిపార్ట్మెంట్ ఆఫ్ పీడియాట్రిక్స్ విజయ మేరీ, ఆస్పత్రి డాక్టర్ ఎం సురేంద్రనాథ్ హెచ్ఓడి, అపోలో క్లినిక్స్ లోని సీనియర్ కన్సల్టెంట్ పీడియాట్రిషన్ డాక్టర్ మదత్ కరుణాలు అన్నారు. బంజారాహిల్స్‌లోని తాజ్ డెక్కన్ లో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో వారు పాల్గొని డబ్ల్యూహెచ్ఓ గైడ్లెన్స్‌ను విడుదల చేస్తూ ప్రసంగించారు.

ప్రస్తుత జీవనశైలికి వివిధ రకాల ప్రకటనలు చూసి వాటిని నిజమనుకుని ఆరోగ్య సమస్యలను కొని తెచ్చుకోవడమే కాకుండా పిల్లల ఆరోగ్యం కూడా దెబ్బతినే విధంగా వాంతులు విరేచనాలు డిహైడ్రేషన్ జరిగిన సమయంలో ఏవైతే ఇవ్వకూడని ఓఆర్ఎస్, జ్యూస్ ఇతర కూల్ డ్రింక్స్ అత్యధిక మోతాదులో తీపి చక్కెర ఉండే పానీయాలను ఇవ్వడం వల్ల ఆరోగ్యం పూర్తిగా దెబ్బతింటుందని హెచ్చరించారు.

ఐఏపీ తెలంగాణ మాజీ ప్రెసిడెంట్ సెంట్రల్ ఐఐపీ మాజీ ప్రెసిడెంట్ శివరంజని సంతోషిని మాట్లాడుతూ ప్రకటనలు చూసి ఏ ఒక్క కుటుంబ సభ్యులు మోసపోవద్దని, కేవలం డబ్ల్యూ హెచ్ ఓ సూచించిన విధానం ప్రకారమే ఓఆర్ఎస్‌లను వినియోగించాలని కోరారు.

లేని పక్షంలో నివాసంలోనే తయారు చేసుకునే విధానం వివరించారు. అర స్పూను సాల్ట్ ఉప్పు, అర స్పూన్ చక్కెర కలిపి ఓ లీటర్ నీటిలో 24 గంటల వరకు ఎటువంటి ఇబ్బంది లేకుండా తాగవచ్చని తెలిపారు. పిల్లలకు కూడా తాగించవచ్చని దీనివలన ఎటువంటి ఆరోగ్య సమస్యలు ఉండవని చెప్పారు. వైద్యులు ఆశించిన ప్యాకెట్లు సైతం ఎంత మోతాదు ఎంత మందు కలిపి తాగాలో కూడా ఉంటుందని అది అడిగి తీసుకోవడం కూడా ఉత్తమమని తెలిపారు. వైద్యులను ఒకటికి రెండుసార్లు అడిగి పిల్లలకు ఇవ్వడం ఎంతో శ్రేయస్కారమన్నారు.



పట్టభద్రులకు పదే పదే అభ్యర్థుల ఫోన్ కాల్స్

- అసంతృప్తి వ్యక్తం చేస్తున్న పట్ట భద్రులు..

నవతెలంగాణ-ఓయూ

నల్గొండ, ఖమ్మం, వరంగల్ పట్టభద్రుల ఎమ్మెల్సీ స్థానానికి ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో ప్రధాన పార్టీల అభ్యర్థులు నుంచి పట్టభద్రులకు నిత్యం పలుమార్లు ఫోన్‌లు వస్తున్నాయి. ఓట్లు అభ్యర్థిస్తూ మూడు జిల్లాలకు చెందిన ఓటర్లకు పలుమార్లు ఫోన్‌లు రావడంతో వారు విసుగు చెందుతూ అసంతప్తి వ్యక్తం చేస్తున్నారు. ఒక వేళ ఫోన్ కట్ చేసినా మళ్ళీ సెకెండ్ల వ్యవధిలోనే ఫోన్ వస్తున్నదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఆ కాల్ అటెండ్ చేయవద్దని అనుకున్నా ఏమైనా ముఖ్యమైన కాల్ అనుకుని లిఫ్ట్ చేస్తున్నామని గ్రాడ్యుయేట్లు చెబుతున్నారు. ఈ విషయంపై హైదరాబాద్ నగరంలో ఉన్న పట్టభద్రులు , వివిధ విద్యా సంస్థల్లో విద్యను అభ్యసిస్తున్న , వివిధ వత్తిని చేసుకుంటున్న వారు ఈ అంశంపై చర్చించుకుంటున్నారు. మొత్తం మీద ఈ ఫోన్ కాల్స్‌తో విసిగిపోతున్న పట్టభద్రులు.. పోలింగ్ తేదీ కోసం ఎదురు చూస్తున్నారు.

ఆహారంలో ప్రొటిన్ ఫుడ్ ఉండేలా చూసుకోవాలి



- సినీ నటుడు శ్రీకాంత్

నవతెలంగాణ-బంజారాహిల్స్

నిత్యం తీసుకునే ఆహారంలో వ్యాయామం చేస్తున్నవారు, ప్రొఫెషనల్స్ మాత్రమే కాకుండా ప్రతీ ఒక్కరూ ప్రొటీన్ ఫుడ్ ఉండేలా జాగ్రత్తలు తీసుకోవాలని సినీ నటుడు, హీరో శ్రీకాంత్ అన్నారు. శుక్రవారం ఫిలింనగర్ కల్చరల్ సెంటర్‌లో ఫిట్‌నెస్ రివైవల్ అధినేత, సెలబ్రిటీ ఫిట్‌నెస్ ట్రైనర్ వెంకట్, ప్రముఖ వైద్యుడు అమర్‌నాథ్ సంయుక్తంగా రూపొందించిన జాయింట్ న్యూట్రిషియన్ ఉత్పతుల ఆవిష్కరణ కార్యక్రమానికి ఆయన హాజరై మాట్లాడారు.

నేటి సమాజంలో ఫిట్‌గా ఉండటానికి ప్రతి ఒక్కరూ ప్రయత్నిస్తున్నారని ఆ ప్రయాణంలో మంచి ప్రొటీన్ ఉన్న ఫుడ్ తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఎటువంటి సైడ్ ఎఫెక్ట్స్ లేని ప్రొటీన్ ఫుడ్ తీసుకోవాలని సూచించారు. ఫిట్‌నెస్ రివైవల్ అధినేత వెంకట్ మాట్లాడుతూ మార్కెట్‌లో ఎన్నో ప్రొటీన్‌లు ఉంటాయని కానీ తాము తయారు చేసిన ప్రొటీన్ ఫుడ్‌లో ఆయుర్వేద పదార్థాలు వినియోగించామని, అశ్వగంధ, అర్జునతో పాటు పలు కీలక పదార్థాలు వినియోగించినట్టు చెప్పారు. డాక్టర్ అమర్‌నాథ్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ తీసుకునే ఆహారంలో 50 నుంచి 60 గ్రాముల ప్రొటీన్ అవసరం ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో హీరోయిన్ హెబ్బాపటేల్, ప్రముఖ నిర్మాత ఏఎంరత్నం, నటులు బాలాదిత్య, శ్రవణ్, మధు, తదితరులు పాల్గొన్నారు.

అక్రమ ప్రహరీ కూల్చివేత

- సీఎంకు వినతిపై స్పందించిన అధికారులు

నవతెలంగాణ-శామీర్ పేట్

సెలబ్రిటీ రిసార్ట్స్‌లోని విల్లాలకు వెళ్ళే రోడ్డును అనధికారికంగా గత ఏడాది నిర్మించారని, ఆరంజ్ బౌల్ వద్ద రోడ్డుకు అడ్డంగా నిర్మించిన గోడను తొలగించి రహదారి వేయాలని చేసిన విజ్ఞప్తికి స్పందించిన సీఎం రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు కలెక్టర్, డిపివోలతో పాటు పోలీసు అధికారులు శుక్రవారం గోడను జేసిబీతో తొలగించి స్థానికుల సమస్యను పరిష్కరించారు.





పూర్తి వివరాల్లోకి వెళ్తే.. గత ప్రభుత్వం లో కొంతమంది అక్రమంగా ఎలాంటి అనుమతులు లేకుండా రోడ్డుకు అడ్డంగా గోడ నిర్మించి, తమ నివాసాలకు వెళ్లకుండా ఇబ్బందులకు గురిచేశారని స్థానికులు సీఎం రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకువచ్చారు. సీఎం ఆదేశాల మేరకు అధికారులు విచారణ చేసి అక్రమ గోడను కూల్చివేశారు. అంతే కాకుండా ప్రభుత్వ నిధులతో రోడ్డు కూడా నిర్మిస్తామని కూడా తెలపడంతో స్థానికులు సంతోషం వ్యక్తం చేశారు. సమస్య ను పరిష్కరించడం లో సీఎం రేవంత్ రెడ్డి తీసుకున్న చొరవ గొప్పదని వారికి ధన్యవాదాలు తెలిపారు.



గణేష్ ఆలయంలో కూలర్ ఏర్పాటు

నవతెలంగాణ-బేగంపేట

సికింద్రాబాద్‌లోని గణేష్ దేవాలయంలో మంచినీటి కూలర్‌ను శుక్రవారం ఏర్పాటు చేశారు. వేసవి కాలాన్ని దష్టిలో పెట్టుకొని వివిధ ప్రాంతాల నుంచి భక్తులు సికింద్రాబాద్‌లోని గణేష్ దేవాలయానికి విచ్చేస్తున్న సందర్భంగా ఏప్రిల్ మాసంలో కూలర్ ని ఏర్పాటు చేయాలని మొండడివిజన్ కార్పొరేటర్ కొంతం దీపిక, స్వచ్ఛంద సంస్థలను పలువురు కోరారు. ఈ మేరకు శుక్రవారం గణపతి దేవాలయంలో భక్తులకు కోసం చల్లటి నీటితో సేవలు అందించాలని స్వచ్ఛంద సంస్థ సభ్యులు రష్మి గోపాల్ అగర్వాల్ అత్తమామల పేరు మీద వాటర్ కూలర్ అందజేశారు. ఈ మేరకు వారిని కార్పొరేటర్ కొంతం దీపిక సత్కరించి సేవ మిషన్ ద్వారా అందించినట్టు తెలిపారు. ఏప్రిల్ మాసంలో ఎలక్షన్ల ప్రచారం దృష్ట్యా ఇనాగరేషన్ పెట్టుకోలేకపోయామని తెలిపారు. కార్పొరేటర్ ఆలయంలో స్వామివారి దగ్గర అర్చన చేయించి కూలర్‌కు పూజ చేసి స్టిక్కర్లు పెట్టారు.

ఆరోగ్యకరమైన జీవన శైలికి వ్యాయామం తప్పనిసరి

- ఆస్టర్ ప్రైమ్ వైద్యులు



నవతెలంగాణ-బంజారా హిల్స్

అమీర్‌పేటలోని శ్రీనగర్ కాలనీలో జీహెచ్ఎంసీ పార్కులో ఆస్టర్ ప్రైమ్ హాస్పిటల్ వారు వాకర్స్‌కు ప్రత్యేకంగా ఉచిత ఆరోగ్య శిబిరాన్ని శుక్రవారం నిర్వహించారు. వాకర్స్,ఇతరులకూ ఆస్టర్ ప్రైమ్ హాస్పిటల్ కు చెందిన జనరల్ ఫిజిషియన్ మిసాద్ నేతృత్వంలోని వైద్య బృందం బిపి,షుగర్,రక్త పేరీక్ష, ఆక్సిజన్ మోతాదుల పరీక్షల, బీఎంఐ తో పాటూ ఇతర సాధారణ వైద్య పరీక్షలు నిర్వహించారు.

అనంతరం డా. మిసాద్ మాట్లాడుతూ.. ఎంతో ఒత్తిడితో కూడిన నగర దైనిందినలో ప్రజలు తమను ఆరోగ్యంగా ఉంచుకోవడానికి రోజూ క్రమం తప్పకుండా వ్యాయామం చేయడం అలవర్చుకోవాలని సూచించారు. వ్యాయామంతో పాటూ క్రమశిక్షణతో కూడిన ఆరోగ్యకరమైన జీవన శైలి పాటించడం కూడా ఎంతో అవసరమన్నారు. మంచి జీవన శైలి తో పాటూ సంపూర్ణ పోష్టకాలతో కూడిన ఆహారాన్ని తగు మోతాదులలో తీసుకోవాలని సూచించారు. ఆరోగ్యపరంగా చిన్న చిన్న సమస్యలు తలెత్తినపుడు నిర్లక్ష్యం చేయకుండా వైద్యులను సంప్రదించాలని, సొంత వైద్యాన్ని మానుకోవాలని వివరించారు.

సుమారు 100 మందికి పైగా వాకర్స్ ఉచిత మెడికల్ క్యాంపులో పాల్గొని పరీక్షలు చేయించుకొన్నారు. అవసరమైన వారికి వైద్యులు తగు సూచనలు అందించారు. ఈ క్యాంపులో స్థానిక వాకర్స్ అసోసియేషన్ సభ్యులతో పాటూ ఆస్టర్ ప్రైమ్ హాస్పిటల్‌కు చెందిన డా. మసాద్, జనరల్ ఫిజిషియన్ తో పాటూ నర్సింగ్ సిబ్బంది దుర్గ, సైదాబీ, సునిత, అపర్ణలత, ఆస్టర్ వాలంటీర్స్ కు చెందిన క్యాంపు కో ఆర్డినేటర్ పెంచల్ రెడ్డి పాల్గొన్నారు.

గాలి వస్తే గాయాల పాలే..

నవతెలంగాణ-బేగంపేట్



గాలి వస్తె పాదచారులు గాయాల పాలౌతున్న ఘటనలు బేగంపేట బ్రాహ్మణవాడి , మయూర్ మార్గ్ పలుచోట్లలో చోటుచేసుకుంటున్నాయి. చెట్లకు ఉన్న కాయలు పాదాచారులపై పడుతున్నాయి. ఫోటోలో కనిపిస్తున్న చెట్టుకు ఉన్న బరువైన కాయలు చిన్నపాటి గాలి, వాన వచ్చిన ఉడిపోయి పాదచారులపై పడి గాయాల పాలవ్వడమే కాకుండా కార్ల పై పడి అద్దాలు పగిలి పోతున్నాయని స్థానికులు వాపోతున్నారు. ఇప్పటికైనా బల్దియా సిబ్బంది స్పందించి చెట్లకు ఉన్న కాయలు తొలగించాలని కోరుతున్నారు. చిన్నచిన్న చెట్లు కొట్టడం తప్ప, పెద్ద చెట్లను కొట్టివేయడం లేదంటూ వాహన దారులు వాపోతున్నారు. సికింద్రాబాద్ పాస్ పోర్ట్ కార్యాలయం సమీపంలో పెద్ద చెట్టు కూలిన పరిస్థితి ఉన్నా జీహెచ్ఎంసీ అధికారులు పట్టించుకున్న పాపాన పోలేదని స్థానికులు, వాహనదారులు.. అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించాలని కోరుతున్నారు.



కేటీఆర్ వెంటనే క్షమాపణ చెప్పాలి

- తెలంగాణ విద్యార్థి నిరుద్యోగ జేఏసీ చైర్మెన్ కోటూరి మానవతారాయ్ డిమాండ్
- మాజీ మంత్రి కేటీఆర్ దిష్టిబొమ్మ దహనం



నవతెలంగాణ-ఓయూ

ఉస్మానియా కాకతీయ ఇతర ప్రభుత్వ విశ్వవిద్యాలయాల్లో చదివిన పట్టభద్రులను పల్లి బఠానీలతో పోల్చి పట్టభద్రులను అవమానపరిచిన మాజీ మంత్రి కేటీఆర్ వెంటనే క్షమాపణ చెప్పాలని తెలంగాణ విద్యార్థి నిరుద్యోగ జేఏసీ చైర్మెన్ కోటూరి మానవతారాయ్ డిమాండ్ చేశారు. శుక్రవారం ఓయూ ఆర్ట్స్ కళాశాల ఎదుట నిరుద్యోగ జేఏసీ ఆధ్వర్యంలో కేటీఆర్ దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ . ఉస్మానియా కాకతీయ యూనివర్సిటీలో చదివిన పట్టభద్రులంతా ప్రపంచ మేధావులుగా ఐఏఎస్, ఐపీఎస్ లుగా, కానిస్టేబుల్ నుంచి డీఎస్పీల వరకు, ప్రభుత్వ ఉపాధ్యాయుల నుంచి విశ్వవిద్యాలయ ఆచార్యుల వరకు ప్రభుత్వ సంస్థల్లో పని చేస్తూ ప్రజాసేవ చేస్తుంటే కేటీఆర్ వరంగల్ ఖమ్మం నల్గొండ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో లబ్ది పొందేందుకు మేధావులు యొక్క చదువును కించపరచడం క్షమించరా నేరమని ఆయన మండిపడ్డారు. మీ నాయన తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కూడా ఓయూలో పట్టభద్రుడు అన్న సంగతి మర్చిపోయి మాట్లాడటం వారి అవివేకమని విమర్శించారు. మాజీ ప్రధాని పీవీ నరసింహారావు, కర్ణాటక మాజీ ముఖ్యమంత్రి ధర్మ సింగ్, మాజీ లోక్సభ స్పీకర్ శివరాజ్ పాటిల్, మాజీ గవర్నర్ వి ఎస్ రమాదేవి, మాజీ కేంద్రమంత్రి, ఉత్తమ పార్లమెంటేరియన్ జైపాల్ రెడ్డి వంటి ఉత్తమ రాజకీయ నేతలను, హైకోర్టు సుప్రీంకోర్టు న్యాయమూర్తులను, మేధావులను అందించినటువంటి ప్రభుత్వ యూనివర్సిటీలను పల్లి బఠానీలతో పోల్చటం కేటీఆర్ దిగజారుడు రాజకీయానికి నిదర్శనం అన్నారు. బిట్స్ పిలానీలో చదివిన వాళ్లు వ్యాపారస్తులు అవుతారే కానీ ప్రజా సేవకులు కాలేరని మానవతారాయ్ పేర్కొన్నారు. వరంగల్ ఖమ్మం నల్గొండ పట్టభద్రుల ఎన్నికల్లో టిఆర్ఎస్ అభ్యర్థి బిట్స్ పిలానీలో చదివిన రాకేశ్ రెడ్డి ని ఓడించి ఓయూ, కేయూ లో చదివిన పట్టబద్రుడు తీన్మార్ మల్లన్నను అత్యధిక మెజారిటీతో గెలిపించి కేటీఆర్ కు బుద్ధి చెప్పాలని మానవతారాయ్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నిరుద్యోగ జేఏసీ నాయకులు పట్ల నాగరాజు, ఎన్ ఎస్ యు ఐ మరియు నిరుద్యోగ చేసిన నాయకులు ఇంటి మణికంఠ, అశోక్, అరుణ్, హేమంత్ చౌదరి పాల్గొన్నారు.

నవతెలంగాణ
నమ్మిక తెలుగు దినపత్రిక
హైదరాబాద్
HMDA
శనివారం మే 25, 2024 www.navatelangana.com



నగరంలోని గోల్కొండ మండలం లంగర్‌హౌజ్‌లోని ప్రభుత్వ ప్రాథమిక, ఉన్నత పాఠశాలల్లో జరుగుతున్న అమ్మ ఆదర్శ పాఠశాలల అభివృద్ధి పనులను జిల్లా డీఈవో ఆర్.రోహిణి శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగా పాఠశాలల్లో జరుగుతున్న ఎలక్ట్రికల్ పనులు, ఇతర మైనర్ రిపేర్లు సంబంధించి పరిశీలించారు. విద్యుత్ వైరింగ్ పనుల్లో నాణ్యత పాటించాలని, తగిన జాగ్రత్తలు తీసుకోవాలని డిప్యూటీ ఐవోఎస్ మహ్మద్ మక్బూల్ అహ్మద్‌కు సూచించారు. పాఠశాలల్లో తాగునీటి సౌకర్యం, మరుగుదొడ్లు ఇతర సదుపాయాలపై డీఈవో ఆరా తీశారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని ఏర్పాట్లు చేయాలన్నారు.

నవతెలంగాణ-సిటీబ్యూరో

ఆరోగ్య ఆహార భద్రత కచ్చితంగా ఉండాలి

- సాత్విక్‌తో ఆఫ్ టాగ్ ఎంఓయూ



నవతెలంగాణ-బంజారా హిల్స్

సాత్విక్ ప్రయివేట్ లిమిటెడ్ కంపెనీ హైదరాబాద్‌కు చెందిన సంస్థ ఆఫ్ టాగ్‌తో ఎంఓయూ ఒప్పందం కుదుర్చుకుంది. శుక్రవారం సోమాజిగూడ ప్రెస్ క్లబ్‌లో జరిగిన కార్యక్రమంలో సాత్విక్ వ్యవస్థాపకుడు అభిషేక్ బిస్వాస్, ఆఫ్ టాగ్ ఎండి.దీపక్ గోయెల్‌లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా దీపక్ గోయెల్ మాట్లాడుతూ ఎంఓయూ ప్రధాన ఉద్దేశ్యం నాణ్యమైన ప్రమాణాలు పాటిస్తున్న ఆహార పరిశ్రమలకు, రెస్టారెంట్, హోటళ్లకు సాత్విక్ సర్టిఫికేషన్స్ అందజేస్తుందన్నారు. సర్టిఫికెట్ అందజేయడమే కాకుండా సంవత్సరంలో నాలుగు సార్లు నాణ్యత పాటిస్తున్నారో లేదో పరిశీలన కూడా ఉంటుందని ఆయన తెలిపారు.ఈ సాత్విక్ సర్టిఫికేషన్స్ సంస్థ అంతర్జాతీయంగా పలు దేశాలలో శాఖహార ఉత్పత్తులకు సర్టిఫికేషన్స్ ఇస్తున్నట్లు ఆయన తెలిపారు.

నకిలీ మందులకు అడ్డాగా రాష్ట్రం

- ప్రజల ప్రాణాలతో వ్యాపారం
- నకిలీ మందుల ముఠాలను శిక్షించాలి
- సీపీఐ(ఎం) మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా కార్యదర్శి పి.సత్యం

నవతెలంగాణ-సిటీబ్యూరో



నకిలీ మందులకు రాష్ట్రం అడ్డాగా మారిందని సీపీఐ(ఎం) మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా కార్యదర్శి పి.సత్యం తెలిపారు. ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతూ నకిలీ మందులతో షాపుల యజమానులు ప్రజల ప్రాణాలు తీస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కమలానగర్‌లోని పార్టీ కార్యాలయంలో ఆయన మాట్లాడారు. ప్రముఖ కంపెనీల లేబుల్లతో మందులను విక్రయిస్తున్నారన్నారు. అర్హత లేకున్నా ఎవరికంటే వారికి మందుల దుకాణాలకు పర్మిషన్ ఇస్తూ ప్రజల ఆరోగ్యాలతో ఆటలాడుకుంటున్నారని తెలిపారు. ఈ అంశాలన్నీ సాక్షాత్తు రాష్ట్ర ఔషధ నియంత్రణ మండలి చేస్తున్న దాడులు, తనిఖీల్లో వెల్లడి కావడం విశేషం అన్నారు. హైదరాబాద్‌తో పాటు వివిధ జిల్లాల్లో ఆరేడు నెలలుగా తనిఖీలు చేస్తుంటే భారీగా నకిలీ మందులు బయటపడుతున్నాయని తెలిపారు. హైదరాబాద్ సమీపంలోని మచ్చబొల్లారంలో ఆస్ట్రా జెనరిక్స్ ప్రయివేటు లిమిటెడ్ అనే సంస్థపై దాడి చేసినప్పుడు దానికి ఎలాంటి లైసెన్స్ లేనట్టు తేలిందన్నారు. ఈ కంపెనీ ఏకంగా 36 రకాల మందులను తయారు చేస్తుందనీ, వాటిలో క్యాన్సర్ నివారణ మందులు కూడా ఉండటం విశేషం అన్నారు. కూకట్‌పల్లి, చౌటుప్పల్ సమీపంలో కూడా ఇలాంటి అనుమతుల్లేని కంపెనీలు చాలా వరకు ఉన్నాయని తెలిపారు. ఒకవైపు కేసుల నమోదు చేస్తూనే నకిలీ మందులను స్వాధీనం చేసుకుంటున్నా మరోవైపు యథేచ్ఛగా అక్రమాలు కొనసాగుతున్నాయని తెలిపారు. ఇతర రాష్ట్రాల నుంచి కల్తీ ఔషధాలు కుప్పలు తెప్పలుగా తీసుకొస్తుండగా మరికొన్ని మన రాష్ట్రంలోనే తయారవుతున్నాయని తెలిపారు. ఉత్తరాది నుంచి తయారైన నకిలీ మందులు మన రాష్ట్రానికి వస్తున్నాయనీ, ఈ వ్యవహారంలో భారీ రాకెట్‌ను డీసీఏ చేదించినట్టు తెలిపారు. ప్రముఖ తయారీ సంస్థలైన సన్ ఫార్మా గ్లెన్మార్క్ ఫార్మా, అరిష్టో ఫార్మా వంటి సంస్థల మాత్రలు మందులకు నకిలీలను తయారు చేస్తున్నారనీ, ధరల సీలింగ్ ఉన్న మందులకు తప్పుడు గరిష్ఠ ధరలను ముద్రిస్తూ 30-40 శాతం వరకు అధికంగా తీసుకుంటున్నారని తెలిపారు. ఇలాంటి వ్యవహారాలపై ఇటీవల 50కి పైగా కేసులు నమోదయ్యాయని, హైదరాబాదులోని బీరంగూడ, మల్కాజిగిరి లాంటి ప్రాంతాల్లో కూడా అధిక ధరలకు మందులు, సిరప్‌లు, ఆయింట్మెంట్లు విక్రయిస్తున్నారని తెలిపారు. రాష్ట్రంలో లైసెన్సు లేని మెడికల్ షాపులు భారీగా వెలుగు చూస్తున్నాయని తెలిపారు. హైదరాబాద్ సహా రాష్ట్రంలో మండల కేంద్రాలు గ్రామాల వరకు ఇదే పరిస్థితి ఉందని తెలిపారు. వివిధ నర్సింగ్ హోమ్స్ సైతం అనుమతి తీసుకోకుండానే మెడికల్ షాపులు నిర్వహిస్తున్నట్టు తెలిపారు. గ్రామాల్లో ఆర్ఎంపీలు ఇండ్లల్లోని మందుల దుకాణాలు నడుపుతున్నారని తెలిపారు. ఫుడ్ లైసెన్స్ అనుమతి తీసుకుని మందు బిళ్ళలు తయారీ పెప్టిక్ అల్సర్లను జ్వరాలను తగ్గిస్తామని పేర్కొంటూ నకిలీ మందులను ప్రముఖ కంపెనీల లేబుళ్లను దొంగతనంగా అంటిస్తున్నారని తెలిపారు. ధరల నియంత్రణ ఉన్న ఔషధాలను సైతం ఇష్టారాజ్యంగా అధిక ధరలకు విక్రయిస్తున్నారనీ, ప్రభుత్వం ఈ విషయంలో ప్రత్యేక శ్రద్ధ తీసుకుని వెంటనే ఫార్మా కంపెనీల మీద, మెడికల్ షాపుల మీద సోదాలు నిర్వహించి నకిలీ మందులను నిర్వహించే ముఠాలను కఠినంగా శిక్షించాలని కోరారు.

జోరుగా ధాన్యం కొనుగోలు



నవతెలంగాణ-శామీర్‌పేట్

యాసంగి ధాన్యం కొనుగోళ్ల జోరుగా జరుగుతున్నట్టు మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారి రాజేందర్ తెలిపారు. గత యాసంగి కంటే అధికంగా రైతుల నుంచి ధాన్యం కొనుగోలు చేసినట్టు తెలిపారు. గతేడాది మే 23 తేదీ నాటికి 44,38,200 టన్నులు ధాన్యం కొనుగోలు చేయగా.. ఈ ఏడాది మే 23వ తేదీ నాటికి 85,72,800 టన్నుల ధాన్యం కొనుగోలు చేసినట్టు తెలిపారు. కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసిన నాటి నుంచి జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి ప్రతినిత్యం కొనుగోలు కేంద్రాలను పరిశీలించి సిబ్బందికి సూచనలు ఇస్తున్నట్టు తెలిపారు. ఇప్పటికే 1378 మంది రైతుల నుంచి 72,800 ధాన్యాన్ని కొనుగోలు చేసి 1,131 మంది రైతుల ఖాతాల్లో 14.24 కోట్లు జమ చేసినట్టు తెలిపారు. కొనుగోలు చేసిన ధాన్యాన్ని రైతులకు 82 శాతానికి డబ్బులు చెల్లిస్తున్నట్టు తెలిపారు. గతేడాది కంటే అధిక ధాన్యం కొనుగోలు చేయడంతో పాటు మే 23 నాటికి గత ఏడాది 24శాతం రైతుల ఖాతాలో జమ చేయగా, ఈ ఏడాది 82 శాతం రైతులకు చెల్లించడంతో రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారని తెలిపారు.

ఇంటర్ సప్లిమెంటరీ పరీక్ష ప్రశాంతం

నవతెలంగాణ-సిటీబ్యూరో

జిల్లాలో ఇంటర్ అడ్వాన్స్ సప్లిమెంటరీ ప్రథమ, ద్వితీయ సంవత్సరం పరీక్షలు ప్రశాంతంగా జరిగాయి. శుక్రవారం నిర్వహించిన ప్రథమ సంవత్సరం పేపర్-1 పరీక్షకు 13,210 విద్యార్థులకుగాను 11,876 మంది మాత్రమే హాజరయ్యారు. వోకేషనల్, జనరల్ విద్యార్థుల్లో కలిసి మొత్తం 1334 మంది గైర్హాజయ్యారు. అదేవిధంగా ద్వితీయ సంవత్సరం లోనూ 6369 మంది విద్యార్థులకు గాను 5404 మంది హాజరవ్వగా.. 965 మంది గైర్హాజయ్యారు. ఎలాంటి మాల్ ప్రాక్టీస్ కేసులు నమోదు కాలేదని డీఐఈవో దాసరి ఒడ్డెన్న తెలిపారు.

IN THE COURT OF HON'BLE SENIOR CIVIL JUDGE, AT: IBRAHIMPATNAM
I.A.NO.1380 OF 2022
IN
O.S.NO. 190 OF 2021

BETWEEN:
M.JAYA PRADA And others
...PETITIONERS/PLAINTIFFS
AND
BOLLA SEETHAIAH And others
...RESPONDENTS/ DEFENDANTS/PROPOSED DEFENDANTS

To
R/P.D-13 Kotha Rekha, W/o Late Kotha Madhu, Age: Major, Occ: Housewife, R/o 2-3-647/K17/C, New Premnagar, Amberpet, Hyd
R/P.D-14 Kotha Bhanu Prasad, S/o Late Kotha Madhu,Age: Major, Occ: not knownR/o 2-3-647/K/17/C, New Premnagar, Amberpet, Hyd
R/P.D-15 Kotha Babitha, D/o Late Kotha Madhu, Age:Major, Occ: not known R/o 2-3-647/K/17/C, New Premnagar, Amberpet, Hyd

NOTICE

The Petitioners/Plaintiffs herein had filed the above I.A.under Order 22, Rule 3 of CPC against the Respondents/Defendants which includes you. The Hon'ble Court was pleased to order notice by way of publication for your appearance in the said I.A. and the matter is posted **on 10.06.2024 at 10.30 a.m.** Therefore, you may appear before the Hon'ble Court either personally or through your authorized counsel or otherwise the matter will be adjudicated in due process of Law. Hence, this Notice.

[BY ORDER OF THE COURT]
Sd/- V.SESHAGIRI RAO,
Advocate, Hyderabad.

IN THE COURT OF HON'BLE VII ADDL. METROPOLITAN MAGISTRATE CUM JUNIOR CIVIL JUDGE, R.R.DISTRICT
AT: HAYATHNAGAR
O.S.No. 299 OF 2020

Between :
Kandala Goverdhan Reddy
...Plaintiff
AND
Dasa Prabhakar & 2 others
...Defendants

To
1.Dasa Prabhakar S/o. Yellaiah, Aged about 81 yrs, Occ: Agriculture, R/o.H.NO.5-1-220, Jambagh, Hyd
2.Mir Ali Siddique S/o. M.A.Gaffar, Aged about 70 yrs, Occ: Retd.Employee, R/o.H.No.17-3-715, Yakuthpura, Hyd
...Defendants No.1 & 3

Please take Notice that, the Plaintiff filed the above Suit for Declaration to Declare the documents as null and void Perpetual Injunction in respect of suit schedule property, against you and others the said case is posted **on 04-06-2024** for your appearance **at 10.30 a.m.** on the above said court, as such please make it convenient to attend on 04-06-2024 either in person or through an Advocate, failing which, the matter will be decided Ex-parte in your absence.

// BY ORDER OF THE COURT //
D. VENKAT REDDY
Advocate.
H.No.11-8-157/A, Road No.9, Kranthi Nagar, Kothapet,Hyderabad Cell: 99480 97075.

IN THE COURT OF HON'BLE VII ADDL.METROPOLITAN MAGISTRATE CUM JUNIOR CIVIL JUDGE, R.R.DISTRICT
AT: HAYATHNAGAR
O.S.No.302 OF 2020

Between :
Kandala Goverdhan Reddy
...Plaintiff
AND
Dasa Prabhakar &2 others
...Defendants

To
1.Dasa Prabhakar S/o.Yellaiah, Aged about81yrs,Occ:Agriculture, R/o.H.No.5-1-220, Jambagh, Hyd
2.G.Krishna S/o.Bhumaiah, Aged about 60yrs, Occ:Retd. Employee, R/o. H.No.3-3-474, Qutbiguda, Hyd
...Defendants No.1 & 3

Please take Notice that, the Plaintiff filed the above Suit for Declaration to Declare the documents as null and void Perpetual Injunction in respect of suit schedule property, against you and others the said case is posted **on 04-06-2024** for your appearance **at 10.30 a.m.** on the above said court, as such please make it convenient to attend on 04-06-2024 either in person or through an Advocate, failing which, the matter will be decided Ex-parte in your absence.

// BY ORDER OF THE COURT //
D.VENKAT REDDY)
Advocate.
H.No.11-8-157/A, Road No.9, Kranthi Nagar, Kothapet, Hyderabad, Cell: 99480 97075.

IN THE COURT OF THE HON'BLE III ADDITIONAL JUNIOR CIVIL JUDGE AT SANGAREDDY
O.S. NO. 1749 OF 2022

Between:
Smt. Thailuri Smitha Shirley.
...Petitioner/Plaintiff
AND
M/s. Manjeera Agricultural farms & others.
...Respondent/Defendant

To,
M/s. Manjira Agricultural Farms, Rep. by its Managing Partner, Sri.K. Sharath Chandra, S/o. Nagabhushana Rao, Age 55 Yrs, Occ. Business, R/o. E-11, IDA Patancheru, Sangareddy Dist. TS. S. Kumari, D/o. Charles J, Age 35 Yrs, Occ. Household, R/o. H. No. 1-42-9/1/2, Sharada Colony, Vanasthalipuram, Hyderabad - 61 M/s. AORTA Promoters Pvt. Ltd, Regd. Office: Plot No. 321-A/18, Road No. 25, Jubilee hills, Hyderabad, Rep. By its Director, Sri. A. Anjaneyulu, S/o. Gopaiah, Age 47 yrs.

Please take Notice that, this case is posted on 05/06/2024 at 10:30 AM, for your appearance before the Hon'ble court. If you fail to appear, the case will be decided Exparte against you.

//BY ORDER OF THE COURT//
P. Jaipal Reddy
ADVOCATE
SANGAREDDY
Cell: 9440003620

మహారాజశ్రీ గౌరవనీయులైన మంగళగిరి సివిల్ జడ్జి (సీనియర్ డివిజన్) గుంటూర్ జిల్లా, ఆంధ్ర ప్రదేశ్ వారి కోర్టు నందు,
I.A. 995/23
in
ఓ.ఎస్ నెం. **65/2023**

గాజుల శివరెడ్డయ్య ...పిటిషనర్
మరియు
1. శ్రీ అన్నపూర్ణ ప్రాజెక్ట్సు, వీరి తరఫున మేనేజింగ్ డైరెక్టర్, పాయల్ల జలంధరరావు,
2. పాయల్ల జలంధరరావు ...రెస్పాండెంట్స్

To,
1. Sri Annapurna Projects, Rep. by its Managing Director Payalla Jalandhara Rao, D.No.6-144, Durga Estates Deepthi Sri Nagar, Miyapur, Hyderabad-500049,
2. Payalla Jalandhara Rao, S/o. Venkateswara Rao D.No.6-114, Durga Estates, Deepthi Sri Nagar, Miyapur, Hyderabad-500049, Telangana State.

పై నంబరు పిటిషను రెస్పాండెంట్ల యొక్క హాజరు నిమిత్తము శ్రీ కోర్టు వారు ది. 06-08-2024 తేదికి వేసియున్నారు. కావున ఆరోజు ఉ॥ 10.30 ని॥లకు సదరు కోర్టు నందు హాజరు అయి తమ అభ్యంతరములు తెలుపుకొనగలరు లేనిచో పరోక్షముగా తీర్మానించబడును (కోర్టువారి ఉత్తర్వుల ప్రకారము) వాయిదా: 06-08-2024
మంగళగిరి
13-05-2024.

చందు నాగరుజ
వాది తరఫు న్యాయవాది

IN THE COURT OF HON'BLE VII ADDL.METROPOLITAN MAGISTRATE CUM JUNIOR CIVIL JUDGE, R.R.DISTRICT
AT: HAYATHNAGAR
O.S.No.296 OF 2020

Between :
Kandala Goverdhan Reddy
...Plaintiff
AND
Dasa Prabhakar & 2 others
...Defendants

To
1.Dasa Prabhakar S/o.Yellaiah, Aged about81yrs,Occ:Agriculture, R/o.H.No.5-1-220, Jambagh, Hyderabad.
2.K.Damodhar Rao S/o.Venkata Ramanujulu,Aged about 63 yrs, Occ:Retd.Employee,R/o.H.No.273 LIG, KPHB Colony, Hyderabad.
...Defendants No.1 & 3

Please take Notice that, the Plaintiff filed the above Suit for Declaration to Declare the documents as null and void Perpetual Injunction in respect of suit schedule property, against you and others the said case is posted **on 04-06-2024** for your appearance **at 10.30 a.m.** on the above said court, as such please make it convenient to attend **on 04-06-2024** either in person or through an Advocate, failing which, the matter will be decided Ex-parte in your absence.

//BY ORDER OF THE COURT//
D.VENKAT REDDY
Advocate.
H.No.11-8-157/A, Road No.9, Kranthi Nagar, Kothapet, Hyderabad, Cell: 99480 97075.

IN THE COURT OF HON'BLE VII ADDL.METROPOLITAN MAGISTRATE CUM JUNIOR CIVIL JUDGE, R.R.DISTRICT
AT: HAYATHNAGAR
O.S.No.303 OF 2020

Between :
Kandala Goverdhan Reddy
...Plaintiff
AND
Dasa Prabhakar & 2 others
...Defendants

To
1.Dasa Prabhakar S/o.Yellaiah, Aged about81yrs,Occ:Agriculture, R/o.H.No.5-1-220, Jambagh, Hyd
...Defendants No.1

Please take Notice that, the Plaintiff filed the above Suit for Declaration to Declare the documents as null and void Perpetual Injunction in respect of suit schedule property, against you and others the said case is posted **on 04-06-2024** for your appearance **at 10.30 a.m.** on the above said court, as such please make it convenient to attend **on 04-06-2024** either in person or through an Advocate, failing which, the matter will be decided Ex-parte in your absence.

//BY ORDER OF THE COURT//
D.VENKAT REDDY
Advocate.
H.No.11-8-157/A, Road No.9, Kranthi Nagar, Kothapet, Hyderabad, Cell: 99480 97075.

IN THE COURT OF THE HON'BLE PRINCIPAL DISTRICT AND SESSIONS JUDGE: AT JANGAON
O.S. NO.69 OF 2010

BETWEEN:
Chirra Uma Rani **.....Plaintiff**
AND
Pothireddy Saritha and others... **.....Defendants**

To
25. Chittula Shailaja, W/o. Ganesh Kumar, Age 38 years, Occ: House Wife, R/o. H.No. 2-2-192, Beside Ramalayam Temple, Old Nagole, Hyderabad - 500068.
28. K.Rakesh, S/o. Shankaiah, Age 34 years, Occ: Pvt Employee, R/o. H.No.11-27-110, Kothawada, Dasagoni, Warangal - 506 002.
32. Sanjay Kumar Chintala, S/o. Yadagiri Chintala, Age 29 years, Occ: Pvt Employee, R/o. H.No.1-31/1/3, Beside SVS Hospital, Malkajgiri, Malkajgiri Mandal, Medchal- Malkajgiri District.

NOTICE

That the above case is filed by the plaintiff against you and others for partition and separate possession of her share out of the suit schedule properties and the matter is posted on 03-06-2024 for your appearance. If you fail to appear on 03-06-2024 at 10.30AM before the above said Hon'ble Court either in person or through your advocate the matter will be decided exparte as per law.

(BY ORDER OF THE HON'BLE COURT)
S. SREEKANTH
G. RAVINDER
ADVOCATES: BHONGIR

మహారాజశ్రీ గౌరవనీయులైన మంగళగిరి సివిల్ జడ్జి (సీనియర్ డివిజన్) గుంటూర్ జిల్లా, ఆంధ్ర ప్రదేశ్ వారి కోర్టు నందు,
ఓ.ఎస్ నెం. **65/2023**

గాజుల శివరెడ్డయ్య ...వాది
మరియు
1. శ్రీ అన్నపూర్ణ ప్రాజెక్ట్సు, వీరి తరఫున మేనేజింగ్ డైరెక్టర్, పాయల్ల జలంధరరావు,
2. పాయల్ల జలంధరరావు ...ప్రతివాదులు

To,
1. Sri Annapurna Projects, Rep. by its Managing Director Payalla Jalandhara Rao, D.No.6-144, Durga Estates Deepthi Sri Nagar, Miyapur, Hyderabad-500049,
2. Payalla Jalandhara Rao, S/o. Venkateswara Rao D.No.6-114, Durga Estates, Deepthi Sri Nagar, Miyapur, Hyderabad-500049, Telangana State.

పై నంబరు దావాను ప్రతివాదుల యొక్క హాజరు నిమిత్తము శ్రీ కోర్టు వారు ది. 06-08-2024 తేదికు వేసియున్నారు. కావున ఆరోజు ఉ॥ 10.30 ని॥లకు సదరు కోర్టు నందు హాజరు అయి తమ అభ్యంతరములు తెలుపు కొనగలరు లేనిచో పరోక్షముగా తీర్మానించబడును (కోర్టువారి ఉత్తర్వుల ప్రకారము) వాయిదా: 06-08-2024
మంగళగిరి
13-05-2024.

చందు నాగరుజ
వాది తరఫు న్యాయవాది

PUBLIC NOTICE

It is to inform you that my clients **Srikanti Rajeswari, Srikanti Raghuram, Srikanti Satya Srinivas,** are wife and sons of S.Sri Ramachan dra Murthy filed O.S No1945 of 2024, for declaring them as legal Hairs/ legal status of S. Sri Ramachandra Murthy S/O died on 4-8-2008 on the file of XIXth Junior civil judge city civil court, Hyderabad against all concerned and The Tahsildar, Saidabad, Hyderabad. The Hon'ble court order paper publication and same is posted to 5/6/2024 for hearing.

Therefore all of us are declaring as legal hairs/legal status of **Srikanti Rajeswari, Srikanti Raghuram, Srikanti Satya Srinivas S/O. Sri Ramachandra Murthy** in the above mentioned court on or before 5/6/2024 in OS NO requested to file objections if any for 1945/2024 at 10.30 AM.

Pasham Krishna reddy,
advocate,
Counsel for petitioner
Ph No 9246547636

IN THE COURT OF HON'BLE VII ADDL.METROPOLITAN MAGISTRATE CUM JUNIOR CIVIL JUDGE, R.R.DISTRICT
AT: HAYATHNAGAR
O.S.No.300 OF 2020

Between :
Kandala Goverdhan Reddy
...Plaintiff
AND
Dasa Prabhakar & 2 others
...Defendants

To
1.Dasa Prabhakar S/o.Yellaiah, Aged about81yrs,Occ:Agriculture, R/o.H.NO.5-1-220, Jambagh, Hyd
2.Mohd.Wajeed Ali S/o.Mohd. Ayoob Ali, Aged about 65 yrs, Occ: Retd.Employee, R/o.H.No. 17-2-714/2/15, Maddannapet,Hyd
...Defendants No.1 & 3

Please take Notice that, the Plaintiff filed the above Suit for Declaration to Declare the documents as null and void Perpetual Injunction in respect of suit schedule property, against you and others the said case is posted **on 04-06-2024** for your appearance **at 10.30 a.m.** on the above said court, as such please make it convenient to attend **on 04-06-2024** either in person or through an Advocate, failing which, the matter will be decided Ex-parte in your absence.

//BY ORDER OF THE COURT//
D.VENKAT REDDY)
Advocate.
H.No.11-8-157/A, Road No.9, Kranthi Nagar, Kothapet, Hyderabad, Cell: 99480 97075.

IN THE COURT OF HON'BLE VII ADDL.METROPOLITAN MAGISTRATE CUM JUNIOR CIVIL JUDGE, R.R.DISTRICT
AT: HAYATHNAGAR
O.S.No.301 OF 2020

Between :
Kandala Goverdhan Reddy
...Plaintiff
AND
Dasa Prabhakar & 2 others
...Defendants

To
1.Dasa Prabhakar S/o. Yellaiah, Aged about 81 yrs, Occ: Agriculture, R/o. H.NO.5-1-220,Jambagh Hyd
2.G.Vijaya Kumar S/o. G.N.Narsimha, Aged about 52 yrs, Occ:Employee, R/o.391, D-Class, CIB Quarters, Kachiguda,Hyd
...Defendants No.1 &3

Please take Notice that, the Plaintiff filed the above Suit for Declaration to Declare the documents as null and void Perpetual Injunction in respect of suit schedule property, against you and others the said case is posted on 04-06-2024 for your appearance at 10.30 a.m. on the above said court, as such please make it convenient to attend on 04-06-2024 either in person or through an Advocate, failing which, the matter will be decided Ex-parte in your absence.

// BY ORDER OF THE COURT //
D. VENKAT REDDY
Advocate.
H.No.11-8-157/A, Road No.9, Kranthi Nagar, Kothapet,Hyderabad Cell: 99480 97075.

PUBLIC NOTICE
DOCUMENT MISSING

Notice is hereby given to the General Public, that the Registered Rectification Deed vide Document No.1465 of 2003 dated 26.05.2003, Registered at SRO Golconda, Hyderabad of the property i.e., Flat No.1 Ground Floor, Building Complex known as Fareed Towers in the premises bearing GHMC No. 11-2-1030, 11-2-1031, 11-2-1032 and 11-2-1033 (Old Numbers 1590 to 1592) admeasuring 1277.56 Sft. Including common area together with undivided share of land 34.15 Sq. Yards or 28.55 Sq. Mtrs. Out of 205 Sq. yards or 171.4.Sq.Mtrs. Situated at Bazar Ghat Hyderabad bounded by: North: 60" wide Road, South: Staircase and open space of the same apartment,East: Open space of the same apartment, West: Open space of the same apartment, that the above stated document has been lost while travelling from Bazar Ghat to Mallepally Road on **8 th May 2024**, if any person/s who finds it, is requested to return the same to us at below mentioned address or call Ph. 9985825299.

M/s.SHAIK KHALID
Advocate and Associates
#10-5-24/A, Ground Floor, Canna, Block,Garden Towers, Masabtank, Hyd-28.Ph: No. 9985825299.

PUBLIC NOTICE

General Public is hereby informed that our clients **MR.MOHAMMED QADEER AHMED JEELANI S/o Moham med Abdul Kareem Jeelani,** Age 42 Years, Occ:Business., R/o 18-12-418/D/15/A, Hafez Baba Nagar, Bandlagud, Hyderabad, Telangana., have entered into an Agreement of Sale in respect of Property bearing Municipal No. 5-8-8 on part of plot Nos.8, 9, 27 and 28 in survey No.253/1 &255/1, admeasuring 64.00 Sq. yards or 53.50 Sq. meters (out of 158 Sq. meters) situated at SRISRI NAGAR, Moosapet Village, under GHMC Kukatpally circle, Balanagar Mandal, Medchal-Malkajgir District, Telangana., acquired under registered SALE DEEDS vide registered document Nos. 1100 of 2014 on dated: 27-06-2014 from owner **MR. MOHAMMED MOIN S/o.Abdul Kareem,** Age:51Yrs Occ: Business, R/o 5-9-7/1/ A, R G Nagar, Balanagar, Kukat pally, Hyderabad, Telangana., and our client paid consideration amount under the above said Agreement of Sale if any person have any right title or interest in respect of the above said property they may contact the under signed with all original documents **within 7 days** from the date of publication of this notice else our client will proceed with the transaction and no further objections shall be entertained thereafter.

Sd/-
M/s FAHAD BIN ABDUR RAHMAN
SANTOSH KUMAR DAS
ASSOCIATES & ADVOCATES
Office # 22-2-330, Noorkhan Bazar, Hyderabad-24, Mob # 9642520662

IN THE COURT OF HON'BLE VII ADDL. METROPOLITAN MAGISTRATE CUM JUNIOR CIVIL JUDGE, R.R.DISTRICT
AT: HAYATHNAGAR
O.S.No. 295 OF 2020

Between :
Kandala Goverdhan Reddy
...Plaintiff
AND
Dasa Prabhakar &2 others
...Defendants

To
1.Dasa Prabhakar S/o. Yellaiah, Aged about 81 yrs, Occ: Agriculture, R/o. H.NO.5-1-220, Jambagh, Hyderabad.
...Defendants No.1

Please take Notice that, the Plaintiff filed the above Suit for Declaration to Declare the documents as null and void Perpetual Injunction in respect of suit schedule property, against you and others the said case is posted **on 04-06-2024** for your appearance **at 10.30 a.m.** on the above said court, as such please make it convenient to attend on 04-06-2024 either in person or through an Advocate, failing which, the matter will be decided Ex-parte in your absence.

// BY ORDER OF THE COURT //
D. VENKAT REDDY
Advocate.
H.No.11-8-157/A, Road No.9, Kranthi Nagar, Kothapet,Hyderabad Cell: 99480 97075.

IN THE COURT OF HON'BLE VII ADDL.METROPOLITAN MAGISTRATE CUM JUNIOR CIVIL JUDGE, R.R.DISTRICT
AT: HAYATHNAGAR
O.S.No.297 OF 2020

Between :
Kandala Goverdhan Reddy
...Plaintiff
AND
Dasa Prabhakar &2 others
...Defendants

To
1.Dasa Prabhakar S/o.Yellaiah, Aged about 81 yrs, Occ:Agricul ture, R/o.H.NO.5-1-220,Jambagh, Hyderabad.
...Defendants No.1

Please take Notice that, the Plaintiff filed the above Suit for Declaration to Declare the documents as null and void Perpetual Injunction in respect of suit schedule property, against you and others the said case is posted **on 04-06-2024** for your appearance **at 10.30 a.m.** on the above said court, as such please make it convenient to attend **on 04-06-2024** either in person or through an Advocate, failing which, the matter will be decided Ex-parte in your absence.

//BY ORDER OF THE COURT//
D.VENKAT REDDY
Advocate.
H.No.11-8-157/A, Road No.9, Kranthi Nagar, Kothapet, Hyderabad, Cell: 99480 97075.

IN THE COURT OF HON'BLE VII ADDL.METROPOLITAN MAGISTRATE CUM JUNIOR CIVIL JUDGE, R.R.DISTRICT
AT: HAYATHNAGAR
O.S.No.298 OF 2020

Between :
Kandala Goverdhan Reddy
...Plaintiff
AND
Dasa Prabhakar &2 others
...Defendants

To
1.B.Srinivas Goud S/o.Yadaiah, Aged about 50 yrs, Occ:Business, R/o.Abdullapurmet Village &Mandal, Ranga Reddy District.
...Defendants No.3

Please take Notice that, the Plaintiff filed the above Suit for Declaration to Declare the documents as null and void Perpetual Injunction in respect of suit schedule property, against you and others the said case is posted **on 04-06-2024** for your appearance **at 10.30 a.m.** on the above said court, as such please make it convenient to attend on 04-06-2024 either in person or through an Advocate, failing which, the matter will be decided Ex-parte in your absence.

// BY ORDER OF THE COURT //
D. VENKAT REDDY
Advocate.
H.No.11-8-157/A, Road No.9, Kranthi Nagar, Kothapet,Hyderabad Cell: 99480 97075.

PUBLIC NOTICE/ CAUTION NOTICE

The public in general are hereby informed that my client Mrs.Pelluri Padmavati, S/o.Mr.P.Mohan Rao, aged about 54 years, residing at H.No.2-3-928/1, Hari Hara School road, Arunodaya Nagar, Nagole, Hyderabad, Telangana - 068, is the owner of the premises situated at bearing No:2-4-373 5/A, CIB quarters, Kachiguda, Hyderabad, Telangana - 027 having total area measuring about 2,361.00 sft or 219.39 sq.meters, which is ground, first and second floor, has entered into **lease agreement renewal** commencing from 01.06.2024 with Mr.A.Anjaneyulu Goud, S/o.Late A. Sayanna Goud, residing at Nagole, Hyderabad, for the purpose of running a school, since the previous year lease period has been expired.

Therefore, I hereby inform on behalf of my client to the General Public and concerned authorities at large are warned not to deal or enter into any kind of agreement/sale or permission or transactions or any sort of sublet or assignment and transfer the above stated leased premises whole or any part thereof with anybody, as such, no person/persons or firm are having any kind of right and title over the above said property.

In case, if any person/s enter into any kind of deal or contract, transact with anybody, they will be doing so it at their own risk and peril and they will be sole held liable and responsible for all the costs and consequential arising thereof.

Place: Hyderabad.
Date: 24.05.2024.

K.NARSI REDDY
ADVOCATE
E.No.AP/3259/2015
M.No.9666854794

IN THE COURT OF HON'BLE SENIOR CIVIL JUDGE, AT: IBRAHIMPATNAM
I.A.NO.1379 OF 2022
IN
O.S.NO.190 OF 2021

BETWEEN:
M.JAYA PRADA And others
...PETITIONERS/PLAINTIFFS
AND
BOLLA SEETHAIAH
And others
...RESPONDENTS/ DEFENDANTS/PROPOSED DEFENDANTS

To
R/P.D-13 Kotha Rekha, W/o Late Kotha Madhu, Age: Major, Occ: Housewife, R/o 2-3-647/K/17/C, New Premnagar, Amberpet, Hyd
R/P.D-14 Kotha Bhanu Prasad, S/o Late Kotha Madhu,Age:Major Occ: not knownR/o2-3-647/K/17 /C,NewPremnagar, Amberpet,Hyd
R/P.D-15 Kotha Babitha, D/o Late Kotha Madhu, Age: Major, Occ: not knownR/o 2-3-647/K/17/C, New Premnagar, Amberpet, Hyd

NOTICE

The Petitioners/Plaintiffs herein had filed the above I.A.under Section 5 of Limitation Act against the Respondents/Defendants which includes you. The Hon'ble Court was pleased to order notice by way of publication for your appearance in the said I.A. and the matter is posted **on 10.06.2024 at 10.30 a.m.** Therefore, you may appear before the Hon'ble Court either personally or through your authorized counsel or otherwise the matter will be adjudicated in due process of Law. Hence, this Notice.

[BY ORDER OF THE COURT]
Sd/- V.SESHAGIRI RAO,
Advocate, Hyderabad.

IN THE COURT OF HON'BLE SENIOR CIVIL JUDGE, AT: IBRAHIMPATNAM
I.A.NO.305 OF 2021
IN
O.S.NO.190 OF 2021

BETWEEN:
M.JAYA PRADA And others
...PETITIONERS/PLAINTIFFS
AND
BOLLA SEETHAIAHAnd others
...RESPONDENTS/ DEFENDANTS/PROPOSED DEFENDANTS

To
R/P.D-13 Kotha Rekha, W/o Late Kotha Madhu, Age: Major, Occ: Housewife, R/o 2-3-647/K/17/C, New Premnagar, Amberpet, Hyd
R/P.D-14 Kotha Bhanu Prasad, S/o Late Kotha Madhu,Age:Major Occ:not known R/o 2-3-647/K/17/C, New Premnagar, Amberpet,Hyd
R/P.D-15 Kotha Babitha, D/o Late Kotha Madhu, Age: Major, Occ: not known R/o 2-3-647/K/17/C, New Premnagar, Amberpet, Hyd

NOTICE

The Petitioners/Plaintiffs herein had filed the above I.A. filed under Order XXII Rule 4, R/w Sec.151 of CPC seeking to implead the pr posed L.Rs of deceased Respondent/Defendant No.3 as a Respondents/ Defendant Nos.13 to 15 in the main suit against the Respondents/Defendants which includes you. The Hon'ble Court was pleased to order notice by way of publication for your appearance in the said I.A. and the matter is posted **on10.06.2024 at 10.30 a.m.** Therefore, you may appear before the Hon'ble Court either personally or through your authorized counsel or otherwise the matter will be adjudicated in due process of Law. Hence, this Notice.

[BY ORDER OF THE COURT]
Sd/- V.SESHAGIRI RAO,
Advocate, Hyderabad.

IN THE COURT OF THE HON'BLE PRL JR CIVIL JUDGE B &Y DIST
AT: Bhongir.
O.S.No. 44 of 2024

BETWEEN:
Smt.P.Aruna & others
...Plaintiffs
AND
The Tahsildar (MRO) Saroornagar & oth
...Defendants

To,
All concerned.

NOTICE

Please take notice that the Plaintiffs filed the above case against Respondents and all concern to declare the Petitioners are successors and Legal Hairs of Late P.Srinivas Reddy, who died on 24.12.2022, and the said matter is posted **On 24/06/2024** for appearance and if anybody are having any objection(s) they are hereby directed to appear in person or through Counsel on above said date **at 10.30 A.M.** before above said Hon'ble Court, failing which the matter will be decided in your absence on merits.

(By order of the Court)
RAJEEV REDDY K.
ADVOCATE
Flat No.204, II F, MJK Apts, Barkatpura, Hyd-27.
Cell: 9948628778,

IN THE COURT OF THE HON'BLE XII ADDL.DISTRICT JUDGE: RANGA REDDY DISTRICT, AT: L.B.NAGAR.
M.V.O.P.NO. 400 of 2020

Between:
Jai Kumar Usha
...Petitioner
AND
B.Mahesh Kumar and another
...Respondents

To,
R-1)B.Mahesh Kumar S/o B.Raju, R/o H.No.1-24-70, Military Dairy Form Quarters, N Bowenpally, Secunderabad-and also at Plot No.101, Yadamma Nagar Colony, Kanaji Guda, Hyderabad-15.

Whereas the Petitioner have filed the above case against you and others for grant of compensation an amount of Rs.9,00,000/- for the injuries sustained to her. The above case is posted to **14-06-2024** for your appearance. You are hereby summoned to appear in person or through your pleader with your defence if any **at 10.30 a.m.** on the above said date before this Hon'ble Court, failing which the suit will be heard and determined ex-parte.

(By order of the Hon'ble Court)
Sd/-
SRINIVASA RAO PACHWA,
M.RAMA DASU,
Advocates
Flat No. 103, Venkatarama Towers, Opp: Skyline Theatre, Avanthi Nagar, Basheerbagh, Hyderabad. Counsel for Petitioner
Ph: 98480 44177, 98488 33155,

N THE COURT OF THE HON'BLE ADDL JUNIOR CIVIL JUDGE-CUM VII AMM RANGA REDDY DISTRICT, AT: HAYATHNAGAR
O.S.NO.326 OF 2024

Between:
1.Sri.B.Gangadharappa, S/o B.Sannappa, Age: 78 yrs, Occupation: weaver,
2.Sri.B.Raghavendra, S/o B.Gangadharappa, Age:39yrs, Occupation:Employee,
3.Sri.B.Vijaya Kumar, S/o B.Gangadharappa, Age: 35yrs, Occupation:Business, Above 1 to 3 are R/o R/o.H.No.1-3-318, Raya durg, Ananthapur, A.P-515 865.
4.Sri.B.Chidanandappa, S/o Late B.Pedda Basanna, Age:68 yrs, Occ:Business, R/o.ShanthiNagara Challakere, Karnataka-577 522.
5.Sri.B.Sashikumar, S/o Late B.Sakrappa, Age:34yrs, Occ:Business,
6.Sri.B.Sreekanth, S/o Late B.Sakrappa, Age:35yrs, Occ:Business, Above 5 and 6 are R/o R/o.H.No.1-3-317, Rayadurg, Ananthapur-515 865. Above all Plaintiffs 1 to 6 are represented by their Registered GPA holder Sri.Baira Shankar, S/o.Late. B.Rajaiah, Age:38 yrs, Occ: Business, R/o.H.No.20-32/6, Sri Kodanda Ram Nagar, Near: RamalayamTemple, P & TColony, Dilsukhnagar, Saroornagar, Hyderabad 500 060.
...Plaintiff(s).
And
1.Sri.M.Chandraiah, S/o Isthari, Age:45 yrs, Occ: Business, R/o H.No.1/47, Dasaripally village, Kandukur Mandal, R.R.Dist.,
2.Smt.Madhavilatha Pavuluri, W/o Ramasatish pavuluri, Age: 48 yrs, Occ: House wife, R/o H.No.3-15-Y9, Sahara Estate, mansoorabad, R.R.Dist
3.Sri.Bolumala Shyam Kuamr, S/o B.Vittal, Age53 yrs, Occ:Business, R/o H.No.6-1-842, Jagidarabada, Opp: Mahakali Temple, Khairtha bad, Hyderabad-004.
4.Sri.Gaddam Srinivasa Yadav, S/o.G.Anjaiah, age:44yrs, Occ: Business, R/o PlotNo.142, Shubo daya Colony, Kuntloor Raod, Hayathangar, R.R Dist-501505.
5. All Concern
...Defendeants

To,
All Concerned

Please Take notice that the above named plaintiffs has filed suit against the Defendants to issuance of legal heir certificate of legal heirs of Late B.KARIYANNA and if anybody having claiming rights ,they may appear before the court and the matter is posted **on 27-06-2024 at 10:30 a.m.** for your appearance and you are here by directed by the Hon'ble court to appear before the said court on the date and time mentioned above, otherwise the matter will be decided ,at material available on record , on your absence .

//BY ORDER OF THE COURT//
M/S.G.Sundara Rajan,
K.Balakrishna, Advocates,
Flat no.501, Sai Purnima Towers Apts., H.No.16-1-24/222, 223, 264, Saidabad Colony, Hyderabad-500059.

జూన్ 3 నుంచి టెన్త్ సప్లిమెంటరీ పరీక్షలు

- జిల్లా విద్యాశాఖాధికారిణి రోహిణి



నవతెలంగాణ-సిటీబ్యూరో

జూన్ 3 నుంచి 13వరకు పదవ తరగతి అడ్వాన్స్ సప్లిమెంటరీ పరీక్షలను నిర్వహిస్తున్నట్టు జిల్లా విద్యాశాఖాధికారిణి ఆర్.రోహిణి శుక్రవారం తెలిపారు. జూన్ 3న ఫస్ట్ లాంగ్వేజ్(గ్రూప్-ఏ), పార్ట్-1, పార్ట్-2 (కాంపోజిట్ కోర్స్), 5న సెకండ్ లాంగ్వేజ్, 6న ఇంగ్లీష్, 7న మ్యాథమెటిక్స్, 8న పార్ట్-1 ఫిజికల్ సైన్స్, 10న బయోలాజికల్ సైన్స్, 11న సోషల్ స్టడీస్, 12,13న ఓఎస్ఎస్‌సీ మెయిన్ లాంగ్వేజ్ పేపర్-1,2 (సంస్కృత్,అరబిక్) పరీక్షలను ఉదయం 9.30 గంటల నుంచి మధ్యాహ్నం 12.30 గంటల వరకు నిర్వహించనున్నట్టు డీఈవో వివరించారు. పరీక్షల నిర్వహణకు జిల్లావ్యాప్తంగా మొత్తం 35 పరీక్షా కేంద్రాలు ఏర్పాటు చేశామని, వీటిల్లో 12,186 మంది విద్యార్థులు పరీక్ష రాయ నున్నారని ఆమె తెలిపారు. విద్యార్థులు సకాలంలో పరీక్షా కేంద్రాలకు చేరుకోవాలని డీఈవో రోహిణి తెలిపారు.

31న మెగా జాబ్ మేళా

నవతెలంగాణ-అంబర్‌పేట

నిరుద్యోగ యువతీ యువకుల కోసం ఈ నెల 31న మెగా జాబ్ మేళా నిర్వహించనున్నారు. పరావస్తు క్రియేటివ్ ఫౌండేషన్, రాంకీ ఫౌండేషన్, లాయన్స్ క్లబ్ ఆఫ్ హైదరాబాద్(గ్రీన్ ల్యాండ్స్) సంయుక్త ఆధ్వర్యంలో జాబ్ మేళా చేపట్టనున్నట్టు సంస్థ ప్రతినిధులు హరిసందీప్, ముప్వ రాంరెడ్డి, లక్ష్మికుమారిలు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ జాబ్ మేళాలో ప్రముఖ సాఫ్ట్వేర్ కంపెనీలతో పాటు ఇతర పేరొందిన సంస్థలు పాల్గొని వివిధ రకాల ఉద్యోగులను నియమించుకొనున్నట్టు వారు వెల్లడించారు. 10వ తరగతి నుంచి బీటెక్, ఎంబీఏ అర్హత కల నిరుద్యోగ యువతీ యువకులు జాబ్ మేళాను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. 18 - 30 సంవత్సరాల వయసు వారు అర్హులన్నారు. సుమారు ఈ జాబ్ మేళాలో 25 సంస్థలు పాల్గొని 5 వేల ఉద్యోగాలను భర్తీ చేసుకుంటాయని వారు తెలిపారు. ఈ జాబ్ మేళా రాణీగంజ్ గుజరాతీ హైస్కూల్లో ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు నిర్వహించడం జరుగుతుందన్నారు. మరిన్ని వివరాలకు పరావస్తు క్రియేటివ్ ఫౌండేషన్ వెబ్‌సైట్, ఫేస్ బుక్, యూట్యూబ్‌లలో సంప్రదించాలన్నారు. అలాగే ఫోన్ - 9542433427 లలో వివరాలు తెలుసుకోవచ్చాన్నారు.

నాలా పనుల్లో నిర్లక్ష్యం

- చత్రినాక జయప్రకాష్ నగర్‌లో ఐదు నెలలు కావస్తున్నా పూర్తి కాని డ్రయినేజీ నాలా పనులు
- నత్త నడకన పనులు
- ఇబ్బందులు పడుతున్న ప్రజలు





నవతెలంగాణ-చాంద్రాయణగుట్ట

చత్రినాక జయప్రకాష్ నగర్ లోని డ్రయినేజీ నాలా పనులు మొదలుపెట్టి ఐదు నెలలు కావస్తున్న ఇప్పటివరకు పూర్తి కాలేదు. బస్తీ వాసులు తమ తమ డ్రయినేజీ కనెక్షన్లను ఐదు నెలలుగా ఎక్కడ వైపు మళ్ళించాలో తెలియక నానా ఇక్కట్లు పడుతున్నారు. అంతేకాకుండా తమ రోజువారి కార్యక్రమాలకు ఇంట్లోంచి బయటికి వెళ్లాలన్న ప్రాణ సంకటంగా మారింది. ఇంటి ముందే ఇటుకలు బండ రాళ్లు పెద్దపెద్ద గోతులు తవ్వి వదిలేశారని, మునుపటి డ్రయినేజీ లోతు 5 ఫీట్లు ఉండగా ప్రస్తుతం రెండు నుంచి మూడు ఫీట్ల పైకి కొత్త డ్రయినేజీ వేయడం. నాసిరకం పనులు చేస్తున్నారని స్థానికులు ఆరోపిస్తున్నారు. ఇలాంటి నాసిరకం పనులు చేయడం వల్ల ఈ డ్రయినేజీ ఎన్నాళ్ళు ఉంటుందో తెలియడం లేదని వాపోతున్నారు. నాలుగు నెలలుగా డ్రయినేజీ మూసివేసి ఉండడం వల్ల బస్తీ మొత్తం మురుగు దుర్గంధమైందని చెబుతున్నారు. దాంతో బస్తీవాసులు జబ్బులు రోగాల పాలవుతున్నారని, రోజువారి కార్యక్రమాల్లో భాగంగా ఆఫీసులకు పనులకు వెళ్లాలంటే వెళ్లడానికి దారి లేదని, వాహనాలపై వెళ్తుంటే అందులో పడిపోతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు.

ముఠికి కంపు తట్టుకోలేకపోతున్నాం



నేను రోజు కూలీ చేసుకుంటాను. పక్క గల్లీలోనే మా ఇల్లు ఇటు నుంచి నడుచుకుంటూ వెళ్లాలంటే ఈ మురికి కంపు తట్టుకోలేకపోతున్నాను. వారం రోజులు జ్వరం వచ్చింది. నా పిల్లలు ఇంట్లోంచి బయటికి వెళ్లాలంటే గుంతలో పడతారేమో అన్న భయంతో ఇంట్లోంచి బయటికి రానివ్వట్లేదు. ఉద యం నా పని మీద వెళ్లి సాయంత్రం వచ్చే వరకు ఇంటికి తాళం వేసుకొని వెళ్తాను. ఈ మురికి వాసన ద్వారా మా పిల్లలు జ్వరంగా బారిన పడ్డారు. పనులు జరుగుతుండడం వల్ల మా ఇంట్లో డ్రయినేజీ ఎటు పంపించాలో తెలియక రోడ్డుపై వదిలేశాం

- సాధన

శవాన్ని తీసుకెళ్లడానికి ఇబ్బంది పడ్డాం



ఐదు నెలలు గడుస్తున్నా ఇప్పటి వరకు పనులు పూర్తికాలేదు ఇంటిముందు దరిద్రం గా మారింది .మా ఇంట్లో 15రోజుల క్రితం ఓ వ్యక్తి చనిపోగా ఆ శవాన్ని బయటికి తీసుకురావాలంటే నానా తం టాలు పడాల్సి వచ్చింది. నేను ఒక జేసీబీ తీసుకొచ్చి అంత చదును చేసి చావు కార్యక్రమాలు నిర్వహించాం శవాన్ని తీసుకుపోవాలంటే లోపలికి ఎలాంటి వాహనం రావడం లేదు. పది రోజులు ఐదు రోజుల కార్యక్రమం నిర్వహిం చాలంటే ఇంటి దగ్గర చేయడానికి లేక బయట కిరాయికి ఫంక్షన్ హాల్ తీసుకొని నిర్వహించాల్సి వచ్చింది. ఇంట్లోం చి బయటికి అడుగు పెట్టాలంటే ప్రాణ సంకటంగా మారింది.

- గిరీష్ చారి

కారు బయటకు తీయ్యలేకపోతున్నాం



ఈ డ్రయినేజీ పనులు పెద్ద సమస్యగా మారింది . ఏదైనా ఫంక్షన్ కి వెళ్లాలన్న ఎండాకాలం కారు తీసుకొని బయటికి ఎక్కడికి వెళ్లాలన్నా ఎటూ పోలేకపోతున్నాం. శుభకార్యానికి వెళ్లాలన్నా హాస్పిటల్‌కు వెళ్లాలన్నా కాలినడకన వెళ్లాల్సి వస్తుంది. పేషంట్లని మోసుకొని వెళ్లాల్సి వస్తుంది. ముక్కు మూసుకుని బస్తీలో తిరగాల్సి వస్తుంది. బస్తీలో ఉన్న వాళ్ళందరూ దర్వాజాలు పెట్టుకొని బిక్కు బిక్కున కాలం గడుపుతున్నారు. ఈ పనులు ఎప్పుడు పూర్తవుతాయో ఏమో అర్థం కావడం లేదు.

- ప్రకాష్

దవఖానకు ఎత్తుకుని తీసుకుపోతున్నారు



నేను నెలకు రెండు రోజులు దవఖానకు వెళ్లాలి. నాకు బోదకాలు. నడవడానికి రాదు ఆటోలో వెళ్లేవాడిని ఇక్కడి వరకు ఆటో వచ్చి నన్ను తీసుకొని పోయేది. ఇప్పుడు మా కొడుకు నన్ను ఎత్తుకొని రోడ్డు దాకా తీసుకొని పోయి అక్కడి నుంచి దవఖానకు తీసుకొని పోతున్నాడు. నా కొడుకు ఇలా తీసుకొని పోవడం అంటే నాకు బాధేస్తుంది. నా ఇంటి ముందే పెద్ద గుంత తొవ్వారు. ఆ గొంతులో నిండా మురుగు నీరు ఉండడంతో కంపు వాసన వస్తోంది. అది తట్టుకోలేక నా బోధకాల వ్యాధి మరి ఇంకా ఎక్కువైతుంది . ఈ నాలా పనులు తొందరగా పూర్తి చేస్తే బాగుంటుంది.

- జంగయ్య

బస్తీలోని నివసిస్తున్న దీర్ఘకాలిక రోగులు తమ నెలవారి దవాఖానాకి వెళ్లాలంటే వెళ్లడానికి కారు ఉన్నా నడుచుకుంటూ వెళ్లి కిరాయి కారు తీసుకొని లేదా ఆటోలో వెళ్లాల్సి వస్తుందని వాపోతున్నారు. ఇదొక ప్రాణ సంకటంగా మారిందని, మురికి నీరు ఇండ్లల్లోకి వస్తుందని, ఇంటి దర్వాజా తీయగానే కంపు వాసన వస్తున్నదని బస్తీవాసులు చెబుతున్నారు.

13 లక్షల 50 వేల రూపాయల బడ్జెట్‌తో ప్రారంభించిన ఈ నాలా పనులను కాంట్రాక్టర్ ఎవరు తక్కువ ధరతో పని చేస్తే వాళ్లతో పని చేయించుకుంటూ ఎంత సమయం గడిచిన సరే అన్న విధంగా తనకేం పట్టిందన్నట్టుగా నెలకు ఒక గుతె దారుణ మారుస్తూ ఇష్టం వచ్చినట్టు పనులు చేస్తున్నారని బస్తీ వాసులు ఆరోపిస్తున్నారు. అంతేకాకుండా ఈ డ్రయినేజీ నాలా కనెక్షన్ చత్రినాక చౌరస్తా వద్ద మెయిన్ డ్రయినేజీకి కనెక్షన్ కలిపే దగ్గర చివరి కనెక్షన్ ఉంది. దానికి కలిపే సమయంలో వాటర్ వర్క్స్ వాళ్లు డ్రయినేజ్ కనెక్షన్ వాళ్లు కోఆర్డినేషన్ చేసుకొని ఏకకాలంలో వచ్చి పనులు పూర్తి చేయాలని అనుకుంటున్నా ఒకరికి ఒకరు సమయం కుదరక వాయిదా పడిపోతున్నాయి అని తెలుస్తోంది.

మామ గొంతు కోసిన అల్లుడు

నవతెలంగాణ-జూబ్లీహిల్స్

భార్యని ఇంటికి పంపడం లేదని కోపంతో అల్లుడు.. మామ గొంతు కోశాడు. ఈ దారుణ ఘటన మధురా నగర్ పోలీస్ స్టేషన్ పరిధి యాదగిరి నగర్ లో చోటుచేసుకుంది. పోలీసులు, కుటుంబసభ్యులు తెలిపిన వివరాలు ప్రకారం ఏపీ వెస్ట్ గోదావరికి చెందిన సుబ్రహ్మణ్యంకు హైదరాబాద్ యాదగిరి నగర్‌లో ఉంటున్న మాధవికి, మూడు నెలల క్రితం వివాహం జరిగింది. భార్యాభర్తలు వెస్ట్ గోదావరిలో నివసిస్తున్నారు. పెండ్లైన అప్పటినుండి భర్త వేధింపులు భరించలేక గత వారం క్రితం భర్తకు చెప్పకుండా భార్య వెస్ట్ గోదావరి నుండి తల్లిదండ్రుల వద్దకు వచ్చింది. విషయం తెలుసుకుని భర్త.. శుక్రవారం సాయంత్రం తన మామ రామారావు(65) ఇంటి వద్దకు వచ్చి భార్యను తనతో పంపాలని గొడవపడ్డాడు. అయితే భార్య, అత్తమామలు భార్యను అతనితో పంపించుటకు నిరాకరించారు. ఆగ్రహంతో అల్లుడు సుబ్రహ్మణ్యం తనతో తెచ్చుకున్న పదునైన ఆయుధంతో మామ గొంతు కోశాడు. దాంతో ఆయన ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు. విషయం తెలుసుకున్న మధురానగర్ పోలీసులు వెంటనే అక్కడికి చేరుకొని నిందితుని అదుపులోనికి తీసుకున్నారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

నేడు జిల్లా నెట్‌బాల్ ఎంపిక పోటీలు

నవతెలంగాణ-అంబర్‌పేట

నెట్‌బాల్ అసోసియేషన్ ఆఫ్ హైదరాబాద్ ఆధ్వర్యంలో హైదరాబాద్ జిల్లా స్థాయి సీనియర్స్ మహిళలు, పురుషుల ఎంపిక పోటీలు ఈ నెల 25వ తేదీన కాచిగూడలోని ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాల ఆవరణలో నిర్వహిస్తున్నట్టు అసోసియేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం.విఘ్నేశ్వర్ తెలిపారు. ఆసక్తి గల అభ్యర్థులు సాయంత్రం 5.30 గంటలకు ఆధార్ జిరాక్స్, 4 పాస్‌పోర్ట్ సైజు ఫోటోలతో కాచిగూడలోని ప్రభుత్వ పాఠశాల వద్దకు రావాలని సూచించారు. వివరాలకు సెల్: 9912062240లో సంప్రదించాలని కోరారు.



ఇండ్ల స్థలాల పంపిణీకి సహకారం అందించాలి

- తెలంగాణ ప్రభుత్వ పెన్షనర్ల సంఘం

నవతెలంగాణ-హిమాయత్ నగర్

రంగారెడ్డి జిల్లా, శేరిలింగంపల్లి మండలం, గోపన్ పల్లిలో ఉద్యోగులకు కేటాయించిన ఇండ్ల స్థలాల పంపిణీకి సహకారం అందించి న్యాయం చేయాలని తెలంగాణ ప్రభుత్వ పెన్షనర్ల సంఘం విజ్ఞప్తి చేసింది.ఈ మేరకు సంఘం రాష్ట్ర అధ్యక్షులు కనకం కొమరెల్లి, కార్యనిర్వాహక కార్యదర్శి జి.సూర్యకళ తదితరుల నేతృత్వంలోని ప్రతినిధి బృందం రంగారెడ్డి జిల్లా కలెక్టర్ శశాంక, అదనపు కలెక్టర్ భూపాల్ రెడ్డిలను కలిసి వినతి పత్రం అందజేశారు.ఇటీవల రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిని కలిసి ఇండ్ల స్థలాల కేటాయింపు విషయమై విన్నవించగా సమగ్ర వివరాల కోసం రంగారెడ్డి జిల్లా అధికారులను ఆదేశించారని గుర్తు చేశారు. దీని దృష్ట్యా జిల్లా కలెక్టర్, అదనపు కలెక్టర్ లను కలిసి నివేదికను రాష్ట్ర ప్రభుత్వానికి త్వరితగతిన అందించాలని విజ్ఞప్తి చేసినట్లు తెలిపారు.ఇండ్ల స్థలాల విషయంలో తమకు జరిగిన అన్యాయాన్ని వివరించినట్టు చెప్పారు.వారు సానుకూలంగా స్పందించారని వివరించారు. గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఉద్యోగులు, పెన్షనర్లకు ఇండ్ల స్థలాలు ఇవ్వగా ఇండ్లను నిర్మించుకోలేదనే నెపంతో గత బీఆర్ఎస్ ప్రభుత్వం ఇండ్ల స్థలాలు లాక్కుని తీవ్ర ద్రోహానికి పాల్పడిందని దుయ్యబట్టారు. రాష్ట్రంలో ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వం మానవతా దృక్పథంతో వ్యవహరించి తమకు ఇండ్ల స్థలాలు కేటాయిస్తుందనే ఆశాభావం వ్యక్తం చేశారు.రంగారెడ్డి జిల్లా అధికారులు నివేదిక సమర్పించిన తర్వాత మరోసారి రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిని కలుస్తామని, మంత్రి సహకారంతో ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డిని కలిసి న్యాయం చేయాలని కోరతామని తెలిపారు.ఈ కార్యక్రమంలో సంఘం ప్రతినిధులు రామనాథం చెట్టి, అబ్దుల్ సాదిక్, కమలాకర్ రావు, ఎం.స్వర్ణకుమారి, రాజేశ్వరి, జయంత్ ప్రకాశ్, జి.యాదగిరి, వై.రాంచందర్, పి.రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

'6 వేల మంది దివ్యాంగులకు ఉపాధి కల్పించిన అమెజాన్ ఇండియా'

నవతెలంగాణ-హిమాయత్ నగర్

గ్లోబల్ రిసోర్స్ సెంటర్ ద్వారా 6,000 మంది దివ్యాంగులకు గౌరవప్రదమైన ఉపాధిని అమెజాన్ ఇండియా కల్పించిందని కమ్యూనిటీ ఎంగేజ్ మెంట్ సీఎస్ఆర్ లీడ్ మనీషా పాటిల్ శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. అమెజాన్ ఇండియా తమ వార్షిక గ్లోబల్ మంత్ ఆఫ్ వాలంటీరింగ్ (జీఎంవీ)ని అంతటా నిర్వహిస్తుందన్నారు. విద్య, ఆహార భద్రత, పర్యావరణ పరిరక్షణ, మహిళా సాధికారతపై దష్టి సారించే వివిధ స్వయంసేవక కార్యకలాపాల్లో ఉద్యోగులు పాల్గొనవచ్చునన్నారు.సార్థక్ ఎడ్యుకేషన్ ట్రస్ట్ సహకారంతో అమెజాన్ ఇండియా దివ్యాంగులకు సాధికారత కల్పించేందుకు గ్లోబల్ రిసోర్స్ సెంటర్ (జీఆర్సీ)ని ప్రారంభించిందని, శిక్షణ, మార్గదర్శకత్వం, ఉద్యోగ నియామక సేవలను జీఆర్సీ అందిస్తుందన్నారు.అమెజాన్, సార్థక్ ఉమ్మడి ప్రయత్నం ఇప్పటికే 10,000 మంది దివ్యాంగులకు శిక్షణ ఇచ్చిందని, గత 6 నెలల్లో 6,000 మందికి పైగా ఉపాధి అవకాశాలను అందించిందని, సామాజిక బాధ్యత పట్ల అమెజాన్ ఇండియా నిబద్ధత గ్లోబల్ రిసోర్స్ సెంటర్ వంటి కార్యక్రమాలకు విస్తరించిందని తెలిపారు. ప్రముఖ దివ్యాంగుల హక్కుల సంస్థ సార్థక్ ఎడ్యుకేషన్ ట్రస్ట్ సహకారంతో డిసెంబర్ 2023లో ప్రారంభించిన జీఆర్సీ, భారతదేశం అంతటా దివ్యాంగులకు సాధికారత కల్పించడమే లక్ష్యంగా పెట్టుకుందని ఆయన పేర్కొన్నారు.

మురుగునీరు.. చెత్తాచెదారం.. దోమల వ్యాప్తి

- నల్లకుంట వార్డు కార్యాలయం చుట్టు పక్కల ప్రాంతాలలో పరిస్థితి
- గత వారం రోజులుగా ఇబ్బందులు
- స్పందించని అధికారులు



నవతెలంగాణ-అంబర్‌పేట

నల్లకుంట డివిజన్ వార్డు కార్యాలయం (తిలక్‌గర్ పార్కు) అశుభ్రతకు నిలయంగా మారింది. మురుగునీరు... చెత్తాచెదారం నిండిపోవడంతో అక్కడి చుట్టుపక్కల ప్రాంతాల వారు ఇబ్బందులు పడుతున్నారు. దీనికి తోడు వరదనీరు కుంటలా మారడంతో దోమల వ్యాప్తి ఎక్కువైంది. దోమలు కుట్టి చిన్నా.. పెద్దా అనారోగ్యం పాలవుతున్నారు. దీన్ని పట్టించుకునే నాథుడే కరువయ్యారని ఆ బస్తీవాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వివరాల్లోకెళితే.... నల్లకుంట వార్డు కార్యాలయాన్ని తిలక్‌గర్ పార్కులో ఏర్పాటు చేశారు. ఈ కార్యాలయం చుట్టుపక్కల కొన్ని రోజులుగా కురుస్తున్న వర్షాలకు వరద చేరింది. వరద పోవడానికి ఏర్పాటు చేసిన డ్రైనేజ్ చెత్తతో మూసుకుపోవడంతో మొత్తం వరదనీరు మురుగుగా మారింది. దుర్వాసన వెదజల్లుతుంది. నీరు నిలువ ఉండడంతో దోమలు వృద్ధి చెందాయి. చెట్టు కొమ్మలు పడడంతో రోడ్డు కూడా పూర్తిగా మూసుకు పోయింది. సంబంధిత జీహెచ్ఎంసీ అధికారులు స్పందించడం లేదని పలువురు వాపోతున్నారు. వెంటనే మురుగునీరును తొలగించాలని, దోమల నివారణ చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

ముంబాయ్ క్రైమ్ బ్రాంచ్ నుంచి మాట్లాడుతున్నాం..

- మీకు ఫెడెక్స్ నుంచి ఓ పార్సల్ వచ్చింది .. డ్రగ్స్, పాస్‌పోర్ట్‌లున్నాయ్
- సాఫ్ట్‌వేర్ ఇంజనీర్‌కు స్కైవీడియోలో బెదిరింపులు
- రూ.3.75లక్షలు దండుకున్న సైబర్ నేరస్తులు

నవతెలంగాణ-సిటీబ్యూరో

మేము ముంబాయ్ క్రైమ్ బ్రాంచ్ నుంచి మాట్లాడుతున్నామని, మీకు ఫెడెక్స్ నుంచి ఓ పార్సల్ వచ్చిందని ఓ సాఫ్ట్‌వేర్ ఇంజినీర్‌ను బెదిరించిన సైబర్ నేరస్తులు రూ.3,71,581 దండుకున్నారు. శుక్రవారం డీసీపీ కవిత తెలిపిన వివరాల ప్రకారం.. హైదరాబాద్‌కు చెందిన ఓ సాఫ్ట్‌వేర్ ఇంజనీర్‌కు ముంబాయ్ కస్టమర్ కేర్ నుంచి ఫోన్ వచ్చింది. మీ పేరుమీద ఫెడెక్స్ నుంచి పార్సల్ వచ్చుందని సైబర్ నేరస్తులు ఫోన్ చేసి చెప్పారు. ఆ పార్సల్‌ను తెరిచి చూడగా అందులో 5 పాస్‌పోర్ట్స్, మూడు క్రెడిట్ కార్డులు, ష్యూ, 200 గ్రాముల ఎండీఎంఏ డ్రగ్స్ తదితర వస్తువులున్నాయని బెదిరించారు. ఆ తర్వాత స్కైవీడి ద్వార ఫోన్ చేసిన సైబర్ నేరస్తులు తాము ముంబాయ్ క్రైమ్ బ్రాంచ్ పోలీసులమని బెదిరించారు. నీకు వచ్చిన పార్సల్‌లో నిషేధిత వస్తువులు, ఇలీగల్ వ్యవహారం ఉందని కేసు నమోదు చేసినట్టు తెలిపారు. కేసునుంచి బయట పడాలంటే విషయం ఇంట్లో సైతం చెప్పకుండా మరో చోటికి వచ్చి ఫోన్ మాట్లాడాలని ఆదేశించారు. ఇన్వెస్టిగేషన్ పేరుతో బాధితున్ని ఆందోళనకు గురిచేసిన సైబర్ నేరస్తులు అతని బ్యాంక్ ఖాతా వివరాలు, ఆర్థిక లావాదేవీల వివరాలను సేకరించారు. మహారాష్ట్ర, రాజస్థాన్, కర్నాటకతోపాటు ఇతర రాష్ట్రాలల్లో నీ ఆధార్‌కార్డు, బ్యాంక్ అకౌంట్స్‌లో ఇల్లీగల్ లావాదేవీలు జరిగాయి అని ఆందోళనకు గురిచేశారు. కేసుకాకుండా ఉండాలంటే నీ ఖాతాల్లోని డబ్బులు ఇతర బ్యాంక్ అకౌంట్స్‌కు వెంటనే ట్రాన్స్‌ఫర్ చేయాలని సూచించారు. విచారణ అనంతరం డబ్బులు తిరిగి పంపిస్తామని చెప్పడంతో రూ.3,71,581 బాధితుడు ట్రాన్స్‌ఫర్ చేశాడు. తీరా మోసపోయినట్టు గుర్తించిన బాధితుడు సైబర్‌క్రైమ్ పోలీసులకు ఫిర్యాదు చేశాడు. కేసునమోదు చేసుకున్న పోలీసులు అన్ని కోణాల్లో విచారిస్తున్నారు.

కొరియర్ మోసాల పట్ల జాగ్రత్తగా ఉండాలి: డీసీపీ

కొరియర్ మోసాల పట్ల జాగ్రత్తగా ఉండాలని డీసీపీ కవిత సూచించారు. బ్యాంక్ అధికారులు, ఇతర ప్రభుత్వ అధికారులు స్కైప్ కాల్స్ ద్వారా ఎలాంటి సంప్రదింపులు చేయరని తెలిపారు. ఫోన్‌లో ఎవరైనా ఆర్థిక లావాదేవీల విషయాన్ని ప్రస్తావనకు తీసుకొచ్చినా, బ్యాంక్ వివరాలను కోరినా వెంటనే అనుమానించాలని తెలిపారు. ఎవరైనా సైబర్ నేరాలకు గురైతే వెంటనే (సైబర్ క్రైమ్ హెల్ప్‌లైన్) 1930 లేదా సమీపంలోని పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేయాలని తెలిపారు.

నేడు అన్నమాచార్యుల 616వ జయంతి ఉత్సవాలు

నవతెలంగాణ-అంబర్‌పేట

32 వేల సంకీర్తనలు రచించిన శ్రీమాన్ తాళ్లపాక అన్నమాచార్యుల జయంతి ఉత్సవాలను ఈ నెల 25వ తేదీన ఘనంగా నిర్వహిస్తున్నట్టు శ్రీసాయి శృతి మ్యూజిక్ అకాడమి డైరెక్టర్ వసుధామూరి తెలిపారు. హైటెక్ సిటీ, మాదాపూర్‌లోని శిల్పారామంలో సాయంత్రం 5 గంటల నుండి జరిగే ఈ ఉత్సవాలకు నటుడు, మోటివేషనల్ స్పీకర్ కె.వి.ప్రదీప్, యాంకర్ సరస్వతి ప్రదీప్, డాన్సర్, నటీ ఆశ్రిత వేముగంటి నండూరి, మ్యూజిక్ డైరెక్టర్ డా.జ్యోశ్యభట్ల తదితరులు అతిథులుగా విచ్చేస్తున్నారని చెప్పారు. ఆలిండియా రేడియో, దూరదర్శన్ కళాకారుడు లక్ష్మణమూర్తి శిక్షణలో సుమారు 100 మందికి పైగా అరుదైన అన్నమయ్య కీర్తనలలో ప్రత్యేకంగా శిక్షణ పొందుతున్నారన్నారు. వంద మంది విద్యార్థులు పాటలు పాడుతుంటే శాలిని అమరనేని, కనకహర్షిణి కూచిపూడి నృత్యరూపకం ఉంటుందని ఈవెంట్ మేనేజర్లు నందిని, యామినిలు ఒక ప్రకటనలో తెలిపారు. ఇతర వివరాలకు సెల్: 8374927736లో సంప్రదించాలని కోరారు.

విద్యార్థి నాయకులపై పూసపల్లి కుట్ర కేసును ఎత్తివేయాలి

- తెలంగాణ పౌర హక్కుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం నారాయణ రావు



నవతెలంగాణ - ముషీరాబాద్

వరంగల్ జిల్లా విద్యార్థి నాయకులు బి.శివ, ఇతర విద్యార్థి నాయకులపై పూసపల్లి పల్లి కుట్ర కేసు ఎత్తివేయాలని తెలంగాణ పౌర హక్కుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం నారాయణ రావు డిమాండ్ చేశారు. పీడీఎస్‌యూ రాష్ట్ర కార్యవర్గం ఆధ్వర్యంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఏ.సాంబశివరావు అధ్యక్షతన బాగ్ లింగం పల్లి సుందరయ్య విజ్ఞాన కేంద్రంలోని షోయబ్ హాల్లో జరిగిన రాష్ట్రస్థాయి విద్యార్థి సంఘాల రౌండ్ టేబుల్ సమావేశానికి నారాయణ రావు హాజరై మాట్లాడారు. కుట్రపూరితంగా గత ఫిబ్రవరి నెలలో ప్రజా సంఘాల నాయకులపై బనాయిం చిన పూసపల్లి కుట్ర కేసు లో ఈనెల మే 18వ తేదీన విద్యార్థి నాయకుల పేర్లను అక్రమంగా చేర్చి ప్రభుత్వాన్ని కూలదోయాలానే కుట్ర చేస్తున్నట్టుగా అభియోగాలు మోపడం వెనుక విద్యార్థి ఉద్యమాలను అణిచేయాలనే ఉద్దేశం, ప్రశ్నించే గొంతుకలను నొక్కే ప్రయత్నంలో భాగమేనని అన్నారు. తెలంగాణ సాధన ఉద్యమంలో, ప్రజాస్వామ్య బద్దంగా బహిరంగంగా దళిత, గిరిజన వెనుకబడిన, పేద మైనారిటీ విద్యార్థుల పక్షాన నిస్వార్థంగా గత 50 ఏండ్లుగా పోరాడుతున్న పీడీఎస్‌యూ విద్యార్థి సంఘ నాయకులపై ప్రభుత్వాన్ని కూలదోయాలని కుట్రలు చేస్తున్నట్టు అభియోగాలు మోపడం దుర్మార్గమైన విషయమన్నారు. గత పాలకుల మాదిరిగానే తెలంగాణ విద్యార్థి వేదిక, డెమొక్రటిక్ స్టూడెంట్స్ యూనియన్ వంటి విద్యార్థి సంఘాలపై క్రూర నిర్బంధాన్ని మోపినట్టుగానే పదేండ్ల తర్వాత అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ నేడు నిరంకుశ, నియంతత్వ పాలనను కొనసాగిస్తున్నదని ఆరోపించారు. దీనిని ప్రజలు ప్రజాస్వామిక వాదులు, సంస్థలు మేధావులు, విద్యార్థి సంఘాలు ఖండించాలని పిలుపునిచ్చారు. పీడీఎస్‌యూ జాతీయ కన్వీనర్ ఎం. రామకష్ణ మాట్లాడుతూ విద్యాసంస్థల్లో మౌలిక వసతుల కల్పన కోసం బోధనా సిబ్బందిని నియమించాలని కోరారు. విద్యార్థి సంఘాల పై కుట్ర కేసులు బనాయించే అంతటి అవసరం కాంగ్రెస్ ప్రభుత్వానికి ఏమొచ్చిందని ప్రశ్నించారు. సమాజంలో అంతరాల సమాజం పోవాలని సమసమాజం రావాలని అందుకు శాస్త్రీయ విద్యా విధానం కావాలని పోరాడుతున్న సంస్థ పీడీఎస్‌యూ అని తెలిపారు.కాంగ్రెస్ అప్రజాస్వామిక పాలనకు వ్యతిరేకంగా విద్యార్థి సంఘాలు ప్రజా సంఘాలతో కలిసి ఐక్య ఉద్యమాలను బలోపేతం చేయాల్సిన అవసరం ఉందన్నారు. ఈ సమస్యపై రాష్ట్రవ్యాప్తంగా రౌండ్ టేబుల్ సమావేశాలు నిర్వహించాలని, రాష్ట్ర సీఎంకు పోస్టు కార్డులు, యూనివర్సిటీలో సంతకాల సేకరణ కార్యక్రమాలు నిర్వహించాలని రౌండ్ టేబుల్ సమావేశం తీర్మానించిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో డీవైఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి కోట రమేష్, ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు రహమాన్, ఎస్ఎఫ్ఐ రాష్ట్ర ఉపాధ్యక్షులు రజని కుమార్, యుఎస్ఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షులు తిరుపతి, ఎస్ఎఫ్ఐ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు మమత, రిటైర్డ్ టీచర్ అరుణ్ కుమార్, పీడీఎస్‌యూ రాష్ట్ర అధ్యక్షులు ఎం.వెంకటరెడ్డి, రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఏ సతీష్, రాష్ట్ర సహాయ కార్యదర్శి రత్నం రమేష్, రాష్ట్ర నాయకులు ధరణి, గణేష్, రంజిత్ ఓయూ అధ్యక్షులు సుమన్, కేయూ కార్యదర్శి మహేష్ పాల్గొన్నారు.

నర్సరీ నుంచే 'పర్యావరణ పాఠాలు ప్రవేశపెట్టాలి



నవతెలంగాణ-హిమాయత్ నగర్

రాబోయే విద్యా సంవత్సరంలో నర్సరీ నుంచి విద్యా ర్థులకు 'పర్యావరణ పాఠాలకు' శ్రీకారం చుట్టాలని ఎన్విరా న్మెంట్ ప్రొటెక్షన్ డెవలప్మెంట్ కౌన్సిల్ అధ్యక్షులు ఎస్.సి. హెచ్ రంగయ్య శుక్రవారం ఒక ప్రకటనలో రాష్ట్ర ప్రభు త్వానికి విజ్ఞప్తి చేశారు.నేటి విద్యా వ్యవస్థ మనిషికి వ్యాపార దృక్పథాన్ని అలవర్చి, యాంత్రిక జీవన విధానంతో ముం దుకు సాగుతూ సామాజిక-పర్యావరణ భావజాల రహితం చేసిందని ఆవేదన వ్యక్తం చేశారు.ఈ కారణంగానే నేడు ప్రకృతి పరిరక్షణ అటకెక్కి, సమాజంలో అనేక వాతావరణ సమస్యలు రాజ్యమేలుతున్నాయన్నారు.మానవ అనారోగ్యం, కలుషిత వాతావరణం, భూమి వేడెక్కడం ఇవన్నీ పర్యావ రణం పట్ల మానవ నిర్లక్ష్యానికి నిదర్శనాలేనన్నారు.ఈ సమస్య నుంచి మానవ సమాజం బయట పడాలంటే చిన్న తనం నుంచే విద్యార్థులకు పర్యావరణాన్ని సబ్జెక్ట్ గా అందిం చి వారిలో పర్యావరణ భావజాలాన్ని పెంపొందించాలని ఆయన కోరారు.భావితరాలను రక్షించుకోవాలంటే ఇంతకు మించిన మార్గం మరొకటి లేదన్నారు.అంతేగాక ప్రకృతిపై ప్రత్యేకంగా క్విజ్ పోటీలు పెట్టి ఆయా విద్యార్థులకు అదనపు మార్కులు కేటాయించి పర్యావరణంపై మరింత శ్రద్ధ పెరిగేలా చర్యలు తీసుకోవాలని కోరారు.అతికొద్ది రోజుల్లో పాఠశాలలు పునఃప్రారంభం కానున్న నేపథ్యంలో ప్రభుత్వం దీనిపై దృష్టి సారించి యుద్ధప్రాతిపధికన చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు.



డాక్టర్ సృజనను సన్మానించిన సేవా యూత్ అసోసియేషన్ ప్రతినిధులు

నవతెలంగాణ-అంబర్‌పేట

మధుమేహ వ్యాధి నిపుణురాలు డాక్టర్ సృజన ను సేవ యూత్ అసోసియేషన్ ప్రతినిధులు శుక్రవారం సన్మానించారు. ఈ మేరకు అసోసియేషన్ అధ్యక్షుడు రచ్చ శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఆధ్యాత్మిక గురువు చందర్ పాల్ బాబా దంపతులు, నిఖిల్ తదితరులు పాల్గొని సన్మానించారు. పలుచోట్ల హెల్త్ క్యాంపులు నిర్వహిస్తున్నందుకు ఈ సన్మానం చేసినట్లు ప్రతినిధులు తెలిపారు.

చెడు కొవ్వుకు చెక్..

ఈ మధ్య చాలా మందిని వేధిస్తున్న సమస్య హై కొలెస్ట్రరాల్. మారిన జీవన విధానం, ఆహారపు అలవాట్లే ఇందుకు కారణమని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. అధిక కొలెస్ట్రాల్ కారణంగా గుండె జబ్బుల బారినపడే ప్రమాదముంది. కొలెస్టరాల్ తగ్గడానికి కొన్ని రకాల గింజలు మేలు చేస్తాయి. వాటిలో ఫైబర్‌తోపాటు మన శరీరానికి అవసరమయ్యే ఎన్నో పోషకాలు ఉంటాయి. ఆ



గింజలను ఆహారంగా తీసుకోవడంవల్ల కొవ్వు సమస్య నుంచి బయటపడొచ్చని నిపుణులు చెబుతున్నారు. మరి ఆ గింజలు ఏమిటో తెలుసుకుందాం..

- అవిసె గింజలు గుండె ఆరోగ్యానికి చాలా ఉపయుక్తం. వీటినే లీన్ సీడ్స్ అని కూడా అంటారు. ఈ గింజల్లో ఒమెగా-3 ఫ్యాటీ యాసిడ్స్ ఎక్కువగా ఉంటాయి. గుండె ఆరోగ్యాన్ని మెరుగుపరచడంలో ఇవి తోడ్పడుతాయి.
- కొలెస్ట్రాల్ సమస్యను తగ్గించడంలో చియా విత్తనాలు కూడా దోహదపడతాయి. వీటిలో కూడా ఒమెగా-3 ఫ్యాటీ యాసిడ్స్, యాంటీ ఆక్సిడెంట్స్ పుష్కలంగా ఉంటాయి. చెడుకొలెస్ట్రాల్‌ను తగ్గించి గుండె ఆరోగ్యాన్ని మెరుగుపరచడంలో ఇవి దోహదపడతాయి.
- అదేవిధంగా జనపనార విత్తనాలను తీసుకోవడంవల్ల కూడా మంచి ఫలితం ఉంటుంది. వీటిలో ప్రోటీన్‌తో పాటు గామా లినోలెనిక్ యాసిడ్ ఉంటుంది. కొలెస్టరాల్‌ను తగ్గించి గుండె ఆరోగ్యాన్ని మెరుగుపరచడంలో ఇవి చక్కగా పనిచేస్తాయి.
- గుమ్మడి గింజలు కూడా కొవ్వును తగ్గించడంలో బాగా పనిచేస్తాయి. ఈ గింజలల్లో ఒమెగా-6 ఫ్యాటీ యాసిడ్స్, మోనో శాచురేటెడ్ కొవ్వులు ఉంటాయి.
- నువ్వులకు కూడా కొవ్వును తగ్గించే గుణం ఉంది. వీటిలో యాంటీ ఇన్ ఫ్లామేటరీ లక్షణాలు పుష్కలంగా ఉంటాయి. కడుపులో మంటను తగ్గించడంలో, కొవ్వును కరిగించడంలో ఇవి సాయపడతాయి.
- రక్తంలో కొవ్వు సమస్యతో బాధపడేవారు పొద్దుతిరుగుడు గింజలను తీసుకోవడంవల్ల కూడా మంచి ఫలితం ఉంటుంది. వీటిలో విటమిన్ 'ఇ' తోపాటు మోనో శాచురేటెడ్ కొవ్వులు ఉంటాయి. గుండె జబ్బుల ప్రమాదాన్ని తగ్గించడంలో ఇవి సాయపడుతాయి. నల్ల నువ్వులను తీసుకోవడం వల్ల కూడా చెడు కొవ్వు తగ్గుతుంది. వీటితో రోగనిరోధక శక్తి పెరగడంతో పాటు క్యాన్సర్ ముప్పు కూడా తగ్గుతుంది.

నేటి సమాజంలో డబ్బు కోసం మనుషులు ఎంతకైనా దిగజారుతున్నారు. కొందరు డబ్బు కోసం హత్యలు చేస్తుంటే మరికొందరు భార్యల జీవితాలనే ఫణంగా పెడుతున్నారు. అలాంటి వారు భార్యంటే తమకు ఇష్టమైనట్టు వాడుకునే వస్తువు అనుకుంటున్నారు. తమ చెప్పుచేతల్లో ఉండే కీలుబొమ్మనుకుంటున్నారు. ఓ వ్యక్తి డబ్బు కోసం స్నేహితుడిని భార్యపై ఉసికొల్పాడు. చివరకు భార్య వ్యతిరేకించే సరికి ఆమే వ్యక్తిత్వం లేనిదని సమాజానికి చూపించాడు. ఇలాంటి సమస్యతోనే తనకు న్యాయం చేయమంటూ ఐద్వా అదాలత్‌కు వచ్చింది శ్రీలత. ఆమె సమస్య ఎలా పరిష్కారమయిందో మీరే చదవండి...




డబ్బు కోసం దిగజారి...

ఐద్వా అదాలత్
సెల్: 9490098024

శ్రీలతకు 42 ఏండ్లు ఉంటాయి. ఇద్దరు ఆడపిల్లలు ఉన్నారు. ఒక అమ్మాయి ఇంటర్, మరో అమ్మాయి డిగ్రీ చదువుతోంది. భర్త రాజు చిన్న ఉద్యోగం చేస్తున్నాడు. శ్రీలత కూడా ఉద్యోగం చేస్తోంది. రాజుకు బాగా అప్పులు చేయడం, మద్యం తాగడం వ్యసనంగా మారిపోయింది. శ్రీలతకు నా అనేవారు ఎవరూ లేరు. తల్లిదండ్రులు, అన్నదమ్ములు, అక్కచెల్లెళ్ల అంటూ ఎవరూ లేరు. పిల్లలు, ఉద్యోగం ఇదే ఆమె ప్రపంచం. రాజు తల్లిదండ్రులు ఉన్నా వీరి గురించి అసలు పట్టించుకోరు. ఎప్పుడైనా వీళ్ళ ఇంటికి వచ్చినా శ్రీలతదే తప్పు అన్నట్టు తిట్టి పోతారు. రాజు ఇంటి ఖర్చులకు డబ్బు ఇవ్వడు. కుటుంబ భారం మొత్తం శ్రీలతనే భరిస్తుంది.

ఇది ఇలా ఉండగా రాజు స్నేహితుడు రమేష్ అప్పుడప్పుడు వీరి ఇంటికి వచ్చివెళ్ళేవాడు. అతను ఆర్థికంగా కొంచెం స్థిరంగా ఉన్నవాడు. రాజుకు ఎప్పుడు డబ్బు అవసరం అయినా అతని దగ్గరే తీసుకునేవాడు. రమేష్‌కు శ్రీలత అంటే ఇష్టం. ఆమెను ప్రేమించడం మొదలుపెట్టాడు. ఆ విషయం రాజుకు తెలిసింది. దానితో శ్రీలతను బలవంతంగా రమేష్‌తో మాట్లాడమని చెప్పేవాడు. దానికి ఆమె ఒప్పుకోక పోయే సరికి శ్రీలతకు తెలియకుండా ఆమె ఫోన్ తీసుకొని రమేష్‌కు మెసేజ్లు పంపించేవాడు. దానికి బదులుగా రమేష్ నుండి డబ్బులు తీసుకునేవాడు. ఏదైనా రహస్యంగా ఎన్ని రోజులు జరుగుతుంది. తనకు తెలియకుండా భర్త పంపుతున్న మెసేజ్‌లు ఒకరోజు చూసింది. 'నాకు తెలియకుండా ఇలాంటి మెసేజ్‌లు రమేష్‌కు ఎందుకు పంపిస్తున్నావు' అంటూ భర్తను నిలదీసింది.

'నాకు డబ్బులు కావాలి. నువ్వు ఇవ్వవు కాబట్టి నేను ఇలా తీసుకుంటున్నాను. నీకు ఎలాగో తెలిసిపోయింది కాబట్టి ఇక నుంచి నీవే మెసేజ్‌లు, ఫొటోలు పెట్టి డబ్బులు తీసుకొని నాకు ఇవ్వు, లేకపోతే అందరి ముందు నీకు రమేష్‌తో సంబంధం ఉందని చెప్తాను' అంటూ బలవంతంగా రమేష్‌తో మాట్లాడేలా చేశాడు. అలా శ్రీలత అతనికి దగ్గరయింది. రమేష్ చూపించే ప్రేమకు మురిసిపోయింది. అతనితో శారీరక సంబంధం పెట్టుకునే వరకు వెళ్ళింది. కొంత కాలానికి 'నేను చేసేది తప్పు, నేను ఇలా చేస్తే రేపు నా పిల్లలపై దీని ప్రభావం పడుతుంది' అనుకొని ఆ ఊబిలో నుండి బయటపడాలనుకుంది. కానీ భర్త ఆమె ప్రయత్నాలకు అడ్డుపడేవాడు.



> 'నాకు డబ్బులు కావాలి. నువ్వు ఇవ్వవు కాబట్టి నేను ఇలా తీసుకుంటున్నాను. నీకు ఎలాగో తెలిసిపోయింది కాబట్టి ఇక నుంచి నీవే మెసేజ్‌లు, ఫొటోలు పెట్టి డబ్బులు తీసుకొని నాకు ఇవ్వు, లేకపోతే అందరి ముందు నీకు రమేష్‌తో సంబంధం ఉందని చెప్తాను'

ఇక భరించలేక శ్రీలత భర్తపై పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేసింది. దాంతో రాజు ఆమెను విపరీతంగ కొట్టాడు. పోలీసులకు విషయం చెబితే 'శ్రీలత వేరే వ్యక్తితో సంబంధం పెట్టుకుంది. అందుకే ఆమెను కొట్టాను' అని చెప్పాడు. ఊళ్ళో కూడా పెద్దమనుషుల్లో పంచాయితీ పెడితే ఇదే విషయం చెప్పాడు. దాంతో అందరూ ఆమెను అసహ్యించుకోవడం మొదలుపెట్టారు. ఒక్కరు కూడా ఆమె గురించి ఆలోచించలేదు. పైగా 'వేరే వ్యక్తితో సంబంధం పెట్టుకుంటే ఇలాగే జరుగుతుంది. రాజు మంచిపనే చేశాడు' అన్నారు. ఇలాంటి పరిస్థితుల్లో తనకు న్యాయం చేయమంటూ శ్రీలత ఐద్వా లీగల్‌సెల్‌కు వచ్చింది.

మేము రాజును, రమేష్‌ను పిలిచి మాట్లాడాము. రమేష్‌కు శ్రీలత అంటే ప్రేమ, అభిమానం ఉన్నాయి. ఆమె రాజును వదిలి పెట్టి వస్తే పెండ్లి చేసుకోవడానికి సిద్ధంగా ఉన్నాడు. కానీ శ్రీలతకు అలాంటి ఉద్దేశం లేదు. అతనికి దూరంగా ఉంటాననంటుంది. రాజు మాత్రం మా దగ్గరకు వచ్చిన తర్వాత కూడా తప్పు మొత్తం తన భార్యదే అని చెప్పే ప్రయత్నం చేశాడు. 'పరాయి పగాడితో సంబంధం పెట్టుకున్న ఆమెను మీరు క్షమిస్తారేమో కానీ నేను క్షమించను. ఏ భర్త అయినా ఇలాంటి భార్యను అంగీకరిస్తాడా? నేను మాత్రం ఎలా ఒప్పుకుంటాను' అన్నాడు.



> అతనితో శారీరక సంబంధం కూడా పెట్టుకున్నాను. ఇది నేను చేసిన పెద్ద తప్పు. ఇప్పుడు నా పిల్లల కోసం దీని నుండి నేను బయటపడాలను కుంటున్నాను. కానీ రాజు దీనికి ఒప్పుకోవడం లేదు. పైగా తప్పంతా నాదే అన్నట్టు అందరికీ ప్రచారం చేస్తున్నాడు. నన్నే దోషిగా నిలబెట్టాడు. ఈ హింసను నేను భరించలేను. నాకు న్యాయం

"ఆమె ఆ తప్పు చేయడానికి కారణం నువ్వే" అని మేము గట్టిగా మాట్లాడేసరికి రాజు డబ్బు కోసమే ఇలా చేశానని తన తప్పు ఒప్పుకున్నాడు. శ్రీలత 'నేను చేసింది కూడా తప్పే మేడమ్. రాజు నన్ను బలవంతం పెట్టి, బ్లాక్ మెయిల్ చేసే సరికి నేను కూడా అతనితో మాట్లాడటానికి ఒప్పుకున్నాను. అంతే కాకుండా అతనితో శారీరక సంబంధం కూడా పెట్టుకున్నాను. ఇది నేను చేసిన పెద్ద తప్పు. ఇప్పుడు నా పిల్లల కోసం దీని నుండి బయటపడాలనుకుంటున్నాను. కానీ రాజు దీనికి ఒప్పుకోవడం లేదు. పైగా తప్పంతా నాదే అన్నట్టు అందరికీ ప్రచారం చేస్తున్నాడు. నన్నే దోషిగా నిలబెట్టాడు. ఈ హింసను నేను భరించలేను. నాకు న్యాయం చేయండి' అంటూ కన్నీళ్లు పెట్టుకుంది.

దాంతో మేము రాజుతో 'నీకు ఇష్టం లేకపోతే శ్రీలతను వదిలి వెళ్ళిపో. అంతే కానీ ఆమెను కొట్టడం, హింసించడం వంటివి చేశావంటే పరిస్థితి మరోలా ఉంటుంది' అంటే అతను మాత్రం దానికి ఒప్పుకోలేదు. 'ఆమె నేను చెప్పినట్టు చేయాల్సిందే. రమేష్‌తో సంబంధం పెట్టుకుంటే అతని ఆస్తి మొత్తం మాకు వస్తుంది. నా అప్పులన్నీ తీరి పోయి జీవితాంతం నేను కూర్చొని తినొచ్చు. ఇప్పుడు ఆ పరిస్థితి లేకుండా చేసింది. తను నా మాట వినే వరకు ఇలాగే హింసిస్తాను' అన్నాడు. దాంతో శ్రీలత 'ఇలాంటి వ్యక్తితో ఇక నేను ఉండలేను మేడమ్. మీరే ఎలాగైనా అతని బారి నుండి నన్ను రక్షించండి' అంటూ వేడుకుంది. దాంతో ఓ లాయర్‌ను మాట్లాడి అతని నుండి శ్రీలకు విడాకులు ఇప్పించాము. ఇప్పుడు ఆమె ఉద్యోగం చేసుకుంటూ తన ఇద్దరు పిల్లలతో ప్రశాంతంగా ఉంటుంది.

- వై వరలక్ష్మి
9948794051

శ్రీశైలం-హైదరాబాద్ జాతీయ రహదారి రక్తసిక్తం

- ఆర్టీసీ బస్సు, కారు ఢీకొని ముగ్గురు మృతి
- ఆమనగల్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఘటన
- మృతులంతా హైదరాబాద్ వాసులే



నవతెలంగాణ-ఆమనగల్

రంగారెడ్డి జిల్లా ఆమనగల్ పోలీస్‌స్టేషన్ పరిధిలో శుక్రవారం ఉదయం జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంతో శ్రీశైలం-హైదరాబాద్ జాతీయ రహదారి రక్తసిక్తంగా మారింది. ఆర్టీసీ బస్సు, కారు ఢీకొన్న ఘటనలో కారులో ఉన్న ముగ్గురు ఘటనా స్థలంలోనే మృతి చెందారు. ఎదురెదురుగా అతి వేగంగా వస్తూ రెండు వాహనాలు ఢీకొనడంతో ప్రమాద తీవ్రతకు బస్సు ముందు భాగం పూర్తిగా ధ్వంసం అవ్వగా దాని కిందికి చొచ్చుకెళ్ళిన కారు నుజ్జునుజ్జుగా మారింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. హైదరాబాద్‌లోని కర్మన్‌ఘాట్‌కు చెందిన బందరి శివకృష్ణ వరప్రసాద్‌గౌడ్ (30), నల్లగొండ జిల్లా నాంపల్లి రాందాస్ తండాకు చెందిన మెఘావత్ నిఖిల్ (26), సాగర్‌రింగ్ రోడ్డు భైరామల్‌గూడకు చెందిన బొర్ర మణిదీప్ (25) తమ సొంత పని నిమిత్తం కారులో గురువారం కల్వకుర్తికి వచ్చారు. శుక్రవారం తెల్లవారుజామున తిరిగి హైదరాబాద్‌కు వెళ్తుండగా వారి కారును ఆమనగల్ మండలంలోని రాంనుంతల గేట్ సమీపంలో శ్రీశైలం-హైదరాబాద్ జాతీయ రహదారిపై హైదరాబాద్ నుంచి శ్రీశైలం వెళ్తున్న ఆర్టీసీ బస్సు ఢీకొన్నది. ఈ ప్రమాదంలో కారులో ఉన్న ముగ్గురూ అక్కడికక్కడే మృతిచెందారు. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని పరిశీలించారు. జేసీబీ సహాయంతో ఎంతో శ్రమించి కారులో ఇరుక్కున్న మృతదేహాలను బయటకు తీశారు. మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం కల్వకుర్తి ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. మృతుల కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు పోలీసులు తెలిపారు.

ఏసీపీ ఉమామహేశ్వర్‌రావు పోలీసు కస్టడీపై తీర్పు వాయిదా

నవతెలంగాణ-ప్రత్యేక ప్రతినిధి

అవినీతి అక్రమాలకు పాల్పడి, ఆదాయానికి మించి ఆస్తులు సంపాదించిన సీసీఎస్ ఏసీపీ ఉమామహేశ్వర్‌రావును పోలీసు కస్టడీకి ఇవ్వటానికి తన తీర్పును ఏసీబీ ప్రత్యేక కోర్టు సోమవారానికి వాయిదా వేసింది. ఆదాయానికి మించి ఆస్తులు సంపాదించిన ఆరోపణలపై ఉమామహేశ్వర్‌రావు ఆస్తులపై రాష్ట్ర ఏసీబీ అధికారులు రెండ్రోజుల క్రితం దాడులు నిర్వహించిన విషయం తెలిసిందే. ఈ దాడుల్లో దాదాపు నాలుగు కోట్లకుపైగా అక్రమాస్తులను ఉమామహేశ్వర్‌రావు కలిగి ఉన్నట్టు ఏసీబీ విచారణలో తేలింది. దీంతో, ఆయనను అరెస్ట్ చేసి కోర్టు ఆదేశాల మేరకు జ్యుడీషియల్ రిమాండ్‌కు తరలించారు. అయితే, ఉమా మహేశ్వర్‌రావు అక్రమాస్తులకు సంబంధించి మరింత లోతుగా విచారణ జరపాల్సి ఉన్నదనీ, అందుకు నిందితుడిని విచారించటానికి 8 రోజుల పాటు తమ కస్టడీకి ఇవ్వాలని ఏసీబీ అధికారులు కోర్టును అభ్యర్థించారు. దానిపై శుక్ర వారం ఇరు పక్షాల తరఫున వాదనలను విన్న న్యాయమూర్తి తన తీర్పును సోమవారం ప్రకటిస్తామని విచారణను వాయిదా వేశారు.

సాగుకు సన్నద్ధం

(మొదటిపేజీ తరువాయి)

ఎరువుల కొరత లేకుండా చూడాలని ఆదేశించారు.

ఈ వానాకాలంలో విత్తనాలు, ఎరువుల అంచనా ఇదీ..

ప్రస్తుతం వానాకాలంలో సాగయ్యే పంటలకు అవసరమైన విత్తనాలు సరిపడా అందుబాటులో ఉన్నట్టు అధికారులు చెబుతున్నారు. రాష్ట్రవ్యాప్తంగా వరికి 16.50 లక్షల క్వింటాళ్లు, పత్తికి 54 వేల క్వింటాళ్లు, మొక్కజొన్నకు 48 వేల క్వింటాళ్ల విత్తనాలు అవసరం. వరి విత్తనాలకు లోటు లేదని వ్యవసాయశాఖ చెబుతోంది. కరీంనగర్ జిల్లాలో 2,74,500 ఎకరాల్లో సాగవనున్న వరి కోసం 68,625 క్వింటాళ్లు, 48వేల ఎకరాల్లో సాగవనున్న పత్తి పంట కోసం లక్షా 20వేల పత్తి విత్తన ప్యాకెట్లు అవసరం పడతాయని అధికారులు చెబుతున్నారు. మిగతా పంటల విషయానికొస్తే పల్లి 120 క్వింటాళ్లు, మొక్కజొన్న 360క్వింటాళ్లు, కందులు 60క్వింటాళ్లు, పెసర 44క్వింటాళ్లు ఇలా అన్ని రకాల పంటల సాగు కోసం ఆయా విత్తనాలు 69,211 క్వింటాళ్లు అవసరం పడనున్నాయి.

యూరియా, డీఏపీ, ఎంఓపీ, కాంప్లెక్స్ ఎరువులు, ఎస్ఎస్‌పీ విషయానికొస్తే.. ఈ సీజన్‌కు రాష్ట్రవ్యాప్తంగా యూరియా 10.42 లక్షల టన్నులు, డీఏపీ 2.41 లక్షల టన్నులు, కాంప్లెక్స్ 8.20 లక్షల టన్నులు, ఎంవోపి 0.38 లక్షల టన్నులు, ఎస్ఎస్‌పీ 0.33 లక్షల టన్నులు అవసరమని వ్యవసాయశాఖ గుర్తించింది. ఇందులో ఇప్పటికే మొత్తంగా 11.24 టన్నుల మేరకు ప్రారంభ నిల్వలు ఉన్నాయని తెలిపింది. 6.25 లక్షల టన్నుల యూరియా నిల్వ ఉందని అధికారులు తెలిపారు. ఏప్రిల్ మాసం నుంచి సెప్టెంబర్ మధ్య సాగు కాలంలో రైతులు వినియోగించనున్నారు. ఈ లెక్కన ఆర్నెళ్లలో ఒక్కో నెలలో ఏమేరకు ఆయా ఎరువులు అవసరమవుతాయో కూడా అధికారులు లెక్కలు తీశారు. మొత్తంగా కరీంనగర్‌లో ఈ ఆర్నెళ్ల పంట కాలంలో వినియోగించే యూరియా 44,353, డీఏపీ 6,559, ఎన్‌పీకే 20,765, ఎమ్ఓపీ 6,433 మెట్రిక్ టన్నులు అవసరం కానున్నాయని అధికారులు తెలిపారు.



రైతులకు అందుబాటులో ఏఈఓలు
శ్రీనివాస్, కరీంనగర్ జిల్లా వ్యవసాయాధికారి

గతేడాది కంటే ఈ వానాకాలంలో పంటల సాగు ఎక్కువ ఉంటుందని అంచనా. గత వానాకాలంలో అన్ని పంటలు కలిపి 3,42,919 ఎకరాలు కాగా ఈ వానాకాలంలో 3,45,070 ఎకరాల్లో సాగు ఉండొచ్చని అంచనా. రైతులకు ఎప్పటికప్పుడూ సలహాలు, సూచనలు ఇచ్చేందుకు వ్యవసాయ శాఖ విస్తరణ అధికారులు (ఏఈఓ) అందుబాటులో ఉంటారు. సేంద్రీయ ఎరువుల వాడకంపైనే ప్రత్యేక దృష్టి సారించాలి. రసాయన ఎరువుల వాడకాన్ని వీలైనంతగా తగ్గించాలి. చీడపీడలు, తెగుళ్ల ఆశించినప్పుడు అధికారుల సూచనలు తప్పనిసరిగా తీసుకోవాలి.

వీఐటీ ఏపీ ప్రాంగణంలో ఏడో వర్సిటీ దినోత్సవం

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

వెల్లూర్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ (వీఐటీ) ఏపీ ప్రాంగణంలో శుక్రవారం ఏడో విశ్వవిద్యాలయ దినోత్సవం ఘనంగా నిర్వమించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సుప్రీంకోర్టు న్యాయమూర్తి జస్టిస్ సీటీ రవికుమార్, గౌరవ అతిథిగా మైక్రోసాఫ్ట్ బెంగుళూరు డాటా ప్లాట్‌ఫామ్స్ డైరెక్టర్ అమిత్ చౌదరి, వీఐటీ చాన్సలర్, వ్యవస్థాపకులు జి విశ్వనాథన్, వీఐటీ ఏపీ వీసీ ఎస్‌వీ కోటారెడ్డి, రిజిస్ట్రార్ జగదీశ్ చంద్ర ముదిగంటి, స్టూడెంట్ వెల్ఫేర్ డిప్యూటీ డైరెక్టర్ ఖదీర్‌పాషా తదితరులు పాల్గొన్నారు.

తమ ఎల్పీనేతపై కేసులు పెట్టడాన్ని ఖండిస్తున్నాం : బీజేపీ ఎమ్మెల్యేలు

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

రాష్ట్ర ప్రభుత్వం అవినీతి, అక్రమాలను ప్రశ్నిస్తున్న తమ పార్టీ శాసనసభాపక్ష నేతపై కేసులు పెట్టడాన్ని బీజేపీ ఎమ్మెల్యేలు పాయల్ శంకర్, రామారావు పటేల్, పాల్వాయి హరీశ్‌బాబు, ధన్‌పాల్ సూర్యనారాయణ ఖండించారు. ఈ మేరకు శుక్రవారం వారు ఒక ప్రకటన విడుదల చేశారు. ఆధారాలతో సహా అవినీతి, అక్రమాలను బయపెడితే సమాధానం చెప్పకుండా సంబంధిత శాఖ మంత్రి ముఖం చాటేశారని విమర్శించారు. కేసులకు తాము భయపడబోమని తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం, ప్రభుత్వ విధానాలను ఎండగట్టడం కోసం జైలుకెళ్లడానికైనా సిద్ధమేనని స్పష్టం చేశారు.

టెట్‌కు 81.29 శాతం హాజరు

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రాష్ట్రంలో ఉపాధ్యాయ అర్హత పరీక్ష (టెట్) రాతపరీక్షలు ఆన్‌లైన్‌లో కంప్యూటర్ ఆధారిత పరీక్ష (సీబీటీ) విధానంలో ఈనెల 20న ప్రారంభమయ్యాయి. ఈ మేరకు ఎస్సీఈఆర్టీ డైరెక్టర్, టెట్ కన్వీనర్ ఎం రాధారెడ్డి శుక్రవారం ఒక ప్రకటన విడుదల చేశారు. పేపర్-2 (సోషల్ స్టడీస్) అభ్యర్థులకు పరీక్ష నిర్వహించామని తెలిపారు. 28,335 మంది దరఖాస్తు చేయగా, 23,035 (81.29 శాతం) మంది పరీక్షకు హాజరయ్యారని పేర్కొన్నారు. 5,300 మంది (18.71 శాతం) మంది పరీక్షకు హాజరు కాలేదని వివరించారు.

కోర్టు ధిక్కరణ కేసులో నిర్మల్ కలెక్టర్‌కు ఊరట

నవతెలంగాణ-హైదరాబాద్‌బ్యూరో

ఆరోగ్య కార్యకర్తల వేతనాల చెల్లింపుల కేసులో కోర్టు ఉత్తర్వులు ఎదుర్కొన్న నిర్మల్ కలెక్టర్ మహమ్మద్ ముషారఫ్ అలీ ఫరూఖీ, మున్సిపల్ కమిషనర్ ఏ సంపత్‌కుమార్‌లకు హైకోర్టులో ఊరట లభించింది. వేతనాలు చెల్లించాలన్న కోర్టు ఉత్తర్వులను 15 రోజుల్లో అమలు చేయని పక్షంలో నిర్మల్ కలెక్టర్‌కు నెలరోజులు జైలు శిక్ష, రూ.2 వేల జరిమానా, మున్సిపల్ కమిషనర్‌కు 15 రోజులు జైలు, రూ. వెయ్యి జరిమానా విధిస్తూ సింగిల్ జడ్జి ఇచ్చిన తీర్పును సవాలు చేస్తూ కలెక్టర్ హైకోర్టులో అప్పీలు దాఖలు చేశారు ఈ అప్పీలుపై జస్టిస్ బి.విజయ్‌సేన్‌రెడ్డి, జస్టిస్ అలిశెట్టి లక్ష్మీనారాయణలతో కూడిన ధర్మాసనం గురువారం విచారణ చేపట్టి సింగిల్ జడ్జి ఉత్తర్వుల అమలును నిలిపివేస్తూ మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసింది. ప్రతివాదులకు నోటీసులు జారీ చేస్తూ విచారణను వాయిదా వేసింది. నిర్మల్ మున్సిపాలిటీలో 44 మంది ఆరోగ్య కార్యకర్తలను కలెక్టర్ నియమించారు. నియామకం జరిగి. ఆరు నెలలైనా వివిధ కారణాలు చెబుతూ వేతనాలు చెల్లించకపోవడంతో వారు హైకోర్టును ఆశ్రయించారు. వేతనాలు చెల్లించాలంటూ 2022 సెప్టెంబరులో హైకోర్టు ఇచ్చిన ఆదేశాలు అమలు చేయకపోవడంతో సయ్యద్ షకీర్ అహ్మద్ మరో 27 మంది దాకా వేర్వేరుగా రెండు కోర్టు ధిక్కరణ పిటిషన్‌లు దాఖలు చేశారు. వీటిపై విచారించిన సింగిల్ జడ్జి కలెక్టర్ స్థాయి వ్యక్తి కోర్టు ఉత్తర్వులను అమలు చేయకపోగా, వాస్తవాలను వక్రీకరించి అఫిడవిట్ దాఖలు చేయడం కోర్టు ధిక్కరణేనని తేల్చి చెప్పారు. చివరి అవకాశంగా వేతనాలు చెల్లించడానికి కలెక్టర్, మున్సిపల్ కమిషనర్‌కు 15 రోజులు గడువు ఇస్తూ మే 3న ఉత్తర్వులు జారీ చేశారు. ఈ 15 రోజుల్లో వేతనాలు చెల్లించని పక్షంలో కోర్టు ధిక్కరణకు పాల్పడిన కలెక్టర్‌కు నెల రోజులు, కమిషనర్ 15 రోజుల జైలు శిక్షను అనుభవించాల్సి ఉంటుందని తీర్పు వెలువరించారు. దీనిపై కలెక్టర్ అప్పీలు దాఖలు చేయగా హైకోర్టు కోర్టు ధిక్కరణ కేసులో శిక్షపై స్టే మంజూరు చేసింది.

ఈసీని ఆదేశించలేం

(మొదటిపేజీ తరువాయి)

సాధారణ ధర్మాసనం విచారణ చేస్తుందని పేర్కొంది. పోలింగ్ జరిగిన 48 గంటల్లోగా ప్రతి పోలింగ్ స్టేషన్‌లో ఎన్ని ఓట్లు పోలయ్యాయనే అంశంపై బూత్ ఓటర్ల డాటాను ఎన్నికల సంఘం వెబ్‌సైట్‌లో ఉంచేలా ఆదేశించాలని తమ పిటిషన్‌లో సుప్రీంకోర్టును ఏడీఆర్ కోరింది. తాత్కాలిక ఆదేశాలివ్వాలని తెలిపింది. దీనిపై ధర్మాసనం తీర్పును వెలువరిస్తూ, అలాంటి ఆదేశాలు ఇవ్వలేమని, బూత్ డాటాను అప్‌లోడ్ చేయడం వల్ల ఓటర్లు అయోమయానికి లోనయ్యే అవకాశం ఉందని పేర్కొంది. ఇదే అంశంపై మరో పిటిషన్ కూడా 2019 నుంచి పెండింగ్‌లో ఉన్నట్టు ధర్మాసనం తెలిపింది.

రాష్ట్ర ఆవిర్భావ వేడుకలకు ఈసీ అనుమతి

(మొదటిపేజీ తరువాయి)

ప్రదర్శనలు ఏర్పాటు చేయాలని సాంస్కృతిక శాఖను ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఆదేశించారు. నిరంతరాయంగా మూడు ఫేజుల్లో విద్యుత్ ను సరఫరా చేయాలని సూచించారు. సమీక్షలో డీజీపీ రవిగుప్తా, ప్రత్యేక ప్రధాన కార్యదర్శి అధర్ సిన్హా, ముఖ్య కార్యదర్శులు బి.వెంకటేశం, జితేందర్, కార్యదర్శులు క్రిస్టినా జోంగ్తు, జలమండలి ఎండీ సుదర్శన్ రెడ్డి, టీఎస్‌పీడీసీఎల్ ఎండీ ముషారఫ్, సీడీఎంఏ దివ్య, సమాచార పౌర సంబంధాల శాఖ స్పెషల్ కమిషనర్ హనుమంతరావు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

జూన్ 8 నుంచి ఈసెట్ ప్రవేశాల కౌన్సెలింగ్

- 10 నుంచి ధ్రువపత్రాల పరిశీలన
- 14 వరకు వెబ్‌ఆప్షన్ల నమోదు
- 18న తొలివిడత సీట్ల కేటాయింపు
- షెడ్యూల్ విడుదల

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రాష్ట్రంలో బీటెక్, బీఈ, బీ ఫార్మసీ, బీఎస్సీ మ్యాథమెటిక్స్ కోర్సుల్లో రెండో ఏడాదికి లాటరల్ ఎంట్రీ ద్వారా 2024-25 విద్యాసంవత్సరానికి సంబంధించిన ప్రవేశాల కోసం నిర్వహించిన ఈసెట్ కౌన్సెలింగ్ ప్రక్రియ వచ్చేనెల ఎనిమిదో తేదీ నుంచి ప్రారంభం కానుంది. ఈ మేరకు సాంకేతిక విద్యాశాఖ కమిషనర్, విద్యాశాఖ ముఖ్యకార్యదర్శి, ఈసెట్ ప్రవేశాల కన్వీనర్ బుర్రా వెంకటేశం శుక్రవారం షెడ్యూల్‌ను విడుదల చేశారు. వచ్చేనెల ఎనిమిది నుంచి 11 వరకు ఆన్‌లైన్‌లో ప్రాథమిక సమాచారం అందుబాటులో ఉంటుందనీ, ప్రాసెసింగ్ ఫీజు చెల్లించాలనీ, ధ్రువపత్రాల పరిశీలనకు స్లాట్ బుక్ చేసుకోవాలని కోరారు. అదేనెల పది నుంచి 12 వరకు ధ్రువపత్రాల పరిశీలన జరుగుతుందని తెలిపారు. అదేనెల పది నుంచి 14 వరకు వెబ్‌ఆప్షన్లు నమోదు చేసేందుకు అవకాశముంటుందని పేర్కొన్నారు. అదేనెల 18న తొలివిడత సీట్లు కేటాయిస్తామని వివరించారు. 18 నుంచి 21 వరకు ట్యూషన్ ఫీజు చెల్లించాలనీ, వెబ్‌సైట్ ద్వారా సెల్ఫ్ రిపోర్టింగ్ చేయాలని సూచించారు. జులై 15 నుంచి ఈసెట్ రెండో విడత కౌన్సెలింగ్ ప్రక్రియ ప్రారంభమవుతుందని తెలిపారు. అదేనెల 15,16 తేదీల్లో ఆన్‌లైన్‌లో ప్రాథమిక సమాచారం అందుబాటులో ఉంటుందనీ, ప్రాసెసింగ్ ఫీజు చెల్లించాలనీ, ధ్రువపత్రాల పరిశీలనకు స్లాట్ బుక్ చేసుకోవాలని సూచించారు. 17న ధ్రువపత్రాల పరిశీలన జరుగుతుందని పేర్కొన్నారు. 17,18 తేదీల్లో వెబ్‌ఆప్షన్లను నమోదు చేయాల్సి ఉంటుందని వివరించారు. అదేనెల 21న తుదివిడత సీట్లు కేటాయిస్తామని తెలిపారు. 21 నుంచి 23 వరకు ట్యూషన్ ఫీజు చెల్లించడంతోపాటు వెబ్‌సైట్ ద్వారా సెల్ఫ్ రిపోర్టింగ్ చేయాలని కోరారు. అదేనెల 22 నుంచి 24 వరకు సీట్లు కేటాయించిన కాలేజీల్లో అభ్యర్థులు రిపోర్టు చేయాలని సూచించారు. పూర్తి వివరాలకు ఈనెల 30 నుంచి https://tgecet.nic.in వెబ్‌సైట్‌ను సంప్రదించాలని సూచించారు. జులై 24న స్పాట్ అడ్మిషన్లకు సంబంధించిన మార్గదర్శకాలను విడుదల చేస్తామని పేర్కొన్నారు. ఈసెట్ కౌన్సెలింగ్‌కు హాజరయ్యే విద్యార్థులు సంబంధిత ధ్రువపత్రాలను సిద్ధం చేసుకోవాలని కోరారు.

నవచిత్రం

జూన్ 7న మనమే రిలీజ్


శర్వానంద్

హీరో శర్వానంద్ తన ల్యాండ్‌మార్క్ 35వ చిత్రం 'మనమే'తో హోల్ సమ్ ఎంటర్‌టైన్మెంట్‌ని అందించడానికి సిద్ధంగా ఉన్నారు. శ్రీరామ్ ఆదిత్య దర్శకత్వంలో పీపుల్ మీడియా ఫ్యాక్టరీ బ్యానర్‌పై నిర్మాత టిజి విశ్వ ప్రసాద్ లావీష్‌గా నిర్మించిన ఈ చిత్రం సమ్మర్ రేసులో చేరింది. సమ్మర్‌ని ముగించడానికి మేకర్స్ అధికారికంగా అనౌన్స్ చేసినట్లుగా జూన్ 7న ఈ సినిమా విడుదల కానుంది.

సినిమాలకు సమ్మర్ బిగ్గెస్ట్ సీజన్లలో ఒకటి. అయితే ఈ ఏడాది సమ్మర్‌లో టాలీవుడ్‌లో డీసెంట్ రిలీజులు జరగలేదు. అవుట్ అండ్ అవుట్ ఎంటర్‌టైనర్ కోసం ప్రేక్షకులు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. జూన్ 7న ఈ సినిమా థియేటర్లలోకి రావడంతో వారి నిరీక్షణ మరో రెండు వారాల్లో ఫలించనునుంది. చేతిలో ల్యాప్‌టాప్ బ్యాగ్‌తో సూట్‌లో స్మార్ట్ అండ్ మోడరన్ అవతార్‌లో శర్వానంద్‌ని విడుదల తేదీ పోస్టర్ ప్రజెంట్ చేస్తోంది. తన ముఖం మీద ఆకర్షణీయమైన చిరునవ్వుతో చాలా ఆనందంగా కనిపించారు.

టీజర్‌లో చూపించినట్లుగా ఈ చిత్రంలో శర్వానంద్, కృతి శెట్టి విభిన్న పాత్రలలో అలరించనున్నారు. ఇందులో విక్రమ్ ఆదిత్య కీలక పాత్రలో కనిపించనున్నారు. ఈ న్యూ ఏజ్ ఎంటర్‌టైనర్‌లో శ్రీరామ్ ఆదిత్య మార్క్ ఎంటర్ టైన్మెంట్ అద్భుతంగా ఉండనుంది అని చిత్ర యూనిట్ తెలిపింది.

శర్వానంద్, కృతి శెట్టి, విక్రమ్ ఆదిత్య తదితరులు నటిస్తున్న ఈచిత్రానికి కథ, స్క్రీన్‌ప్లే, దర్శకత్వం: శ్రీరామ్ ఆదిత్య, నిర్మాత: టీజీ విశ్వ ప్రసాద్, సహ నిర్మాత: వివేక్ కూచిభొట్ల, ఎగ్జిక్యూటివ్ నిర్మాతలు: కృతి ప్రసాద్, ఫణి వర్మ, అసోసియేట్ ప్రొడ్యూసర్: ఏడిద రాజా, డైలాగ్స్: అర్జున్ కార్తిక్, ఠాగూర్, వెంకీ, సంగీతం: హేషమ్ అబ్దుల్ వహాబ్, డీవోపీ: విష్ణు శర్మ జ్ఞాన శేఖర్, ఎడిటర్: ప్రవీణ్ పూడి, ఆర్ట్: జానీ షేక్.


బెల్లంకొండ సాయి శ్రీనివాస్

రాజస్థాన్‌లో టైసన్ నాయుడు

హీరో బెల్లంకొండ సాయి శ్రీనివాస్ కథానాయకుడిగా సాగర్ కె చంద్ర దర్శకత్వంలో రూపొందుతున్న యూనిక్ యాక్షన్ ఎంటర్‌టైనర్‌ను 14 రీల్స్ ప్లస్ నిర్మిస్తోంది. బెల్లంకొండ శ్రీనివాస్ పుట్టినరోజు సందర్భంగా రివీల్ చేసిన ఈ సినిమా టైటిల్ 'టైసన్ నాయుడు' గ్లింప్స్‌కి ట్రెమండస్ రెస్పాన్స్ వచ్చింది.

శుక్రవారం చిత్రానికి సంబంధించి రాజస్థాన్‌లో కీలకమైన 2 వారాల షెడ్యూల్‌ను మేకర్స్ ప్రారంభించారు. స్టన్ శివ పర్యవేక్షణలో రాజస్థాన్ కోటలలో పది రాత్రులు సినిమాలోని బ్రీత్ టేకింగ్ యాక్షన్ బ్లాక్‌ను టీమ్ షూట్ చేయనుంది. ఇది సినిమాలో మెయిన్ హైలైట్స్‌లో ఒకటి. ఈ రెండు వారాల లెన్తీ షెడ్యూల్‌లో మేకర్స్ కొంత టాకీ పార్ట్ కూడా చిత్రీకరించనున్నారు. ఈ సబ్జెక్ట్‌పై టీమ్ సూపర్ కాన్ఫిడెంట్‌గా ఉండటంతో రాజీపడకుండా సినిమాను రూపొందిస్తున్నారు. గ్లింప్స్‌లో చూపిన విధంగా బెల్లంకొండ సినిమాలో మాస్ లుక్‌లో ఉన్నారు. పోలీస్‌గా మునుపెన్నడూ చూడని యాక్షన్ ప్యాక్ క్యారెక్టర్‌లో ప్రెజెంట్ చేస్తున్నారు సాగర్ కె చంద్ర.

ఈ చిత్రానికి రచన, దర్శకత్వం: సాగర్ కె చంద్ర, నిర్మాతలు: రామ్ ఆచంట, గోపీ ఆచంట, ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్స్: హరీష్ కట్టా, సంగీతం: భీమ్స్ సిసిరోలియో, డీవోపీ: ముఖేష్ జ్ఞానేష్/అనిత్, ఆర్ట్: అవినాష్ కొల్లా, ఎడిటర్: కోటగిరి వెంకటేశ్వరరావు, ఫైట్స్: స్టన్ శివ, విజయ్, వెంకట్, రియల్ సతీష్.

100 మందిని చంపే యక్షిణి


మంచు లక్ష్మి, వేదిక

ఆర్కా మీడియా వర్క్స్, డిస్నీ ప్లస్ హాట్ స్టార్ కాంబినేషన్‌లో వస్తున్న ఇంట్రెస్టింగ్ వెబ్ సిరీస్ 'యక్షిణి'.

ఈ వెబ్ సిరీస్‌ను శోభు యార్లగడ్డ, ప్రసాద్ దేవినేని నిర్మిస్తున్నారు. వేదిక, మంచు లక్ష్మి, రాహుల్ విజయ్, అజయ్ ప్రధాన పాత్రల్లో నటిస్తున్నారు. దర్శకుడు తేజ మార్ని ఈ సిరీస్‌ను రూపొంది స్తున్నారు. జూన్ 14న తెలుగుతో పాటు తమిళ, కన్నడ, మలయాళ, హిందీ భాషల్లో ఈ వెబ్ సిరీస్ స్ట్రీమింగ్‌కు రాబోతోంది.

ఈ నేపథ్యంలో శుక్రవారం ఈ వెబ్ సిరీస్ ట్రైలర్ లాంచ్ కార్యక్రమం ఘనంగా జరిగింది.

నిర్మాత ప్రసాద్ దేవినేని మాట్లాడుతూ, "పరంపర' తర్వాత డిస్నీ ప్లస్ హాట్ స్టార్‌తో కలిసి మేము చేస్తున్న రెండో సిరీస్ ఇది. రొమాన్స్, కామెడీ, డ్రామా వంటి అంశాలతో ఈ సిరీస్ ఆకట్టుకుంటుంది. ఈ సిరీస్ పూర్తిగా దర్శకుడు తేజ మార్ని విజన్ అని చెప్పాలి. మా ఆర్కా టీమ్‌కు, డిస్నీ టీమ్‌కు థ్యాంక్స్ చెబుతున్నా. యక్షిణిలో మంచి కాస్టింగ్ ఉన్నారు. వారంతా సూపర్బ్‌గా పర్‌ఫార్మ్ చేశారు. ఇది 'పరంపర'ను మించిన సక్సెస్ అవుతుందని ఆశిస్తున్నాం. 'యక్షిణి' సీజన్ 2 కోసం కూడా ప్లానింగ్ మొదలు పెట్టాం' అని అన్నారు.

'ఈ వెబ్ సిరీస్‌లో జ్వాల క్యారెక్టర్‌లో కనిపిస్తాను. ఈ స్క్రిప్ట్ చదివినప్పుడు ఈ క్యారెక్టర్ నేను తప్ప మరెవరు చేస్తారనిపించింది. షూటింగ్‌లో ప్రతి రోజూ కొత్తగా అనిపించేది. ఈ సిరీస్ మిమ్మల్ని ఆకట్టుకుంటుంది. తప్పకుండా చూడండి' అని మంచు లక్ష్మి చెప్పారు.

నటుడు అజయ్ మాట్లాడుతూ, 'ఫాంటసీ ఎలి మెంట్స్‌తో వచ్చే కమర్షియల్ వెబ్ సిరీస్‌లు తెలుగులో చాలా తక్కువ. యక్షిణి అలాంటి జోనర్‌తో తెరకెక్కింది. ప్రేక్షకులకు మంచి ఫీల్ ఇచ్చే సిరీస్ ఇది' అని అన్నారు.

'తేజ మార్ని నేను కలిసి 'కోటబొమ్మాళి' చేశాం. ఆ టైమ్‌లో హాట్ స్టార్ సిరీస్ గురించి చెప్పారు. స్క్రిప్ట్ విన్నప్పుడు ఎగ్జైట్ అయ్యాను. సోషియో ఫాంటసీని అందరికీ నచ్చేలా మా డైరెక్టర్ బాగా హ్యాండిల్ చేశారు' అని హీరో రాహుల్ విజయ్ తెలిపారు.

హీరోయిన్ వేదిక మాట్లాడుతూ, 'ప్రపంచ సినిమాపై గుర్తుండిపోయే 'బాహుబలి' లాంటి ప్రాజెక్ట్ చేసిన ఆర్కా మీడియా సంస్థలో ఈ వెబ్ సిరీస్‌తో నేను డిజిటల్ ఎంట్రీ ఇవ్వడం హ్యాపీగా ఉంది. వంశీ రాసిన ఈ స్క్రిప్ట్‌లో చాలా షేడ్స్ ఉన్నాయి. క్యారెక్టర్స్‌లో ఎంతో డెప్త్, వేరియేషన్ ఉంది. మా ప్రతి ఒక్కరి కెరీర్‌లో ఎంతో స్పెషల్ సిరీస్ ఇది. ప్రతి రోజూ షూటింగ్‌లో ఛాలెంజింగ్‌గా అనిపించేది' అని అన్నారు.

దర్శకుడు తేజ మార్ని మాట్లాడుతూ, 'ఆర్కా లాంటి బిగ్ బ్యానర్‌లో నేను ఈ సిరీస్ చేయడం హ్యాపీగా ఉంది. అలకాపురి అనే లోకం నుంచి ఒక శాపం వల్ల భూమ్మీదకు వచ్చిన యక్షిణి వంద మందిని చంపితేగానీ శాపవిముక్తి కాదు. ఆ వంద మందిని ఎలా చంపింది?, వందో వ్యక్తి ఎవరు అనేది ఈ సిరీస్ స్టోరీ. దీన్ని సోషియో ఫాంటసీ నేపథ్యంతో రూపొందించాం. ఈ సిరీస్ తప్పకుండా అందర్నీ అలరిస్తుంది' అని అన్నారు.



ఆటలు



సన్‌రైజర్స్ హైదరాబాద్ సాధించింది. బ్యాటర్లు మరోసారి నిరాశపరిచినా యువ స్పిన్నర్లపై భరోసా ఉంచిన సన్‌రైజర్స్ ఐపీఎల్ 17వ సీజన్ ఫైనల్లోకి అడుగుపెట్టింది. అభిషేక్ శర్మ (2/24), షాబాజ్ అహ్మద్ (2/23) మాయజాలంతో ఛేదనలో రాజస్థాన్ రాయల్స్ విలవిల్లాడింది. ధ్రువ్ జురెల్ (56 నాటౌట్), యశస్వి జైస్వాల్ (42) మెరిసినా 176 పరుగుల ఛేదనలో రాజస్థాన్ రాయల్స్ 139/7 పరుగులకే పరిమితమైంది. 36 పరుగుల తేడాతో సన్‌రైజర్స్ హైదరాబాద్ ఘన విజయం సాధించింది. ఆదివారం ఐపీఎల్ టైటిల్ పోరులో కోల్‌కత నైట్‌రైడర్స్‌తో సన్‌రైజర్స్ హైదరాబాద్ తలపడనుంది.

ఫైనల్లో హైదరాబాద్

- క్వాలిఫయర్ 2లో సన్‌రైజర్స్ ఘన విజయం
- రాజస్థాన్ రాయల్స్‌కు తప్పని భంగపాటు
- అభిషేక్, షాబాజ్ స్పిన్ మాయజాలం
- హైదరాబాద్ 175/9, రాజస్థాన్ 139/7

నవతెలంగాణ-చెన్నై

యువ స్పిన్నర్లు అభిషేక్ శర్మ (2/24), షాబాజ్ అహ్మద్ (3/23) మాయ చేశారు. స్పిన్ స్వర్గధామం చెపాక్‌లో వికెట్ల జాతర చేశారు. పార్ట్‌టైమ్ స్పిన్నర్ల ప్రతాపంతో రాజస్థాన్ రాయల్స్ చతికిల పడింది. 176 పరుగుల ఊరించే ఛేదనలో 20 ఓవర్లలో 7 వికెట్లకు 139 పరుగులే చేసింది. 36 పరుగుల తేడాతో సన్‌రైజర్స్ హైదరాబాద్ ఘన విజయం సాధించింది. ఐపీఎల్ 17వ సీజన్ ఫైనల్లోకి ప్రవేశించింది. ఓపెనర్ యశస్వి జైస్వాల్ (42, 21 బంతుల్లో 4 ఫోర్లు, 3 సిక్సులు), ధ్రువ్ జురెల్ (56 నాటౌట్, 35 బంతుల్లో 7 ఫోర్లు, 2 సిక్సులు) రాణించినా.. రాజస్థాన్ రాయల్స్‌ను ఫైనల్స్‌కు చేర్చలేకపోయారు.

అంతకుముందు, హెన్రిచ్ క్లాసెన్ (50, 34 బంతుల్లో 4 సిక్సులు) అర్థ సెంచరీతో హైదరాబాద్‌ను ఆదుకున్నాడు. ట్రావిశ్ హెడ్ (34, 28 బంతుల్లో 3 ఫోర్లు, 1 సిక్స్), రాహుల్ త్రిపాఠి (37, 15 బంతుల్లో 5 ఫోర్లు, 2 సిక్సులు) విలువైన ఇన్నింగ్స్‌లతో సన్‌రైజర్స్ హైదరాబాద్ 20 ఓవర్లలో 9 వికెట్లకు 175 పరుగులు చేసింది. రాజస్థాన్ రాయల్స్ పేస్ త్రయం ట్రెంట్ బౌల్ట్ (3/45), అవేశ్ ఖాన్ (3/27), సందీప్ శర్మ (2/25) రాణించారు.

స్పిన్ మాయకు రాయల్స్ విలవిల : 176 పరుగుల ఛేదనలో రాజస్థాన్ రాయల్స్ స్పిన్ మాయకు విలవిల్లాడింది. టామ్ (10)

వికెట్‌తో కమిన్స్ తొలి వికెట్ తీయగా.. ఆ తర్వాత స్పిన్నర్లు చూసుకున్నారు. పార్ట్‌టైమ్ యువ స్పిన్నర్లు అభిషేక్ శర్మ షాబాజ్ అహ్మద్‌లకు బంతి అందించిన కమిన్స్ గొప్ప ఫలితం రాబట్టాడు. సంజు శాంసన్ (10), హెట్‌మయర్ (4)ను అభిషేక్ అవుట్ చేయగా.. రియాన్ పరాగ్ (6), యశస్వి జైస్వాల్ (42), అశ్విన్ (0) వికెట్లను షాబాజ్ పడగొట్టాడు. అభిషేక్, షాబాజ్‌లు ఎనిమిది ఓవర్లలో 47 పరుగులే ఇచ్చి 5 వికెట్లు పడగొట్టారు. ఆ ఇద్దరి మ్యాజిక్‌తో క్వాలిఫయర్ 2 మ్యాచ్‌లో సన్‌రైజర్స్ హైదరాబాద్ ఘన విజయం సాధించింది. యువ ఓపెనర్ యశస్వి జైస్వాల్ (42) ఆరంభంలో, చివర్లో ధ్రువ్ జురెల్ (56 నాటౌట్) రాయల్స్‌కు పరుగులు సాధించారు. కానీ అప్పటికే సన్‌రైజర్స్ మ్యాచ్‌ను ఖాతాలో వేసుకుంది. 20 ఓవర్లలో 7 వికెట్లకు రాయల్స్ 139 పరుగులే చేసింది.

బౌల్ట్ దెబ్బకొట్టినా.. : మంచు ప్రభావం ఎక్కువగా ఉండే చెపాక్‌లో టాస్ నెగ్గిన రాజస్థాన్ రాయల్స్ తొలుత బౌలింగ్ ఎంచుకుంది. లెఫ్టార్మ్ పేసర్ ట్రెంట్ బౌల్ట్ రాయల్స్‌కు రాయల్ ఆరంభం అందించాడు. తొలి ఓవర్లోనే ఓ సిక్సర్, ఫోర్‌తో దండయాత్ర మొదలుపెట్టిన అభిషేక్ శర్మ



(12) ఆ ఓవర్లోనే వికెట్ కోల్పోయాడు. లెంగ్త్ బాల్‌ను పుల్ షాట్‌కు ఆడేందుకు వెళ్లిన అభిషేక్ శర్మ.. కవర్స్‌లో క్యాచౌట్‌గా నిష్క్రమించాడు. రాహుల్ త్రిపాఠి (37), ట్రావిశ్ హెడ్ (34) పవర్‌ప్లేలో దూకుడు తగ్గకుండా ఆడారు. హెడ్ కాస్త నెమ్మదించినా..రాహుల్ త్రిపాఠి రెచ్చిపోయాడు. ఐదు ఫోర్లు, రెండు సిక్సర్లతో స్కోరు బోర్డును ముందుకు నడిపించాడు. హెడ్, త్రిపాఠి జోడీ ప్రమాదకరంగా మారుతున్న తరుణంలో పవర్‌ప్లేలోనే బౌల్ట్‌కు ఏకంగా మూడో ఓవర్ అందించిన

సంజు శాంసన్.. సన్‌రైజర్స్‌ను గట్టి దెబ్బ కొట్టాడు. స్లో బౌన్సర్‌తో రాహుల్ త్రిపాఠిని సాగనంపిన బౌల్ట్.. ఎడెన్ మార్‌క్రామ్ (1) కథ సైతం ముగించాడు. దీంతో ఐదు ఓవర్లలో 57 పరుగులకు సన్‌రైజర్స్ మూడు వికెట్లు చేజార్చుకుంది. పవర్‌ప్లేలో ఆరు ఓవర్లలో 68 పరుగులు చేసిన సన్‌రైజర్స్.. భారీ స్కోరుపై ఆశలు వదులుకుంది!.

ఆదుకున్న క్లాసెన్ : సన్‌రైజర్స్ బ్యాటర్లు మరోసారి నిరాశపరిచిన తరుణంలో హెన్రిచ్ క్లాసెన్ సమయోచిత ఇన్నింగ్స్‌తో ఆదుకున్నాడు. ట్రావిశ్ హెడ్, హెన్రిచ్ క్లాసెన్‌లు నాల్గో వికెట్‌కు 42 పరుగులు జోడించారు. పది ఓవర్ల వరకు ఈ జోడీ క్రీజులో ఉండటంతో సన్‌రైజర్స్ శిబిరంలో భారీ స్కోరుపై ఆశలు చిగురించాయి. కానీ సందీప్ శర్మ స్లో బౌన్సర్‌తో హెడ్ కథ ముగించాడు. ఆ తర్వాత వచ్చిన నితీశ్ కుమార్ రెడ్డి (5), అబ్దుల్ సమద్ (0) దారుణంగా విఫలమయ్యారు. సహజంగానే దూకుడుగా ఆడే హెన్రిచ్ క్లాసెన్ బాధ్యతాయుతంగా బ్యాటింగ్ చేశాడు. నాలుగు సిక్సర్లతో 33 బంతుల్లో అర్థ సెంచరీ పూర్తి చేశాడు. ఇంపాక్ట్ ప్లేయర్ షాబాజ్ అహ్మద్ చక్కటి సహకారం అందించాడు. స్ట్రయిక్‌రొటేట్ చేస్తూ విలువైన పరుగులు జోడించాడు. అర్థ సెంచరీ అనంతరం 19వ ఓవర్ తొలి బంతికి క్లాసెన్ క్లీన్ బౌల్డ్ అయ్యాడు. సందీప్ వర్మ కండ్లుచెదిరే యార్కర్‌తో ప్రమాదకర హిట్టర్‌ను డగౌట్‌కు పంపించాడు. పాట్ కమిన్స్ (5 నాటౌట్), షాబాజ్ అహ్మద్ (18), జైదేవ్ ఉనద్కత్ (5) మెరుపులతో 20 ఓవర్లలో సన్‌రైజర్స్ 175 పరుగులు చేసింది.

సెమీస్‌లో సింధు



- క్వార్టర్స్‌లో టాప్‌సీడ్‌పై గెలుపు
- పోరాడి ఓడిన అష్మిత చాలిహ

మలేషియా మాస్టర్స్ 2024

కౌలాలంపూర్ (మలేషియా)

భారత బ్యాడ్మింటన్ స్టార్ షట్లర్ పి.వి సింధు మలేషియా ఓపెన్‌లో సెమీఫైనల్స్‌కు చేరుకుంది. సీజన్‌లో తొలి టైటిల్ అందుకునే పట్టుదలతో కౌలాలంపూర్‌కు వచ్చిన హైదరాబాదీ అమ్మాయి.. మహిళల సింగిల్స్ క్వార్టర్‌ఫైనల్లో టాప్ సీడ్ షట్లర్‌ను చిత్తు చేసింది. ప్రీ క్వార్టర్స్‌లో అనామక షట్లర్‌తో మూడు గేముల పాటు పోరాడిన సింధు క్వార్టర్‌ఫైనల్లో వరల్డ్ నం.6, చైనా షట్లర్ హన్ యు ముందు నిలుస్తుందనే అంచనాలు ఎక్కువగా లేవు. కానీ కఠిన ప్రత్యర్థులపై నాణ్యమైన ఆటతీరు కనబరిచే సింధు మరోసారి అదే ప్రదర్శన పునరావృతం చేసింది. 55 నిమిషాల పాటు సాగిన మ్యాచ్‌లో 21-13, 14-21, 21-12తో చైనా షట్లర్‌ను సింధు ఓడించింది. నేడు మహిళల సింగిల్స్ టైటిల్ పోరు బెర్త్ కోసం థాయ్‌లాండ్ షట్లర్ బుసానన్‌తో పి.వి సింధు తలపడనుంది. వరల్డ్ నం.20 బుసానన్‌పై ముఖాముఖి మ్యాచుల్లో 17-1తో ఎదురులేని రికార్డుంది. మహిళల సింగిల్స్ యువ షట్లర్ అష్మిత చాలిహ పోరాటం క్వార్టర్‌ఫైనల్లోనే ముగిసింది. ఆరో సీడ్ చైనా షట్లర్ జాంగ్ చేతిలో 10-21, 15-21తో వరుస గేముల్లో ఓటమి పాలైంది. వరల్డ్ నం.15 పి.వి సింధు ఇటీవల వరుస టోర్నీల్లో నిరాశపరిచింది. ప్రీ క్వార్టర్స్‌లో స్థాయికి తగ్గ ప్రదర్శన చేయలేదు. దీంతో క్వార్టర్‌ఫైనల్లో టాప్ సీడ్, వరల్డ్ నం.6 చైనా షట్లర్‌కు తగ్గ పోటీ ఇస్తుందని అనిపించలేదు. క్లాస్‌కు ఫామ్‌తో సంబంధం లేదని నిరూపించిన సింధు మూడు గేముల మ్యాచ్‌లో పైచేయి సాధించింది. తొలి గేమ్‌లో సింధు 21-13తో పైచేయి సాధించింది. ఏ దశలోనూ సింధుకు హన్ పోటీ ఇవ్వలేకపోయింది. రెండో గేమ్‌లో సింధు తడబాటుకు గురైంది. విరామ సమయానికి 11-3తో హన్ తిరుగులేని ఆధిక్యం సాధించింది. ద్వితీయార్థంలోనూ ముందంజలో నిలిచి 21-14తో లెక్క సమం చేసింది. నిర్ణయాత్మక మూడో గేమ్‌లో సింధు గొప్పగా పుంజుకుంది. ఆరంభంలోనే వరుసగా ఆరు పాయింట్లు సాధించి విరామ సమయానికి 11-3తో పట్టు బిగించింది. హన్ పుంజుకునేందుకు ఎటువంటి అవకాశం ఇవ్వలేదు. 21-12తో మూడో గేమ్‌తో పాటు సెమీఫైనల్స్ బెర్త్ కైవసం చేసుకుంది.

ఎవరినీ సంప్రదించలేదు

చీఫ్ కోచ్ పదవిపై జై షా స్పష్టీకరణ



న్యూఢిల్లీ : భారత క్రికెట్ సీనియర్ మెన్స్ జట్టు చీఫ్ కోచ్ పదవి చేపట్టాల్సిందిగా ఆస్ట్రేలియా కోచ్‌లు (మాజీ క్రికెటర్లు)ను సంప్రదించినట్టు వస్తున్న వార్తలు అవాస్తమని, అందులో ఏమాత్రం నిజం లేదని భారత క్రికెట్ నియంత్రణ మండలి (బీసీసీఐ) కార్యదర్శి జై షా వెల్లడించాడు. రాహుల్ ద్రవిడ్ పదవీ కాలం రానున్న టీ20 ప్రపంచకప్‌తో ముగియనుంది. దీంతో దీర్ఘకాలిక ప్రణాళికలను గమనంలో ఉంచుకుని మూడున్నరేండ్ల కాంట్రాక్టుతో కొత్త కోచ్ కోసం బీసీసీఐ ఇటీవల నోటిఫికేషన్ విడుదల చేసింది. చీఫ్ కోచ్ పదవికి దరఖాస్తు చేసుకునేందుకు మే 27 తుది గడువు. భారత జట్టు చీఫ్ కోచ్‌గా పని చేసేందుకు ఆసక్తిగా ఉన్నారా? అంటూ సంప్రదించారని ఢిల్లీ క్యాపిటల్స్ చీఫ్ కోచ్ రికీ పాంటింగ్ తెలిపిన సంగతి తెలిసిందే. కుటుంబ, వ్యక్తిగత, ఫ్రాంచైజీ క్రికెట్ బాధ్యతలతో భారత జట్టు చీఫ్ కోచ్ పదవికి దరఖాస్తు చేయటం లేదని రికీ పాంటింగ్, జస్టిన్ లాంగర్, ఆండీ ఫ్లవర్ సహా స్టీఫెన్ ఫ్లెమింగ్ వ్యాఖ్యానించిన సంగతి తెలిసిందే. 'భారత జట్టు చీఫ్ కోచ్ పదవి కోసం నేను, బీసీసీఐ నుంచి ఎవరూ ఆస్ట్రేలియా మాజీ క్రికెటర్లను సంప్రదించలేదు. ఈ అంశంలో మీడియాలో వస్తున్న కథనాల్లో వాస్తవం లేదు. భారత జట్టు చీఫ్ కోచ్ ఎంపిక అనేది సూక్ష్మమైన ప్రక్రియతో కూడుకున్నది. భారత క్రికెట్, దేశవాళీ క్రికెట్ స్వరూపం గురించి క్షుణ్ణంగా తెలిసిన వ్యక్తి కోసం బోర్డు అన్వేషిస్తోంది. భారత క్రికెట్, దేశవాళీ క్రికెట్ గురించి లోతైన విషయ పరిజ్ఞానం కలిగిన వారే టీమ్ ఇండియాను మరో స్థాయికి తీసుకెళ్లగలరని భావిస్తున్నాం' అని జై షా ఓ ప్రకటనలో తెలిపారు.

Printed and Published by Nandayala Narsimha Reddy On behalf Of Navatelangna Printers Private Limited, Printed At M.H Bhavan, 1st Floor, Plot No. 21/1, Azamabad Near Rtc Kalyana Mandapam, Baghlingampally, Hyderabad-500020,Telangana State, Published at Navatelangana Printers Private Limited, M.H Bhavan,1st Floor No.21/1, Azamabad, Near Rtc Kalyana Mandapam, Baghlingampally, Hyderabad-500020, Telangana State, Editor : R.Sudha Bhaskar TELTEL/2014/59462.